



జ్ఞాన యోగం


విచారణ

వర్ణావశ్యకత









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్.

The Necessity of Caste.

వర్ణావశ్యకత

ఈగ్రంథము

మనహిందూదేశమునకు ప్రాచీనములై, ముఖ్యావశ్యకములైన వర్ణాశ్రమములను గూర్చి హిందువులలో ననేకులు దురభిప్రాయులై యుండుటం జూచి— హిందువులెల్లరకు నుపయోగించుటకై యనేక సద్గ్రంథముల ననుసరించి—

కాకినాడవాస్తవ్యులైన

గో॥ స॥ హరిశ్చంద్రరావుగారిచే

విరచింపబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

సి. హెచ్. కైలాసరావు బ్రదర్సు వారి
కమలా ముద్రాక్షరశాలయందు ముద్రింపబడి
గ్రంథకర్తచే ప్రకటింపబడియె.

1911.

వెల రూ 0-10-0

—:CONTENTS:—

—:విషయసూచిక:—

Is Caste System indispensable or not ?

వర్ణభేదమగత్యమా కాదా ?

శ్రీభరతఖండంబున వర్తమానకాలంబున బహుళవాదంబున కాస్పదములైన విషయంబులలో జాతిభేదమనునది యొకటియై యున్నయది. జాతిభేదంబు నెట్టులైన నిర్మూలింపజేయ గంకణము గట్టుకొనిన యభినవ సంస్కర్తలు సనాతనమతావలంబుల ముఖంబులనుండి పొరబాటుననైనను తమకనుకూలించు మాటలు వెలువడునేమోయన్న యాసతో నలు దిక్కుల జాగరూకతతో జూచుచున్నారు.

పూర్వమొక గణపత్యుత్సవసమయంబున శ్రీబాలగంగాధర తిలకను పండిత వర్యుడు జాతి పద్ధతినొక యుపన్యాసంబున ఖండించెనని కొందఱు భ్రమపడుచున్నారు. పునహానగరవాసుండైన యీపండితప్రకాండుని యాశయము జాతిభేదముండ నేకూడదని కాదనియు, జాతిభేదమున్న మాత్రమున నొకజాతివారిం కొకజాతివారినిద్వేషించుట శాస్త్రవిరుద్ధమని యాతనినిజమైన యభిప్రాయమనియు, నానమ్మకము. అట్లుకాదన్నను, తన్మాత్రముచే జాతిపద్ధతికేమియు గీడుమూడ నేరదు. తిలకువంటివారు వేయిమందికలసియైనను వర్ణపద్ధతి హిందూమతసమ్మతముకాదని ధ్రువపరచుటకు శక్తులుకారని ముమ్మాటికి నమ్మవలయు.

సంఘమభివృద్ధినందుటకు గాని నిలుచుటకుగాని పలువురుపలువిధంబులైన వృత్తులవలంబింపకతప్పదని అందరునంగీకరించిన విషయమేకదా. ఐననే వృత్తి నెవ్వరు బూనవలెనన్న యంశంబున వాదంబు మెండుగా నున్నది. ఏవృత్తియందభినివేశము కల్గితదనుగుణగుణగణంబు తనయందు గలదో యావృత్తి యందే మనుష్యుడు ప్రవేశింపవలెనా ? లేక, తన తలిదండ్రు లే జాతియని లోకములో బ్రసిద్ధికలదో యాజాతికనుగుణమైన వృత్తిని స్వీకరింపవలెనా ? “శ్రేయాన్స్వధర్మో విగుణః” అనిభగవద్గీత చెప్పుచున్నది, అట్టి

స్వధర్మమన నేమి? తనతలిదండ్రుల జాతికనుకూలమైన ధర్మమనియా లేక తనగుణసంఘాతముచే సూచింపబడిన ధర్మమనియా భగవద్గీతల యభిప్రాయము? అటులనే పరధర్మమన నెయ్యది? వర్ణవిషయమై భగవద్గీతలచ్చటచ్చట నుచ్చటించినప్పటికి స్పష్టముగా వర్ణభేదపరికల్పనావకాశంబుగా నుచ్చటింపక పోవుటచేఁబలువురు పలువిధంబులగు నభిప్రాయముల దీయుచున్నారు. భాష్యములైనను సంశయము లడగునట్లీ విషయమై బోధింపకుండుట యెంతయు శోచనీయమని కొందఱు తలంచినను తదర్థముస్పష్టముగా తెలియకుండుటకు జదువరులబుద్ధిజాడ్యమే కారణమనియు నందుకు గ్రంథకారులలోపము లేదనియు దోచుచున్నది.

పోనిండు. స్వగుణకర్మంబులనుసరించియే వర్ణభేదమైనచో బ్రాహ్మణత్వమునకు యోగ్యములైన గుణంబులు లేనప్పటికి బ్రాహ్మణులని యేలసమస్త గ్రంథములలో గొందరు పరిగణింపబడిరి? అటులనే క్షత్రియులకుండవలసిన ధర్మములు లేక పోయినను క్షత్రియులుగా గొందఱేల వర్ణింపబడిరి? బ్రహ్మజ్ఞానముచేతనే బ్రాహ్మణత్వముసిద్ధించు నేని బ్రహ్మజ్ఞానధురీణుండగు జనకమహారాజేల బ్రాహ్మణ పదవాచ్యుడు కాకున్నవాడు? బ్రాహ్మణధర్మంబు లెన్నియోయాతనయందు జూపట్టు విదురుండేల శూద్రుడుగనెంచబడినాడు? సూతుండేలశూద్రుండు? ఇట్టి యుదాహరణంబుల దండోపదండములుగా హిందూమత గ్రంథములనుండి ప్రదర్శింపవచ్చును. వీనినిబట్టి పుట్టుకతోడనే జాతియేర్పడుచున్నదనివ్యక్తమగుచున్నదిగదా.

లోకములో నైనప్పటికి బుట్టుక ననుసరించియే వర్ణవైచిత్ర్యము వ్యవహరింపబడుచున్నది. శూద్రునిబిడ్డనే శూద్రుడనుచున్నాము, వర్ణముగుణాధారమైనచో శిశువుయొక్క వర్ణనిర్ణయ సమర్థంబులగు గుణంబులు మనకేమి గోచరంబులగుచున్నవి? ఐనను శూద్రునిశిశువును శూద్ర జాతిలో జేర్చుట కేమి యాధారము కలదు? ఐనప్పటికి నిట్టివ్యవహారము ప్రపంచమున ప్రసిద్ధంబేకదా.

మఱియు, వర్ణనిర్ధారణకు గుణవైచిత్ర్యమే కారణమని వాదించు నార్యసామాజికులు మొదలైనవారలు కూడ మీది యేవర్ణమనియడిగినప్పుడు వారివారిగుణంబులేవర్ణంబులని సూచించుచున్నవో యావర్ణములవారమని యుత్తరమీయక తమతలిదండ్రుల వర్ణములనే తమవని చెప్పుకొనుచున్నారు. ఇట్లేల జెప్పవలె? దీనికి వర్ణము పుట్టుకచే నేర్పడుచున్నదని యొప్పుకొనుటయైన కారణము కావలెను ? లేదా తమమతసిద్ధాంతముల విస్మృతియైనగావలెను.

ఇంకొకవిషయమువిచారింతము. ఉపనయనమేవర్ణమునకు శాస్త్రము విధించుచున్నది ? బ్రాహ్మణక్షత్రియ వైశ్యవర్ణములు కల్గిన త్రైవర్ణ్యమునకేకదా ! ఎవరుత్రైవర్ణ్యము లోని వారో యెవరుశూద్రవర్ణములోని వారో నిర్ణయించుటకుసాధనమేమి ? వారివారిగుణవిశేషముల బట్టి యందురా, యుపనయనమునకు యుక్తకాలమైన యెనిమిదవయేట వారివారిగుణంబులు వర్ణంబులను నిర్ధారణ జేయుటకు దగినంత స్ఫుటముగానావిర్భవించునా? వారికట్టివయస్సునందు ప్రాయికంబుగా చాపల్యంబు ప్రధానముగా గలమర్కటముయొక్క గుణంబులే చూపట్టుచున్నవి. గుణములబట్టియే వర్ణనిర్ణయము చేయవలసియున్నట్లైతే వారి మర్కటచేష్టలననుసరించి వారిని మర్కటవర్ణములోనివారని చెప్పుట యుక్తముగాని బ్రాహ్మణాదివర్ణములలోనివారని ననుట న్యాయ్యంబు కాదుగదా. మఱియు; ద్విజులకుపనయనము విధించుచున్నది కాని మర్కటవర్ణము వారికెక్కడ నుపనయనము శాస్త్రము విధించుటలేదు. అట్టియెడ ఉపనయన సంస్కారమే యసంభవమై తద్విధివాక్యంబునిరర్థకంబుకావలసివచ్చును. కాని శాస్త్రానర్థక్యంబు నంగీకరించుట సమంజసంబుకాదు. కాబట్టి గుణమునుబట్టి వర్ణమనువాదము తప్పు.

మఱియు, బాల్యమునందు ఏడవయేట మనుష్యులగుణంబులు స్ఫుటంబుగా గాకపోయినను బీజరూపంబుగావ్యక్తంబులగును గాన వానిని బట్టియే యెవ్వరివర్ణ మెద్దియైయుండవచ్చునో నిశ్చయించుటకు వీలున్నదందురే.

అది సరికాదు. ఏలనన నాగుణంబులైనను స్ఫుటంబుగా నావిర్భవించునవికా వు. బీజంబులు స్ఫుటముగాగాన్పించును కాబట్టి వానిని చూచి యవియేయే వృక్ష జాతులకు గారణంబులో యూహించుటకు శక్యంబగు. కాని గుణంబు లు దృష్టికిగోచరంబులుకావు. మఱియు, బీజంబులు స్థిరాకారంబులు. కాని గుణంబులస్థిరాకారంబులు. బాల్యమునం దేగుణంబులు కలవో ముందునట్టి గుణంబులేయుండునని చెప్పుట యనుభవవిరుద్ధము. బాల్యావస్థయందలి గు ణంబులకంటె భిన్నంబులైన గుణంబులు కలవాగల నెంపర విను చున్నాము ! కాబట్టి బాల్యగుణంబుల ననుసరించి వర్ణవిచక్షణ జేయగలమనుట తప్పు.

బాల్యగుణంబుల ననుసరించియే కాదు. ఇతరావస్థలయందలి గుణంబు ల ననుసరించియైన నది దుర్ఘటమే. గుణకర్మంబులు చంచలంబులు గనుక నవి జీవితకాలమంతయు నస్థిరస్వరూపంబులే. బాల్యమునందున్నంత చాం చల్యము లేనప్పటికి నితరావస్థలందు నవి చాంచల్యస్వభావయుతంబులే. అట్టి యస్థిరస్వరూపంబులగు గుణకర్మంబుల నాధారముజేసికొని వర్ణవిభాగము జేసినయెడల నట్టివిభాగంబు నట్టిదేయైయుండును. సత్వరజస్తమోగుణంబులు ప్రతినిమేషంబునను మారుచుండుటకలదు. సత్వగుణమున్నప్పుడు బ్రాహ్మ ణుడైతే రజోగుణమున్నప్పుడు క్షత్రియుడు తమోగుణమున్నప్పుడు శూద్రు డు. యీవిధముగా నొక్కమనుష్యుడే బ్రాహ్మక్షత్రియవైశ్య శూద్రజాతుల క్రింద వరుసగా మారుచుండవలసివచ్చును. మఱియు, రజోగుణప్రధానమైన క్షేత్రధర్మమావహించినది గదాయని రణరంగమునకేగినచో నప్పుడు హఠా త్తుగా సత్వగుణమావహించినచో రణభూమినుండి విముఖుడు కావలసివచ్చు ను. ఎందుచేతనన సత్వగుణము బ్రాహ్మణత్వసూచకంబు; బ్రాహ్మణునకు యుద్ధము త్తమధర్మముకాదు. మఱియు, సత్వగుణముద్రేకించినప్పుడు తన్ను బ్రాహ్మణునిగా భావించుకొని యట్టిగుణమే ప్రధానముగాగలయొక స్త్రీని వి వాహముజేసికొన నిశ్చయించుకొను యీకాబోయెడి దంపతులలో గుణము

లకస్మాత్తుగా భేదించినతోడనే యావివాహానుబంధముగూడ త్రెంపుకొనవలసివచ్చును ; ఎందువల్లననగా సవర్ణములో వివాహానుబంధము ముఖ్యమని శాస్త్రము. కావున గుణవైచిత్ర్యము ననుసరించి వర్ణవిభాగము జేయజూచుట యెంతయు హాస్యాస్పదంబు.

ఇటులనే కర్మవైచిత్ర్యము ననుసరించియు హాస్యాస్పదంబే. ఏలన బ్రతిమనుష్యుండును యుక్తాయుక్తకర్మంబుల బహుప్రకారముల బహుసమయములందు జేయుచుండును. ఒకమనుజుండీదినంబున దేవపూజాదికంబు జేసినమాత్రాన బ్రాహ్మణుండై రేపటిదినంబున బ్రహ్మహత్యాదికంబు జేసినతోడనే బ్రాహ్మణుండుకాడనుట యుక్తియుక్తము గాకపోవుటయకాక అనేకంబులైన యనర్థంబుల దెచ్చిపెట్టును.

ఇంతియకాదు. గుణకర్మపరీక్షణంబుద్వారా వర్ణనిర్ణయము జేయుటకెవరధికారులు ? ఋషులైనచో ఋషులనెవ్వరు ? వారెందరుండవలెను ? వారిసిద్ధాంతములు సత్యములౌనోకావో ? ఎవనిహృదయంబు వాడెరుంగునుగనుక యెవనిమట్టుకువాడే తనగుణకర్మంబుల విచారించి తానే వర్ణమునకర్హుఁడో నిర్ధారణజేసికొనవలెనన్నయెడల, బ్రాహ్మణయుక్తగుణంబులు లేనప్పటికి బ్రాహ్మణుడననియు క్షత్రియయుక్తంబులైన పరాక్రమాదులు లేనప్పటికి క్షత్రియుడననియు నీవిధముగా కపటముగా నేదోయైహికలాభమునకై చెప్పుకొనుచు దిరుగుట తటస్థమౌను. ధారాళహృదయులైన సత్పురుషులెవ్వరో కొందరు తప్ప మఱియెవ్వరును తాము శూద్రులమని చెప్పుకొననే చెప్పుకొనరు.అంతేకాదు. అప్పుడందరును పాలకినెక్కువారేకాని దానినిమోయువారు మాత్రముండరు. పాలకి " స్థిరోభవ వరదోభవ " అన్నట్లున్నచోటనుంచి కదలదు. ఓహో ! ఈవిధముగా దేశమునందు వర్ణముల నిమిత్తమై స్పర్ధలబెంచి యొకరితో నొకరుతగవులాడునట్లు చేయదలచుచున్నారు కాబోలు నీసంస్కర్తారమ్మన్యులు.

పుట్టుకతోడనే వర్ణముకూడ ఏర్పడుటచే బ్రజలన్యోన్యము ద్వేషింపు

ము దేశంబును క్షీణదశకు దెచ్చుచున్నారని పేరు మొఱలిడుచున్నారు. గుణకర్మంబుల ననుసరించి వర్ణనిర్ణయంబు జేసినయెడల దేశమునకిట్టి దుర్గతి కొంత వని వారియభిప్రాయము. కొంచెము బుద్ధిని వినియోగించి చూచెదరుగాక. ఎవ్వరు బ్రాహ్మణులు, ఎవ్వరు క్షత్రియులు, ఎవ్వరు వైశ్యులు, ఎవ్వరుశూద్రులన్న విషయమైబహువివాదలు కల్గి దేశమంతయు గలహార్ణవంబున మునింగి పోవునని పెరెరుంగరు కాబోలు. పూర్వకాలంబున విశ్వామిత్రుండు తాను క్షత్రియుడయ్యు బ్రాహ్మణు డనిపించుకొనుటకై వసిష్ఠునితో జేసిన ఘోరయుద్ధంబు పురాణములవల్ల దెలియుచున్నది కదా రాజ్యలక్ష్మిని సమస్తవిషయ భోగంబులను విరాగంబుచే బరిత్యజించి యీశ్వరధ్యాన సాగరనిమగ్నుండై యీశ్వరసృష్టికి బ్రతిసృష్టి జేయుసామర్థ్యంబు సంపాదించినవాడైనను విశ్వామిత్రుండు వర్ణవిషయమై యభిమానంబును పోగొట్టుకొన జాలక లోకములనెల్ల గంపము నొందించు సంగర వ్యాపారంబున బ్రవేశించెను. ఇక విషయసౌఖ్యములందు మునిగి తేలుచున్న పామర జన సముదాయంబు జాతివిషయమై పట్టుదల లేనివారై యుందురనియు కలహంబునకు దూరముగానుందురనియు నెట్లూహింప శక్యంబగు ?

మఱియు నెంతో ప్రయాసపడి తపము బ్రహ్మఋషితుల్యు డనిపించుకొనునప్పటికి బ్రహ్మాండమైనది, అట్టియెడ నీనాటి జనశిఖామణులు బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులని సులభముగా ననిపించుకొనశక్తులౌదురు కాబోలు ! శక్తులౌదురేని, వారిబ్రహ్మత్వము మఱియేయితర వర్ణత్వముగాని కేవలమాభాసి కంటేకాని వాస్తవముకాదని చెప్పసాహసింపుచున్నాను.

మఱియు; విశ్వామిత్రునికిగల తపస్సామర్థ్యము విషయ వైముఖ్యము గలవా రెవ్వరో వారితరవర్ణోద్భవులయ్యు బ్రాహ్మణులనిపించుకొన బ్రయత్నించిన బ్రయత్నించుకొందురుగాక. అట్లుకాక కొంచెము భగవద్భక్తి గల్గినతోడనే బ్రాహ్మణుడననియు కొంచెము యుద్ధాభిలాష పొడముటతోడనే క్షత్రియుడననియు; కొంచెము వాణిజ్యవ్యాసంగముండిన తోడనే వై

శ్వాపచనియు ; కొంచెము దాసత్వార్హత్వము కనుపడినతోడనే శూద్రుడన
నియు భావించుకొనుట మాత్రము వెఱ్ఱిమాట.

ఇంతేకాదు జాతివిషయమై యహంకృతివహించుటప్రామరత్వ సూచ
కంబు. వివేకియైనవాఁడును తానీజాతియని వివాదింపబోడు. మఱియు, నవీన
సంస్కర్తలు సమస్తజాతులు సమానగౌరవంబులని యేకదాని ఘోషింపుచు
న్నారు. అట్లైనచో మరలజాతిమీఁదికి వీరేలధ్వజ మెత్తుచున్నారో తెలియ
కున్నది. జాతులు యథార్థముగా సమాన గౌరవంబులు కానిచో, జాతిని
స్థాపనంబునకై ప్రయత్నించుట హేతుయుక్తంబగు. అట్లుగాక, అవిస
మానగౌరవములనియేమనమంగీకరించినయెడల, మఱలవాని పనిమట్టముగ జేయ
బూనుకొనుటకేవలమవివేకము. కాబట్టియన్నిజాతులు ప్రపంచస్థితికి సమాన
ముగానే యవసరమనియు కాబట్టియొక జాతిగౌరవ సహితమై యింకొకటి
గౌరవహీనము గాక సమస్తజాతులు సమానమైన గౌరవమేకలవనియు ప్రజ
లకు మనము బోధించుట న్యాయ్యముకాని జాతులే యుండగూడదనుట స
మంజసము కాదు.

మఱియు వర్ణభేదము సనాతనధర్మచోదితమైనట్లింకొక విషయమును
బట్టి కూడ తెలియవచ్చుచున్నది. బీజప్రాధాన్యముచే దండ్రివర్ణముననుసరించి
పుత్రునివర్ణము నిర్ధారింపవలెనని శాస్త్రమునందచ్చటచ్చట సూచింపబడిన
ది. స్వగుణవిశేషంబుననుసరించియే వానివర్ణము నిర్ధారణీయమైనయెడల, నీ
విధముగా దండ్రివర్ణమపేక్షించి పల్కుటకు గతంబుండనేరదు. అప్పుడు
తండ్రివర్ణము నెత్తుటకే యవకాశముండదు.

ఇక నొక విషయము విచారింతము. బ్రాహ్మణకులోద్భవుఁడొకఁడు సత్పు
రుషుడైనయెడల వానిని సద్బ్రాహ్మణుడనియు బ్రాహ్మణోత్తముడనియు ;
దుర్మార్గుడైనయెడల దుష్టబ్రాహ్మణుడనియు బ్రాహ్మణాధముడనియుమత
గ్రంథములందును నాటకాదులందును పిల్చుటకలదు. కేవలసత్వగు
ణమే బ్రాహ్మణత్వమును నిర్ణయించునేని బ్రాహ్మణుడనిన జాలదా ?

మరల "సత్" అన్న విశేషణముకూడ ఎందులకు? కాబట్టి సద్బ్రాహ్మణుడనుట దోషాశ్రితంబు కావలసివచ్చునుగదా? అటులనే, దౌష్ట్యమున్నప్పుడు బ్రాహ్మణత్వమున కవకాశము లేదన్నచో, దౌష్ట్యమున్నవానిని కేవలము దుష్టుడనిన జాలదా? దుష్టబ్రాహ్మణుడని మరల బ్రాహ్మణుడనుట కవకాశమెక్కడిది? ఐనప్పటికి బ్రాహ్మణాదులకు యుక్తంబులైన గుణంబులు లేని వారలనుకూడ బ్రాహ్మణాదులనుట మతగ్రంథములన్గన్పట్టుచున్నది, కాబట్టి తద్వాక్యముల సమర్థించుటకు బుట్టుకతోడనే వర్ణమేర్పడునని యంగీకరింపక తీరదు.

పురాణాదులందచ్చటచ్చట నొకజాతియందు బుట్టుక గలవాడైనను మరి యొకజాతివాడుగా నెంచబడుట కలదందురేని అది గౌణపరముగాగాని వస్తుతఃకాదు. సింగమునకుండుగుణంబులు కల్గినమనుష్యుని సింహమనుట యెట్లో బ్రాహ్మణగుణంబులు కల్గినశూద్రకులసంజాతుని బ్రాహ్మణుడనుటయు నట్లే. పురుషుని సింహమనిన యథార్థముగా సింహమెట్లుకానేరడో శూద్రునిగాని క్షత్రియునిగాని వైశ్యునిగాని బ్రాహ్మణుడనిన నిజముగా బ్రాహ్మణుండుకాజాలడు,

అటులనే యొకవర్ణమువాడింకొకవర్ణమువాడు కాజాలడు. కాజాలునేని తెనాలిరామలింగని నల్లకుక్క తెల్లకుక్కగా మారియుండును! ఒకవర్ణము శునకము మరియొకవర్ణముశునకముగా మారుట యెట్లనుభవవిరుద్ధమో యొకవర్ణముమనుష్యుడింకొకవర్ణము మనుష్యుడుగా మారుటయునట్లె! ఏలనన వర్ణమీశ్వరసృష్టముగానిమానవసృష్టముగాదు. కాబట్టియే సత్వగుణప్రధానులైనప్పటికి విదురాదులుబ్రాహ్మణులుగాబరిగణింపబడియుండలేదు. విదురుండు సచ్ఛూద్రుడుగా నెంచబడినాడు. కాని బ్రాహ్మణుడుగామాత్రము పిలువబడలేదు. గుణవర్ణవాదమంగీకరించినచో నిట్టియాచారమున కవకాశముండనేరదు. కాబట్టి జన్మననుసరించియే వర్ణమని సిద్ధాంతము.

ఇంతయేల, బ్రాహ్మణాది వర్ణంబులకుశాస్త్రవిహితంబులైన శమముమొ

వ్రైనగుణంబు లేవరియందున్నవో వారాయావర్ణంబులని భావించుకొనిన నది యొకవిధంబుగా బాగుండును. తద్గుణహీనులు మాత్రమట్లనుకొనుట సరిపడదు. కించిద్గుణసాదృశ్యముచే నేకత్వము నిరూపించుటకూడ సమాదరణీయంబు కాదు. ఒకటి రెండు బ్రాహ్మణగుణంబులున్నతోడనే యితరకుల సంజాతుండు బ్రాహ్మణుండు గాజాలడు. కాజాలునేని, మనుష్యతుల్యంబులగు గుణంబులు కొన్నిగలవుగాన వానరంబు మనుష్యజాతిలో జేరవలసివచ్చును; అటులనే గుడ్లగూబ కోకిలకావలసివచ్చును; అటులనే బ్రాహ్మమతము వేదాంతమతము కావలసివచ్చును; అటులనే ఆర్యమతము వైదికమతము కావలసివచ్చును. కాబట్టి గుణవిజ్ఞానవాదమును వాదముకొరకంగీకరించినను గుణవిశేషముల బాగుగగుర్తించి వాని ననుసరించి వర్ణవిభాగము సరిగా జేయుట దుష్కరము. కొందరాధునికులు వేదకాలమున (Vedic period) వర్ణభేదముండి యుండలేదని నుడువుచున్నారు. కాని వేదభాగమైన పురుషసూక్తములోని "బ్రాహ్మణోస్యముఖమాసీత్" అనుమంత్రమందును వేదములోనే యితరస్థలములందును వర్ణభేదము వక్కాణింపబడియుండుటవలన నీవాదము పడిపోవుచున్నది.

వేదకాలంబున జాతిభేదంబు లేదని వాదముకొరకంగీకరించినప్పటికి అది జాతిద్వేషులకేమియు ననుకూలించదు. వేదకాలమున లేదుగనుక నిప్పుడు నుండగూడదనుట కేవలము యుక్తిబాహ్యము. భూతకాలంబున లేనిది వర్తమానకాలంబున నుండగూడదాయేమి? వేదకాలమున ధూమశకటాదులు లేవుగనుక నింకెప్పుడునవియుండకూడదనుటమంచిదా? వేదకాలమున లేని దిప్పుడు నుండగూడదనిన, నప్పుడీ యసంగతసిద్ధాంత దూషితంబులగు నార్యసమాజ బ్రహ్మసమాజంబు లుండి యుండలేదు; అట్టి యభినవమతంబులు మాత్రమిప్పుడేల సమాదరణీయంబులగు? కాబట్టి యేదియైనను పూర్వకాలంబున లేకపోయినప్పటికి బురుషార్థసాధనంబైనచో నిశ్శంకముగా స్వీకరింపనగు నని తేలుచున్నది.

ఇప్పుడు, జాతిభేద మేవిధంబున బురుషార్థసాధనంబని శంకపుట్టవచ్చును. కొందరు జాతిభేదముచేతనే మనదేశము నానాటికి క్షీణత్వమునంది పరరాజులకనేకులకు లోబడవలసివచ్చినదని నుడువుచున్నారు. కాని వీరి మాటసత్యమునకు కడుదూరము. స్వదేశపండితులేకాక పాశ్చాత్యపండితులు కూడ ననేకులీవర్ణభేదమూలముననే హిందూదేశము పేరునకైన నిలచినదనియు లేనియెడల తత్ప్రజలెల్లను నమెరికా మొదలగు దేశంబులందలి యిండియనులు మొదలగువారివలెనే దేశమునకుసంభవించిన దండయాత్రలు మొదలగు నరిష్టపరంపరచే నేవలము నామమాత్రావశేషులైయుందురనియు సిద్ధాంతము జేయుచున్నారు. అనిష్టమైన దానితలపై సకలానర్థములకారణమును త్రోయజూచుట మనుష్యస్వభావమేకదా!

హిందూదేశచారిత్రంబు నిష్కళంకమైన చిత్తంబుతో జదివినవాడెవ్వడును దానిప్రకృతపుహీనస్థితికి గారణంబు జాతియొక్క కట్టుబాటని చెప్ప సాహసింపడు. ప్రజలకు వైరంబులుస్వభావజనితంబులు కావున హిందువులొకరితో నొకరు కలహించుచుండినమాట సత్యము; కాని తద్వైరములన్నియు జాతిభేదప్రకల్పితంబు లనుటమాత్రము సాహసము. రాజ్యలోభత్వము మొదలగు కారణములచే గల్గిన వైరములసంఖ్యకంటెజాత్యభిమానము వలనసంభవించిన వైరముల సంఖ్యబహుస్వల్పతరమని హిందూదేశ చరిత్రప్రకటించుచున్నది. ప్రతివైరమును జాత్యభిమాన జనితమనుట గొప్పతప్పు. మతవిషయమై హూణదేశమునందెన్ని ఘోరయుద్ధములు జరిగెనో యెవ్వడెరుంగడు ? హూణదేశముకంటెను జర్మనీమున్నగు దేశములకంటెను హిందూదేశమునందు జాతివిషయమైకాని మతవిషయమైకాని మిక్కిలితక్కువగా యుద్ధములు సాగినవన్నమాట ముఖ్యముగా జ్ఞాపకముంచుకొనవలసినది. అట్టిదేశములెవ్వియు దస్యూలముచే బాధకాలేదని యొప్పుకొనినయెడల నిక హిందూదేశము మాత్రము జాతిమతవైరములమూలమున హీనస్థితి వచ్చినదనిచెప్పుట యెట్లు న్యాయసమ్మతమగును ? అంతియ కాదు. హిందూదేశముయొక్క యొకరా

జధాని (Presidency.) యొక్క స్వల్ప భాగమాత్ర పరిమితమైన యింగ్లాండు దేశమునందే మతాభిమానమువలన ననేకఘోర యుద్ధంబులై రక్తము నదీరూపంబున బ్రవహించియుండగా నీకమహాభూఖండంబనదగుభరతఖండంబునందెంత భయంకరంబుగా రక్తస్రావమై యుండవలెనో మఱల జెప్పవలయునా ? కాని అట్లుకాలేదు ! హిందువులుసర్వ మతానుకూలురని స్థిరీకరించుటకీయంశంబె చాలును. కాబట్టి మన దేశముయొక్క హైన్యము నకు జాతిభేదపద్ధతి కారణమనుట మూఢజనప్రలపితమై యున్నదికాని వేరుకాదు.

కొందరు మనుష్యాధములు జాతినే పురస్కరించుకొని దురభిమానముచే నితరజాతులవారిని ద్వేషించి వారితో గలహించుచుందురన్నమాట మరచినవాడగాను. వారిదుష్టప్రవర్తనంబునకు రాక్షసస్వభావ జనితదుష్టప్రవృత్తియే కారణంబుగాని జాతిభేదంబుగాదు. పరులద్వేషించుస్వభావము గలమానవరాక్షసుడు జాతిభేదమున్నను లేకపోయినను ద్వేషింపకమానడు. ద్వేషించునుగాన జాతిభేద ముండగూడదనుట యసమంజసంబు. దుర్మార్గుడు పరుల ధనాధిక్యము జూచి యోర్వలేడు. తన్మాత్రమునవారు ధనంబు బరిత్యజింపవలెననుట న్యాయ్యంబగునా ? అటులనేయొకజాతి వాడింకొక జాతివానిని చూచిద్వేషింపవచ్చును ; తన్మాత్రమున జాతినే విసర్జింపుమనుట యుక్తమా? కానేరదు. పురుషులకుద్వేషోద్బోధకం బేదికాదు ? ప్రపంచమున ధనధాన్యాదుల తారతమ్యమును అధికారాదుల తారతమ్యమును దుర్జనునిద్వేషానలంబునుద్దీపింప జేయుచునే యుండును. అట్టితారతమ్యమే శూన్యమైనచో బ్రపంచవ్యాపారమే సాగకుండును.

ఈజాతిభేదము ప్రపంచమున కేమిలాభము జేయుచున్నదని ప్రశ్నించినయెడల, తద్విహితంబులైన కర్మంబులజేయుటవలన మనుజునిమనంబు నిర్మలంబై శమదమాదులు సమకూరును. దానివలన జ్ఞానసంపాదనంబునకును తన్మూలమున మోక్షసుఖప్రాప్తికిని యోగ్యుండగును. ఇది పారమార్థికంబైన

ప్రయోజనంబు లౌకికంబైన ప్రయోజనంబుకూడగలదు ఎట్లన, ఏవర్ణంబున కేధర్మంబులు విహితంబులో యాధర్మంబులాచరించుచుండుటవలన నన్నివృత్తులకై పరువిడనక్కరలేకుండ ఎవరివృత్తులు వారికేర్పడి చిత్తంబునకు శాంతిగల్గి ప్రపంచమునందు జీవనోపాధికై బహుప్రయాసం బక్కరలేకుండ స్పర్థలు పోటీలుపోయి సుఖజీవనము సంప్రాప్తమగును.

వర్ణవ్యవస్థ లేదేని ధర్మవ్యవస్థ లేకపోవును. అనగా, ఏయేధర్మంబు లేయేవర్ణములవారాచరింపవలెనో తెలియకుండును. వర్ణముండినగదా తద్యుక్తధర్మంబు లాచరింపగల్గుట! ఒకవర్ణమువాడింకొకవర్ణమువాని ధర్మంబులాచరించుట వర్ణసంకరమందు సంభవించును. అట్లు పరధర్మాచరణంబువలన పైనచెప్పబడిన లౌకికపారమార్థికఫలంబుల బోగొట్టుకొనినవాడేకాక ప్రత్యవాయంబుగూడ బొంది నరకాదులనుభవించునని "పరధర్మోభయావహః" మొదలగు గీతావాక్యములు ఘోషించుచున్నవి. అర్జునుండు కూడ "సంకరోనరకాయైవకులఘ్నానాం కులస్యచ" అనుశ్లోకమునందును అటుపిమ్మటి రెండుశ్లోకములందును వర్ణసంకరము నరకాదుల దెచ్చిపెట్టునని వక్కాణించియున్నాడు. కాబట్టి స్వధర్మము నాచరింపక పోవుటయు బరధర్మము నాచరించుటయు గూడ దుఃఖావహంబులని స్పష్టము. ఇట్టిస్వపరభేద జ్ఞానంబునకు వర్ణభేదమాధారమని కూడ స్పష్టము.

స్వధర్మమనగా స్వస్వభావమున కనుగుణమైన ధర్మమని భగవద్గీతలయందలి 18 వ యధ్యాయములోని 59, 60 శ్లోకముల వల్లనభిప్రేతంబని చెప్పుదురేని, అట్టిస్వస్వభావము స్వవర్ణముననుసరించియే యున్నదని ప్రత్యుత్తరమిచ్చుచున్నాను. ఏధర్మమాచరణీయము? స్వధర్మము. స్వధర్మమననేమి? తనస్వభావములేక ప్రకృతిచే సూచింపబడినధర్మము. అట్టిస్వస్వభావముదేనిచే సూచింపబడినది లేక దేనికనుగుణమైనది? స్వవర్ణముచే సూచింపబడినది; స్వవర్ణమునకనుగుణమైనది. స్వవర్ణమన నెయ్యది? తన జనకుని వర్ణమేదో అదే. కాబట్టి స్వభావనియతమైన ధర్మమన

స్పృశుల నియతమైన ధర్మమని యర్థము.

వంశములో పూర్వులచే నేధర్మమాచరింపబడినదో యాధర్మమే యా
ధునికులుకూడ నాచరింపవలెననుటకు ప్రమాణమేమని ప్రశ్నించినయెడల, నితి
హాసపురాణాదులలో బలుతావుల రాజఋషిచరిత్రములందు "నీపూర్వులీవిధ
ముగా నడచినవారు; నీవును వారిమార్గముననే నడువవలసినది. వారీధర్మము
లనాచరించెడువారు. నీవునట్టి ధర్మములనే యాచరింపవలెను" ఈవిధము
గా ఋష్యాదులితరులకు బోధించునట్లు చూపట్టుచున్నది. ఒకజాతిలోని
పూర్వులాచరించిన ధర్మములను మనముకూడ నాచరించుట యుక్తమని గ్రం
థముల యభిప్రాయము కాదందురేని, పైనుదాహరింపబడిన బోధనలవంటి
బోధనలుండుటకు గతంబుండనేరదు. హిందూమతమునకు బర్యాయపదమైన
సనాతనధర్మముయొక్క వ్యుత్పత్త్యర్థమే ప్రాచీనమార్గానుసరణీయతనుదృ
ఢీకరించుచున్నది. మరియు, స్వవర్ణసూచితమైన ధర్మముగాక; స్వస్వభావ
సూచితమైన ధర్మమే అనుసరణీయమని యభిప్రాయమున్నచో "నీస్వభావ
ము నిన్నేకర్మ జేయుమని ప్రేరేపించిన నాకర్మనేచేయుము." అని చెప్పుట
కుమారుగా "నీవర్ణమునకే కర్మయుచితమో యాకర్మంబే చేయుము. నీవర్ణ
ములో ప్రముఖులైన ప్రాచీనులేధర్మంబుల నాచరించెడివారో ఆధర్మంబుల
నే నీవుకూడ ఆచరింపుము" అని చెప్పుట కెంతమాత్రము అవకాశముండదు.

అంతియకాదు. నీస్వభావము ప్రకారము నడచుకొమ్మనుట కేవలమన
వసరము. అట్లు విధించుట నిరర్థకంబు. ఎవనిస్వభావము ననుసరించి వానికి
బ్రవర్తించుట నైసర్గికంబు. కాబట్టిస్వభావమైనదానినే శాస్త్రము మరలవి
ధించుచున్నదనుట కడు నవివేకము. ప్రకృతి ప్రేరేపించిన మార్గమవలంబిం
చుట ప్రాణులకు స్వభావమే యైనప్పటికి తన్మార్గము మంచిదికాదను బుద్ధి
చే విసర్జింతు నేమోయన్నభయముచే నట్లు విధించుట యుపపన్నమందురేని,
అదిసరికాదు. ఏలన నొకనికి దొంగిలించుట స్వభావమైనప్పుడు తత్స్వభావ
మున కవిరోధముగ నడువవలసినదికాబట్టి దొంగిలింపుము శాస్త్రము విధిం

చునట్లగును. జారత్వము స్వభావచోదితముగనుక జారత్వము యోగ్యమే యనియు పాణిపీడనంబు స్వభావచోదితంబుగనుక పాణిపీడనంబు కర్తవ్యమేయనియు శాస్త్రము సమ్మతించినట్లగును. ఇంతకంటె నీచమైన బోధనే శాస్త్రంబును చేసియుండదు. హిందూమతము నిజముగా నిట్టి తుచ్ఛమతమే యైనచో దానిని ఖండించి నిర్మూలము జేయుట కెవ్వని బుద్ధియుద్యమింపదు?

ఇకనొక విషయము విచారింతము. స్వభావమే ప్రమాణమైనయెడల, మఱలవేదములేల, స్మృతులేల, పురాణములేల? వీనితో నేమిప్రయోజనము? తద్గౌరవమెక్కడ? తత్పఠనప్రయాసంబెందుకు? "సత్యంవదధర్మంచర" మొదలగువిధు లేప్రయోజనంబుకలవి? నాస్వభావమునన్న సత్యమ్ము బలుకుమని ప్రేరేపించినప్పుడు స్వభావముప్రకారమే! ప్రవర్తించుట విధియైనయెడల మఱలసత్యము బలుకుమను విధివాక్యమున కేమియవకాశంబుకలదు? ఆవిధివాక్యములు తత్ప్రకార మాచరించువారలకే యుద్దేశింపబడినవందురేని, తత్ప్రకారమాచరించని స్వభావముకలవారల నుద్దేశించి పల్కినవాక్యములు మాత్రమేల లేకపోవలె? స్వభావముగానే సత్యముపల్కి ధర్మము చరించెడువానికి మరలనట్లు విధించుటవల్ల నేమిఫలము? ఎవని యిష్టముప్రకారము వానిని బ్రవర్తింపుమనిన నికవిధి నిషేధముల యేర్పాటునకవకాశముండదు; విధినిషేధములున్నప్పుడు స్వచ్ఛందప్రవృత్తికవకాశముండదు.

మఱియు భగవద్గీతల యందలి 16 వ యధ్యాయములోని 23, 24 శ్లోకములు కార్యాకార్యవ్యవస్థితి యందుశాస్త్రముప్రమాణముకాని యిచ్ఛప్రమాణముకాదనియు శాస్త్రవిధిని తిరస్కరించియు స్వేచ్ఛగా సంచరించువా డైహికపారమార్థికసుఖభ్రష్టు డగుననియు విస్పష్టముగ వక్కాణింపుచున్నవి.

ఆశ్లోకము లేవియన, శ్లో॥ యశ్శాస్త్రవిధిముత్సృజ్యవర్తతే కామకారతః। నససిద్ధిమవాప్నోతి నసుఖంనపరాంగతిం॥23॥ శ్లో॥ తస్మాచ్ఛాస్త్రంప్రమాణంతే కార్యాకార్యవ్యవస్థితౌ। జ్ఞాత్వాశాస్త్రవిధానోక్తం కర్మకర్తు

మిహార్హా సి॥24॥'

'స్వభావనియతం కర్మకుర్వన్నాప్నోతికిల్బిషం' అనుగీతావాక్యము చెప్పిన స్వభావముచే ప్రేరేపింపఁబడిన హింసాదికర్మంబు లాచరింపఁబడినను ప్రత్యవాయప్రదంబులు కావందులేని అది యనుపపన్నంబు. ఏలన, దానితరువాత నున్న శ్లోకమునందలి 'సదోషమపినత్యజేత్' అనువాక్యము నందభిప్రేతంబైన దోషము సామాన్యమైన హింసవంటి దోషముగాక, వర్ణవిహితమైన కర్మనంటుకొనిన దోషము. దోషము రెండువిధములు. అధర్మముగా నొకనిహింసజేయుటవంటిది యొకవిధమైన దోషము. ధర్మయుద్ధమందు శత్రువులకు హింసజేయుటవంటిది యింకొకవిధమైనదోషము. ఈ రెండవవిధమైనదోషము నాల్గువర్ణములకు విహితంబులైన కర్మంబులందును కలదు. ఎట్లన, బ్రాహ్మణునకు యజ్ఞాదికర్మంబులందు హింసారూపమైన దోషము; వైశ్యునకును శూద్రునకును కృష్యాదికర్మంబు లందునదోషము కలదు. ఐనప్పటికి నట్టిదోషము వారి కంటు సేరదు. విషములో బుట్టినపురుగు నావిషమెట్లు బాధింపసేరదో ఆవిధంబున నే వర్ణమునఁ బుట్టినవానికి తద్విహితములైన కర్మలయొక్క దోష మంటు సేరదు. ఈపైదృష్టాంతము శంకరాచార్యులవలన గీతాభాష్యమునం దీయబడినది. కాఁబట్టి భగవద్గీతాదుల నాధారము జేసికొని వర్ణము జన్మతోడనే కల్గినది కాదనియు గుణవిశేషములచే నేర్పడుచున్నదనియు జెప్పవీలులేదు.

కొందరు, గుణవిశేషములనుబట్టివర్ణభేద మనిసిద్ధాంతముజేయుటకు వజ్రసూచికోపనిషత్తును ప్రమాణముగా నిచ్చుచున్నారు. అది సరికాదు. ఎందువల్లననఁగా తద్వాక్యములు కేవలము బ్రహ్మజ్ఞానులశ్లాఘించుటకును బ్రహ్మజ్ఞానసంపన్నుల సర్వోత్కృష్టతనిరూపించుటకు నుద్దేశింపఁబడినవేకాని వర్ణము జన్మతో నారంభమగునను అంశంబును విరోధించుటకుగాదు. ఈవిషయము బ్రాహ్మణేతరుల సద్ధారణ జేయక మొదటినుండి తమవఱకును బ్రాహ్మణప్రశంసనే చేయుచుండుటచేతను తమకుబ్రాహ్మణులన నిట్టివారం

ని సిద్ధాంతీకరించుటచేతను సువ్యక్తమగుచున్నది. అట్లుకాదని వాదముకొఱ
కంగీకరించినను, తత్సిద్ధాంతము సర్వశ్రుతిస్మృతిపురాణేతిహాసవిరుద్ధముగా
న దుర్బలమై నిరసనీయమైనది. అనేక ప్రబల ప్రమాణము లుండఁగా, త
ద్విరోధార్థబోధకం బగువజ్రసూచికోపనిషత్తొక్కటియే ప్రమాణముగ
నెట్లంగీకరింప నగును? ఇంతేకాదు. వజ్రసూచికోపనిషత్తు కలకత్తానగరం
బున నొకవంగదేశీయపండితునిచే నూతనముగా వ్రాయఁబడెనని ఇండియను
రివ్యూ (Indian Review) యొక్క యొకసంచికయందు వ్రాయఁబడె
ను. ఈమాట నిజమైనయెడల నది ప్రాచీనోపనిషద్గణములో జేరనేరదు;
కాన తత్ప్రామాణ్యం బుత్తమపక్షములోనిది కాఁజాలదు.

కొందరు పండితమ్మన్యులు, సృష్ట్యారంభమున వర్ణభేదము లేదు,
కాఁబట్టి యిపుడు కూడ జాతిభేద ముండకూడదని నుడువు చున్నారు.
పూర్వకాలమున గొంత కాలము జాతిభేదము లే దనియంగీకరించినను పిమ్మ
ట నదివచ్చుటకుఁ గారణమేమనీ వీరి నడుగుచున్నాను. నానాఁటికి హిం
దూమతము క్షీణదశకు వచ్చి తత్సంప్రదాయము ప్రజలు మఱచినా రౌట
చేతను దురహంకారాదులు వారికిఁ బ్రబలుట చేతను చాతుర్వర్ణ్యము జనిం
చిన దందురేని అట్లుభావించుట కేమియాధారము కలదు? ఏమియు నా
ధారము లేనిమాటసత్యము; కాఁబట్టి మనప్రతిపక్షు లూహించిన హేతు
వంగీకార్యముకాదు. మఱి నిజమైన హేతువిశేషం బేదియని ప్రశ్నించిన
యెడల, ప్రజల కనుభవము క్రమక్రమముగా నతిశయించి ప్రపంచస్థితికి
జాతిభేద మగత్యమని దృఢముగా దోఁచుటచేతనని ప్రత్యుత్తరంబు నిచ్చు
చున్నాను. లేదా, ప్రప్రథమంబునఁ బ్రజలు సత్వగుణప్రధానులైయుండి
బ్రహ్మధ్యాననిమగ్నులై ప్రపంచవిస్మృతి కలవారై యుండుటచేత వర్ణవిభా
గ మవసరముగాఁ గాన్పింపక, క్రమక్రమముగా రజోగుణ తమోగుణ ప్ర
ధానులైన పురుషులు బయలుదేరుట చేత నప్పుడు వర్ణవిచక్షణ అవసరము
గాఁ దోఁచి అట్లు చేసిరనియు నూహింప నగు. కాఁబట్టి సృష్టియొక్క యా

రంభమున గొంత కాలము వర్ణవ్యవస్థ లేదన్నను తదనంతరమది సనాతన ధర్మసంప్రదాయవిస్మృతి వలన వచ్చియుండక వర్ణవిభాగము లాభకర మని దృఢముగా ననుభవము మీద దెలియుటవలన మాత్రమే వచ్చి యుండెనని సిద్ధమగుచున్నది.

కొందరు నవనాగరికులు వర్ణపద్ధతి పూర్వకాలంబునకుఁ దగియున్నను స్థితిగతులు మిక్కిలి మారినందువలన వర్తమానకాలంబునకు సరిపడదని పలుకుచున్నారు. కాని అట్లు కాదు ఏలన, గొన్ని స్థితిగతులు మాత్రమే మారినవిగాని సమస్తస్థితిగతులు మారలేదు. ఏ స్థితిగతులు పూర్వకాలమునందుండగా వర్ణాశ్రమాచారపద్ధతు లగత్యంబులు నత్యాజ్యంబులై యుండెడివో ఆస్థితిగతు లిప్పటికిని కలవు ; కాన వర్ణాశ్రమాచారపద్ధతు లిప్పటికి నగత్యంబులు నత్యాజ్యంబులే. వర్షఋతువు వచ్చినది కాఁబట్టి భోజనము చేయఁగూడదనిగాని ఆకాశమెత్తుగానున్నది కాఁబట్టి స్నానముఁ జేయఁగూడదనిగాని చెప్పుట యెంతరసవంతముగా నుండునో ఆంగ్లేయుల పరిపాలన కాఁబట్టి వర్ణభేదముండఁగూడదనిగాని విద్యుత్ శక్త్యాదులజ్ఞానము కలుగుచున్నది కాఁబట్టి వర్ణమక్కరలేదనిగాని నుడువుట అంతరసవంతముగా నుండును. కొబ్బరిచెట్టెందుకెక్కితివి. దూడగడ్డికొరకు ? వర్ణాశ్రమపద్ధతుల నెందుకుఁ దృణీకరించితివి ? ఆంగ్లేయులప్రభుత్వముగనుక ! ఇట్టితర్కము సరిపడదు, కాఁబట్టి వర్ణాశ్రమపద్ధతులుండుటకు వీలుజిక్కనివ్వని ప్రతిబంధకము లెవ్వియు దేశమునందు లేవని సిద్ధము.

కొందరు నవనాగరికులు లోకములో నితరదేశములలో నెక్కడను కాన్పింపక హిందూదేశమునందుమాత్రమే వర్ణాశ్రమపద్ధతులు చూపట్టుచున్నవి గనుక నవి భగవన్నిర్మితములుగాక కేవల మనుష్యనిర్మితము లనియు అందువలన వానిని పరిత్యజింప వలెననియు వాదించుచున్నారు. కాని వీరి వాదము నిలువదు. ఇతరదేశములందెక్కడలేనే లేవని చెప్పుట మొదటితప్పు. ఎందువల్లనన, బశ్చిమఖండదేశములలోని జనులయందుకూడ పూర్వకాలము వర్ణ

భేద ముండియున్నట్లు పాశ్చాత్యపండితులు సప్రమాణముగ వెల్లడించుచున్నారు. పారశీకులం దిప్పటికి వర్ణాశ్రమచిహ్నంబులు కొన్నికొన్ని కాన్పించుచున్నవి. ఇతరదేశములం దెచ్చటలేవుగనుక హిందూదేశమందు నుండగూడదనుట రెండవతప్పు. అట్లనుట యాంగ్లేయదేశమునందుసింగములు లేవుగనుక నాఫ్రికాదేశమందు నుండగూడదనున ట్లుండును. భూభాగముయొక్క బహుప్రదేశములందు ఆరోరాబోరియాలిస్ (Aurora Borealis) అనువిచిత్రజ్యోతిదృశ్యముగాదు గనుక లాప్లాండు మొదలైన ప్రదేశములందును ఉండకూడదు కాఁబోలు! కాఁబట్టి యితరదేశములం దెక్కడను జాతిభేదము లేకున్నను హిందూదేశమం దుండుటన్యాయసమ్మతమే. మరియు, సమస్త దేశములందును లేక హిందూదేశమునందు మాత్రమే యున్నది కాఁబట్టి భగవన్నిర్మితము కాదనుట మూఁడవతప్పు. ఏలన, పైదృష్టాంతములలోని సింగమును, ఆరోరా బోరియాలిసును భగవన్నిర్మితములు గాకపోవలసివచ్చును కాని యవిభగవన్నిర్మితములే. చాతుర్వర్ణ్యంబును భగవన్నిర్మితమే ఇందుకు ప్రమాణములు 'బ్రాహ్మణోస్యముఖమాసీత్' ఇత్యాది శ్రుతులు 'చాతుర్వర్ణ్యం మయాసృష్టం' ఇత్యాదిస్మృతులును కలవు. మరియు భగవన్నిర్మితముకాదు. గనుక త్యాజ్య మనుట నాల్గవతప్పు. ఏలన నప్పుడుగృహము మొదలైనవి ఈశ్వరసృష్టిలోనివిగాక మనుష్యసృష్టిలోనివిగనుక వాని నన్నిటినిత్యజింపవలసివచ్చును. ఈశ్వరసృష్టమైనమాత్రాన స్వీకరణీయమైనచో సర్పవృశ్చికాదు లీశ్వరసృష్టిలోనివి. కాఁబట్టి స్వీకరణీయంబులే కావచ్చును! లాభకరమా కాదా యనుసంశము బాగుగ మనకుపయోగించును ; కాన యీశ్వరసృష్టమా మానవసృష్టమా యనివిచారించుట అంతగా నుపయోగించదు. కాఁబట్టి భగవన్నిర్మితము కాదని యంగీకరించినప్పటికి వర్ణభేదము మనచేఁ బాటింపఁబడుటకు యోగ్యమే. మరియు, మనుష్యనిర్మితమైనది గనుక విసర్జనీయమనుట పైహేతువులచేతనే యైదవతప్పు.

కొందరు నవనాగరికులు జాతిభేదము నాగరికత బాగుగాలేనికాలము

న బోడనూపు ననియు నాగరకత మెండుగా గల్గిన యిక్కాలమున నది హా స్యాస్పదముకాన విడువదగిన దనియు నుడువుచున్నారు. కాని వీరి వాదమే హాస్యాస్పద మగుచున్నది. వీరినాగరికతయే హాస్యాస్పదంబు. నాగరికతయ న వీరియభిప్రాయమేమో ? పరులవేషభాష లవలంబించి ధూమశకటంబుల లోఁ బ్రయాణంబుసల్పినమాత్రముననను మధుమాంసాదుల దుష్పూరోదరంబుల లఁ బూరించిన మాత్రముననను సజ్జనధిక్కారంబుఁ గావించుచు మేమేసర్వజ్ఞు ల మని విఱ్ఱవీగుచు యథేచ్ఛముగా విహరించుచుండిన మాత్రముననను నాగరిక త వీరి కబ్బినది కాఁబోలు !ఆధునికులమైనమనము ప్రకృతిశాస్త్రమునం దెంత (కాదు, ఈప్రకృతిశాస్త్రపాండిత్యమైనను మనకులేదు పాశ్చాత్యులకుగాని!) పరిశ్రమజేసినవారమైనను అధ్యాత్మశాస్త్రమునందు మనపూర్వులు తీసికొనిన పరిశ్రమలో సహస్రాంశమైన దీసికొనుచుండ లే దనుట నిర్వివాదాంశము మన ప్రకృతిశాస్త్రనైపుణ్యమును పూర్వులపారమార్థికశాస్త్రనైపుణ్య మున కెంతమాత్రము సమానము గాదని నిశ్శంకముగా నొక్కిచెప్పగలను. పారమార్థిక విషయంబులు లౌకికదృష్టితోఁ జూచిన నెట్లుహాస్యాస్పదంబు లో లౌకికవిషయంబులు పారమార్థికదృష్టితోఁ జూచిన నట్లే హాస్యాస్ప దంబులు కాని, పారమార్థికదృష్టియే సత్యనిర్ధారణమందు ప్రమాణము. వ్యాధిలేని దృష్టియే ప్రమాణము. కాని తిమిరరోగయుక్తమైన చూపుకా దు. ఆస్తిక్యవిహీనులైన నవనాగరికులు ప్రాచీనుల మతసిబంధనలఁ జూ చి యపహసింతురు. కాని, ప్రాచీనులకు వీరిచేష్టలే నవ్వుపుట్టించునన్న మాట యెరుంగరు.

మరియు ప్రాచీనుల యుపదేశంబు లన్నియునాగరికతాశూన్యము లైనచో తండ్రిమాట కొమరుండు మన్నింప నక్కరలేదు. ఏలన తండ్రిక న్నకొమరుండు తరువాతఁ బుట్టినవాఁడు గాఁబట్టి యెక్కువనాగరికత గల కాలమునం దుద్భవించినవాఁడు. అటులనే భగవంతుఁ డున్నాఁ డ నునమ్మకము పూర్వకాలమునం దుండెడిది కాబట్టి నాగరికులగు లిక్కా

లంబున నది సన్మతముకా నేరదు అటులనే నీతిశాస్త్రము (Ethics) ప్రాచీనపురుషప్రణీతము కాబట్టి అది పరిష్కృతజనసమాదరణీయంబు కాజాలదు. కాబట్టి జాతిభేదము పూర్వకాలమున బయలుదేరిన దన్నవ్యాజమున ననాగరికతాసూచకం బనితృణీకరించుట యుక్తియుక్తముకాదు. నీతిశాస్త్రము మొదలైనవి శాశ్వతస్వభావము కలవిగనుక నిప్పటికిని ఉపాదేయము లన్నయెడల వర్ణవ్యవస్థయు నట్లే సర్వదా యుపాదేయంబని సమాధానము.

కొందరు, జాతిభేదము లుండుటవలన నన్నివర్ణముల వారు సమావేశమై ఏకీభవించుటకు వీలులేకపోవుటచేత రాజ్యకృత్యంబులం దసమర్థులై స్వరాజ్యమును (Self-Government) పోఁగొట్టుకొందురని వాదించుచున్నారు. కాని వీరివాదము నిరాధారము ఏలన నేకీభావమున కేకజాతిత్వ ముండితీరవలె నన్నవిషయ మనుభవవిరుద్ధమని దేశచారిత్రలు స్ఫుటీకరింపుచున్నవి. ఏకజాతిత్వ మున్నప్పు డేకీభావము సులభసాధ్య మన్నమాట సత్యము. కాని, ఏకజాతిత్వములేనప్పు డేకీభావ మసంభవ మనుటమాత్ర మనుభవవిరుద్ధము. నిజముగా నసంభవమే యైనయెడల, జర్మనీ మున్నగు దేశములందలి భిన్నజాతులజను లన్యోన్య మేకీభవించి యేకకుటుంబము (Nation) వారై స్వరాజ్య మనుభవించుట కెట్లు వీలుండును? ఐనను జర్మనీ, ఇటలీ, అమెరికా మొదలగు దేశములందలి జనులు పలుతెగలు కలవారైనప్పటికి స్వరాజ్యసంపత్తిగోల్పోయిన వారు కారని చూచుచునేయున్నారముకదా. ఇక జాతిభేదము హిందూదేశమునందు మాత్రము స్వరాజ్య సంప్రాప్తికి ప్రబల ప్రతిబంధక మెట్లు కాఁగలదు?

ఇంతేకాదు, ఏకపంక్తిని భోజనాదులు సల్పినంతమాత్రమునఁ గాని యొకరితో నొకరు వివాహసంబంధములఁ గల్పించుకొన్నంతమాత్రమునఁగాని యైకమత్యము కుదిరి జనులు వైరముల విడిచి యుందురని చెప్పుటకు శక్యము కాదు. ఆవిధముగా నైకమత్యము తప్పక కుదిరిన పక్షమున వర్ణభేదమును మాన్పించుట క్షేమకర మగును. అట్లుకానప్పుడు వర్ణభేదము తీసివేయుట

లాభ గుళేనిపని. ఏకపంక్తినిభుజించుట వివాహసంబంధములం గలుపుకొనుట తప్పకయైకమత్యము నే కల్గింపసమర్థములైనచో నొకయింటిలోనే పుట్టిపెరిగిన సహోదరుల కన్యోన్యము గర్భశత్రుత్వ ముండుటకుగలకారణంబేమి? అటులనే, బంధువర్గంబునందెల్ల ననివార్యంబులైన వైరంబులు కల్గి యొకరితో నొకరు పోరాడుటకు కారణంబేమి చెప్పుదము? "Familiarity breeds contempt" అను న్యాయము చొప్పున నన్నివర్ణముల నొకటిగాఁ జేర్చుట వలన నైకమత్యమునకు మారుగా వారిలోవారికి ద్వేషము లతిశయించునేమో!

వర్ణభేదంబు మాన్పించుటవలన దేశమునం దైకమత్యము తప్పక సిద్ధించునని వాదముకొరకంగీకరించినను వర్ణభేదము లేకపోవుటవలన నైకమత్యముమూలముగా స్వారాజ్యసిద్ధియను నశ్వరమైన లాభముకంటె హిందూమతమున కాధారభూతమైన వర్ణపద్ధతి నశించుటవలన దేశమునకు సంభవించెడు స్వారాజ్యసిద్ధిలభింపక పోవుట యనునష్ట మధికతరము కాఁబట్టి జాతిభేదంబుజంపివేయుట శ్రేయస్కరంబుకాదు.

కొందరు పండితమ్మన్యులు, హిందూమతమందలి వేదాంతభాగము మాత్రి మచ్చముగా హిందూమత మనియు వర్ణాశ్రమములతోకూడిన తదితరమైన భాగ మంతయు నిజమైన నిర్మలమైనహిందూమతము కాదనియునూత్నకల్పిత మనియు కాఁబట్టి వర్ణాశ్రమాచారపద్ధతులు పరిత్యజింప వలెననియుఁ జెప్పుచున్నారు. వేదాంతేతరమైన భాగము హిందూమతములోనిది కాదనుట మొదటి కల్ల. నిర్మలమైనది కాదనుట రెండవది. నూత్నకల్పిత మనుటమూడవది. పరిత్యజింప వచ్చుననుట నాల్గవబొంకు. పరిత్యజింప వలెననుట యైదవదోషము.

హిందూమతము కర్మకాండ జ్ఞానకాండ యనుకాండద్వయసమన్వితమైనదని లోకమునందెల్ల తెల్లమేకదా.

మరియు నీకర్మకాండయందు వర్ణాశ్రమంబు లంతర్భూతంబులైనవన్న విషయంబు విజ్ఞాతంబేకదా. కర్మకాండస్వీకరణీయమగునా కాదా? స్వీక

రణీయమేని తద్గర్భితవర్ణాశ్రమంబు లెట్లు స్వీకరణీయంబులు కావు? కర్మకాండస్వీకార్యము కాదందురేని, జ్ఞానకాండమాత్రమెవ్విధంబున స్వీకరింపనగును? జ్ఞానకాండ యుపాదేయమందురేని కర్మకాండమాత్రమేలగాకపోవలె? కర్మకాండకంటె జ్ఞానకాండ పిమ్మటవచ్చినదికాబట్టిజ్ఞానకాండయొక్క ప్రామాణ్యమే బలవత్తరమయినదని వాదింతురేనిజ్ఞానముకన్న కర్మప్రథమంబున వచ్చియుండుటచేత గర్మకాండ జ్ఞానకాండకు సాధనప్రాయమని మాత్రము చెప్పుటకేమియాక్షేపంబు? కర్మకాండ, జ్ఞానకాండయందు ఖండింపబడి పూర్వపక్షము చేయబడియున్నందున గర్మకాండ ప్రమాణముకాదందురేని వర్ణాశ్రమంబులు ఖండింపబడియుండలేదు గనుకను జ్ఞానోత్పత్తికి బరికరంబులుగా బరిగ్రహింపబడియున్నవి గనుకను వానిని పరిత్యజింపవలెననుట ప్రమాదము. ఇందుకు ప్రమాణములనేకములు కలవు.

కొందరు జాతిభేదపద్ధతి సాంఘికపద్ధతి (Social Institution) కాని మతసంబంధమయిన పద్ధతికాదనియు నందుచేత జాతిపద్ధతినిమనయిష్టానుసారము మార్చుటకుగాని మాన్పించుటకుగాని మనమధికారులమనియు వాదించుచున్నారు, కాని వీరిట్లు వాదించుటకు మతజ్ఞానశూన్యతయే కారణము. మతమన వీరియభిప్రాయమేమో? ఏకేశ్వరుగూర్చియు నంతరాత్మగూర్చియు చక్కగా ప్రసంగించుటమాత్రమే మతముగాబోలు! వర్ణాశ్రమపద్ధతులు మతసంబంధమయినవి కావని చెప్పుటకే ప్రమాణములు కలవో వానినుదాహరింతురుగాక. ఈపద్ధతులు నాస్తికమతసంబంధమయినవి కాని మాటనిజము. అటులనే నాస్తికమతసమానములయిన కొన్ని యభినవమతములలో సంబంధముకలవి కానిమాటసత్యము. కాని హిందూమతసంప్రదాయములోనివి కావనుటమాత్రము హిందూమతమెరుంగకుండుటయే.

మరియు గుణములేక, వృత్తులవలన వర్ణమను వాదముకూడ సంప్రదాయవిరుద్ధము. ఏలన వీరివాదము ప్రకారముపాశ్చాత్యులు రాజ్యతంత్రములందు బహు నేర్పరులుగాన క్షత్రియులని తేలుచున్నదికదా. కాబట్టి

క్షత్రియవంశమునకెల్ల తేజోమణియనదగుచిత్తూరు (ఉదయపురపు) మహారాజా తనకొమరిలను పాశ్చాత్యులకిచ్చి వివాహముచేసి వారికూతురు దాను వివాహము జేసికొనవలెను ! ఎందుచేత ? రాజపుత్రులు పాశ్చాత్యులును క్షత్రియులేకాబట్టి. మొగలాయీలుకూడ క్షత్రియులేకదా. అయినప్పటికి నుదయపురపు మహారాజు తనపుత్రిక మొగలాయిచక్రవర్తికిచ్చి అతని పుత్రికను తాను స్వీకరించలేదు. ఇదెందుచేతనో మన ప్రతిపక్షులు సమాధానము జెప్పెదరుగాక. ఇట్టిపని తన క్షత్రియత్వమునకు కళంకము దెచ్చిపెట్టునని యేకదా. జయపురము జాడ్పురము మొదలగు దేశముల రాజులు మొగలాయిచక్రవర్తితో బాంధవ్యముఁ గల్పించుకొనుటచేతనేకదా వారినందరిని ఉదయపురపురాజు కడుహీనులుగాను క్షత్రియాధములుగాను చూచి మొన్నటివరకును బహిష్కరించెను? పిమ్మటవారు చేసినపని తప్పని యంగీకరించి యుదయపురపురాజును క్షమింపుమని వేడుకొనలేదా? తత్పూర్వమైనను, తమచేష్టలచే క్షత్రియవంశమంతయు కళంకితమైనందుకు సిగ్గుపడలేదా? వృత్తిచేత వర్ణమన్నపక్షమున పైవ్యవహారమేమియు సంభవము కానేరదుగనుక జన్మచేతనే వర్ణమని సిద్ధాంతము.

ఇంకనొకవిషయము విచారింతము. రాజపుత్రులు (రాజపుత్రులు= Rajaputs)క్షత్రియులేనా? క్షత్రియులే. ఇట్టివారికితండ్రియైనరాజుక్షత్రియుడేనా? క్షత్రియుడే. పుత్రులు క్షత్రియులైనప్పుడు తండ్రికూడ క్షత్రియుఁడని యెట్లుగ్రహింపనగు? తండ్రికిని పుత్రులకుఁగల పరస్పరసంబంధము బట్టి యవ్విధంబున నూహింప శక్యమన్నప్పుడు, వారివర్ణములు సమానములే యని యంగీకరించుట యగుచున్నది. కాఁబట్టి కేవలము గుణముచేతనే వర్ణమనుట సరికాదని తేలుచున్నది. మరియు, తండ్రివర్ణమే పుత్రులకు వర్తించదన్నయెడల, (రాజుక్షత్రియుఁడైనను) రాజపుత్రులు క్షత్రియులు కాకపోవలసివచ్చును; క్షత్రియులు కారుగనుక తండ్రియొక్క రాజ్యాదుల కర్తలు కాకపోవలసివచ్చును; అప్పుడు రాజు లందరు వనములకేగవలసివచ్చు

ను. కాఁబట్టి యిట్టివాదము జనకాదులచే సంచితంబైన ధనాదికముకొఱకై పుత్రాదులకుఁగలసహజాధికారమునకు (Right of Inheritance) భంగకరమై యుండుటయేకాక లోకమున కమితసంక్షోభంబు పుట్టించి మహావిపత్తి సంఘటింపఁజేయును.

ప్రశ్న—తులసీదాసు, కబీరు, తుకారాము, నానకు, మీరాభాయి మున్నగు మహాత్ములు మహాత్మురాండ్రును జాతిభేదమును పాటింపక సర్వజాతులతోను కలసిమెలసి మెలఁగెడువారు. వీరందరు గొప్ప భక్తకోటిలోనివారు. వారి మార్గమును మన మంగీకరించుట మంచిది. కాఁబట్టి వారివలె జాతిభేదముఁ ద్రుణీకరించి యేకజాతివారముగా సంచరించుట కర్తవ్యము.

ఉత్తరము.—ఏకజాతివారమా యన్నట్లైకమత్యము కలిగి ప్రవర్తించుట మంచిదే; కాని యేకజాతివార మగుట కాదు. వారివలెసమదృష్టికల్గి జాతిద్వేషములు లేకుండ సంచరించుట శ్రేయస్కరంబె కాని జాతిభేదముల నశింపఁజేయుట కాదు. మహాత్ము లెవ్వరో కల్లుత్రావెడివారుగదాయని మనముకూడ సురాపానముఁ జేయుదు మేని మహాత్ముఁ డొక్కఁడు సీసమును కరిగించి పానముచేసెనని మనముకూడ అట్లుఁ జేయబోయి మూతిని కాల్చుకొనినవారమగుదుము! మహాత్ము లట్టికృత్యములఁ జేసినను తత్ఫలంబు భరించుకొనగల్గిరి. మనమట్లుచేసి తీవ్రఫలమును సహింపఁ గలమా? సహింపఁగలవా రెవ్వరో వారు మహాత్ములవలె విధినిషేధముల సరకుగొనక ప్రవర్తించిన ప్రవర్తించెదరుగాక! పామరజనంబు లవ్విధంబున ప్రవర్తించిన పక్షమున నిషిద్ధకర్మాచరణజనితం బగుదుఃఖఫలం బనుభవింపక తప్పదు.

ప్ర—మహాత్ములకు మాత్ర మట్టిఫలం బేలముట్టదు?

ఉ—కర్మఫలంబును ఖండింప సాధనం బగుభక్తిజ్ఞానవైరాగ్యసామగ్రి వారియందుండుటచేఁ గర్మఫలంబు తమ కంటకుండ నాపుకొనసమర్థులు. సామాన్యజనులం దట్టిసాధనసామగ్రి కలదా?

ప్ర—మహాత్ములమార్గ మవలంబనీయ మనికదా శాస్త్రము. కాబట్టి

శాస్త్రరీతిననుసరించి జాతిభేదముల విసర్జింపవలయు.

ఉ—కాదు. ఏమన నాశాస్త్రిమే, అనఁగా తైత్తిరీయోపనిషత్తు మహాత్ముల మంచి కర్మలనే మన మవలంబింపవలయుననియు నిషిద్ధకర్మల దరి త్యజింపవలయుననియు విస్పష్టముగ వక్కాణించుచున్నది. మరియు, పూర్వకాలపు ఋషులు కొందరు మాంసభక్షణము, సురాపానము మొదలైనకృత్యములఁ జేయుచుండెడివారన్నచో వారు నానాఁటికి, తత్కర్మలు ఘోరములనియు దుఃఖప్రదంబులనియు పాపభూయిష్ఠములనియు ననుభవంబు మీద గ్రహించి వానినన్నిటిని నిషేధించిరి. కాఁబట్టి అట్టినిషిద్ధంబులగు తదాచారంబులనే స్వీకరింతుమేని, అమూల్యమైన వారియనుభవ ధనము నవివేకముగా బూడిదలోఁ బోసినవారమగుదుము.

ప్ర—మీరాభాయి మొదలైనవారు కీర్తనలలో జాతిభేదమంతయు సత్యముకాదని నుడివిరి. కాబట్టి విసర్జింపవచ్చు.

ఉ—కాదు. ఏలన నట్టివాక్యములు కేవలము భక్తియొక్క మహిమ నభివర్ణించుట కుపయోగింపఁ బడినవే కాని జాతిభేదమును నిరసించుటకుఁ గాదు. ఇందుకొక దృష్టాంతము నిచ్చుచున్నాను. మీరాభాయి యొకచోట అహింసయే ప్రధానమైనయెడల వృక్షాదు లేమియుహింసఁజేయవుగనుక వానినన్నిఁటికిని మహాత్ములనవలసి వచ్చును. కాబట్టి యహింస ప్రధానముగాదు. భక్తియే సర్వోత్కృష్టమైనది" అని, చెప్పినది. మీరాభాయి యభిప్రాయము అహింస వదలివేయుమనియా? కాదు. మరియేమి? కొంద రహింసనే ప్రధానముగా భావించి భక్తిని తృణీకరించుటకలదు. కాబట్టి అట్లుచేయక భక్తినే ప్రధానముగాఁ గైకొనవలయునని మీరాభాయి యభిప్రాయము. ఇట్టి యభిప్రాయమే యితరభక్తులు కలవారని గ్రహింపవలెను. మరియు, భక్తిరసాతిరేకముచే నహింసాదిమహాధర్మంబులు వారికిఁ దృణప్రాయములుగాఁ గాన్పించుట సహజము. కానవా రట్లుచెప్పుట సంభవంబు కాని జాతిభేదము త్యాజ్యము.

కొందఱు, ఆత్మస్వరూప మంతరియందు నొక్కటియే కనుక వర్ణభేదము జేయుటచే నాత్మభేదము జేసినట్లగును. కాబట్టి! వర్ణభేద మంగీకరింపరాదని నుడువుచున్నారు. కానివీరివాదముదుర్బలమైనది. ఆత్మతత్వ మొక్కటియేయను పరిజ్ఞాన మేవేదాంతశాస్త్రప్రమాణముచే లభ్యమగుచున్నదో, ఆట్టి ప్రమాణముచేతనే చిత్తశుద్ధికిసాధనముగా వర్ణవ్యవస్థవిధింపఁబడుచున్నది. భగవద్గీతలో “స్వకర్మణా తమభ్యర్చ్యసిద్ధింవిందతిమానవః” (తనకు విహితములైన కర్మలననుష్ఠించుటమూలముగా నీశ్వరునిసేవించుచు మానవుడు చిత్తశుద్ధి బడయుచున్నాడు) అనిచెప్పబడుచున్నది. అపరోక్షానుభూతియను గ్రంధములో శ్రీశంకరాచార్యులు “ స్వవర్ణాశ్రమధర్మేణతపసాహరితోషణాత్ । సాధనంప్రభవేత్పుంసాంవైరాగ్యాదిచతుష్టయం॥ ” (పురుషులకు, తమవర్ణాశ్రమములకు యుక్తములైన ధర్మముల నాచరించుటచేతను, తపం బాచరించుటచేతను, మరియు నీశ్వరప్రీతికరంబులగు సర్వభూతదయాదులుకలిగియుండుటచేతను, జ్ఞానసంపాదనంబునకు సాధనంబగు వైరాగ్యాది గుణచతుష్టయ ముద్భవించుచున్నది) అని వక్కాణింపుచున్నారు.

మఱియు శ్రీకృష్ణులర్జునునిక్షాత్రధర్మంబగు ధర్మయుద్ధంబుమానవలదని యానతిచ్చియున్నారు. వర్ణవ్యవస్థచే నాత్మయొక్క యేకత్వమునకు భంగము తటస్థించునని కృష్ణుడు నిజముగా తలచెనేని, వర్ణవిభాగము నంగీకరించి తదనుగుణధర్మాచరణంబు విధించియుండుటకేమియు నవకాశముండకపోవునుగదా. కాని, కృష్ణుడు చాతుర్వర్ణ్యమును సమ్మతించుటయే కాక తద్విహిత కర్మాచరణంబు జ్ఞానోపకరణంబని కూడ బోధించియున్నాడు.

అంతేకాదు ఆత్మజ్ఞానమునకు బ్రమాణగ్రంధములైన యుపనిషత్తులు వేదాంతసూత్రములు మొదలగునవికూడ వర్ణపద్ధతి నెక్కడనిషేధింపక పోవుటయే కాక చిత్తశుద్ధినిసాధించునని కూడ నిరూపించుచున్నవి. కాబట్టి వర్ణవిభాగమద్వైతసిద్ధాంతవిరోధము కాదనుట స్పష్టము

మనప్రతిపక్షులు వేదాంతము సన్న్యాసప్రధానమైనదనియునది వర్ణా

శ్రమాచారములు! సన్యసింపుమని విధించుచున్నదనియు వాదింతురేమో. వీరి వాదముపడిపోవును. ఏలన, వేదాంతము సర్వకర్మసన్యాసమును విధించుచున్నది ; కాని ! కేవలము వర్ణాశ్రమవిహితకర్మల సన్యసించుటమాత్రమే కాదు. "త్యజధర్మమధర్మంచ" (ధర్మమును, అధర్మమునుకూడ బరిత్యజింపుము) అనుశ్రుతివాక్యముచొప్పునను, "సర్వధర్మా న్పరిత్యజ్య" (సమస్తధర్మములను విసర్జించి) అను గీతావాక్యము చొప్పునను సర్వధర్మపరిత్యాగము శాస్త్రము చేనభిప్రేతంబు. కాని వర్ణాశ్రమ ధర్మ పరిత్యాగమమాత్రమే కాదు. వర్ణాశ్రమములతో సంబంధములేని ధర్మములుకూడ (అనగా, సర్వసాధారణ ధర్మములు) కొన్ని కలవు. అట్టిధర్మములు కూడ విసర్జనీయములని శాస్త్రము యొక్క యాశయము. ఇట్లు, సమస్తధర్మముల బరిత్యజింపసమర్థుడు మాత్రమే వర్ణాశ్రమధర్మ పరిత్యాగమునకు యోగ్యుడు. అట్లుకాక, తనకిష్టమువచ్చినధర్మములను మాత్రమే విసర్జించి తదితరములైన ధర్మములమూలముననే తాను కృతకృత్యుడు కాగలననితలచి వాని నాసక్తితో నాచరించువాడు, వర్ణాశ్రమపద్ధతులనుల్లంఘించుట కధికారి కానేరడు.

ఎట్టివాడు సర్వకర్మసన్యాసముగలవాడన,- నైష్కర్మ్యసిద్ధికలవాడు, అనగా జ్ఞానపరిపాకావస్థయందున్నవాడు. కర్మలు లేకపోవుటయే నైష్కర్మ్యము కాంబట్టి వర్ణాశ్రమకర్మలు చేయకపోవుట చేతనే నైష్కర్మ్యము సిద్ధించుననియు నందుచేత సర్వజనులు వర్ణాశ్రమపద్ధతుల ధిక్కరించుట కధికారులేయనియు వాదించినయెడల, నదియుక్తముకాదు. ఏలన కేవలకర్మాభావము నైష్కర్మ్యమనిపించుకొనబడదు. ఈయర్థమే భగవద్గీత "నకర్మణామనారంభా న్నైష్కర్మ్యంపురుషోశ్నుతే। నహిసన్న్యసనా దేవసిద్ధింసమధిగచ్ఛతి" (కర్మములు చేయకుండిన మాత్రమునబురుషుడు నైష్కర్మ్యముబొందజాలడు. ఏలన, కేవలము సన్యసించుటచేతనే సిద్ధిని పొందజాలడు) అనుశ్లోకమునందు ప్రతిపాదించుచున్నది. కాబట్టి జ్ఞానములేకయే

ర్ణాశ్రమధర్మపరిత్యాగము సర్వపురుషార్థ భ్రష్టతకు గారణమగుట సిద్ధము.

సర్వకర్మసన్యాసముండిన పిమ్మటనే జ్ఞానముపరిపక్వమగును. కాబట్టి మొదటనే సమస్తజనులు సర్వకర్మల బరిత్యజింపవలయునని యాక్షేపించిన యెడల, నదిసత్యముకాదు ఏలన, నైష్కర్మ్య సిద్ధ్యనంతరము (సర్వకర్మసన్యాసానంతరము) జ్ఞానపరిపాకమనుట సరిగాదు. ఏలన, నైష్కర్మ్యసిద్ధియుజ్ఞానపరిపక్వతయు సమకాలికములు. సూర్యుడుదయించినసమయముననే యంధకారంబు నాశనమగురీతి జ్ఞానము పరిపక్వమైనతోడనే కర్మసముదాయమునశించి నైష్కర్మ్యము సిద్ధించును. కాబట్టియే 'నకర్మాణిత్యజేద్యోగీ కర్మభిస్త్యజ్యతేహ్యసౌ' (యోగికర్మలనుత్యజింపడు ఏలన కర్మలచేతనేయాతడువిడువబడుచున్నాడు) అనిశాస్త్రముచెప్పుచున్నది. కాబట్టి జ్ఞానపరిపాకముకలవాడు తానేస్వయముగా కర్మపరిత్యాగము చేయ బ్రయత్నింప నక్కరలేదు. కర్మలేవానిని పరిత్యజించిపోవును. వసంతకాలమువచ్చినతోడనే జీర్ణపర్ణములు వృక్షములనుండి పడిపోవువిధమున జ్ఞానపరిపాక కాలమున జ్ఞానినుండి కర్మసముదాయముమువిడిపోవును, నైష్కర్మ్యము సిద్ధించును. కాబట్టి కేవలకర్మసన్యాసము నైష్కర్మ్యసిద్ధికి గారణము కాదని సిద్ధాంతము.

కేవల సర్వకర్మసన్యాసమే నైష్కర్మ్యసిద్ధికి అనగా జ్ఞానసిద్ధికి గారణ మన్నచో నట్లుచెప్పుట " నకర్మణామనారంభాత్ " ఇత్యాది శ్లోకార్థములకు విరోధించును. సన్యాసము జ్ఞానహేతువు కానిచో, జ్ఞాన పరిపాకావస్థయందు స్వయముగానే సిద్ధించునన్నచో 'త్యజధర్మమధర్మంచ' (ధర్మాధర్మముల బరిత్యజింపుము) " ప్రవ్రజేత్ " (సన్యసింపవలెను) " సర్వధర్మాన్పరిత్యజ్య" (సమస్తధర్మములనుసన్యసించి) ఇత్యాదిశ్రుతిస్మృతివిధులునిరర్థకములు కావలసివచ్చునేయని శంకించినయెడల, సమాధానము జెప్పుచున్నాను. సన్యాసము రెండువిధములు. ఆశ్రమచతుష్టయములోనొకటియై కాషాయాంబరదండధారణాదిలాంఛనములతో గూడినది యొకవిధమైనది. వర్ణాశ్రమములతోనే సంబంధమునులేక, జ్ఞానావస్థయందు మనోనిరోధాదిలక్షణ

లక్షితంబగు సన్న్యాసము రెండవ విధమైనది. దానికి ప్రాథమిక సన్న్యాసము అనగా నాశ్రమసన్న్యాసము, అనగా, బాహ్యసన్న్యాసము సాధనమై మెట్టున లెనున్నది. కాబట్టిసన్న్యసింపుమను విధియభిప్రాయము, ఆశ్రమసన్న్యాసము ద్వారాపారమార్థిక సన్న్యాసమున కేగవలయునని. అనగా సన్న్యాసమున కధికారులు, ముందుబ్రహ్మచర్యాద్యాశ్రమములకు విహితంబులగు ధర్మంబులు బరిత్యజించి నాల్గవయా(శమంబైన యత్యాశ్రమంబు (బవేశించి తద్విహిత ధర్మంబులాచరించుచుజ్ఞానపరిపక్వ సమయమున నాయాశ్రమధర్మములు కూడవిసర్జించి కేవలమాత్మైక్యలోలురై సంచరింపవలయునని సన్న్యాసవిధివాక్యముల యభిప్రాయము.

మఱియు, కర్మానుస్థానముచేతనే మోక్షములభించునని భ్రమపడునవివేకుల నేకులుందురు కాన కేవలకర్మానుస్థానముచేతనే మోక్షము సంభవించదనియు కర్మసహాయతలేకయే జ్ఞానముచేతనే యది పొందనగుననియు బోధించుటకై శాస్త్రము సన్న్యాసమును విధించుచున్నదని కూడయూహింపనగు.

ఆశ్రమసన్న్యాస మందరు ఎరింగినదియే. ఇకపారమార్థిక సన్న్యాసమెట్టిదో "సర్వంకర్మాణి మనసా సంన్యస్యాస్తేసుఖంవశీ । నవద్వారేపురేదేహీనైన కుర్వన్న కారయన్" ॥అ 5 శ్లో 13

(కామ్యప్రతిషిద్ధకర్మలను వివేకబుద్ధితో బరిత్యజించి యేమియు జేయకుండ చేయించకుండ నవరంధ్రములు కలదేహమనుపురమందు జితేంద్రియుడై, త్యజింపబడిన వాఙ్మనఃకాయ చేష్టలుకలవాడుగనుకనే నిరాయాసుడై వసింపుచున్నాడు) అను గీతాశ్లోకముచే సూచింపబడుచున్నది. ఇట్టియుత్కృష్టసన్న్యాసము దేహమే యాత్మయను భావముకల పామరజనులకందరకు సాధ్యమగునదికాదని భగవద్గీతయొక్క 3వ అధ్యాయమందలి "నహికశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ । కార్యతేహ్యవశః కర్మసర్వః ప్రకృతిజైర్గుణైః" (అజ్ఞాని యెవ్వడును క్షణకాలమైనను ఒక సమయమందైనను ఏవిధమైన నొకకర్మజేయకుండ నుండజాలడు. ఎందుచేతననగా ప్రకృతి

సంభవంబులగు సత్త్వరజస్తమోగుణములచే బ్రితియజ్ఞానియు నవశుడై కర్మ జేయింపబడుచున్నాడు) అను 5వ శ్లోకము తెలియజేయుచున్నది,

ఇట్టి యజ్ఞానులు వర్ణాశ్రిమధర్మముల బరిత్యజింపవచ్చునా ? కూడదు. మఱి యేమిచేయవలయును ? సంసారసుఖములందు విరక్తికల్గినవారు అనగా, నాశ్రిమ సన్యాసాధికారులాశ్రిమసన్యాసము స్వీకరింపవలెను. ఇట్టివారింక నభ్యాసావస్థయందే యున్నవారు కాబట్టి నాలుగాశ్రిమముల ధర్మములగూడ విసర్జింపకూడదు. మఱి యేమిచేయవలయుననన, నాల్గవయాశ్రిమమైన సన్యాసాశ్రిమమునకు విహితములైన ధర్మముల నాచరింపుచుండవలెను. అట్లెంతవరకు చేయుచుండవలెనన జ్ఞానవైరాగ్యాదులు పరిపక్వముల గువరకు. అప్పుడు సర్వాశ్రిమముల దాటినవారగుదురు.

మఱియు నాశ్రిమములతో నొకనికి నెంతవరకు పనియున్నదో అంతవరకును వర్ణముతోకూడ నాతనికి పనియున్నది. ఆశ్రిమాతిక్రిమణకాలము సంప్రాప్తమైనప్పుడు మాత్రిమే వర్ణాతిక్రిమణ కాలమునువచ్చును. వర్ణపద్ధతి యక్కఱలేదని వాదించువారిని, ఆశ్రిమపద్ధతి అగత్యమా ? కాదా యని యడుగుచున్నాడను. ఆశ్రిమపద్ధతి శాస్త్రిప్రోక్తము గనుక నగత్యమన్నయెడల, వర్ణపద్ధతికూడ శాస్త్రిప్రోక్తము కాబట్టి యగత్యమేమై యున్నది.

వర్ణపద్ధతి భేదబుద్ధివలన అనగా నజ్ఞానమూలముగా వచ్చుచున్నది గనుక విసర్జనీయమన్నయెడల ఆశ్రిమపద్ధతికూడ నాత్మతత్త్వజ్ఞానశూన్యతచేత సంభవించుచున్నది, కాబట్టి విసర్జనీయమే ! వర్ణపద్ధతియు నాశ్రిమపద్ధతియుగూడ విసర్జనీయములన్నయెడల నదియేయవస్థయందని ప్రిశ్నింపుచున్నాను. అజ్ఞానావస్థయందు కాదని సప్రిమాణముగ వెల్లడించియేయున్నానుకదా ! కాబట్టి జ్ఞానావస్థయందున్న జనులు మాత్రిమే వర్ణాశ్రిమపద్ధతుల నుల్లంఘించి వర్తించుటకధికారులని దూఢియగుచున్నది.

మఱియు వర్ణాశ్రిమపద్ధతులు శాస్త్రిసమ్మతము లైన వ్యకిజతొప్పటి

ములన్నచో, వాని బ్రతిపాదించుశాస్త్రమే త్యాజ్యము కావలసివచ్చును. కాని శాస్త్రదూషకుల మాటపాటికాదు. కాబట్టి వర్ణభేదమాత్మ సర్వభూతములందును సమానమేయని బోధించు వేదాంతశాస్త్రమునకు విరోధముకాదని వ్యక్తమగుచున్నది. కాబట్టి యాత్మయొక్కటియైనను వర్ణవ్యవస్థనాశ్రయ్యము.

ఐతే వర్ణభేదముచే నాత్మభేదము జేయునట్లు గాలేదాయని యాక్షేపించినయెడల గాలేదని యుత్తరమిచ్చుచున్నాను. ఆత్మయథార్థముగా నొక్కటియా కాదా? ఒక్కటియేయని యంగీకరించినపక్షమున దానికినానాత్వ మెట్లుసంభవింపగలదు? యథార్థముగా నేకమైనవస్తువు నానాత్వమునందుట యసంభవముకదా. భిన్నవర్ణత్వసంపర్కముచే నాత్మకు భిన్నత్వమే నిశ్చయముగా సంఘటించునేని భిన్నోపాధి వాసముచే మాత్రమాత్మకు భిన్నత్వమేలసంఘటింపక పోవలె ననియడుగుచున్నాను. అనేకోపాధి (శరీర) సాంగత్యముచే నాత్మకనేకత్వము సంభవింపదని యంగీకరించినపక్షమున, భిన్నవర్ణపరిసంగముచే మాత్రమాత్మకు భిన్నత్వము తటస్థించుననుట యెట్లు న్యాయసమ్మతము కాగలదు? కాఁజాలదు.

మఱియు వర్ణభేదవిషయమయి యికనొక యంశము ముఖ్యముగా జ్ఞాపకముంచుకొనదగినది. అదియేదియన, వర్ణాశ్రమవ్యవస్థ లాత్మనుద్దేశించి చేర్పఁబడలేదని. అట్టివ్యవస్థలు కేవలాత్మకు వర్తించవు. కాఁబట్టి యేశంకరాచార్యులు సిద్ధాంతబిందువను గ్రంథమందు "నవర్ణానవర్ణాశ్రమాచారధర్మాః" అని వాక్రుచ్చియున్నారు. ఆత్మవస్తువు శరీరత్రయ విలక్షణమయినది. దానికి వర్ణాశ్రమాదు లెంతమాత్రము వర్తించవు. అది "నైనంఛిందంతిశస్త్రాణి" ఇత్యాదిగీతావాక్యములచే లక్షితమయినది. ఆత్మకు వర్ణాశ్రమ భేదములను కల్పనచేయువారు నిందార్హులనుటసత్యము. కాని శ్రుతిస్మృతి పురాణేతిహాసచోదితమైన సనాతనధర్మము నవలంబించు హిందువులట్లాత్మకు వర్ణాశ్రమముల దెచ్చిపెట్టుటలేదు. కాఁబట్టి యట్టి వారినాత్మయందు

వర్ణాశ్రమధర్మము లాలోచించుచున్నారని నిష్కారణముగా నిందించునట్టి నవపాషండపండితుల యుద్యమం బెంతయు హాస్యాస్పదంబు. కాఁబట్టి వర్ణాశ్రమపద్ధతుల మూలమున నాత్మకు నానాత్వము సంభవించుననుటగాని, యుపాధివ్యతిరిక్తమయిన శుద్ధాత్మయందు వర్ణాశ్రమచిహ్నములు ప్రతిష్ఠింపఁబడుచున్నవనుటగాని మౌఢ్యము.

మఱియు, వర్ణము కేవలము స్థూలశరీరమునకు వర్తించునదికాదు స్థూలశరీరమునే పురస్కరించుకొనియున్న పక్షమున, సమస్తస్థూలశరీరములు సమానములను వ్యాజమున నవియన్నియు నేకవర్ణములోనివేయని మన ప్రతిపక్షులాక్షేపించుట కవకాశముండును. కాని అట్లుకాదుగనుక, వీరి యాక్షేపంబు నిరర్థకంబగుచున్నది. వర్ణము కేవలశరీరమునకే వర్తించునేని, మృతశరీరమునకు కూడ వర్ణము వర్తించునని చెప్పవలసివచ్చును. అట్లు వర్తించునేని, మృతకళేబరముకూడ తద్వర్ణమునకు విహితములయిన కర్మల ననుష్ఠింపవలసివచ్చును. కాని మృతకళేబరము కర్మలనాచరించుట యసంభవము. కాఁబట్టి మృతశరీరమునకు వర్ణము చెప్పబడలేదని తేలుచున్నది. కనుక శరీరమాత్రమునకు వర్ణము వర్తించదని సిద్ధము.

కొందఱు పండితమ్మన్యులు, పూర్వకాలమున కేవలశరీరము ననుసరించియే వర్ణమేర్పడుచుండెడిదనియు, దేహము శుక్లవర్ణముగలదైనయెడల నది బ్రాహ్మణవర్ణములోనిదని, కృష్ణవర్ణముకలదైనయెడల నది శూద్రవర్ణములోనిదనియు, నీవిధముగా దేహముయొక్క రంగుననుసరించి వర్ణభేదము సిద్ధించునాచారముండెడిదనియు వాదించుచున్నారు. కాని వీరివాదము నిలువదు. ఏలన, మృతకళేబరముకూడ కళేబరమేకాఁబట్టి, కళేబరమునకేదియోరంగు కలదుకాఁబట్టి యది తద్వర్ణము (రంగు) న కనుగుణమైన వర్ణముగలదని చెప్పవలసివచ్చును.

THE PHILOSOPHY OF CASTE.

వర్ణతత్వము.

ఇప్పుడు వర్ణభేదము దేనికి వర్తించునో కొంత విచారింతము. వర్ణభేద
ము శరీరముతో కూడుకొన్న ఆత్మకు వర్తించును. ఆత్మస్వరూప మొక్కటి
యైనను భిన్నంబులగు నుపాధులయందు వేరువేరుగా జీవరూపముగా ప్రతిఫ
లించుట చేతననేకంబులగు నాత్మప్రతిబింబములు కలవు. ఉపాధులు లేనిచో
బ్రతిబింబములుండ నేరవు; జలభేదంబులు లేనిచో జంద్రప్రతిబింబములుండ
నేరవు. కాబట్టి యుపాధుల ననుసరించి యాత్మకు భిన్నత్వముగాని, స్వాభావి
కంబుగా కాదు. మరియు నాత్మసహితంబులైన దేహంబులకు వర్ణభేదంబు
లు కాని యవి కేవలాత్మకు గాని కేవల దేహములకు గాని వర్తించవు. చంద్రప్ర
తిబింబముల భిన్నవర్ణత్వము (పలురంగులు) చంద్రుని భిన్నత్వము నెట్లు సూచిం
పజాలదో యావిధంబున నాత్మప్రతిబింబముల భిన్నవర్ణత్వము (భిన్నజా
తిత్వము) ఆత్మభిన్నత్వమును ప్రకటింపజాలదు. కాబట్టి యాత్మ యొక్కటియే
యైనను, తత్ప్రతిబింబములైన జీవులతో కూడిన శరీరములకు వర్తించు వర్ణంబు
లు (జాతులు) భిన్నంబులై యుండవచ్చునని సిద్ధాంతము

దేహధారులకు వర్ణభేదము కల్పింపబడవలెను గనుక సమస్తజనులు దే
హధారులే కాబట్టి యందరు మనుష్యులు నొక్కవర్ణము వారే కాని భిన్నవర్ణ
ములవారనుటకు వీలులేదని శంకించినచో నిట్లు సమాధానము నిచ్చుచున్నాను. స
మస్తజనులు దేహధారులైనప్పటికి వారియందు తారతమ్యముండుటచే దాని న
నుసరించి వర్ణవైచిత్ర్యము వ్యవహరింపబడవలెను. అందరు దేహధారులను మి
షచే నేకవర్ణము వారేయనుట యంత యుక్తియుక్తముగా కాన్పించదు. ఇందు
కొక దృష్టాంతము నిచ్చుచున్నాడను. జ్వరము సజీవదేహమునకే సంబంధించున
ది. అది కేవల దేహమునకు వర్తించదు. కేవలాత్మకును వర్తించదు. ఆత్మదేహము
లు రెండును న్నసమయమున మాత్రమే జ్వరము సంభవించుచున్నది. ఏల
న నాత్మవిహీనమైన అనగా జడస్వరూపమైన దేహమునకే రోగమును గల్పిం
చుటకు వీలులేదు. కాబట్టి యాత్మసహితమైన దేహమునకే జ్వరము సంబంధిం
చును గాన ప్రతి యాత్మయుక్త దేహమునకు నొక్క జ్వరరోగమే సంభవించు

చున్నదనుట యెట్లసంగతమో అటులనే యాత్మసహితమైన దేహమునకు జాతిసంబంధించు హేతువుచేత బ్రతియాత్మయుక్తదేహమునకునొక్క జాతియే సంఘటించుచున్నదని వాదించుట యుక్తిశూన్యమైనది. మనుష్యదేహధారులందరునొక్క గణములోని వారైనప్పటికి నానారోగములెవ్విధంబున వారినాక్రమించుచున్నవో ఆవిధముననే మనుష్యదేహధారులందరు నేకవర్గములోని వారైనప్పటికిని భిన్నవర్ణములు, వారికిసంబంధించవచ్చును. కాబట్టిమానవశరీర ధారులందరు నేకవర్గమువారను వ్యాజమున నేకవర్ణము వారనుట తప్పు.

మరియు స్థూలదేహములన్నియు నేకవర్గములోనివైనప్పటికి నేకవర్ణము(రంగు)కలవా? మానవులందరు నేకకోటిలోని వారైనప్పటికి నేకవర్ణము(జాతి)కలవారా? కాజాలరు.

ఇకనొకవిషయము విచారింతము.మానవునకు మాంసాదిపూరితమైన స్థూలశరీరమొక్కటిమాత్రమేలేదు. అంతఃకరణాదులుకల్గినసూక్ష్మశరీరమునుఅవిద్యాస్వరూపమైన కారణశరీరమును అందరియందు నొక్కవిధముగానే యుండునవికావు. ఏకర్మముజేసినను దానిసంస్కారము సూక్ష్మశరీరమున కంటుకొనియుండును. మరణకాలమున నట్టి సంస్కారయుక్తములైన సూక్ష్మకారణదేహంబులగైకొని జీవుండు నూతనంబగు స్థూలదేహంబున బ్రవేశించును. అట్టిసంస్కారములు భిన్నములనుట తెల్లముకదా. అట్లుకాదేని యొకనికిగంగలోదిగవలయునని బుద్ధిపుట్టినప్పుడు అందరును గంగాప్రవేశము జేయవలసియుండును. కానియట్లు జరుగుటలేదు. కాబట్టి సంస్కారములు వేరువేరనిస్పష్టము. కాబట్టి తత్సహితంబులైన సూక్ష్మాదిదేహంబులును భిన్నస్వరూపములు. కాబట్టి యవియన్నియు నేకవర్ణమనుటతప్పు.

సంస్కారగుంభితమైన సూక్ష్మశరీరంబు ననుసరించి వర్ణభేదమేర్పడును కాబట్టి దానికనుగుణంబుగ వర్ణవిభాగము చేయవలయును గాని తలిదండ్రుల జాతిననుసరించి కాదందురేని, అట్లుకాదు. ఏలన సంస్కారము ఇంద్రియములకగోచరముగాన దత్కార్యమైనస్థూలజన్మనువలన ననుమేయము.

అట్లైననిక వర్ణవిచక్షణయెట్లనబుట్టుక ననుసరించియని సమాధానము. ఒకనిజనముండు బ్రాహ్మణుండేని తానును బ్రాహ్మణవర్ణములోని వాడు. శూద్రుండేని శూద్రవర్ణములోనివాడు—ఈవిధముగా వర్ణనిర్ధారణంబు జేయనగు.

ప్రశ్న—సంస్కారము ననుసరించి వర్ణమన్నచో పితృవర్ణము ననుసరించి కానేరదు. తండ్రివర్ణమనుసరించి తనవర్ణముకూడ కలుగునన్నపక్షమున దనసంస్కారములేక స్వభావముననుసరించి కాకపోవును. కాబట్టియీరెంటిలో దేనిననుసరించియో యసందిగ్ధముగ జెప్పుము.

ఉత్తరము—రెంటిలో దేనిననుసరించి యైనను.

ప్రశ్న—ఎందుచేత ?

ఉత్తరము—ఒకదానికొకటి యనుగుణమై యుండునుగనుక. ఎట్టిసంస్కారమో అట్టిజన్మమే కలుగును. తనసంస్కారమెట్టిదో దానికి దగినవర్ణము గల జనకునకే జన్మించుట తటస్థించును. తానేవర్ణముగల వానికిబుట్టుననగా, తనసంస్కారమే వర్ణమువానికి బుట్టుటనపేక్షించునో యావర్ణమువానికే.

ప్రశ్న—సంస్కారమునకును జన్మమును వర్ణమునకును కలయన్యోన్యసంబంధమును వ్యక్తీకరించుచును దాహరణంబులనిమ్ము.

ఉత్తరము—బ్రాహ్మణవంశమున జన్మించుటవలన తదనుగుణంబుగా సత్వగుణోపేతంబగు సంస్కారమని యూహింపనగు. సత్వగుణోపేతసంస్కారమైనచో నట్టివానివర్ణము తదనుగుణంబుగా బ్రాహ్మణవర్ణమై యుండునని సిద్ధాంతీకరింపనగు.

బ్రాహ్మణవంశమున బుట్టినంతమాత్రమున తదనుగుణంబైన సత్వగుణప్రధానమైన సంస్కారముండియుండునని యెట్లూహింప శక్యమగునని ప్రశ్నించినయెడల, సంస్కారమనుసరించియే జన్మకలుగుచున్నదా లేదాయని యడుగుచున్నాను. లేదన్నయెడల, ప్రపంచమందు ప్రాణులయవస్థలందు తారతమ్యముండుటకు గతంబేమనిమిఁల ప్రశ్నవేయుచున్నాను. అట్టియవస్థావైషమ్యమునకు గారణంబు సంస్కారముకాదనియు. గర్భవైచిత్ర్య

మేయనియు బ్రత్యుత్తరమిచ్చినయెడల, సంస్కారవైచిత్ర్యము కర్మవైచిత్ర్యము ననుసరించి యేయుండునా కాదాయని యికనొకసారి ప్రశ్నించుచున్నాను. అట్లనుసరించియుండదనిన, సంస్కారమన నేమని యడుగుచున్నాను. సంస్కారము కర్మజన్యమైనచో సంస్కారవైచిత్ర్యము కర్మవైచిత్ర్యమునకనుగుణమైనదని యొప్పుకొనకతీరదు. కాబట్టికర్మభేదములకనుగుణంబైన వంశమున జన్మకలుగుచున్నప్పుడు, సంస్కారభేదముల కనుగుణంబుగానే అట్టిజన్మకలుగుచున్నదని యంగీకరింపకతీరదు.

మరియు పూర్వజన్మంబున నెట్టికర్మసంచితము (లేకసంస్కారవిశేషము) కలదో అట్టిజన్మమే వర్తమానకాలంబున సంభవించునని యంగీకరించినపక్షమున బ్రాహ్మణవంశమున బుట్టినప్పుడు బ్రాహ్మణుడనిపించుకొనుటకే యట్లుజన్మించెనని చెప్పుటకేమి యాక్షేపంబుకలదు? బ్రాహ్మణపదయోగ్యుడు కాడేని మఱి యితరవర్ణములవారికి జన్మింపక బ్రాహ్మణులకుమాత్రమేజన్మించుట కేమికారణము చెప్పుదము? బ్రాహ్మణజనకులకు జన్మించుటవలన బ్రాహ్మణపదమునకు యోగ్యుడు కాడన్నయెడల, పితృధన ధాన్యాదులకు మాత్రమెట్లు యోగ్యుడు కాగలడు? పితృసంభవసంపర్కములవలన సంభవించెడు సుఖదుఃఖములకు మాత్రమెట్లర్హుడు కావలెను? అర్హుడగుట లోకమున జూచుచునేయున్నారముకదా.

అర్హుడుకాడన్నచో, నట్టితలిదండ్రులకు జన్మించుటవలన దనపూర్వజన్మకర్మఫలమెవ్విధంబున ననుభవింపబడుచున్నదని చెప్పవచ్చును? తద్వంశమున బుట్టుటతనపూర్వజన్మకర్మఫలమెట్లుకాగలదు?

అట్టివంశమునందుద్భవించుటపూర్వకర్మఫలముకాదందురేని, మరిదేని ఫలమో చెప్పెదరుగాక! ప్రపంచమున బ్రాణులయవస్థల తారతమ్యముల నెట్లుసమన్వయించెదరో సమన్వయింతురుగాక? కాబట్టిజన్మవైచిత్ర్యము పూర్వజన్మకర్మవైచిత్ర్యము ననుసరించియే యుండునని సమ్మతించిన పక్షమున, బ్రాహ్మణాదులకు జన్మించుట బ్రాహ్మణాదు లనిపించుకొనుటకే యని యంగీకరింపక తీరదు కాబట్టిజన్మనుబట్టి వర్ణమనిసిద్ధము.

కొందరు, బ్రాహ్మణునకు జన్మించినవాడు బ్రాహ్మణుండైతే బ్రాహ్మణునకుండవలసిన దయాసత్యశౌచాదులు లేని బ్రాహ్మణులెట్లున్నారనియు కాబట్టి కేవలము జన్మచేతనే వర్ణముకాక గుణముచేత నగుననియు గొప్పయాక్షేపణ జేయుచున్నారు. కానివీరియాక్షేపంబు నిలువజాలదు. ఎందుచేతననగా, బ్రాహ్మణయోగ్య గుణంబులు లేకపోయినను బ్రాహ్మణవర్ణత్వము లేదనుట శక్యముకాదు. బ్రాహ్మణవర్ణప్రాప్తికి నర్హత్వముండియున్నందున బ్రాహ్మణవర్ణమును తద్వర్ణమువానికి జన్మించిసంపాదించిపిమ్మట బ్రాహ్మణ విరుద్ధములైన గుణంబుల గనుపరచి నంతమాత్రమున నాతని బ్రాహ్మణవర్ణయోగ్యత నశింపనేరదు. ప్రథమంబున నర్హతయుండునది. పిమ్మట నర్హమైన వర్ణము. అటుపిమ్మట, తద్వర్ణమునకనుగుణమైన గుణసంపత్తిగాని తద్వర్ణమునకు విరోధమైనగుణసంఘాతంబుగాని సిద్ధింపవచ్చు.

వర్ణమునకవిరోధముగానే సర్వదాగుణసముదాయ ముండుననుటతప్పు. పూర్వజన్మఫల మనేకరూపములుగా ననుభవింపబడుచున్నది. అట్టిరూపములలో, తగినవర్ణమున బుట్టుట యొకటి. అట్లు పుట్టిన పిమ్మట, నావర్ణమునకుపగని చేష్టలావర్ణమును పోగొట్ట సమర్థములు కానేకావు. ఎందుచేతననగా నెట్టికర్మలకట్టి ఫలంబులే సిద్ధించును. ఏకర్మలజేయుటచేత బ్రాహ్మణవర్ణము సిద్ధించినదో యాకర్మలును ఏకర్మలాచరించియుండుట చేతనీజన్మమునందు బ్రాహ్మణవర్ణమునకు యుక్తములుకానిపరద్రవ్యాపేక్షాది దుర్గుణంబులుద్భవించునో యాకర్మంబులును, భిన్నంబులు. కానమొదటి తరగతిలో జేరినకర్మలకు ఫలంబు బ్రాహ్మణవర్ణమున జన్మించుటయు, రెండవతరగతిలో జేరినకర్మములకు ఫలంబు పరద్రవ్యాపేక్షాదిదుర్గుణగణంబులైయున్నవి. ఏకర్మకాఫలము. కాబట్టి బ్రాహ్మణయోగ్యగుణంబులు చూపట్టుటలేదు కదా యని బ్రాహ్మణవర్ణము కాదనుట తప్పు. అటులనే శూద్రయుక్తగుణంబులు లేవుకదాయనిశూద్రవర్ణము కాదనుటకల్ల.

ప్రతిప్రాక్కృతకర్మంబునకును ప్రత్యేకము ప్రత్యేకముగా ఫలంబును

భవింపవనియు, నన్నికర్మలుమిళితమై కర్మసంఘాతం (aggregate) జేర్పడిదానినుండి యేఫలంబుద్భవించుననియు, మనప్రతిపక్షులు వాదింతురేని, అట్టికర్మసంఘాతంబుయొక్క ఫలంబేకరూపముకాక బహురూపంబై యుండుటకేమి కారణమనియడుగుచున్నాను. మరియుకారణ మొకటైనప్పుడు కార్యములన్యోన్య విరుద్ధంబులెంతమాత్రము కానేరవుకదా. కర్మసంఘాతం బేకంబుగా గారణంబైనచో, నొక్కమనుజునకే యైశ్వర్యము, దారిద్ర్యము, ఆరోగ్యము, జాడ్యము, సుఖము, దుఃఖము, మొదలగు పరస్పరవిరోధంబులగు కార్యములెట్లుకలుగగలవు? అయినను ప్రతిమానవునకు నైశ్వర్యము, దారిద్ర్యము మొదలైన భిన్నంబులైన యవస్థలు సంఘటిల్లు చుంటలోకములో మనముచూచుచుండిన విషయమేకదా. కాబట్టిప్రాచీనకర్మ సంఘాతమేకముగా బ్రకృతపు జన్మాప్యవస్థలకు గారణము కాకపోవలెను.

కారణమేయని యంగీకరించినప్పటికి, బ్రకృతజన్మంబున మనుష్యుని భిన్నావస్థలు సంభవంబులైనప్పుడు, భిన్నజాతిగుణములుమాత్రమేల సంభవములుకాజాలవు? పూర్వకర్మంబులు సాంఘికముగా గారణమైనప్పుడు మనుష్యునికి నవస్థాభేదంబులు త్పన్నములగుచుండగా భిన్నావస్థారూపమైన భిన్నవర్ణగుణసద్భావము మాత్రమెట్లు సంభవింపనేరదు? ఐశ్వర్యముకలవానికే కొంతకాలమునకు దారిద్ర్యమెట్లు సంప్రాప్తముకావచ్చునో, బ్రాహ్మణయోనికిబుట్టి బ్రాహ్మణత్వము సంపాదించినవానికే కొంతకాలమునకు బ్రాహ్మణవిరుద్ధగుణంబులుండవచ్చు. దారిద్ర్యదశయందున్నవాడు పూర్వమెన్నడును ఐశ్వర్యదశయందుండి యుండడనుట యెట్లసంగతమో, దౌర్జన్యదశయందున్నవాడు తత్పూర్వము బ్రాహ్మణజాతియందుండి యుండడనుటయు నసంగతమే. మనుష్యుల కనేకావస్థలజూచుచున్నారము. బ్రాహ్మణత్వముగాని, శూద్రత్వముగాని, ఐశ్వర్యాదికమువలెనే యొకఅవస్థయై యున్నది. ఒకఅవస్థ, మఱియొక అవస్థలేదనలేదు. బ్రాహ్మణవిరుద్ధ గుణములున్న అవస్థయందలి మనుజుడు బ్రాహ్మణావస్థ బొంది యుండలేదనుటకు వీలులేదు.

ప్రశ్న-దారిద్ర్యావస్థయం దైశ్వర్యముండ నేరదు. ఐశ్వర్యదశయందు దారిద్ర్యముండుటకు వీలులేదు. అటులనే దౌర్జన్య దశయందు సౌజన్యమసంభవంబు. సౌజన్యసమయంబున దౌర్జన్యముండుట కవకాశములేదు. కాబట్టి బ్రాహ్మణవిరుద్ధధర్మములున్న కాలంబున బ్రాహ్మణత్వమున్నదని చెప్పుటకు వీలులేదు. అందుచేత జననసమయంబున నొకడు బ్రాహ్మణుండై నప్పటికి, పిమ్మట తద్విరుద్ధగుణంబులున్న సమయంబునమాత్రము బ్రాహ్మణుండు కాజాలడు. అటులనే యొకడు జననకాలంబున బ్రాహ్మణేతరుండైనప్పటికి, తదనంతరంబు బ్రాహ్మణయుక్తగుణంబులు వానియందు కలలేనివాడు బ్రాహ్మణుడే యగును. కాబట్టి జననసమయమందలి వర్ణమే యామరణమును వర్తించుననువాదము యుక్తియుక్తముకాదు.

ఉత్తరము—ఇట్లనుటసరికాదు. ఏలన, నెట్టికర్మ కట్టిఫలమేయని ముందుస్థాపించియున్నాను. ఒకవిధమైన కర్మలనాచరించుటకు ఫలము బ్రాహ్మణజాతిని పొందుటయైయున్నది. మఱియొకవిధమైన కర్మలనాచరించుటకు ఫలము దుష్టస్వభావమునుపొందుటయైయున్నది. కాబట్టి బ్రాహ్మణజాతిని పొందుటయు దుష్టస్వభావముబొందుటయు నెంతపరస్పర విరోధంబులైనను, ఒక్కదానినొకటి నశింపజేయక, ఏకకాలముననుండుట అసంభవముకానేరదు. ఇష్టానిష్టములేక కాలంబున బ్రాప్తములగుట సంభవమైన విషయమే. ఎట్లన నొకడు లౌకికవ్యాపారమున గొప్పధనలాభముబడయుసమయముననే వ్యాధిగ్రస్తుడగుటకలదు. ఈయుదాహరణమందు, వ్యాధియనునది యనిష్టమును సూచించును; ధనలాభమనునది యిష్టమును తెలియజేయుచున్నది. పరస్పర విరుద్ధ ధర్మములుగలకార్యములు ఏకకాలంబుననుండుటకలదు. కాబట్టి బ్రాహ్మణత్వమును బ్రాహ్మణవిరుద్ధ ధర్మసముదాయంబును ఏకకాలంబుననుండవచ్చుననుట న్యాయసమ్మతమైనది. ఇంతయేల, పైదృష్టాంతమందలివ్యాధివలెనే బ్రాహ్మణునకయోగ్యములైన గుణంబులున్నవి. ధనలాభమువలెనే బ్రాహ్మణజాతియున్నది. ఈరెండు విధములైన ఫలంబులును భిన్నకర్మలకార్యములు.

మరియు ఒకమనుజుని చేష్టలేసుగుణత్వమును దుర్గుణత్వమును నెట్లు సూచింపవచ్చునో, అటులనే బ్రాహ్మణత్వయోగ్యతను తదయోగ్యతను కూడ వెల్లడింపవచ్చును. ఈదృష్టాంతములోని సుగుణత్వ మొకవిధమైన కర్మఫలము; అటులనే బ్రాహ్మణత్వ మొకవిధమైన కర్మఫలము. దుర్గుణత్వము మరియొకవిధమైన కర్మఫలము; అటులనే బ్రాహ్మణత్వమునకు యోగ్యములు కానిగుణంబులు మరియొకవిధమైనకర్మఫలము. ఒకమనుజుడే సుగుణవంతుడనియు దుర్గుణవంతుడనియు నెట్లుచెప్పవచ్చుననగా, ఒకడు మిక్కిలిజారుడైనప్పటికి దుఃఖించుప్రాణులందు పరమదయగలవాడై యుండవచ్చు. ఇట్టివ్యవహారములోకమున జూచుచునే యున్నారముకదా. ఇప్పుడు, దుర్గుణమున్నసమయమున సుగుణములేదనుట యెట్లనుభవవిరుద్ధమో, బ్రాహ్మణునకయోగ్యంబులగు గుణంబులున్న సమయంబునవానికి బ్రాహ్మణవర్ణములేదనుటయు నట్లే. మరియు, సుగుణమున్న సమయమున దుర్గుణములేదనుట యెట్లుఅనుభవవిరుద్ధమో; బ్రాహ్మణవర్ణమున్న సమయంబున వానికయోగ్యగుణంబు లుండవనుటయు నసమంజసంబు. కాబట్టి యైశ్వర్యాద్యవస్థలెట్లు పురాకృతకర్మజన్యంబులో బ్రాహ్మణాది వర్ణములునట్లేయని స్పష్టము. కాబట్టి పితృవర్ణమే పుత్రునివర్ణము.

పూర్వపక్షము—బ్రాహ్మణాదివర్ణములు పుట్టుకతోడనే ప్రాప్తములైనను వానికనుకూలమైన రీతిననేకులు ప్రవర్తించుటలేదు కాబట్టివర్ణములు పుట్టుకతోడనే పుట్టునవికావు. బ్రాహ్మణవర్ణము లభించినప్పుడు శమదమాదులచే దానిని సద్వినియోగము చేయుచున్న మానవులసంఖ్య బహుస్వల్పము. సరియైనవినియోగముకొరకే వర్ణములభించుచున్న దన్నపక్షమున, నిటసద్వినియోగములేదు కాబట్టివర్ణమను నదియేలేదు.

సిద్ధాంతము—సద్వినియోగము లేదుగనుక నొకవస్తువులేనేలేదనుట న్యాయముకాదు. ఏలన సద్వినియోగములేకపోయినప్పటికి నొకవస్తువుండుట చూచుచున్నారము. కొందరు ధనవంతులు ధనమును తామనుభవించి గా

బీదలకిచ్చిగాని సద్వినియోగము జేయుటలేదు. వీరికిధనమేలేదా యేమి?శూర్పణఖవంటి రక్కసినఖములతో బ్రాహ్మణులరక్కితనయుక్కను దుర్వినియోగము చేసికొనుచున్నది. పాపముదానికి బలమేలేదుకాబోలు! లోకములోననే కులుపరోపకారముచే తమశరీరంబుల సార్థకపరచుకొనుటలేదు. అట్టివారికి దేహములేలేవాయేమి? వారిజీవులన్నియునే యాధారమునులేకయే యాకసమున వ్రేలాడుచుండును కాబోలు! ఇదివిదేహముక్తికి బహుసులభమైన మార్గము!

మఱియు నొకడుఘనకార్యమెద్దియైన జేసి బహుమానంబున కర్హతసంపాదించి కొంతద్రవ్యమును బహుమానముగా బడయును. ఆధనమునువాడు సద్వినియోగమైన జేయుటగలదు. దుర్వినియోగమైన జేయుటగలదు. అటులనేకొంత సత్కర్మనుపార్జించి బ్రాహ్మణవర్ణమునకు యోగ్యతను సంపాదించి బ్రాహ్మణజాతిని పొందును. ఆట్టిబ్రాహ్మణత్వమును వేదాధ్యయనాదులచే సద్వినియోగమైన జేయుటకలదు, పరధనపరదారాపేక్షలచే దుర్వినియోగమైన జేయుటకలదు. దుర్వినియోగము జేయుచున్నారు గదాయని బహుమానమే పొందలేదనుట యెట్లనుభవవిరుద్ధమైన విషయమోఅటులనే దుర్వినియోగము జేయుచున్నారు కదాయని బ్రాహ్మణవర్ణమే పొందలేదనుట యుక్తమైయున్నది. ఇటులనే, యేజాతివాడైనప్పటికి నాజాతికనుగుణంబులైన గుణంబులు చూపట్టుట లేదన్నవ్యాజమున నావర్ణమువాడు కాడనుట సరికాదు.

పూర్వకాలంబున గొంతకాలమువరకు బ్రాహ్మణాదివర్ణముల బుట్టుటయేకాక తద్వర్ణముల కనుగుణంబులైన గుణంబులుకల్గివర్తించెడి వారనేకులుండెడివారనితోచెడిని. బ్రాహ్మణకులోద్భవులకు దయాసత్యశౌచంబుల వశ్యముగానుండి యుండెడివి. అట్లుకాక బ్రాహ్మణులయ్యు దుర్వినీతులైనవారు స్వల్పసంఖ్యగా నుండెడివారు. అటులనేవైశ్యుండు వైశ్యజాతి కనుగుణంబులైన వాణిజ్యకౌశల్యాదులు కల్గిశోభించెడివాడు. కానినానాటికి సత్త

సంకరమై యేజాతివానికుండవలసిన గుణంబులాజాతివానికి లేకపోవుటతటస్థమైనది కాబట్టి జాతిపద్ధతికి పునరుజ్జీవనము కల్గించుటకర్తవ్యము; జాతినిర్మూలనము కాదు. జాతికిదోషమంకురించినందున జాతినేత్రుంపజూచుట శరీరమునకు రోగముజనించినదని శరీరమునే నశింపజేయుట వంటిది.

మఱియు, జాతివిషయమై యికనొకవిషయము ముఖ్యముగా జ్ఞాపకముంచుకొనవలసినది. వర్ణము రెండువిధములు. ఒకటిజన్మవర్ణము. రెండవదిగుణవర్ణము. జన్మవర్ణమనగా జన్మనుండికల్గినవర్ణము.అనగా పితృవర్ణము. గుణవర్ణమనగా సాత్వికాదిగుణంబుల ననుసరించి కల్గినవర్ణము. ఎట్లన, దైవభక్త్యాదులతిశయముగా గాన్పించినయెడల వానివర్ణము బ్రాహ్మణవర్ణము; యుద్ధనైపుణ్యాదులు మిక్కుటముగా దృశ్యములైనప్పుడు క్షత్రియవర్ణము; ఈవిధముగా వర్ణములేర్పడుచుండును. ఈరెండవవిధమైనవర్ణము గౌణార్థముకల్గి గౌరవార్థమైనది కానియథార్థమైనది కాదని వెనుకదెల్పియున్నాను.

కాబట్టి బ్రాహ్మణాదులకు శాస్త్రముచే విధింపబడినకట్టుపాట్లుగుణబ్రాహ్మణాదులకు వర్తించవు. శాస్త్రప్రోక్తములగు వర్ణధర్మములు జన్మమునుండి వర్ణముకల్గినవారలకే యుద్దేశింపబడినవి. కాని, గుణములబట్టి వర్ణము సంభవించిన వారలకుగాదు. కాబట్టి యీరెండుతెరంగులైన వర్ణములవారు నొకరితో నొకరేకమైన మానాచారంబులాచరించుటకు దగరు.

మఱియు, జాగ్రితలో స్వప్నము, స్వప్నములోజాగ్రిత, జాగ్రితలోసుషుప్తి ఈమొదలైన యవస్థలెట్లు కలవో, ఆవిధంబున బ్రాహ్మణత్వములో క్షత్రియత్వము, క్షత్రియత్వములో బ్రాహ్మణత్వము, బ్రాహ్మణత్వములో వైశ్యత్వము, వైశ్యత్వములో బ్రాహ్మణత్వము, క్షత్రియత్వములో వైశ్యత్వము, వైశ్యత్వములో క్షత్రియత్వము మొదలయినవి కలవు. జాగ్రితలో స్వప్నమన నేమియన, నవస్థజాగ్రిదవస్థ యైనప్పటికి, చక్షురాదీంద్రియములకు బ్రపంచమేమియు గోచరముకాక అంతరింద్రియమ్మునకు మాత్రము గోచరమగుట. ఇటులనే యితరావస్థలు నూహింపనగు. బ్రాహ్మణత్వములో క్షత్రి

యత్వమనగా వర్ణము బ్రాహ్మణవర్ణమైనప్పటికి గుణములు క్షత్రియయోగ్యంబులయిన శౌర్యాదులగుట. దీనికి ఉదాహరణములు, పరశురాముడు, అశ్వత్థామ, చాణక్యుడు మొదలయినవారు. క్షత్రియత్వములో బ్రాహ్మణత్వమనగా, క్షత్రియవంశోత్పత్తియైనను గుణసంపత్తి బ్రాహ్మణవర్ణోచితజ్ఞానాదికమై యుండుట. దీనికుదాహరణము, జనకాదులు. శూద్రత్వములో బ్రాహ్మణత్వమనగా జన్మము శూద్రజన్మమైనను బ్రాహ్మణసామాన్యములయిన శమదమాదులు కల్గియుండుట. ఇందుకుదాహరణము విదురుడు, ఇటులనే యితరపక్షములు నుగ్రహింపనగు.

ఈకాలమునందైనను బ్రాహ్మణాదులకు వారివారి కుచితంబులగు ధర్మంబులు బొత్తుగా నుత్సన్నములు కాలేదు. బ్రాహ్మణవంశోద్భవులందు జ్ఞానాదులుపూర్తిగా నశింపలేదు. క్షత్రియకులసంజాతులందుసంగరనైపుణ్యాదులుఇప్పటికిని చూడగలము. వైశ్యులందు వాణిజ్యకౌశల్యాదులు మెండుగాగలవు. కాబట్టి బ్రాహ్మణాదులందు జ్ఞానాదులు పూర్తిగా నదృశ్యములనుటకు వీలు చిక్కదు. కాబట్టి తద్వ్యాజముచే వర్ణముజన్మవలననను వాదము నిరాధారమనుట కాధారమెంత మాత్రమును లేదు.

మఱియు, నీజన్మమందలి గుణవర్ణముత్తరజన్మమందు జన్మవర్ణమును కలిగించుట కవకాశముకలదు. కాని యీజన్మమందే జన్మవర్ణముగా మారజాలదు. ఎందుచేతనన, జన్మవర్ణము జన్మనుండియారంభమై యుండునది. వర్తమానజన్మమున శూద్రకులసంజాతుని కెవ్వనికైన దయమొదలయిన బ్రాహ్మణుని కుండవలసిన గుణములున్నయెడల అట్టివాడు రాబోవుజన్మమునందు బ్రాహ్మణవర్ణమునబుట్టి బ్రాహ్మణుడనిపించుకొనుటకు వీలున్నది. కాని, యీజన్మమందే బ్రాహ్మణుడు కానేరడు. ఇటులనే యితరవర్ణముల సంగతియు నెరుగవలెను.

ఇకనొకవిషయమున కేగుదము తైత్తిరీయోపనిషత్తులోని శిక్షావల్లి యందు 11 వ యనువాకమున గర్మవిచికిత్సగాని వృత్తవిచికిత్సగాని కల్గినచో

నట్టివిచికిత్స సంభవించిన దేశకాలములందున్నట్టియు- యుక్తాయుక్తవిచారము జేయగలసామర్థ్యము కల్గినట్టియు, స్వార్థపరత్వములేక. ధర్మస్థాపనార్థమే ప్రవర్తించునట్టియు, బ్రాహ్మణులెవ్విధంబున వర్తించిన తదితరులును ఆవిధముననే నడువదగినవని, శాసింపబడినది. ఇప్పుడుజాతిభేదమగత్యమా కాదా యనుధర్మసందేహమా సేతుహిమాచలముగల శిష్టాచారమును పరిశీలించుట వలనదీరును. అటులనే వర్తమానజన్మమందలి గుణంబుల ననుసరించి వర్ణములు నిర్ధారణీయములా, లేక, పితృవర్ణముల ననుసరించి యాయను మీమాంసయు దేలును. ఎట్లన దేశమునందంతటను గల, తపోయోగాదులచే శోభిల్లుచున్న సత్పురుషులు జాతిభేద మగత్యమేయని వక్కాణించుచున్నారు గాన జాతిభేదపద్ధతి యెంతమాత్రమును విసర్జనీయముకాదు. అటులనే పితృవర్ణముబట్టియే పుత్రునివర్ణము నిర్ణయింపవలయునని భరతఖండమునందలి యనేకమహానీయుల యభిప్రాయముకాబట్టి పితృవర్ణమే పుత్రునివర్ణముగా బరిగణింపవలసియున్నది.

అట్లుగాక జాతిభేదమును విసర్జింతుమేని శిష్టాచారమును తృణీకరించిన వారమగుదుము. శిష్టాచారమును తృణీకరించుటచే వేదమునుగూడ తృణీకరించిన వారమగుదుము. ఏలన వేదమందు, అనగా తైత్తిరీయోపనిషత్తునందు, శిష్టాచారమంగీకార్యమను నంశంబు ప్రతిపాదింపబడినదని పైన నుదాహరించియేయున్నాను. గుణమునుబట్టి వర్ణమనుటయు శిష్టాచారవిరుద్ధముగాన వేదవిరుద్ధము. కాబట్టి నిబర్హణార్హంబు.

—శరీరవర్ణముబట్టి వర్ణభేదమా?—

శరీరవర్ణముబట్టి వర్ణభేదమేర్పడునని వాదించువారు గుణమునుబట్టి కాదని యొప్పుకొనవలసినదే కదా. ఏలన పురుషునిదేహవర్ణమెట్టిదో అట్టి శీలమేయుండునని నుడువుటకు వీలులేదు. శ్వేతవర్ణముగల మనుష్యుడు సత్వగుణమవశ్యముగా గల్గియుండునని నిర్ధారించుటయెట్లు? అతడుతమోగుణప్రధానుడు మాత్రముకాగూడదా? అటులనే, సత్వగుణప్రధానులైన నరులు

సర్వదా శ్వేతదేహులనుట సరిపడదు. కాబట్టి వర్ణవర్ణవాదము నంగీకరించిన పక్షమున, గుణవర్గవాదమును త్రోసివేయవలెను; గుణవర్ణవాదమును స్వీకారించినచో దేహవర్ణము (రంగు) ను బట్టివర్ణమను వాదమును విసర్జింపవలెను.

పూర్వకాలమున బ్రాహ్మణాదులుసితలోహిత పీతాసితవర్ణములు వరుసగాకల్గియుండెడివారని చెప్పువాక్యములుకలవందురేని, ఉండనిండు. అందువలన రంగుననుసరించిజాతిభేదమును నంశమెట్లు తెలియగలదు? బ్రాహ్మణులు శ్వేతగాత్రులని చెప్పినచెప్పవచ్చు; గాని శ్వేతగాత్రులే బ్రాహ్మణులని నిర్దేశించువాక్యములెవ్వి? శరీరకాంతుల తారతమ్యమువలన వర్ణవిభాగముజేయవలయునని యెచ్చటనుదాహరింపబడినది? అట్లుపూర్వకాలమున నెన్నడైన జరుగుచుండెనని నుడువుపలుకులే గ్రంథమునందును గానరావేమి? కాబట్టి మనప్రతిపక్షుల పలుకులు విఫలములు. ఇందుకు హేతువు, ప్రమాణదౌర్బల్యము.

మఱియు, నాంగ్లేయులు శ్వేతదేహులను వాక్యము శ్వేతదేహులందరును ఆంగ్లేయులేయైయుందురని యెట్లుసూచింపగలదు? ప్రతి శ్వేతశరీరియు నాంగ్లేయుడు కాగలడేని, బుడుతకీచులు (Portuguese) కూడ నాంగ్లేయులు కావలసివచ్చును. అది యసంగతముగదా. కాబట్టి యాంగ్లేయులు శ్వేతగాత్రులనునట్లు బ్రాహ్మణులు శ్వేతగాత్రులని నుడువబడినది. ప్రతి శ్వేతగాత్రుడును ఆంగ్లేయుడు కానిచందమున ప్రతి శ్వేతగాత్రుడును బ్రాహ్మణుండు కానేరడు. ఏలన బ్రాహ్మణాదులు మాత్రమే సితాదివర్ణములు వరుసగాకల్గియుండెడివారని తెల్పుసాక్ష్యమేమియును గానరాదు. రాజులు భుజపరాక్రమశోభితులన్నప్పుడు, ప్రతిభుజవిక్రమవంతుడైన కింకరుడును రాజు కాజాలడుకదా!

శ్రీ బాలగంగాధరతిలకువలన ప్రణీతమైన సిద్ధాంతము (The Theory of the Arctic Home of man) ప్రకారము, ఆర్యులుత్తరధ్రువసముద్రప్రాంతవాసులైనప్పుడు శీతవాతాదికమువలన శ్వేతశరీరవిశిష్టులైయుండిరి గనుక నందఱు బ్రాహ్మణవర్ణమువారేయని వాదించినపక్షమున,

క్షత్రియాదివర్ణత్రయముకూడ నుండెనని బోధించుపురుషసూక్తోక్తులకేమిసమాధానము జెప్పగలరో !

ఋగ్వేద మాకాలమునందుద్భవించినదేనా ? ఔనన్నయెడల, దద్భాగమైనపురుషసూక్తంబువలన, చాతుర్వర్ణ్యమప్పటికేయుండియున్నట్లు తెలియవచ్చుచున్నది. కాబట్టి బ్రాహ్మణవర్ణ మొక్కటిమాత్రమే యక్కాలంబున నుండెనని చెప్పుటనిజమా ? అందుచేత, రంగునుబట్టి జాతిభేదమనుట కల్లయేకదా.

ఋగ్వేదము తత్కాలీనము కాదన్నపక్షమున, దస్తదీర్ఘరాత్రాది ప్రసంగమసంగతమే కదా. అహోరాత్రములపరిమాణములన్ని దేశములందు వలెగాక విలక్షణముగా ఋగ్వేదమునందు వర్ణింపబడినవి కాబట్టి యట్టిగ్రహచారలక్షణముత్తరధ్రువసమ ప్రదసమీపంబున మాత్రమే సంభవంబైయున్న హేతువుచేత తద్ఋగ్వేద మంత్రములు తదానీంతనములేయని కదా శ్రీతిలకుగారి సిద్ధాంతము. అప్పుడు రచింపబడినవి కానిచో నప్పటిప్రస్తావము లందుండ నేరవు కాబట్టివానిని బట్టి ఋగ్వేదకాలనిర్ణయము శక్యమగును. కాని తత్కాలనిర్ణయము చేయబడుచున్నది గనుక నామంత్రము లాకాలమునందే విరచింపబడియుండవలెను. కాబట్టి తన్మంత్రవర్ణితంబగు వర్ణభేదంబుకూడ నార్యులుత్తర దిగ్భాగమధిష్ఠించిన సమయమున నే యధివసించియుండును. ఇట్లు చాతుర్వర్ణ్యముండెనని తేలుచున్నప్పుడు బ్రాహ్మణవర్ణమొక్కటిమాత్రమే యుండెనని యెట్లు చెప్పనగును?

రంగునుబట్టివర్ణమన్నచో నప్పుడెన్నిరంగులుండెను? నాల్గురంగులన్నచో నుత్తరధ్రువప్రాంత శీతోష్ణస్థితిగతులకు విరుద్ధమని త్వత్సిద్ధాంతమేకదా. మఱియు, నాల్గురంగుల మనుష్యులునుండిరని చెప్పుదురేని, నాల్గుజాతులుకూడ నుండెనని యంగీకరింపుడు! అంగీకరింపరేని, రంగులననుసరించి జాతిభేదము కల్గెననువాదము విడిచిపెట్టవలెను. తెల్లటిరంగుగల జనులుమాత్రమే యుండిరన్నపక్షమున, జాతిచతుష్టయమును వర్ణించుఋగ్వేదమంత్రములు

మాటయేమి చెప్పెదరు? అవి యప్పటివి కావందురేని వేదకాలము నిర్ణయించు తిలకుసిద్ధాంతమునకే భంగము తటస్థించు హేతువుచేతఁ నదిమీపక్షమున కెట్లాధారము కాగలదు?

మఱియు, యజుర్వేదాదులు ఋగ్వేదానంతర మవతరించె నన్నపక్షమున, యజుర్వేదాదులందు క్షత్రియవైశ్య శూద్రజాతులు ప్రత్యేకము ప్రత్యేకముగా నభివర్ణింపబడవలెను కదా. అప్పుడు, యజుర్వేదమునందు క్షత్రియ ప్రశంసయు ప్రసన్నమగునే కాని ఋగ్వేదమునం దెట్లగును? కాని, ఋగ్వేదమునందు గూడ క్షత్రియాదుల ప్రస్తావమున్నది. కాబట్టి యజుర్వేదాదులార్యుల ప్రయాణక్రమమున బ్రభవించియుండ నేరవు. క్షత్రియాదివర్ణత్రయము నట్లే. అంతేకాదు. వర్ణభేదములార్యుల ప్రయాణక్రమమున నుద్భవించుచు వచ్చెననుటకు బ్రమాణ మేమియును లేదు.

మఱియు శీతోష్ణభేదముల ననుసరించి శ్వేతాదివర్ణము లవాంతర భేదము లుద్భవిల్లుచుండుటం జేసి, వానిననుసరించి గణనాతీతజాతు లుద్భవింపవలెను కదా. అట్టిజాతులేవి? అందుకాధార మేమి? ఆర్యులొక దేశమునకు రాగా నొకరంగుగలవారై మఱియొక దేశము బ్రవేశించినతోడనే మఱియొక రంగునొంది మఱియొక జాతి బొందవలసినవారు కదా. అట్టి నానాజాతుల జేర్కొనరేమి? కాబట్టి శీతోష్ణస్థితుల ననుసరించి రంగులు మారుచున్నప్పటికి, రంగుల ననుసరించి జాతిభేదము పొసగదు.

తిలకుయొక్క సిద్ధాంతము తప్పని యీపుస్తకమున నేను వాదించుటలేదు. అదియొప్పైనను తప్పైనను, దేహవర్ణమును బట్టి జాతిభేదమను నంశమును సాధింపజాలదు. కాన, బుట్టుకననుసరించి జాతియను నాసిద్ధాంతమునకు భంగము లేదు.

మఱియు, శ్వేతవర్ణము గలవారు బ్రాహ్మణులను మన ప్రతిపక్షుల సిద్ధాంతము ప్రకారము, వర్తమానకాలమున బ్రాహ్మణులుగా బరిగణింపబడుచున్న హిందూదేశపు జనులు బ్రాహ్మణులు గాక పోవలసివచ్చును. ఏలన న

ష్ణదేశమైన హిందూదేశమందలి బ్రాహ్మణపదవాచ్యులందఱును శ్వేతవర్ణము కలవారు కారు. హూణులు ప్రాయికంబుగా శ్వేతవర్ణముగలవారుగాన బ్రాహ్మణులు కావలసివచ్చును. కృష్ణద్వైపాయనుఁడు (వ్యాసుఁడు) కృష్ణవర్ణము కలవాఁడుకాన బ్రాహ్మణుఁడుకాక పోవలసివచ్చును. కాని, బ్రాహ్మణుఁడనియే లోకప్రసిద్ధి. కృష్ణద్వైపాయనుఁడు బ్రాహ్మణుఁడను శాస్త్రప్రమాణమును లోక ప్రసిద్ధిరూపమైన లౌకికప్రమాణము నంగీకరింతుమేని, వర్ణము దేహవర్ణమునను సరించివచ్చునను సిద్ధాంతమును విసర్జింపకతప్పదు. మఱియు, శ్రీకృష్ణుఁడు కృష్ణవర్ణముకలవాఁడుగనుక శూద్రవర్ణువాఁడని చెప్పవలసివచ్చును, కాని క్షత్రియవర్ణముకలవాఁడేయని గ్రంథములువక్కాణింపుచున్నవి. ఇట్టిప్రమాణములఁజూడ శరీరవర్ణముననుసరించి వర్ణమేర్పడుటలేదని తెలుచున్నది.

పూర్వకాలమున స్థూలశరీరముయొక్కవర్ణము ననుసరించియే, బ్రాహ్మణాదివర్ణములేర్పడుచుండెడి వననిక్కాలమునతదాచారంబువిస్తీర్ణమైన భరతఖండమునం దెక్కడనుండకుండుటకు దగినకారణము కాన్పించదు.

మఱియు, దేహకాంతి ననుసరించి వర్ణనిర్ధారణజేసి వృత్తులను విభజింపవలసినంత యుగత్యముకాన్పించదు. దేహకాంతి కనుగుణమైన యోగ్యతా. విశేషమే యుండునుగనుక దేహకాంతి ననుసరించి వృత్తివిభజనము చేయవచ్చునన్నయెడల, నదిసరికాదు. అట్టియోగ్యతావిశేషములుత్తరదిగ్భాగమునందు మానవకోటినివసించు కాలమునందు మాత్రమభివ్యక్తములై యుండనేరవాయేమి? ఆయోగ్యతావిశేషముల ననుసరించి యప్పుడుమాత్రము భిన్నజాతులు పుట్టియుండకూడదా? యోగ్యతావిశేషాదులున్నప్పటికి నక్కాలంబున బ్రాహ్మణేతర జాతులు లేవన్నచో బిమ్మట మాత్రమవి యుద్భవించుటకు గారణమేమి?

భిన్నవృత్తులనుటకు వీలులేదు ఏలన నట్టివృత్తులు తత్పూర్వమందును కలవు. వృత్తిభేదముచేతనే జాతిభేదమన్నచో వృత్తిభేదము పురాతనకాలమున కూడకలదు కాబట్టి జాతిభేదముండియుండెనని చెప్పవలసివచ్చును. కానియీవా

లంబున జాతిభేదములేదని మనప్రకృతపు ప్రతిపక్షులునుడివియున్నారుకదా. కాబట్టి కేవలవృత్తివైచిత్ర్యముననుసరించి జాతివైచిత్ర్యముకగ్గెనని మనప్రకృతపుప్రతిపక్షులు చెప్పవీలులేదు.

అంతియకాదు. దేహముయొక్కరంగు, యేవృత్తికి నొకడర్హుడో, దాని కనుగుణముగానే యుండునన్నపక్షమున, నట్టివృత్తులును తద్యోగ్యతా విశేషములును పురాతనకాలమునందుకూడ కలవుగనుక వానికనుగుణములైన దేహవర్ణవిశేషములుకూడ పూర్వంబుననుండి యుండవలెను. కాని శ్వేతవర్ణ మొక్కటిమాత్రమే యక్కాలంబున నుండెనని మనప్రతిపక్షులు ముందు అంగీకరించియున్నారుకదా. కాబట్టి దేహవర్ణము వృత్తియోగ్యతల నవశ్యమనుకరించియుండు ననుటసరికాదు. కాబట్టి వృత్తియోగ్యతల ననుసరించియే చాతుర్వర్ణ్యము త్పన్నమగునని వాదముకొరకంగీకరించినప్పటికి, దేహవర్ణము (రంగు) బట్టియే నాల్గువర్ణములును జనించినవని చెప్పశక్యముకాదు.

ఇకనొకవిషయము విచారింతము. ఎవడైన నొకడు మఱియొకని సమీపమున కేగినప్పుడు నీవర్ణమెద్దియని వానినాతడడుగుట, కొన్ని మతగ్రంథములందు జూచుచున్నాము. దేహమురంగు ననుసరించియే, జాతికూడ నిర్ధారణీయమని మతగ్రంథముల యభిప్రాయమన్నచో, దేహవర్ణము స్ఫుటంబుగా దృశ్యమగుచునేయున్నదిగాన మఱల నీజాతియేదియని ప్రశ్నించుట కెంతమాత్రము నవకాశముండదుకదా. కానిదేహవర్ణము స్ఫుటముగా గోచరమగుచున్నను తద్వర్ణమును వీక్షించియే జాతినిర్ధారణము జేయక, నీజాతియేదియని ప్రశ్నించుటవలన, జాతినిర్ధారణము నిమిత్తము దేహవర్ణ మపేక్షింపబడలేదని స్పష్టమగుచున్నది. కాబట్టి జాతిభేదమునకు వర్ణభేదమాది కారణమనుట మతసంప్రదాయ విరుద్ధము.

ఈసందర్భమున నొకయుదాహరణంబు నిచ్చెదను. దుష్యంతమహారాజునకు శాకుంతల యేజాతిస్త్రీయై యుండునాయని శంకపొడమినది. శరీరవర్ణముచేతనే జాతినిర్ధారణీయమన్నయెడల, ప్రత్యక్షముగా గోచరమగుచు

న్న తద్వనితయొక్క దేహవర్ణము ననుసరించి యామెజాతియూహింపబడవలెనుకదా. కాని యట్లుకాలేదు. రంగునుబట్టి జాతియూహ్యమనుటకు మారుగా "సతాంహిసందేహపదేషు వస్తుషుప్రమాణమంతఃకరణ ప్రవృత్తయః" అను మఱియొకప్రమాణముచెప్పిన దుష్యంతుడు సందేహమును నివర్తించుకొనెను. కాబట్టి వర్ణముచేత జాతియను వాదము శాస్త్రవిరుద్ధముగా ననుపేక్షణీయము.

వర్ణము (రంగు) చేతవర్ణము (జాతి) సంభవించు నాచారముపూర్వకాలంబునలేదేని, రంగునర్థమిచ్చువర్ణ పదము జాతికిబర్యాయపదముగా నేల బ్రయోగింపబడుచున్నదని ప్రతిపక్షియాక్షేపించినయెడల, నదినిలువదు. కేవలశబ్దార్థమేప్రమాణమన్నచో, పుట్టుకతోడనే జాతియేర్పడదేని, పుట్టుకనర్థమిచ్చు "జాతి" పదమువర్ణమునకు బర్యాయపదముగా నెందుకువాడబడుచున్నది? వర్ణశబ్దము రంగును సూచింపుచున్నది గాన వర్ణభేదమురంగులననుసరించి వచ్చినదన్నపక్షమున, జాతిశబ్దము పుట్టుకను సూచించుచున్నదిగాన వర్ణభేదము (జాతిభేదము) పుట్టుక ననుసరించియే యుద్భవమగుననిమాత్రము చెప్పుటకేమియాక్షేపంబు?

మఱియు, వర్ణమనిచెప్పబడుచున్నది గనుక వర్ణము (జాతి) రంగునుండి కలుగుచున్నదనివాదించినచో, వర్ణమనిచెప్పబడుచున్నది గనుక వర్ణము (అకారాదికము) రంగునుండియే యుద్భవించుచున్నదని యొప్పుకొనవలసివచ్చునుకదా! కాని, వర్ణములనిపిలువబడుచున్న అ, ఇమొదలైన యక్షరములు రంగునుండి పుట్టిన వనుట నమ్మతగినదిగాలేదు. కాబట్టి వర్ణమనిచెప్పబడుచున్నది గాన వర్ణము (జాతి) దేహమురంగువలన బుట్టుచున్నదనువాదము తప్పు.

మఱియు, "బ్రాహ్మణో శ్వేతవర్ణః ......ఇత్యాదినియమాభావాత్" (శ్వేతవర్ణముగలవాడు బ్రాహ్మణుడు—ఇట్టినియమములేకపోవుటచేత) రంగునుబట్టి వర్ణభేదమేర్పడదని వజ్రసూచికోపనిషత్తే వక్కాణింపుచున్నది

కదా. వజ్రసూచికోపనిషత్తు ప్రమాణమైనపక్షమున రంగును బట్టి వర్ణభేదమను వాదమును విసర్జింపుడు. ప్రమాణము కానిపక్షమున, బ్రహ్మజ్ఞానముచేత బ్రాహ్మణత్వమను వాదమును విడువవలెను. ఉభయపక్షములందును ప్రతిపక్షులకేనష్టము.

రంగునుబట్టి వర్ణమనిచెప్పు గ్రంథప్రమాణములున్న వందురేమో. ఉండినను, అదిదేహముయొక్క రంగునుబట్టికాదు; సాత్వికాదిగుణముల రంగునుబట్టి. సత్వగుణము మొదలైన వానికిరంగులుండుట యసంభవముకాదాయనిశంకించినచో, నదియౌపచారికమని సమాధానము. కాబట్టియే శ్రీబాలరామోదాసీనస్వామి సాంఖ్యతత్వకౌముదీవ్యాఖ్యానమున నిట్లునుడివియున్నారు "యద్యపిలోహితత్వాదయో వర్ణానరజః ప్రభృతిషుగుణేష్వద్ధా విద్యన్తేతథాపియథాలోహితం మహారజనాది వసనంరఞ్జయతి తథారజోపిపరివృత్యామనోరఞ్జయతీతిలోహితం రజః, ఏవం యథాశుక్లం సలిలం విమలయతి తథా సత్వమపిజ్ఞానాదినా మనోవిమలయతీతి శుక్లం సత్వం, ఏవం యథానీలంఘనపటలమావృణోతి తథాతమోపిజ్ఞాన మావృణోతీతి కృష్ణం తమః, ఇత్యేవముపచారేణ గుణానాంలోహితత్వాదిక మున్నేయం" శ్వేతవర్ణము నీటినెట్లు విమలముగా జేయునో, అట్లుసత్వగుణము జ్ఞానాదులచేత మనంబును నిర్మలంబుజేయును. ఈవిధముగానే లోహితకృష్ణవర్ణములు నూహ్యములు. కాబట్టి సత్వాదిగుణములకు శుక్లాదివర్ణములు పచరింపబడుచున్నవి. ఇదిసంస్కృతవాక్యముల సారాంశము. ఇటులనే, శ్వేతాశ్వతరోపనిషత్తునాల్గవయధ్యాయమున "అజామేకాంలోహిత శుక్లకృష్ణాం" అని ప్రకృతియొక్క గుణత్రయమునకుశుక్లాది వర్ణత్రయము వర్ణింపుచున్నది. (అజాం=మాయాం. లోహితేతి గుణత్రయమయీం. సరూపః=త్రిగుణః- ఇది శ్రీనారాయణకృతవ్యాఖ్య) (లోహిత శుక్లకృష్ణాం. తేజస్సృష్ట్వా తదవస్థాపన్నత్వాల్లోహితాం। అపః సృష్ట్వా తదవస్థాపన్నత్వాచ్ఛుక్లాం।। అన్నశబ్దవాచ్యాం పృథ్వీంసృష్ట్వా తదవస్థాపన్నత్వాత్కృష్ణాం. అథవా లోహి

తాం =రజఆత్మికాం ; శుక్లాం=సత్వాత్మికాం ; కృష్ణాం=తమఆత్మికాం ; ఏవంలోహితశుక్లకృష్ణాం. ఇది శ్రీవిజ్ఞానభగవత్కృతవ్యాఖ్యానము. (తథాచకార్యాణాం తేజోబన్నానాం యానిరూపాణితానిమాయాయావ పిసన్త్యేవ- ఇది శ్రీశంకరానందవిరచితవ్యాఖ్యానము) త్రిగుణాత్మకప్రకృతి సృష్టియందు తేజముయొక్క రూపముగాబరిణమించి యుండుటచే నాతేజముయొక్కరంగైన రక్తవర్ణమునొందిన దని చెప్పవచ్చును. ఇట్లేయితరవర్ణములు నూహ్యములు. లేదా, లోహితయనగా రజఆత్మిక. ఇట్లే యితరవర్ణములును. ఇది విజ్ఞానభగవత్కృతవ్యాఖ్యానసారాంశము. కార్యమైన భౌతిక ప్రపంచమందే వర్ణములు కలవో యావర్ణములు కారణమైన (Cause) మాయయందును కలవనిచెప్పవచ్చును. ఇది శ్రీశంకరానందవ్యాఖ్యానసారము. లోహితాదులు కలది యనగా గుణత్రయములు కలదియని శ్రీనారాయణ కృతవ్యాఖ్యానసారము. వీనినన్నిటిని బట్టిచూడగా త్రిగుణములతో నొప్పుచున్నమాయకు శుక్లాదివర్ణములు చెప్పబడుచున్నవని స్పష్టమేకదా.

శ్రీమద్భాగవతదశమస్కంధములోని మూడవయధ్యాయమందు వసుదేవుడు శ్రీకృష్ణునిట్లుస్తుతించియున్నాడు "సత్వంత్రిలోకస్థితయే స్వమాయయా బిభర్షి శుక్లంఖలు వర్ణమాత్మనః । సర్గాయరక్తంరజసోపబృంహితంకృష్ణంచవర్ణంతమసాజనాత్యయే॥" (అట్టిపరబ్రహ్మస్వరూపుండవగుసీవు త్రిలోకములసంరక్షించుకొఱకు సత్వగుణ ప్రధానమైన తెలుపు వర్ణమును; జగత్తుల సృష్టించుకొఱకై రజోగుణముచే బ్రచురింపబడిన ఎఱుపువర్ణమును; లోక ప్రళయమునిమిత్తము తమోగుణము చేతనలుపు వన్నెను; స్వమాయవలననీ వొక్కడవేధరింతువు) శ్రీపోతనభాగవతమున "నీవురక్తధవళ, నీలవర్ణంబుల । జగము సేయఁగావ, సమయఁజూడఁ । దనరునట్లు నేడు, దైత్యులఁదండింపఁ । బృథివిగావనవతరించితీశ" అనుపద్యమువూలశ్లోకమునకు బదులుగానున్నది. ఈరక్తధవళనీలవర్ణములు సృష్టిస్థితిలయహేతువులగురాజస, సాత్విక తామసగుణములను

సూచించును. కాబట్టి యేశ్రీతిక్కనసోమయాజిరచించిన నిర్వచనోత్తరరామాయణమున "సత్త్వరజస్తమోగుణవశస్థితిఁ గాకొని లీలనీవబ్రహ్మత్వముఁదాల్చి లోకములకన్నిటికిఁజననంబొనర్తువి ! ష్ణుత్వముఁదాల్చి వానికిమనోజ్ఞతరస్థితి వృత్తిఁజేర్తువు ! రుద్రత్వముఁదాల్చి వానికుచితంబుగ సంహృతిఁగూర్తురాఘవా॥" కాబట్టి శుక్లాదివర్ణములు బ్రాహ్మణత్వాదులనునిర్ధారించునను వాక్యములు సత్త్వగుణము మొదలైనవి బ్రాహ్మణాదివర్ణముల గలుగఁజేయునను నభిప్రాయముగలవి. ఆగుణములు పూర్వజన్మమందలివని మొదటఁదెల్పియే యున్నాను కదా. అందువలన, స్థూలశరీరవర్ణము ననుసరించి జాతియనుట నిజముకాదు; జన్మనుబట్టియనుట సత్యము.

మఱియు. మేనుయొక్క రంగునుబట్టి జాతియన్నచో, శ్వేతరోగులే వర్ణమువారు? బ్రాహ్మణబ్రాహ్మో(Brahmin Brahmos)లన్నట్లు బ్రాహ్మణబ్రాహ్మణులాయేమి?

శరీరవర్ణవాదుల కీర్తికర్పూరాదులకంటె నెక్కువగా దెల్లగానున్నదే! వీరిసత్త్వగుణము శుభ్రముగా నున్నప్పుడు, మాప్రకృతిసత్త్వగుణము మాత్రము శుభ్రముగానుండనేరదు కాబోలు!

—:పురుషసూక్తము—వర్ణభేదము:—

బ్రాహ్మణోస్య ముఖమాసీదిత్యాదియుక్క బ్రాహ్మణాది వర్ణసృష్టిని బోధించుటకు వచ్చినదా, లేక, బ్రాహ్మణాదులను విరాడ్విగ్రహముయొక్క ముఖముమొదలైన వానితో బోల్చుటకుద్దేశింపబడినదా? ఉభయపక్షములందును పుట్టుకననుసరించియే వర్ణవిభాగమను సిద్ధాంతమునకు భంగములేదు.

మొదట, రెండవపక్షమును స్వీకరించి విచారింతము.

పూర్వపక్షము:—బ్రాహ్మణుడు విరాట్స్వరూపుని ముఖమగుచున్నాడు. అనగా, వివేకప్రధానుడౌటచే నాతని ముఖమువంటివాడు. అటులనే క్షత్రియుడు బలవీర్యాది ప్రధానుడు కాబట్టి బాహువులనదగినవాడు. అటులనే శూద్రుడు శుశ్రూషచేయుటకు దగినవాడుగనుక పాదములవంటివా

ముఖముతో సమానుడు; ఈవిధముగానే యితరవర్ణముల వారును వారివారిగుణములచేతనే ఆయాయంగములని చెప్పెడుపక్షమున, బ్రాహ్మణునియందువివేకాదులేలలేకపోవలెను? వివేకాదులున్నప్పుడే బ్రాహ్మణుడు విశ్వవిగ్రహుని ముఖముతో సమానుడుగదా. పరాక్రమాదులున్నప్పుడే క్షత్రియుడు బాహువులతో సమానుడుగదా. అట్టివివేకాదులే లేనప్పుడు ముఖసమానుడని చెప్పుటకు వీలుండనేవీలుండదు. పరాక్రమాదిగుణాభావమందు క్షత్రియుడు బాహుతుల్యుడనుటకు వీలుచిక్కనేచిక్కదు. అయినను పురుషసూక్తములోని వాక్యములు తుల్యుడనియే నుడువుచున్నవి. ఆమాటలునిరర్థకములా? ఆ శ్రుతివాక్యములు సార్థకముచేయవలెనన్న, వివేకాదిగుణంబులున్నవాడే బ్రాహ్మణుడనియు అట్టివాడే ముఖతుల్యుడనియు గ్రహింపకతీరదు. అంతియేకాని, పుట్టుకచేత బ్రాహ్మణుడును, పుట్టుకచేత క్షత్రియుడును కాడు. ఏలన జన్మబ్రాహ్మణు లన్నయెడల, సాదృశ్యము సంఘటింపనేరదు. గాన, గుణములననుసరించియే వర్ణమని పురుషసూక్తముయొక్క యభిప్రాయము.

సిద్ధాంతము:—కాదు ఏలన, సామాన్యముగా బ్రాహ్మణాదులకు వివేకాదులుండును గనుక వారుముఖాదులతో బోల్పబడిరి. ఈకాలమున జన్మచేత బ్రాహ్మణులైనను, తదర్హంబులైన వివేకాదులును, క్షత్రియులైనను తదర్హంబులైన శౌర్యాదులును అంతగా లేనిమాటసత్యము. అయినను, పూర్తిగాలేవనుటకు వీలులేదు. కొందఱి యందాగుణంబులు మరుగుగానుండవచ్చు. మఱియు, బ్రాహ్మణాదులను విరాణ్మూర్తి ముఖాదులతో సరిజేసినప్పుడు, వివేకాదులున్న బ్రాహ్మణాదులే న్యాయముగా గ్రహింపవలయును. తద్గుణహీనులు కాదు. ఏలన, వివేకాదులులేని బ్రాహ్మణులన్నయెడల, ముఖాదులతో సాదృశ్యము సంఘటించనేరదు. పురుషసూక్తము సాదృశ్యముజెప్పుచున్నదనియే కదా మీరుగ్రహించిరి అట్టిసాదృశ్యమును సమన్వయించి నిల్పుటమనపని. అట్లునిల్పుటకు, వివేకాదులున్న బ్రాహ్మణులనియు, శౌర్యాదులున్న క్షత్రియులనియునీవిధముగా శ్రుతియుద్దేశించి పల్కుచున్నదని యెంచదగినది. బ్రా

హ్మణులు ముఖతుల్యులనగా, వివేకాదులుగల జన్మబ్రాహ్మణులే ముఖసమానుల ని శ్రుతియభిప్రాయముగా మనముగ్రహించుట యుచితంబు. కాదన్నయెడల, శ్రుతిసార్థకముగాని సాదృశ్యము బ్రసంగించుచున్నదని స్వీకరింపవలసి వచ్చును. అదిమంచిది కాదుగదా. నాయభిప్రాయమును స్పష్టముజేయుటకై దృష్టాంతము నిచ్చుచున్నాను. గోవుమాతృసమానమన్నప్పుడు, క్షీరముగల గోవనియా, లేక, గొడ్డుగోవనియా యభిప్రాయము? క్షీరమేమియునివ్వని గోవన్నచో,మాతృసాదృశ్యమెట్లునిల్చును? తల్లివలెబాలిచ్చుటయెట్లు సంభవించును? పాలున్నగదా, పాలిచ్చితల్లితో సమానమగుట! పాలేలేనప్పుడికదల్లితో సమానమెట్లు కాగలదు? కాబట్టి' గోవుమాతృ సమాన'మన్నవాక్యమును సమర్థించుటకు పాలిచ్చుగోవేమాతృ సమానమని వాక్యాభిప్రాయముగా మనముగ్రహించుట యోగ్యము. అటులనే, బ్రాహ్మణుడు విరాట్టుముఖముబోలునన్నప్పుడు,వివేకాదిగుణసంపన్నుడైనబ్రాహ్మణుడే ముఖమువంటివాడని యభిప్రాయము. అంతియేకాని, వివేకాదిగుణహీనుడు కాడు. బ్రాహ్మణాదులకు వివేకాదులు సాధారణముగా గల్గియుండుహేతువుచేతను, లేనిపక్షమున వివేకాదులు సంపాదించుట విధికాబట్టియు, బ్రాహ్మణాదులు ముఖాదులతో సమముజేయబడినారని తెలియదగినది. ఈరీతిని శ్రుత్యర్థమును సమన్వయింపవచ్చును. కాబట్టి వివేకాదిసంపన్నులైన బ్రాహ్మణాదులు మాత్రమే సాదృశ్యమున గ్రహింపబడిరని గ్రహింపవలయు.

పూర్వపక్షము:— ముఖాద్యవయవములతో బ్రాహ్మణాదివర్ణములకు సంబంధము శ్రుతిప్రోక్తము గనుక, ముఖాద్యవయవగౌరవ తారతమ్యము ననుసరించి బ్రాహ్మణాదిగౌరవ తారతమ్యము ద్యోతించుచున్నది. అందువలన, నొకవర్ణమువారింకొక వర్ణమువారినిద్వేషించుట తటస్థించిదేశము దురవస్థం జెందుచున్నది. కాబట్టి యీవర్ణవిభాగమునే మాన్పించుట శ్రేయస్కరంబు. వర్ణభేదములున్నప్పుడు గౌరవభేదములుండకతప్పదు. గౌరవభేదములున్నప్పుడన్యోన్యద్వేషములుండక మానవు. అన్యోన్యద్వేషములున్న సమయము

న దేశమంతయు గలహానలముచే దహ్యమానముగాక మానదు. కాబట్టి యిట్టి కష్టము లేకుండ జేయుటకు వర్ణవిభాగాభావోపకమగత్యము.

సిద్ధాంతము:—కాదు. ఏలన, నీచాహాప్రిసంగమునకే యవకాశము లేదు. ఏలన, నన్యోన్యద్వేషములున్నప్పుడే కదా దేశముకలహానలముచే దహింపబడుట. ద్వేషములకేయవకాశము లేదు. ఎట్లనగౌరవభేదములున్నప్పుడు కదా ద్వేషములుండుట. గౌరవభేదమేలేదు. ఇదియెట్లు ? బ్రాహ్మణాదివర్ణములకు న్యూనత్వాధిక్యములే లేవుగనుక; ముఖాద్యవయవములకు గురుత్వ లఘుత్వాదులే లేవుగనుక. బ్రాహ్మణులగ్రివర్ణమువారన, శూద్రులు నగ్రవర్ణమువారే; ముఖమొక యగ్రము, పాదద్వంద్వము మఱియొకయగ్రము ! బాహువు లొకయగ్రము, ఊరువు లికనొకయగ్రము—దేనికదే యగ్రము ! మఱియు, ముఖాదుల నతులయందు దూచినపిమ్మట నేయవయవము మిక్కిలిబరువు (గురుత్వము) కలదని తేలునో యాయంగము గౌరవాధిక్యముగలది, తత్సంబంధమైన వర్ణమువారు గౌరవాధిక్యముగలవారు! దీనికేమి?

బ్రాహ్మణులకు వేదాధ్యయనాదిక్లేశములు శాస్త్రము విధించుచున్నది. కాని, శూద్రులకుగాదు. కాబట్టి బ్రాహ్మణులకన్న శూద్రులుగొప్పవారు, అధికసుఖవంతులు. అటులనే వైశ్యులకన్నను, క్షత్రియులకన్నను, కూడశూద్రులు సుఖవంతులే. క్షత్రియులకు ప్రాణాపాయకరమైన సంగ్రామకర్మవిధింపబడినది. కాని, బ్రాహ్మణవైశ్యశూద్రులకుగాదు. కాబట్టివీరు క్షత్రియులకంటెను ఘనులు, భాగ్యవంతులు. వైశ్యులకుగృషివాణిజ్యాదిక్లేశములు విధింపబడుచున్నవి. తదితరజాతులకు గాదు. కాబట్టి యాజాతులన్నియు వైశ్యులకంటె నెక్కువయదృష్టము కలవి. శూద్రులకు విధింపబడినది యితరజాతులవారికి గాదు. కాబట్టివారు శూద్రులంటె గొప్పకారు. మఱియు బ్రాహ్మణులితరజాతుల వారిచే బూజింపదగిన వారు; కానన్ని జాతులవారిలోను ముఖ్యులు. క్షత్రియులు సేవింపదగిన వారు. కాన, శ్రేష్ఠతములు. వైశ్యులు గౌరవింపదగినవారు; గనుక ఘనతములు. శూద్రులుపో

షింపఁబడినవారు; కాబట్టి యుత్తమోత్తములు. కాబట్టి యన్నివర్ణములవారును ఘనతములే ఇక వివాద మెందుకు? ద్వేషము లెందుకు ?

మఱియు ముఖమున్నది. అది దానిపని చేయనప్పుడు శ్రేష్ఠమగునా? బ్రాహ్మణులున్నారు; వారు విజ్ఞానాదివిహీనులేని, ఘనులా? బాహువులున్నవి; అవిపరాక్రమాది భూషితములు కావేని, శ్రేష్ఠములు కాఁగలవా? క్షత్రియులున్నారు; వారుప్రతాపోద్దీపితులు కారేని, ప్రముఖులా? ఊరుద్వంద్వము కలదు; అదిశరీరమును నిల్పుటమొదలైన పనులుచేయనిచో ముఖ్యమగునా? వైశ్యులున్నవారు; వీరు ధనధాన్యాదులను సంచితముచేసి, యితరవర్ణములవారికి జీవనాధారము కల్పింపరేని, ఉత్తములా? పాదములున్నవి; అవిగమనాదులకు బాగుగనుపయోగింపని పక్షమున శ్రేష్ఠములగునా? శూద్రులుకలరు; వీరితరవర్ణములవారికి సహకారులు కారేని, గొప్పవారు కాఁగలరా? కాఁజాలరు. కాబట్టి ముఖాదులకు గౌరవతారతమ్యమున్నను, వానికుండవలసిన లక్షణములున్నప్పుడు మాత్రమే, యీ తారతమ్యము సంభవమగును. అటులనే, బ్రాహ్మణాదివర్ణములకు సహజముగా గౌరవభేదమున్నదన్నను, అది బ్రాహ్మణాదులకు వారివారి కుండవలసిన వివేకాదులున్నప్పుడు మాత్రమే సమంజసమగును.

మఱియు, కడుపునకు నితరావయవములకు స్పర్థకల్గియాయాయవయవములా యాపనులుమానినందున దటస్థించిన యవస్థయెట్టిదో బాల్యమున కథలు చదివిన వారెల్లనెరుంగుదురు. దేహమునం దెంతచిన్నయంగమునకు గీఁడుసంభవించినను, సర్వాంగములును తద్బాధననుభవించి కృశించుచందమున, వర్ణచతుష్టయమునందే వర్ణమునకునష్ట మొదవినను, వర్ణములన్నియు నష్టమొందవలసినవే కొన్నికొన్ని యంగములు దూరదృష్టిలేని వారికి నీచములుగా గాన్పించినను, విమర్శింపసామర్థ్యముగల పండితులకు మాత్రమాయాయంగముల యావశ్యకతయు, నవిలేనందున కల్గుబాధయు, బాగుగా స్ఫురింపక మానవు. అందుచేతనే, విరాడ్విగ్రహునియవ యవములతో వర్ణములకు సామ్యమువివ

రింపబడినది. "Body Politic" అని పశ్చిమదేశములందు వ్యవహరింపబడుమాటయు నీయర్థమే బోధించును. సాంఘికసౌధమునకు వర్ణచతుష్టయము స్తంభచతుష్టయము వంటివని చెప్పవచ్చును. అన్నివర్ణములకును గౌరవముకలదు.

పూర్వపక్షము:-ముఖముతదితరావయవములకంటె శ్రేష్ఠతరమానా కాదా? శ్రేష్ఠతరమేని, బ్రాహ్మణులితరవర్ణములవారికంటె ఎట్లు శ్రేష్ఠతరులు కారు? పాదములితరావయవములకంటె నీచములౌనా కాదా? నీచములేని, శూద్రులితరవర్ణముల వారందరికంటెను నీచులేకదా. కాబట్టి ముఖాద్యవయవములవలె బ్రాహ్మణాదివర్ణములు సహజముగా గౌరవభేదములుగలవి.

సిద్ధాంతము:—పారమార్థిక దృష్టితో జూచినయెడల నొకయవయవమునకును, మఱియొకయవయవమునకును భేదమేలేదు. అన్నియునణుసంయోగముచే గల్గినవేకదా. అన్నియుభగవద్వికారములేకదా. ఇకవర్ణములందు మాత్రము పారమార్థిక భేదమెట్లుండగలదు? అయినను, లౌకికదృష్టితో జూచినయెడల, ముఖాదులకన్యోన్యభేదమున్నదని భావించుచున్నారు. అటులనే యొకవర్ణముకంటె మఱియొకవర్ణమధికమని లోకులుభావింపనిండు. లోకులైనను, ముఖాదులసహజచేష్టలబురస్కరించుకొనియే తారతమ్యంబు గ్రహించుట మనమెఱింగిన విషయమేకదా? ఏయవయవమున కుండుచేష్టలా యవయవమునకు లేనప్పుడు ఒకదాని కంటె మఱియొకటి ఘనతరమెట్లు కాగలదు? ఏవర్ణమునకు విహితములైన ధర్మములావర్ణము వారాచరించని పక్షమున, నికనొకనికంటె నింకొకడు గొప్పవాడగుట యెక్కడిది? కాబట్టి ముఖమునకుండవలసినవి జ్ఞానాదులు లేనప్పుడు, తనకుండవలసిన యుక్తసంచారాది క్రియలుగల పాదములకంటె నీచము. అటులనే యొకబ్రాహ్మణుడు తన కర్హంబులైన ధర్మములులేని వాడైనచో, తనకుయోగ్యంబులైనసజ్జనశుశ్రూషాదులుకల్గిన శూద్రునికంటె నీచుడు: ఇటులనే, యితరులసంగతియు నూహింపవలెను.

ఇకనొకవిషయము మరువగూడదు. అదియేదియన, శూద్రాదిజాతులైనను విరాట్ పురుషుని దేహభాగములతోనే తుల్యములని శ్రుతి తెల్పియున్నది. మఱియు, "కదావాత్వాంపశ్యామి గిరిశ తవభవ్యాంఘ్రియుగళం గృహీత్వాహస్తాభ్యాం శిరసినయనే వక్షసివహన్। సమాశ్లిష్యాఘ్రాయస్ఫుట జలజగంధాన్పరిమళానలభ్యాం బ్రహ్మాద్యైర్ముదమనుభవిష్యామిహృదయే॥" అని శివానందలహరీ స్తోత్రమునందు జెప్పబడినరీతిగా బ్రహ్మాదులకును అలభ్యములైన ఈశ్వర పాదపద్మములతో శూద్రులుసమానము జేయబడుటవారికొంకింతయుగౌరవముకాక అంతకానేరదు; గౌరవావహమే. మఱియు, కటాక్షము సంపాదించుట కెవ్వరైన బాధములబడుదురుగాని, జుట్టుపట్టుకొనెదరా?

కాబట్టి విరాణ్మూర్త్యంగములతో సామ్యముమాత్రమే చెప్పబడినదన్నను, జన్మననుసరించియే వర్ణమనునంశము సిద్ధాంతితము. సమస్తవర్ణముల యావశ్యకతయు, సమానగౌరవమును స్పష్టముగా దెలిసికొన్నవారమైతిమి.

ఇప్పుడు, చాతుర్వర్ణ్యసృష్టి శ్రుతిచే స్వీకరింపబడినదనుపక్షమునించుక విచారింతము. ఇందుకు ప్రమాణము, విద్యారణ్యభాష్యము" ప్రశ్నోత్తరరూపేణ బ్రాహ్మణాదిసృష్టింవక్తుంబ్రహ్మవాదినాంప్రశ్నా ఉచ్యన్తే" (ప్రశ్నోత్తరరూపముగా బ్రాహ్మణాదుల సృష్టినివివరించుటకు బ్రహ్మవాదుల ప్రశ్నలు చెప్పబడుచున్నవి.) మఱియు మహీధరభాష్యమునందునచ్చముగా నీమాటలే కలవు: అంతేకాదు "చాతుర్వర్ణ్యంమయాసృష్టం" అనుగీతాశ్లోకభాష్యమునశ్రీశంకరాచార్యులు "బ్రాహ్మణఃఆస్యముఖమాసీత్" అనుశ్రుతిని ప్రమాణముగాజూపియున్నారు. అటులనే శ్రీశంకరానందకృతగీతావ్యాఖ్యయందు "'బ్రాహ్మణోస్యముఖమాసీత్' ఇతిశ్రుత్యుక్త ప్రకారేణచత్వారోవర్ణాః:" అనియు "ముఖాదుత్పత్తితో వాప్రాప్తం=బ్రాహ్మణజాతే ర్ధర్మం" అనియు వ్రాసియున్నారు (అ 18-శ్లో 41, 42) మఱియు, మనుస్మృతియందీయర్థమే బోధించుశ్లోకముకలదు. అదియేదియనగా, "లోకానాంతువివృద్ధ్యర్థంముఖబాహూరుపాదతః। బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం శూద్రం చ

నిరవర్తయత్" లోకముల యభివృద్ధికొఱకై ముఖము, బాహువులు, ఊరువులు, పాదములు, వీనినుండి (బ్రాహ్మణుని, క్షత్రియుని, వైశ్యుని, శూద్రుని, సృజించెను) అనునది. వీరంపరును భ్రాంతులా? (శ్రుతిస్థ ఎతులేకీభవించుట లేదా? తన్మార్గముననే శ్రీ విద్యారణ్యాదులు వ్యాఖ్యానములు వ్రాసిరి.

ఇతరవేదములందెచ్చటను ముఖాదులనుండి బ్రాహ్మణాదిసృష్టి వర్ణింపబడియుండలేదు గనుక నీయర్థము వేదవిరుద్ధమందురేమో. అట్లనుటకు వీలులేదు. ఏలన, యజుస్సంహితయొక్క సప్తమకాండయందు ముఖాదులనుండి బ్రాహ్మణాదిసృష్టివిస్పష్టముగా వర్ణింపబడుచున్నదని శ్రీవిద్యారణ్యులే భాష్యమునందు లిఖించియున్నారు. ఎట్లన, " ఇయంచముఖాదిభ్యో బ్రాహ్మణాదీనాముత్పత్తిః యజుస్సంహితాయాంసప్తమకాండే 'సముఖత స్త్రివృతంనిరమిమీత' ఇత్యాదావిస్పష్టమామ్నాతా" అనివిద్యారణ్యులు వచించియున్నారు. కాబట్టి వేదవిరుద్ధార్థమిందులేదు.

అయినను, ఔపమ్యమునిర్దేశించుచున్నచోట సృష్టిక్రమము నిర్దేశించుచున్నదనుట యసమంజసముగాన, నితరవేదవిరుద్ధము కాక పోయినప్పటికి బురుషసూక్తప్రకరణార్థమునకే యీయర్థమువిరుద్ధమైనిదనివాదించిన యెడల నదిసరికాదు. ఏలన"చంద్రమామనసోజాతః' (చంద్రుడుమనంబునుండి పుట్టెను)ఇత్యాదిపయిబుక్కులందును" తస్మాదశ్వాఅజాయన్త" అందువలన అశ్వాదులు పుట్టెను) ఇత్యాది పూర్వపు బుక్కులందును సృష్టిప్రసంగములుండుటంబట్టి యిది సృష్టిప్రకరణమనియే తేలుచున్నది. కాబట్టి విద్యారణ్య భాష్యముదానికనుగుణముగానేయున్నది. యథాదధ్యాజ్యాదిద్రవ్యాణి, గవాదయఃపశవఃబుగాదివేదాః, బ్రాహ్మణాదయోమనుష్యాశ్చతస్మా దుత్పన్నాః, ఏవంచంద్రాదయోదేవాఃఅపితస్మాదేవోత్పన్నాః"(దధిమొదలుగాగల వస్తువులుపుట్టినవిధముననే, చంద్రాదిదేవతలును పుట్టిరి) అనిభాష్యము స్పష్టముగా నుడువుచున్నది. కాబట్టి ప్రకరణ (context) విరోధములేదు.

విరోధమేకలదందురేని, చంద్రుడుమనంబునుండి పుట్టెనని యెట్లుచె

ప్పబడినది? మనమేచంద్రునివలన నుద్భవించెనని చెప్పవలసియుండును గదా. అంతకు బూర్వమే చంద్రాదులున్న పక్షమున, చంద్రాదులవలన మనస్సు మొదలైనవి పుట్టినవనిగాని, చంద్రాదులు మనస్సు మొదలైనవిగా భావింపబడిర నిగాని భావించుట భావ్యమగును. కాని, తద్వస్తుజాతము పూర్వములేక పోవుటచేతనే, మనస్సు మొదలయినవి పుట్టినట్లు చెప్పబడలేదు. మనస్సు మొద లయినవిగా భావింపబడెననియు చెప్పబడలేదు. ఒకవస్తువుండిన గదా దానినుండి యింకొకవస్తు వుద్భవించుట; ఆవస్తువును మఱియొకవ స్తువుగా భావించుట?

తద్వస్తుజాతము యజ్ఞమునకు బూర్వములేదనుట యెట్లన, "బాహ్యా ద్రివ్యస్యానుత్పన్నత్వేనహవి రంతరాసంభవాత్పురుష స్వరూపమేవ మన సాహవిష్ట్వేనసంకల్ప్య" అనియారవ ఋక్కుయొక్కభాష్యమునందుగలదు.

మఱియు, దేవతలు యజ్ఞముచేయుటకుగారణమేమైయుండునో తె లిసికొన్నప్పుడు బ్రాహ్మణాదివర్ణసృష్టివర్ణింపబడుచున్నదని తెలియగలదు! ఏ లన "ఉత్తరసృష్టిసిద్ధ్యర్థం" అనుభాష్యవాక్యానుసారముగా సృష్టినెరవేరు టకే యజ్ఞమనుష్ఠింపబడెను. కాబట్టియే "సంభృతంపృషదాజ్యం" (దధిమి శ్రితమైనఆజ్యముసంపాదింపబడెను) "ఋచస్సామానిజజ్ఞిరే" (ఋక్కులుసామ ములునుత్పన్నములు) "పశూంస్తాంశ్చక్రే" (ఆపశువులనుత్పాదింపజేసెను)—ఈ మొదలైనవాక్యములు పురుషసూక్తమునందు గాల్పించుచున్నవి! ఈవాక్య ములుయజ్ఞముయొక్క యుద్దేశమును ప్రకటింపవేని, వాని నెట్లుసమన్వ యించెదరు?

ఇదివాస్తవయజ్ఞముకాదనియుసాంకల్పికమైన యజ్ఞమనియు, నందువలన బ్రా హ్మణాది సృష్టియసంభవమనియు వాదించినచో, మానసపూజవలన భక్తుని చే గోరబడినఫలములెట్లుసంప్రాప్తింపవచ్చునో, యావిధమునే మానసయజ్ఞ మువలననుసంప్రాప్తింపవచ్చునని ప్రత్యుత్తరము. "సంకల్పేనసమర్పయామి వరదే, సంతుష్టయేగృహ్యతాం" అనునట్లు అనేక కనకకలశపాయసాదులు

సంకల్పముతో సమర్పింపబడుచున్నవికదా. ఈసమర్పణము కేవలభావనయే కదా. అయినప్పటికి, భగవంతుడు సంతోషించి భక్తునివరంబులొసంగును. అటులనేమానసయజ్ఞమైనప్పటికి, బ్రాహ్మణవర్ణాద్యుత్పత్తికిగారణముకాగల దు. సంకల్పబలమట్టిది.

మఱియు, పురుషసూక్తమునందు మానసయజ్ఞ ప్రతిపాదకసూక్తములుకొన్నియు, బ్రాహ్మణాది సృష్టిప్రతిపాదకసూక్తములుకొన్నియుగల వు. సాంకల్పికయజ్ఞమునకు ఫలముబ్రాహ్మణాది సృష్టియే. కాబట్టి సూక్తములన్నియు సంకల్పపరములనుటకు వలనుపడదు; కొన్నిమాత్రమే యట్టివి. "తానిధర్మాణిప్రథమాన్యాసన్"(జగత్తునుధరించు ముఖ్యవస్తువులుకలైను) అని కడపటి ఋక్కునందు పసంహరింపబడినది కదా. కాబట్టి సృష్టిప్రకరణము లేకపోలేదు. చాతుర్వర్ణ్యమందుదాహరింపబడినది.

ముఖమొక్కటికి రెండేసికన్నుల చొప్పున వేయిముఖంబులకును రెండువేలకన్నులుండవలెననియు, గాని- "సహస్రాక్షః" అనివేయికన్నులు మాత్రమే చెప్పబడుచున్నవిగాన, విరాట్టునకునిజముగా ముఖాద్యాకారములే దనియు, నందువలన ముఖాదులనుండి, బ్రాహ్మణాదులు జన్మించుట యసంభవమేయనియు గొందఱాక్షేపించుచున్నారు. మేమునుడువునదియునిదే! ఏలన శ్రీమహీధరభాష్యమున"సహస్రశబ్దోబహుత్వవాచీ.సంఖ్యావాచకత్వే, సహస్రాక్ష ఇతివిరోధఃస్యాత్; నేత్రసహస్రద్వయేన భావ్యం" అనివి స్పష్టముగా వ్రాయబడినది. అభినవపండితులకుగల గణితశాస్త్రజ్ఞానము ప్రాచీనులకును ఇంచుకకలదు. అయితే, సహస్రశీర్షత్వమెట్లన, " యానిసర్వప్రాణినాంశిరాంసి తానిసర్వాణి తద్దేహాన్తః పాతిత్వాత్తదీయాన్యేవేతి సహస్రశీర్షత్వం " (సర్వప్రాణుల శిరస్సులెవికలవో అవియన్నియు నాతని మూర్తియందంతర్భూతము లౌటచే,నాతనివే కాబట్టిసహస్రశీర్షత్వముసిద్ధించుచున్నది) అయితే, ముఖాదులనుండి బ్రాహ్మణాదులు వచ్చుటనిజమాయనిన, బ్రహ్మాండదేహమునుండి రావచ్చును. పిండమునుండి కరచరణాద్యవయవ

ముఖులకల శిశువుపుట్టినవిధమున, బ్రహ్మాండమునుండి (విరాట్టుదేహమునుండి)కరచరణాద్యవయవములవలె బ్రాహ్మణాదులు బయలువెడలవచ్చును. పూర్వము అవిభక్తములై. యవ్యక్తములుగానున్న ప్రాణులు సృష్టిసమయమందు విభక్తములై వ్యక్తములైగోచరించును. విరాట్టునినతోడనే సర్వప్రాణి సమష్టిరూపత్వమభిప్రేతమగుచుండగా, నికసృష్టికర్తైననుట యసంగతమని యాక్షేపించినపక్షమున, సమాధానము జెప్పెదను. ముందుదాహరింపబడినట్లు, సర్వప్రాణిస్వరూపములు ప్రత్యేకము ప్రత్యేకముగా బ్రవిభక్తములై ప్రస్ఫురించుటకుబూర్వము కేవల బ్రహ్మాండాకారముగా నుండెను. అటుపిమ్మట సృష్టిప్రారంభించినప్పుడు అందుండివివిధవస్తువులు వేరువేరుగా గాన్పింపసాగెను. కాబట్టి విరాడ్రూపమన విశ్వరూపమైనప్పటికి, బ్రాహ్మణాదిసృష్టిక్రమముగానే యున్నదని తెలియనలెను. విరాణ్మూర్తికిముఖములు ప్రాణిముఖములైనపక్షమున, అశ్వాదులకును ముఖములుకలవుగాన అశ్వాదులముఖములు విరాణ్మూర్తిముఖములనియు, వానినుండి బ్రాహ్మణాదులు పుట్టిరనియు చెప్పవలసివచ్చుటచేనీసృష్టిప్రకారము హాస్యాస్పదమగుచున్నదని యాక్షేపింతురేమో. అందుకవకాశములేదు. ఏలన, "సహస్రశీర్షాపురుషః" ఇత్యాదిప్రాథమికఋక్కులు విరాడ్విగ్రహము సృష్ట్యనంతరమెట్లున్నదో తెలియజేయుట కుద్దేశింపబడినవి. సహజముగా విశ్వముమనకుమొదట గాన్పించునదిగాన దానినివిరాట్టుగా భావించుట సులభమగును కాబట్టి తద్రూపము ప్రథమంబున నిరూపింపబడినది. సృష్టికిబూర్వమే యీరూపమున్నదనుటకువీలులేదు. అట్లనుటపరిణామవాదమునకు సరియగును. కానిముత్యపుచిప్ప వెండిగాభ్రాంతివలన మారునట్లు పరమాత్మజగదాకారముగా మాయామహిమవలన నవభాసించునని చెప్పువివర్తవాదము విరాడ్విగ్రహమునకు వాస్తవత్వము నంగీకరింపదు. కాబట్టియే శ్రీవిద్యారణ్యభాష్యమున "స్వకీయాంకారణావస్థామతిక్రమ్య పరిదృశ్యమానాంజగదవస్థాంప్రాప్నోతి నేదంతస్యవస్తుత్వం" అనిప్రతిపాదింపబడినది. కాబట్టి సృష్టికిబూర్వము విశ్వవిగ్రహములేదని స్పష్టము. వ్యావహారి

కేదశయందు విశ్వముగోచరించుచున్నది; ఈవిశ్వమునందు మనుష్యాదుల ముఖములున్నవి; ఈముఖములు విశ్వవిగ్రహునిముఖములుగా శ్రుతిభావింప జేయుచున్నది. కాబట్టి యీముఖములనుండి బ్రాహ్మణాదులు పుట్టిరని శ్రుతియభిప్రాయముకాదు. మఱియేమన, పిండమునుండి యెప్పుడప్పుడే ఒక్కొక్కయవయమే ప్రవిభక్తమై యావిర్భవించు నవస్థయందు బ్రహ్మాండమున్నప్పుడు తన్ముఖభాగములనుండి వరుసగా బ్రాహ్మణాదులావిర్భవింపసాగిరని తెలియదగినది. ఇంతయేల, " సహస్రశీర్షాపురుషః ,, ఇత్యాదివాక్యములు భావనకుద్దేశింపబడినవి. " బ్రాహ్మణోస్యముఖమాసీత్ " ఇత్యాదులు సృష్టివర్ణించునవి. బ్రహ్మాండముయొక్క ముఖ్యభాగములు వరుసగాముఖము, బాహువులు, ఊరువులు, పాదములు, అనిచెప్పబడి, వానినుండి వరుసగా, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రవర్ణములు జనించెనని శ్రుతియభిప్రాయము " The neck of a tumbler (చెంబుయొక్కమెడ) అన్నప్పుడు చెంబునకునిజముగా మెడయున్నదని యాయర్థము? పాత్రముగళము నొక్కివేసినచో, నూపిరియాడక మరణించునా? అటులనే, విరాడ్విగ్రహమునకును ముఖాదులు కల్పింపబడినవని భావింపుడు. లేదా, మనుష్యదేహమెట్లు పుట్టుచున్నదో, విరాడ్దేహమునట్లే పుట్టియుండవచ్చునని భావింపుడు. దోమకుగళేబరమున్న విధమున, గజమునకును కళేబరముండవచ్చును గదా. పిండాండమునుండి శరీరమువెలువడు రీతి నే బ్రహ్మాండమునుండియు నొకగొప్పశరీరమావిర్భవించెననియు, దానిముఖాదులనుండి బ్రాహ్మణాదులు పుట్టిరనియు దలచినమనపుట్టి మునిగినదా?

గర్భమునుండి పుట్టుటసంభవమైన విషయముగాని, ముఖాదులనుండి పుట్టిరనుట యనుభవవిరుద్ధము కాదాయని ప్రశ్నించినయెడల, విరుద్ధముకాదని సమాధానము. మనశిరస్సునందలి పేలన్నియు మనయోనులనుండియే పుట్టుచున్నవాయేమి? జగమునబ్రాణుల కనేకవిధములుగా బుట్టుటగలదు. మనముపుట్టినచందముననే యితరప్రాణులును పుట్టవలెనని నిర్బంధించుటకు

మనకు శక్తిచాలదు. కాబట్టి ముఖాదులనుండి జన్మించుటయుసంభవము కానేరదు;

పూర్వపక్షము:—బ్రాహ్మణాదులు తల్లిదండ్రులకు జన్మించుచున్నారు. ఇదిప్రత్యక్షముగా జూచుచున్నారము. విరాడ్దేహమునుండి పుట్టుచున్నారనుట యనుభవమునకు విరోధమైన విషయమేకదా!

సిద్ధాంతము:—ఇప్పటి బ్రాహ్మణాదుల మాటయిది. ప్రాథమిక బ్రాహ్మణాదుల మాటఅది. ఇట్లు సంతోషించి యూరకుండుము. ఇప్పుడైనను విరాడ్దేహమునకు బాహ్యముగా నేమియు నుండనేరదుగనుక, జనకాదులకు జన్మించినను, విరాడ్దేహమునందే జన్మించుచున్నారు. మఱియు, దశరథునికుమారుడైన రాముడు రఘునందను డనునట్లు, పుల్లస్త్యకుమారుడు మానవుడన్నట్లు, అధునిక జనకాదులకు జన్మించినవారైనప్పటికి, వారిమూలకారణుడైన విరాట్పురుషు నపేక్షించి యాధునిక బ్రాహ్మణాదులుకూడ విరాట్పురుషముఖాదిసంభవులే యగుచున్నారు. రాముడు దశరథాత్మజుడు, ఆదశరథుడు రఘునందనుడు; కాబట్టి రాముడు రఘునందనుడు. అటులనే యొకడు బ్రాహ్మణపుత్రుడు; ఆబ్రాహ్మణుడు, వంశక్రమమున విరాణ్ముఖసంభవుడు; కాబట్టి వంశపారంపర్యమవ్యాహతంబు కాదా? ఇప్పటిబ్రాహ్మణుడు, విరాణ్మూర్తికి ముఖమువంటివాడు. ఆతనిపుత్రుడును విరాణ్మూర్తియొక్క ముఖమునుండి పుట్టినవాడే. వర్తమానకాలమందలి బ్రాహ్మణుడు విరాణ్మూర్తిముఖమునుండి పుట్టెను; కాబట్టి యీతనిపుత్రుడైన బ్రాహ్మణుడును విరాణ్ముఖసంభవుడే. కాబట్టి "బ్రాహ్మణోస్యముఖమాసీత్" అనుశ్రుతి భూతకాలమునకు సంబంధించినను వర్తమానకాలమునకు సంబంధించినను కూడ, బ్రాహ్మణాదివర్ణములకు ముఖాదులు జన్మస్థానములగుట స్థిరపడుచున్నది.

ఇప్పుడిక నొకవిషయమునకు వత్తము. "ముఖంకిమస్య" ఇత్యాది ఋక్కువలన విరాట్టుకు ముఖమెద్ది, బాహువులెవ్వియని ప్రశ్నింపబడుచున్నదిగాన, దానికి తరువాతనున్న "బ్రాహ్మణోస్య ముఖమాసీత్" అనుఋక్కు

కూడ తత్పరముగానే యన్వయింపబడినప్పుడు బ్రాహ్మణాదిసృష్టి తెలుపలేదనియు, బ్రాహ్మణాదిభావనయే తెలుచున్నదనియు వాదించినపక్షమున, "పద్భ్యాంశూద్రో అజాయత (పాదములనుండి శూద్రుడుజన్మించెను) అనువాక్యము నెట్లుసమన్వయింతువు? " అజాయత " (పుట్టెను) అనుప్రయోగము బ్రాహ్మణాదివర్ణత్రయమునకు గానరాక శూద్రుని విషయమాత్రము గానవచ్చుచున్నదికాన శూద్రుని గతికూడ బ్రాహ్మణాదులకు దుల్యమేయని వాదింతురేమో. అట్లైనచో, "చంద్రమామనసోజాతః" ఇత్యాదిబహు ఋక్కులందు జన్మనుద్దేశించు పదములువాడబడినవిగాన బ్రాహ్మణాది ప్రశంసయు సృష్టిప్రస్తావమునందే వచ్చియున్నదని తలంపరేలకో?

ఋక్కులన్నియు సంకల్పపరములేయని వాదించినచో, వేదమునందే స్పష్టమైన సృష్టిప్రకారము వర్ణింపబడినదా, లేక, వేదమంతయు సంకల్పసహితమైన ఉపాసనమునే బోధించుచున్నదా. ఈరెండవది కానేరదు; ఏలననది, శ్రీశాంకరసిద్ధాంత విరుద్ధము. సంప్రదాయ విరుద్ధము. వేదమంతయు గర్మకర్మాంగోపాసనమును విధించుచున్నదనుసిద్ధాంతము, పూర్వమీమాంసకులలో గొందరిచే నుద్ఘాటింపబడినను శ్రీశంకరయుక్తి పాషాణపాటితము. వేదమునందు జ్ఞానభాగములుగూడ గొన్నికలవని సమ్మతించినచో, షడంగవేదపారగులై సంప్రదాయ విదులైన విద్యారణ్యాదుల వాక్యములను వేదవాక్యములుగా గ్రహింపుడు.

పదునొకండవఋక్కులో "పురుషంవ్యదధుః" (పురుషునిపుట్టించిరి) అని యుండుటచేత విరాట్పురుషుడు కేవలసంకల్పమాత్రుడేయనియు, ఘటపటాదిపదార్థజాతముభంగి నిజస్వరూపముగల వస్తువుకాడనియు శంకించిన పక్షమున, సాంకల్పిక (imaginary) దేహుడైనను వ్యావహారిక సత్యత్వముకలవాడేయని జ్ఞాపకము చేయుచున్నాను. పురుషుని యజ్ఞముచేయుట యనునది కేవల భావనయైయున్నది. పశువును హోమముచేసినట్లు పురుషుని నిజముగా హోమముచేసియుండక పోవచ్చును. కాని, పురుషవిగ్రహము-

కేవలభావనలో నిల్చిపోలేదు. అంతటితో నంతమునొందినపక్షమున వర్తమాన కాలమున ననుభూయమానమా విశ్వమెక్కడనుండివచ్చియుండును? కాబట్టి, పురుషునికి విగ్రహవత్త్వము న్యాయ్యము. తన్ముఖాదులనుండి బ్రాహ్మణాద్యుత్పత్తి సమంజసము.

అట్లయినచో, "ముఖంకిమస్య" (వానిముఖమెద్ది) యను ప్రశ్నలనెట్లు సమన్వయింపవలెనని యడిగినపక్షమున, ఇట్లని నుడువుచున్నాను:—అస్యముఖంకింఆసీత్? (వీనిముఖము ఎద్ది, ఏమయ్యెను? మఱ్ఱివిత్తన మేమయ్యెనన్నట్లు.) బాహూకౌ అభూతాం? (బాహువులేమయ్యెను, వేనినిపుట్టించెను? ఊరూకౌ, ఉచ్యేతే? (ఊరువులు ఏమనిచెప్పబడుచున్నవి? మఱ్ఱివిత్తనము లంకురించినప్పుడు ఏపేరు పొందుచున్నవన్నట్లు) పాదౌకౌఉచ్యేతే? (పాదములేమని చెప్పబడుచున్నవి? అంకురించిన విత్తనములట్లు) ఇవి విశేషవిషయప్రశ్నలు. ఇక సామాన్యరూప (General) ప్రశ్న యేదియనగా, విరాడ్రూపమా విర్భవింపజేయబడినప్పుడే యేప్రకారములుగా నావిర్భవింపజేయబడెను? ఏయేయవయవమే యేరూపముగా సృష్టింపబడెను? ఏయేయవయవమునుండి ఏయేవస్తువావిర్భవింప జేయబడెను? ఇదిసామాన్యప్రశ్నయొక్క యర్థము. మఱియు ముఖాదులను వేనితోబోల్చిరనిగాని, వేనిని ముఖాదులుగా భావించిరనిగాని, సూచించు క్రియలెవ్వియు ముఖాదులవద్ద గాన్పింపవు. కాబట్టి యీప్రశ్నలుబ్రాహ్మణాదులనెట్లు భావించిరనికాదు, బ్రాహ్మణాదులెట్లావిర్భవించిరను సంగతి నడుగుటకు వచ్చియున్నవి. ముఖాదులేరీతిగానుత్ప్రేక్షింపబడుచున్నవనికాదు, ముఖాదులనుండి ఎవ్వి యావిర్భవించెనని యడుగుట ప్రశ్నల యుద్దేశము. కాబట్టి పదునొకండవబుక్కు సృష్టిపరమైనది.

ఇప్పుడు 12 వ బుక్కును సమన్వయింతము. అస్య=వీని; ముఖం= ముఖము; బ్రాహ్మణః=బ్రాహ్మణరూపముగా; ఆసీత్ = ఆయెను. (విత్తనము చెట్టుగామారినట్లు) రాజన్యః=క్షత్రియుడు; బాహూ=బాహువులే; కృతః= చేయబడెను (క్షత్రియుడు బాహువికారుడౌనట్లు పుట్టింపబడెను, ఆభరణ

మొకటి సువర్ణవికారముగా జేయబడినట్లు, అనగా, సువర్ణమునుండి యాభరణము చేయబడినట్లు.) తత్ = అప్పుడు; యదస్యాఊరూ = ఊరువులేవో అవివైశ్యః = వైశ్యుడు (అనగా, నూరువులు వైశ్యరూపముగా మారెను.) వైశ్యుడాయెను; అనగా, ఊరువులనుండి వైశ్యుడుద్భవించెను.) పద్భ్యాం = పాదములనుండి; శూద్రః = శూద్రుడు; అజాయత = పుట్టెను. కారణ (Cause) కార్య (effect) ములు సంస్కృతమున నొకదానిబదులు మఱియొకటి ప్రయోగింపబడువాడుక కలదు. గాబట్టి కారణమైన ముఖము కార్యమైన బ్రాహ్మణుడుగా జెప్పబడుట వింతకాదు. కాబట్టి 12 వ ఋక్కు కూడ సృష్టినే బోధించును

ఆసీత్ (అయెను), కృతః (చేయబడెను) అజాయత (పుట్టెను) అను మూడు క్రియలున్న "బ్రాహ్మణోస్య ముఖమాసీత్" ఇత్యాది ఋక్కునందు బ్రాహ్మణాద్యుత్పత్తినే బోధింపుచున్నవి. క్రియాబలముకూడ సృష్టిపక్షమున కనుకూలించుచున్నది.

కొందఱుపండితబ్రువులు పురుషసూక్తము ప్రక్షిప్త (interpolation) మని పేర్కొనుచున్నారు. శైలిభేదము మొదలైనవాని వలననీవిషయము గనిపెట్టితిమని గంతులువేయుచున్నారు. వీరికిష్టముకాని భాగములన్నియు నెవ్వరోరచియించి వేదాదులందిమిడ్చియున్నారని నుడువుట వీరియాచారమైయున్నది. భగవద్గీతలు భారతమున బ్రక్షిప్తములు! దశమస్కంధము భాగవతమున బ్రక్షిప్తము! "బ్రహ్మకృపాహి కేవలం" "సత్యమేవజయతి" "నాన్యః పంథా అయనాయవిద్యతే" "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" ఇట్టి వాక్యములుమాత్రము తమజయపత్రములలో లిఖించిప్రచురించిన రమ్యముగానుండునని కాబోలుప్రక్షిప్తములుకావు! ఈవాక్యములనైనను పీరుకటాక్షించి నిల్పినందుకు వీరికెంతయు గృతజ్ఞులమైయందుము. దానికేమిగాని, వీరిపాండిత్యముయొక్క లోతువీరికేవిదితము. జ్యోతిషవ్యాకరణాది సమస్తశాస్త్రిజ్ఞులకు నైతముదురవగావహమైన శ్రుతికదంబము వీరికిగరతలామలకమగుట భాండాగారము గ్రంథసారగ్రహణ శక్తియుక్తమగుటయే. కాని వేరుకా

ము. పదచ్ఛేదమైనను చేయజాలని పాషండాధములు వినయమురోసి, మహో న్నతులై పండితవేషములతో విద్యారణ్యాదుల ధిక్కరించుట చిత్రముగానున్నది. వీరుశైలియందు భేదముగ్రహింపగల్గిరట! వీరికిసంస్కృతమంతయు నొక్కశైలి నేయుండును! సత్యమును గ్రహింపగో‌రువారు వీరివేషములను విశ్వసింపక, స్వయముగా పూర్వాపరసందర్భములతో, పురుషసూక్తమును విమర్శింతురుగాక.

మఱియు, వర్ణప్రశంసగల ఋక్కులుమాత్రమే ప్రక్షిప్తములను వారు "చంద్రమామనసోజాతః" ఇత్యాదిఋక్కులకును "బ్రాహ్మణోస్య ముఖమాసీత్" అనురెండుఋక్కులకును శైలియందేమి వైషమ్యమున్నదో చదువరులకు జూపనిండు; ఊరకప్రలపించిన లాభములేదు.

ఇంతేకాదు. పురుషసూక్తము ఋగ్వేదములోనిది కాదేని, శుక్లయజుర్వేద వాజసనేయసంహితలోనిది కాకుండపాఱిపోలేదుకదా. అందును ప్రక్షిప్తమేయనిన, కృష్ణయజుర్వేదారణ్యకమునందో? అక్కడకూడ బ్రక్షిప్తమేయందుము. అధర్వణవేదములోనున్న పురుషసూక్తముమాట ఏమిచెప్పుదుము? కాబట్టి వేదమునుండిదానిని బహిష్కరింపజాలము. బహిష్కరించినను, దానియభిప్రాయములను మనుస్మృతి, పురాణములుమొదలైన వానినుండి తొలగించివేయజాలము. ఇంతయేల, శ్రీశంకరవిరచిత గీతాభాష్యమునందుగూడ వర్ణోత్పత్తిసూచక ఋక్కుకాన్పించుచున్నది. కాబట్టి ప్రక్షిప్తవాదమునకు జలాంజలినిత్తము.

పురుషసూక్తమునుబట్టి, జన్మననుసరించి వర్ణమను సిద్ధాంతము నిశ్చితము: ఇప్పుడు, పురుషసూక్తగహనమునుండి నిష్క్రమింతము.

— శాస్త్రచర్చ —

మొదట ప్రతిపక్షులు జూపినప్రమాణములకు బరస్పర వైరుధ్యము బ్రదర్శించి, యటుపిమ్మట కొన్నివిషయములకేగుదము.

కృతయుగమున నున్నవారందరును బ్రాహ్మణులే; అప్పుడు నాల్గువర్ణములును లేవు. (ఇందుకు ప్రమాణము:- "యథాకృతయుగే పూర్వమేక వర్ణమభూత్కిల" కృతయుగమున బూర్వమొక్క వర్ణమే యున్నవిధమున। మత్స్యపురాణ) ఈవిషయమునకు విరుద్ధముగా, బ్రాహ్మణాదినాల్గు వర్ణములు గూడనుండెను (బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూద్రాశ్చకృతలక్షణాః - కృతే యుగే సమభవన్ స్వకర్మనిరతాః ప్రజాః॥......ధర్మోయం కృతలక్షణః" బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అనుప్రజలు కృతలక్షణములు కలవారై, అనగా, స్వకర్మనిరతులైయుండిరి. ఇది కృతయుగధర్మలక్షణము—వనపర్వ, అధ్యా 149, శ్లో 18-23)

మఱియు, దుర్గుణములున్నప్పుడే చాతుర్వర్ణ్యముగాని,! లేనిచో, బ్రాహ్మణవర్ణమొక్కటి మాత్రమే యుండును. నాల్గువర్ణములని యెప్పుడు చెప్పబడెనో, అప్పుడు దుర్గుణములు వారికున్నవనియే భావించవలెను. (బ్రాహ్మణాః పూర్వసృష్టాహి కర్మభిర్వర్ణతాంగతాః । కామభోగప్రియా స్తీక్ష్ణాః క్రోధనాః ప్రియసాహసాః । త్యక్తస్వధర్మా రక్తాంగాస్తే ద్విజాః క్షత్రతాంగతాః ॥ గోభ్యోవృత్తిం సమాస్థాయ పీతాః కృష్యుపజీవినః । స్వధర్మాన్నానుతిష్ఠన్తి తేద్విజా వైశ్యతాంగతాః ॥" కామోపభోగప్రియులై, క్రోధనులై, కఠినులై, ప్రియసాహసులై, స్వధర్మమువర్జించినవారై, రక్తాంగులైయున్న ద్విజులెవ్వరోవారు క్షత్రియులైరి. ఇట్లేస్వధర్మపరిభ్రంశమువలన వైశ్యశూద్రులేర్పడిరి.—శాంతిపర్వ, అధ్యా 188, శ్లో 10-13) కాబట్టి యజ్ఞమునిమిత్తముగాని, మఱియేమంచి కొఱకైకాని, క్షత్రియాదిజాతులు సృష్టింపబడలేదని స్పష్టమగుచున్నది కదా. ఇకచిత్రమైనమాట, దీనికివిరోధముగా, సదాచారసంపన్నులైనప్పటికి క్షత్రియాదిజాతీయులేరై యుండిరనియు, వారు శుద్ధాంతఃకరణులైయుండిరనియు, యజ్ఞమునిమిత్తమేసృష్టింపబడిరనియు నని నడువుటయ్యె యున్నది (యజ్ఞనివృత్తయే సర్వమేతద్బ్రహ్మచకారవై చాతుర్వర్ణ్యం మహాభాగ యజ్ఞసాధనముత్తమం॥ ప్రజాస్తా బ్రహ్మణాసృష్టా

శ్చాతుర్వర్ణ్యవ్యవస్థితాః। సమ్యక్ శ్రద్ధాసమాచారప్రవణా మునిసత్తమ॥ యథేష్టేచ్ఛావాసనిరతాః సర్వబాధావివర్జితాః। శుద్ధాంతఃకరణాశ్శుద్ధాః సర్వానుష్ఠాననిర్మలాః॥

మఱియు, యాగదీక్ష బ్రాహ్మణత్వమును నొసఁగును (సహిదీక్షమాణ ఏవ బ్రాహ్మణతామభ్యుపైతి—ఐతరేయబ్రాహ్మణ 7-23) ఈమాటకు విరోధముగా యాగములెన్ని చేసినను, సుశీలములేనివాఁడు బ్రాహ్మణుఁడు కాఁడని నుడువఁబడుచున్నది. యాగములా, సుగుణములా, బ్రాహ్మణత్వము నిచ్చునవి? అసంబద్ధప్రసంగమునిట్టి పండితమ్మన్యులు మానుదురుగాక!

మఱియు, సంఘమభివృద్ధినందుటకు జాతుర్వర్ణ్యము వచ్చియుండెనని యొకచోటనుడివి, యాజిహ్వతోనే, సంఘముపాడై నాల్గుజాతులక్రిందఁ బ్రద్దలై పోయినదని యికనొకచోట నుడువుపండితబ్రువుని మాటలు పేక్షణీయములు.

మఱియు వేదమే ప్రమాణమనియు, స్మృతులు ప్రమాణములు కావనియు ఘోషించువాఁడు భారతాదులనే గతిచేసికొనుట యెంత యుపహాస్యాస్పదంబు.

ఈపండితబ్రువుడెవ్వఁడో తెలిసికొన గుతూహలమున్నదా? అతఁడు మహీశూరపురవాస్తవ్యుఁడు. బి. యే. పరీక్షయందు కృతార్థుఁడై, గీతాభాష్యాదులను ఆంగ్లభాషలోనికి మార్చినవాఁడు. ఈతని వేదాంతజ్ఞానమెట్టిదో శ్రీశంకరాచార్యాభిప్రాయానుసారముగా గీతాశాస్త్రమును పన్యసించెదనని యసంబద్ధపు ప్రసంగములతో నింపిన పుస్తకము జూచిన దెలియఁగలదు. ఈత నిరసవిదూరమైన గ్రంథమందలి కుతర్కమహీజములు మదీయగ్రంథమున వివిధస్థలములందు ఖండింపబడుచునే యున్నవి. ఆ మహాదేవశాస్త్రిగారు, శ్రీవీరేశలింగముగారు, ఇంకననేకులును వర్ణవిషయమై వ్రాసిన పిచ్చివ్రాతలు నాపుస్తకమున ఖండింపబడుచునే వచ్చుచున్నవి. గ్రంథవిస్తరభయముచే పేళ్ళనెత్తుటమానెదను

బ్రహ్మజ్ఞానము, పాండిత్యము, జన్మము, ఉపనయనాది సంస్కారములు, సాత్వికాదిగుణములు, యాగాదికర్మలు, శుక్లాదివర్ణములు ఇన్ని కలవు కదా. వీనిలోనే లక్షణమునుబట్టి వర్ణభేదము నిర్ధారింపవలెను ? ప్రతిపక్షములన్నిటికిని ప్రమాణములు చూపుచున్నారు. ఒకలక్షణమును స్వీకరించినపక్షమున, ఇతరలక్షణములన్నియు గాకపోవచ్చును. కాబట్టి వీరి వ్యాఖ్యానములు పొసగవు.

ఎట్లన, ఆచారాదులున్నప్పుడే బ్రాహ్మణుండైతే, "ఆచారహీనంనపునన్తి వేదాః" ఇత్యాదిశ్లోకములందు ఆచారహీనులుకూడ బ్రాహ్మణులుగా నెట్లుస్వీకరింపబడిరి? "ఆచారహీనస్యతు బ్రాహ్మణస్య" అని, బ్రాహ్మణపదము ఆచారహీనులకును ప్రయోగింపబడినది కదా (వసిష్ఠస్మృతి)

ఇటులనే సంస్కారముచేతనే బ్రాహ్మణత్వమేని, "నయోనిర్నాపి సంస్కారః" ఇత్యాదివాక్యములవలన నదివిరోధింప బడుచున్నదిగదా.

మఱియు బ్రాహ్మణలక్షణములు గాదయా సత్యాదిగుణములుకొన్ని పేర్కొనబడుచున్నవి కదా. వానిలోనే గుణమున్నవాడు బ్రాహ్మణుడగును? ఏలన, నొకనికి దయయుండవచ్చును, శౌచములేక పోవచ్చును. దయయుండుటచేత బ్రాహ్మణుండయ్యెడు పక్షమున, శౌచములేకుండుట వలననేమగును? ఇకనొకనికి శౌర్యముండవచ్చును దానములేక పోవచ్చును. శౌర్యముచేత క్షత్రియుడైన పక్షమున, దానవైముఖ్యముచేతనే వర్ణమువాడగును? కాబట్టి యిప్పటిగుణముల వలననే, వర్ణనిర్ధారణమన్న పక్షమున, నొకమనుష్యుడే, బ్రాహ్మణుడును, అబ్రాహ్మణుడును, క్షత్రియుడును, క్షత్రియుడుకానివాడును కావలసివచ్చును. ఇదియసంగతముకదా. కాన, గుణవర్ణవాదము తప్పు.

మఱియు, వర్ణాశ్రమములు స్మృతిప్రోక్తములేకాని శ్రుతిప్రోక్తము కావనియు, నందువలన గాలానుగుణముగా మార్పునొందుట దోషముకాదనియు నొకచోటనుడివి, మఱియొకచోట శ్రుతిప్రోక్తములని నిదర్శనము జూపుచు "బ్రహ్మవా ఇదమగ్ర ఆసీదేకమేవ" "బ్రాహ్మణోహిజాయతే

యోయజ్ఞాజ్ఞాయతే " ఇత్యాదిశ్రుతి వాక్యములను తమసిద్ధాంతమును సమర్థించుసందర్భమున బ్రదర్శించిన శ్రీమహాదేవశాస్త్రిగారి శాస్త్రజ్ఞానవైదుర్యమునేమనవచ్చును!

యాగదీక్ష బ్రాహ్మణత్వము నిచ్చుననువారిని ఏదీక్షలు క్షత్రియవైశ్య శూద్రత్వముల నిచ్చుననిప్రశ్నించెదను. యాగదీక్షచేతనే బ్రాహ్మణులౌదురేని, యాగములంజేసిన వారనేకులు పిమ్మటగూడ క్షత్రియాదులుగానే పరిగణింపబడిరేమి? మఱియు, యాగమందలిబ్రహ్మత్వమొకయుద్యోగ(office)మువంటిది. ఋత్విక్కులలో బ్రధానుడు బ్రహ్మయనబడుచున్నాడు కదా. బ్రహ్మయనగా, చతుర్ముఖబ్రహ్మయని యాయర్థము? దీక్షానంతరము వీరిబ్రహ్మత్వమెగిరిపోవును; అవభృథస్నానమిట్టివారి బ్రాహ్మణత్వమును చల్లార్చును.

మఱియు, బ్రహ్మజ్ఞానముచేత బ్రాహ్మణత్వమేని, ఉపనయనము బ్రాహ్మణునకు శాస్త్రమువిధించుచున్నదా లేదా? అనగా, బ్రాహ్మజ్ఞానికి ఉపనయనము విధించుచున్నదా? ఉపనయనానంతరము బ్రహ్మజ్ఞానము నిమిత్తమై ప్రయత్నముకాని, బ్రహ్మజ్ఞానానంతరము పనయనమునకు బ్రయత్నముకాదుగదా. కాబట్టి బ్రహ్మజ్ఞానముచేత బ్రాహ్మణవర్ణమనుట హాస్యాస్పదము.

మఱియు, శర్మవర్మాదిపదయుక్తములైన నామధేయములు బ్రాహ్మణక్షత్రియాది శిశువులకొసంగవలెనని స్మృతులువిధించుచున్నవి కదా. ఆశిశుత్వమున వారివారివర్ణము లెట్లునిర్ధారణీయములు? బ్రాహ్మణశిశువునకు శర్మపదమునుసంధించిన పక్షమున, నాశిశువుదికూడ బ్రాహ్మణవర్ణమనియే యంగీకరించుట యగుచున్నది; అప్పుడుజన్మనుబట్టి వర్ణమగును. అంతేకాదు. పుట్టుకవలన శర్మయో గుణములవలన వర్మయో, దాసుడోకావలయునందురా; అందుకు బ్రత్యేకము నామకరణవిధియేది? కొన్నిసమయములందు మఱలనుపనయన సంస్కారము జేసికొనవలెనన్నట్లు, ఇట్టివానికి బునర్నామకరణము విధించువాక్యములే గ్రంథమందునులేవు. కాబట్టి గుణముల ననుసరించివర్ణవిభాగమనుట యసంబద్ధపుమాట.

మఱియు పాతకములుచేయనివారే బ్రాహ్మణులనియు, బ్రాహ్మణులు పాతకములుచేయరనియు ఘోషించువారిని, బ్రాహ్మణులకు ప్రాయశ్చిత్తాదులు శాస్త్రము నిర్ణయించుచున్నదా లేదా; యనియడిగెదను. నిర్ణయించుచున్నమాట స్పష్టము. బ్రాహ్మణులకును దండనమున్నది. ప్రాయశ్చిత్తాదులు తప్పుచేయుటను సూచించును; కాబట్టి బ్రాహ్మణాదులును పాతకములజేయుట కలదు. పాతకాభావమువలన బ్రాహ్మణత్వము సిద్ధించదని ఫలితార్థము.

సంస్కారమువలన ద్విజుడగునేని, "నయోనిర్నాపి సంస్కారః" ఇత్యాదివాక్యముల కేమిసమాధానము? "సంస్కారాద్ద్విజ ఉచ్యతే" అను వాక్యమును "నసంస్కారః" అనువాక్యమును పరస్పరమును విరోధముగలవి కదా. ఇకమాసమాధానమెట్లన, ఉపనయనాది సంస్కారములు గాని, సద్వృత్తముగాని, ఈజన్మమునందే బ్రాహ్మణత్వము సిద్ధింపజేయుటకల్ల. "నయోనిః" అనుటవలన బ్రాహ్మణులకు జన్మించుటయు, సిద్ధింపజేయదన్న పక్షమున, నిదిస్థాపకవాక్యము, అనగా, సద్వృత్తమునునుతించుటకు వచ్చినదే కాని వేరుకాదని ప్రత్యుత్తరము.

మఱియు, బ్రహ్మజ్ఞానమువలననే బ్రాహ్మణత్వమేని, "బహూనాంజన్మనామంతే, జ్ఞానవాన్మాంప్రపద్యతే" "ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనం" "మనుష్యాణాంసహస్రేషు" ఇత్యాదివాక్యములవలన బ్రహ్మజ్ఞానులు బహుస్వల్పసంఖ్యాకులు కాబట్టి బ్రాహ్మణులుమిక్కిలి తక్కువగా నున్నారని చెప్పవలసియుండును. మఱియు, నీసంఖ్యయందు ప్రపంచమున నౌదాసీన్యము గలవారనేకులుండి, జనకాదులబోలు కార్మికులు తక్కువసంఖ్యగా నుందురుగాన, బ్రాహ్మణుల సాహాయ్యము కావలసిన పలుతావులనది లభ్యముకాక, ప్రజావృద్ధి యాటంకపడిపోవును!

ఇకనొకవిషయమునకు వత్తము. శ్రీశంకరాచార్యులు వివేకచూడామణియను గ్రంథమందు "జన్తూనాంనరజన్మదుర్లభమతఃపుంస్త్వంతతో విప్రతా, తస్మాద్వైదికధర్మమార్గపరతా విద్వత్త్వమస్మాత్పరం। ఆత్మానాత్మవివేచ

నంస్వనుభవో బ్రహ్మాత్మనాసంస్థితి, ర్ముక్తిర్నో శతజన్మకోటి సుకృతైః పుణ్యైర్వినాలభ్యతే ” (జన్తువులకు నరజన్మదుర్లభమైనది; అంతకంటెను, పుంస్త్వము; అంతకంటెను విప్రత్వము; అంతకంటెను; వైదికధర్మ మార్గతత్పరత్వము; అంతకంటెను విద్వత్త్వము. అంతకంటెను, ఆత్మానాత్మవివేచనము; అంతకంటెను అపరోక్షానుభవము. ఆహా! ముక్తిశతజన్మకోటి సుకృతఫలమువలన గాని సిద్ధించదుకదా) అనియానతిచ్చి యున్నారు. బ్రహ్మానుభవాదులచేతనే బ్రాహ్మణత్వము సిద్ధించునేని, బ్రహ్మానుభవాదికమునకు బూర్వమే విప్రత్వమేల యంగీకరింపబడినది? ఇటులనే, మనుస్మృతియందు “ బ్రాహ్మణేషుచవిద్వాంసో, విద్వత్సుకృతబుద్ధయః । కృతబుద్ధిషుకర్తారః, కర్తృషుబ్రహ్మవేదినః” (బ్రాహ్మణులందు విద్వాంసులు, వారిలో నిశ్చయబుద్ధిగలవారు, వారిలోనుచితము నాచరించువారు, వారిలో బ్రహ్మనెరింగినవారును శ్రేష్ఠులు) అని వక్కాణింపబడినది. వీనిని పర్యాలోచనచేసినప్పుడు, జన్మచేతనే బ్రాహ్మణత్వమని ద్యోతించును గదా. ఏలన, విద్వాంసులే బ్రాహ్మణులేని, బ్రాహ్మణులందును విద్వాంసులు శ్రేష్ఠులని పరిచ్ఛేదించి వచించుటవ్యర్థమగును.

మఱియు, గుణవైచిత్ర్యమువలన వర్ణవైచిత్ర్యమను వాదము స్వీకరించినపక్షమున, దేవతలకుఁగూడ వర్ణభేదమున్నదనియే చెప్పవలసివచ్చును. కాని, దేవతలకు లేదని శాస్త్రము నిష్కర్షగా నుడువుచున్నది. కాబట్టి గుణభేదముల మూలమున వర్ణభేదము లుద్భవించుననుట మిథ్య.

దేవతలకు గుణవైషమ్యము లెట్లుండురేమో. వినుడు. ఇంద్రుడు దేవేంద్రుడు; కాన, క్షత్రియుడు. వాచస్పతి వాచస్పతి; కాన, బ్రాహ్మణుడు. కుబేరుడు ధనేశుడు; కాన, వైశ్యుడు. దేవభటుడు సేవకుడు; కాన, శూద్రుడు. మఱియు దేవతలకు దుర్గుణములు లేకపోలేదు. కాబట్టియే. బృహదారణ్యకోపనిషత్తునందు దేవతలు బ్రహ్మవిద్యాభ్యాసకునకు విఘ్నములు కల్గింతురని ప్రతిపాదింపబడినది. అటులనే, పురాణాదులవలన దేవతల చేష్టలు తెలియగలవు. కాబట్టి, మంచివారు గనుక వర్ణభేదములేని వారనుట

కు వీలులేదు. కాబట్టి వృత్తిభేదాదుల ననుసరించి జాతిభేదమేని, దేవతాదులకుగూడ జెప్పవలసివచ్చును. కాని, దేవతలకు వర్ణాశ్రమభేదములు లేవని శ్రీ శంకరాచార్యులు గీతాభాష్యమున నుడివియున్నారు. "మానుష ఏవ లోకే వర్ణాశ్రమాది కర్మాధికారః, నాన్యేషు లోకేషు" (మనుష్యలోకమునందే వర్ణాశ్రమాది కర్మాధికారము కలదు; అన్యలోకమునందు లేదు—అ 4, శ్లో 14) కాబట్టి గుణములు మొదలైనవానివలన వర్ణభేదమురాదు.

దేవతలని వేరే లేరనియు, సద్గుణములుకలవారే దేవతలనియు, అటులనే, దైవాసుర సంపద్విభాగయోగమున భగవద్గీతలును ప్రతిపాదించుచున్నవనియు వాదించినయెడల, భూసురులకును సురలకును భేదమేమో చెప్పుము. సద్గుణసంపత్తిచేతనే దేవత్వము వచ్చునేని, అట్టివారిని దేవతలనినజాలదా, 'భూదేవత'లని మఱల 'భూ' అన్నవిశేషణముయొక్క యుపయోగమేమి? కాని, భూదేవతలనుటవలన, దేవతలను వారుప్రత్యేకముగానున్నారని ద్యోతించుచున్నది. తార్కికాదులు కూడ; దేవశరీరములు తేజస్తత్త్వప్రధానములయినవని యొప్పుకొనియున్నారు. మనవలెవారికి పార్థివదేహములులేవు. మఱియు, దేవతలు సజ్జనేతరులు కారన్నపక్షమున, దేవోపాసనాదివిధులు నిరర్థకములు కావలసివచ్చునుకదా. కాబట్టి దేవతలు పురాతనార్యులేయనియు, త్రివిష్టపము టిబెట్టేయనియు, బ్రహ్మదేశము బర్మాయేయనియు జెప్పుపిచ్చివాదములన్నీ పాటికి బారదోలుటమేలు. దైవాసురయోగము స్వభావములను విభజించుటకుమాత్రమే వచ్చినది. సత్యశౌచాదులు కలవారిని సురలనుట గౌణము. కొన్నికొన్ని విషయములలో దేవతలబోలుచున్నారు కాబట్టి దేవతలనబడుచున్నారు, భూసురాదిపదముల యభిప్రాయమింతయే.

కొందఱు, శ్రీశంకరాచార్యులు జాతిభేదమును తృణీకరించెనని చెప్పుటకు మనీషాపంచకమును చూపుచున్నారు. కానివీరి ప్రయత్నము విఫలము. భాష్యాదులందు వర్ణాశ్రమపద్ధతులేల ఖండింపబడలేదు? వర్ణమిశ్రము కానిచో, నిందింపబడదేమి? చండాలసంభాషణానంతరమైనను, భాష్య

దులను దిద్దుకొనలేదేమి? కాబట్టి శంకరుడు వర్ణవిరోధి కాడు. మఱియు, "దృఢప్రజ్ఞాపి యస్యాస్తి చేత్" అని చేత్ అని (condition) ప్రయోగించుటవలన, బ్రహ్మానుభవముకల్గినప్పుడు మాత్రమేయని స్ఫురింపుచున్నది. కాబట్టి బ్రహ్మజ్ఞానముకలవారికి వర్ణాశ్రమములతో బనిలేదు; వారు సురేంద్రవందితపదులు. ధర్మవ్యాధుడు మొదలైనవారు గౌరవింపబడుట లేదా? కాబట్టి శ్రీశంకరాచార్యులవాక్యములు కేవల బ్రహ్మస్థితినవలంబించి ప్రయుక్తములు. ఆచండాలవేషధారి యామాటలకుసంతోషించినట్లే చెప్పబడుచున్నది. మఱియు నాతని ప్రశ్న, వర్ణభేదమును మాన్పించుట కుద్దేశింప బడలేదు. అదేయుద్దేశమేని, శ్రీశంకరవాక్యములను మఱల బూర్వపక్షము చేసియుండును. కాని, యట్లు జరుగలేదు. కాబట్టి యీసంభాషణము వర్ణభేదమును దూషించుటకు గాదు. శ్రీశంకరాచార్యుని జ్ఞానానుభవమును శోధించుటకును, అజ్ఞానావస్థయందున్నవారు వర్ణవిషయమై యేరీతిని ప్రవర్తింపవలెనో తెలియజేయుటకును, ఈయాఖ్యాయిక వచ్చియున్నది. మఱియు, నిందలి చండాలవేషధారి నిజముగా చండాలుడు కాడు; పరమేశ్వరుడనియే చెప్పబడుచున్నాడుకదా. కాబట్టి యీకథమాపక్షమునకు నష్టముచేయదు; లాభమే చేయును.

చండాలురెచ్చటినుండి వచ్చిరనియు, "నాస్తి పంచమః" అనుమను వాక్యమువలన చాతుర్వర్ణ్యము మాత్రమే శాస్త్రసిద్ధము కదాయనియు నాక్షేపించినయెడల, చాతుర్వర్ణ్యభ్రష్టులై కుత్సితాచారములుగల సంకరులు చండాలపదవాచ్యులని తెలిపెదను. ప్రతినగరమునకును కల్మషకుల్య (Drainage) లెట్లవసరమో, యావిధముననే ప్రతినాగరికతగల సంఘమునకును చండాలసముదాయము లావశ్యకము. ఉమలినపదార్థ సంసర్గమున నగరారోగ్యమునకు భంగకరమైనభంగి, జుగుప్సితాచారనిరతులైన నరులసంస్పర్శము సకలజనసుఖములకును శత్రుప్రాయమని భావించి, వారిని సంఘము బహిష్కరింపవలసివచ్చెను. అకాలమరణముదంపని కుక్కలనైతముదిని

బ్రతుకుచు, స్నానాది శౌచసంస్కారశూన్యులై, నీతివిహీనులైన మానవుల ను సంఘసంస్కర్తలమని దంభములగొట్టుచున్నవారు మాత్రము సైరింపగల రా? డూబోయి(Dubois) మొదలైన పాశ్చాత్యులైనను, ఈవిషయమై యెట్టియభిప్రాయము జూపియున్నారో, చూడుడు. మఱియు దప్పైమైన జేసినప్పుడొకడు "నేను చండాలుడను. నన్నుముట్టవద్దు" అని మొఱ లిడునుకదా,

ఇప్పుడు, "నాస్తిపంచమః" అనువాక్యము నెట్లుసమన్వయింపవ చ్చునని యడుగుదురా? చెప్పెదను. వర్ణచతుష్టయము మాత్రమే వేదావిరు ద్ధంబగు పురుషార్థచతుష్టయమునకు సాధనంబు. పరిశుద్ధనికేతనసమష్టిమాత్ర మే పురపరిమాణంబు నిర్ణయించుట కుపయుక్తమగునుకదా. మూత్రామే ధ్యాది నిలయంబులైన గోతులుపట్టణనికటంబున నున్నప్పటికి నుపేక్షణీయ ములయిన తెరంగున, బ్రాహ్మణాదిజాతి వ్యతిరిక్తజాతులున్నను లేనట్లే. కా బట్టి "నాస్తిపంచమః" నాల్గువర్ణములకును భిన్నమైనజాతియేదియు నుం డదేని, జాతులను స్మృతికారుడు కంఠోక్తిగాజేర్కొని యుండడుకదా. కాని, దాయభాగాదినిర్ణయ సందర్భమున, వివిధజాతి పరామర్శ స్మృతి కా రునిచే జేయబడుచున్నది కాబట్టి, చండాలురున్నారని స్మృతికర్తసమ్మతించి నవాడేయని గ్రహింపవలెను.

"జన్మనాజయతే శూద్రః, సంస్కారాద్ద్విజఉచ్యతే" అనువా క్యముచెప్పున సంస్కారమువలననే ద్విజత్వముసిద్ధించుననియు, జన్మవలన శూద్రత్వమేకాని, త్రైవర్ణికత్వము ప్రాప్తింపదనియు నడుప్రతిపక్షులు ద్విజత్వమునకే యర్థముగల్పింతురో. ద్విజత్వమనగా బ్రాహ్మణత్వముగాదు గదా శూద్రునకుపనయన సంస్కారముశాస్త్రము విధించుటలేదు. కాబట్టి, యు పనయనసంస్కారమునకు బూర్వము బ్రాహ్మణాదుల బిడ్డలును శూద్రులేయని చెప్పబడుచున్నారు. సంస్కారాభావ సామ్యముచే బ్రాహ్మణాద్యర్భకులకు శూద్రత్వముపమింప బడుచున్నది. మఱియు, వైదికసంస్కారస్తవార్థమే

యిట్టివాక్యములు గ్రంథములందుపయోగింప బడుచున్నవి.

మఱియు, ద్విజత్వమనగా, ద్వితీయజన్మత్వము. ప్రథమజన్మము జన
కులవలననవియు, ద్వితీయజన్మమువేదాధ్యయ నారంభమువలననవియు శా
స్త్రసంప్రదాయము. ఉపనయనసంస్కారాద్య భావమందు, ద్వితీయజన్మము
(ద్విజత్వము) లేకపోవచ్చును; కాని, ప్రథమజన్మము (త్రైవర్ణికత్వము) లేద
నుటకెట్లు వీలుండును? వీలుండదు. ద్విజశబ్దము కొన్నిస్థలంబుల బ్రాహ్మణత్వ
మును, కొన్నిస్థలముల బ్రాహ్మణత్వముగాని, క్షత్రియత్వముగాని, వైశ్యత్వము
గాని, యర్థమిచ్చును. మఱికొన్ని సమయములందు, ఉపనయనాది సంస్కా
ర జన్యద్విజన్మత్వమును సూచించును. "జన్మనాజాయతే" ఇత్యాదిస్థలము
లందు, కేవలసంస్కారకృత పునర్భవత్వమునే పరామర్శించును. యత్యా
శ్రమస్వీకారానంతరము పూర్వవ్యక్తి (personality) గతించివిలక్షణ
వ్యక్తివ్యక్తమగునని వచింపబడినను, పూర్వోపాధిసము ద్భూతసుఖదుఃఖాద్య
నుభవముసాంతముగాను పశమింపనిపగిది, ఉపనయనసంస్కారా నంతరము
ద్విజత్వము సంఘటితమైనప్పటికి బ్రాహ్మణాదిజాతీయయోనిజత్వ, తద్వర్ణావ
లంబనత్వాదికమంతయు నొందనేరదు. ఉపనయనసంస్కారము పాధిహేతు
భూతపితృ సంబంధమును ప్రతిషేధింపజాలదు. కాబట్టి పితృవర్ణముపనయ
నా నంతరమును పనీతునాశ్రయించియే యుండును. అటులనే, ఉపనయన
ము విధింపనిశూద్రులు శాస్త్రమర్యాదనతిక్రమించి యుపనయనసంస్కార
ము నొందుదురేని, అప్పటికినివారికి శూద్రత్వమే సంక్రమించియుండును.
ఏలన, పితృజాతిశూద్రజాతి కాబట్టి. మఱియునిట్టి బలాత్కారసంస్కార
ము ద్విజత్వమునైనను సంఘటింపజేయజాలదు.

ఇంతేకాదు. పుట్టుకచేసామాన్యమనుష్యుడే. పట్టాభిషేకముచేతను
పార్థివుడగుచున్నాడనువాక్యమునించుక విచారింతము. అదినిజముగా, బుట్టు
కచేశూద్రుడైనను,సంస్కారమువలన ద్విజుడగుచున్నాడు (జన్మనాజాయతే
శూద్రః, సంస్కారాత్ ద్విజఉచ్యతే) అనువాక్యముతో సమానమైయున్న

చి కదా. ప్రతిమనుష్యుని పట్టాభిషేకము చేయుదురా? రాజపుత్త్రునేక
దా? మనకంటె వానియందేమైన విలక్షణగుణసంపత్తి యున్నదందురా, లే
దందురా? ఉన్నదేని, ప్రతిమానవుడును రాజు కాలేనట్లు, ప్రతిమానవుడును
బ్రాహ్మణుడు కాలేడు. రాజపుత్రుడుమాత్రమే రాజైనట్లు, బ్రాహ్మణపుత్రుడు
మాత్రమే బ్రాహ్మణుడగును. రాజపుత్రునందు మనకంటె నధికలక్షణములు
లేవందురేని, అస్మదాదులిందరుండగా రాజపుత్రునిమాత్రమే యభిషిక్తుని
జేయుటకు గారణమేమి? వంశపారంపర్యముచేత పట్టాభిషేకము నంగీకరిం
పక ప్రజానుమతి (Consent of the Republic) చేతనే యాధిపత్య
ము గలుగవలెనను సిద్ధాంతము నవలంబించి ప్రతిపక్షులు, ఆధిపత్యమునకు వం
శముతో నిమిత్తములేదనియు ప్రజానురంజక వృత్తముగలవాడే యభిషేకా
ర్హుడనియు, నటులనే బ్రాహ్మణయుక్తగుణముల జూపినవాడే యుపనయ
నాది సంస్కారయోగ్యుడనియు, వాదించిన పక్షమున, అప్పుడైనను విలక్ష
ణధర్మత్వము సిద్ధమగుచునే యున్నది. ఏసుగుణరాశి యుండుటవలన నొక
డు ప్రభుత్వమునకు నియోగింపబడుచున్నాడో, ఆసుగుణములమూట మన
యందు లేకపోవుటవలన మనముఖమెవ్వరును చూచుటలేదు! కాబట్టికొన్ని
లక్షణముల సముదాయము సామ్రాజ్యమునకు సాధనమైన చందమున, గొన్ని
లక్షణముల సమూహము బ్రాహ్మణజాతిత్వమునకు యోగ్యతనిచ్చును. అట్టి
గుణసమూహము బ్రాహ్మణసంజాతున కున్నది; కాబట్టి బ్రాహ్మణపుత్త్రుడును
బ్రాహ్మణుడే. అట్టిగుణసమాజము బ్రాహ్మణేతరునకు జన్మించినవానికి గలదా?
లేదు. కాబట్టి క్షత్రియాదులకు బుట్టినవారు బ్రాహ్మణులు కారు. ఇటులనే,
యితరవర్ణజుల సంగతియు నెరుంగవలెను.

పూర్వపక్షము:—బ్రాహ్మణునకు నితరజాతీయులకును భేదముకలదని
చెప్పుచున్నావు. అదిస్వగతభేదము కానేరదు. ఏలన నొకవృక్షమునందే
పల్లవఫలాదులవలె, నొకవస్తువునందే బ్రాహ్మణాది పదవాచ్యులు లేరు. మరి
యు, విజాతీయభేదము కానేరదు. ఏలన, ఘటపటాదులవలె, భిన్నస్వరూ

పములు బ్రాహ్మణాదులకు గానరావు. మఱియు, సజాతీయభేదము కానేరదు. ఏలన, ధనికదరిద్రాదులవలె మానవులందింద్రియ గోచరంబులైన భేదంబులు లేవు. ఈమూడువిధములైన భేదములకంటె భేదమేలేదు కాబట్టి మానవులకు బ్రాహ్మణాది భేదకల్పనమస మంజసంబు.

సిద్ధాంతము:—త్రివిధభేదములును కలవు. స్వగతభేదమున్నది. ఎట్లన, విరాడ్వృక్షంబునందు బల్లవాదులవలె బ్రాహ్మణాదులున్నారు. సజాతీయభేదమును కలదు. ఎట్లన, బ్రాహ్మణాది పితృపరంపరనుండి రక్తాదులందు భేదమును సంపాదించి యున్నారు. బ్రాహ్మణుని మేని రక్తము తెల్లగానుండునాయని కొందఱాక్షేపించి నప్పటికి, వానిరక్తమును విభజించి పరీక్షించిన పక్షమున వైలక్షణ్యమత్తి విషయము కాకమానదు. మంచిప్రాయమునందున్న గోవుపాలిచ్చును. వయసుముదిరిన గోవును బాలిచ్చును. కాని మొదటియావు పాలొకవిధమైనవి; రెండవయావుపాలుమఱియొకవిధమైనవి. కాబట్టి సజాతీయములైన పాలకుభేదమున్నట్లు సజాతీయులైన మానవులకును భేదముకలదు. దానిననుసరించి వర్ణవ్యవస్థ. ఇక, విజాతీయభేదమెట్లన, సంస్కారభేదముల ననుసరించి సూక్ష్మాదిశరీరములకు వైచిత్ర్యముకలదు.—ఘటమునకును వస్త్రమునకు వలెనే. కాబట్టి తద్వైచిత్ర్యము ననుసరించి వర్ణవైచిత్ర్యమును న్యాయ్యము. మఱియు, సజాతీయభేదమే విజాతీయభేదము గావచ్చును; విజాతీయభేదమే స్వగతభేదము గావచ్చును. ఎట్లన, ఘటపటములు విజాతీయభేదము కలవైనప్పటికి తదుపాధిభూతభూతత్వము సమానమేగనుక సజాతీయభేదము మాత్రమేకలదని చెప్పనొప్పు. అటులనే, జగదాధారప్రకృతివృక్షమువలె నొకటేకనుక, తదంతర్గత శాఖాపల్లవాది ప్రాయములైన ఘటాది పదార్థములు స్వగతభేదము కలవనియే చెప్పవచ్చును. కాబట్టి మనప్రతిపక్షులు మనుష్యునకును మనుష్యునకును భేదములేదన్న మాత్రమునజాలదు. సమానజాతీయత్వము కొన్నివిషయములలో సమకూరినప్పటికి విజాతీయస్వగత భేదములుకాన్పించుచునే యున్నవిగనుక వానినిబట్టి వర్ణభేదమేర్పడ

ఉ యుక్తియుక్తముగానే యున్నది. ఘటపటములక భేదత్వము గ్రహింతురేని, బ్రాహ్మణాది మనుష్యులకున భేదత్వము గ్రహింపుడు. అట్లుకాక, ఘటపటములక భేదత్వము గ్రహింపరేని, బ్రాహ్మణాది మనుష్యులకున భేదత్వముమాటదలంపకుడు. కాబట్టి చాతుర్వర్ణ్యవ్యవస్థ యనునది సజాతీయాదిభేదత్రయసాధితమైనదే కాని వేరుకాదు.

కాబట్టి "పుట్టుకచేత సామాన్యమనుష్యుడైనను, పట్టాభిషేకముచేత ప్రభువగును" అన్నవాక్యమందలి సామాన్య మనుష్యుడు మనవంటివాడుకాడు. మనకును ఆ సామాన్యమనుష్యునకు నెంతేనిభేదమున్నది. కాబట్టియే యాతడు ప్రభువగును. అటులనే "జన్మనాజాయతే శూద్రః" అనువాక్యమందలి శూద్రు నకును శూద్రపుత్రుడైన శూద్రునకును భేదము కలదు. కాబట్టి శూద్రపుత్రులు ద్విజులౌదురని "జన్మనా", అనువాక్యమునకర్థముకానేరదు. మఱియు, నర్థమగునేని, అదియీజన్మము మాటకాదు; రాబోవుజన్మముయొక్క విషయము. ఈజన్మమందు శూద్రులైనను, దైవభక్త్యాది సంస్కృతమనస్కు లౌదురేని, ఉత్తరజన్మమునందు బ్రాహ్మణాదివర్ణములలో జన్మించవచ్చునని యభిప్రాయము గ్రహింపుడు. కాబట్టియే Advanced Text Book (Sanatana Dharma Series) ఇట్లనుడువుచున్నది:- "It is universally granted that a man raises himself from one caste to another by good conduct, but it is generally considered that the conduct bears fruit by birth into a higher caste in the succeed ing life. Texts quoted in support of passage from one caste to another will mostly bear this interpretation, just as by degradation from one Caste to another rebirth in a lower Caste was generally meant (page 251)" అటులనే "Even the famous Sloka, నయోనిర్నాపిసంస్కారో" may apply as well to rebirth in to

a higher Caste as to transference into it" కొన్ని విషయములలోనభిప్రాయ భేదములున్నను, ఈవిషయమందుమాత్రమీగ్రంథకారులకును నాకును ఏకీభావముగలదు. పూర్వపక్షము—"శూద్రో బ్రాహ్మణతామేతి బ్రాహ్మణశ్చైతిశూద్రతాం। క్షత్రియాజ్జాతమేవంతు విద్యాద్వైశ్యాత్తథైవచ" ॥ మనుస్మృతిX. 65) అనుశ్లోకము బట్టి గుణమునుబట్టివర్ణము.

సిద్ధాంతము:—కాదు. ఏలన, నీశ్లోకము జన్మాంతరవిషయము నుద్దేశించును. లేదా, యిదిస్తావకవాక్యము. అట్లుకానిచో నని, "అనార్యమార్యకర్మాణ మార్యంచానార్యకర్మిణం। సంప్రధార్యాబ్రవీద్ధాతానసమానసమావితి॥" అనుమను శ్లోకమునకే విరోధమగును. అటులనే మనువుజన్మనుద్దేశించిపల్కిన ఉపనయనాది కర్మవిధులకు విరోధమగును.

పూర్వపక్షము:—"యత్రైతల్లక్ష్యతే సర్పవృత్తంస బ్రాహ్మణః స్మృతః। యత్రైతన్నభవేత్ సర్పతం శూద్రమితినిర్దిశేత్" అనువనపర్వ వచనమువలన సత్యదానాది గుణములవలన బ్రాహ్మణత్వము ప్రాప్తించును. అటులనే శ్రీమద్భాగవతమున "యస్యయల్లక్షణం ప్రోక్తంపుంసో వర్ణాభివ్యంజకం। యదన్యత్రాపిదృశ్యేత తత్తేనైవవినిర్దిశేత్" అనినుడువబడినది.

సిద్ధాంతము:—వనపర్వగతవాక్యములు స్తావకపరములు. అట్లుకానిచో, సూతుఁడువిదురుడు మొదలైనవారాకాలపువారే కాబట్టి భీష్మయుధిష్ఠిరాదులు వారినేలదువలన బ్రాహ్మణులుగా మార్చుకుండిరి? గుణమునుబట్టి వర్ణమను సిద్ధాంతమప్పుడు మాత్రమవలంబనీయముకాదా? ఇప్పుడవలంబనీయమై యప్పుడవలంబనీయము కాదనుట యుక్తిశూన్యము. ఇప్పుడునవలంబనీయమైన పక్షమున, నప్పుడేల యవలంబింపబడలేదు? భీష్మాదిధర్మకర్తలచేతనే,యేలనీ సిద్ధాంతము త్రోసివేయబడినది? కాని, వారవలంబింపలేదు కాబట్టి గుణవర్ణసిద్ధాంతము భ్రాంతికల్పితము. మఱియు, భీష్ముడేల బ్రాహ్మణుడుకాలేదు? ద్రోణాచార్యకృపాచార్యులేల క్షత్రియులు కాలేదు? గీతోపదేష్టయైన శ్రీకృష్ణుడెందుచేత బ్రాహ్మణుడు కాలేదు? గుణవర్ణసిద్ధాంత మాంగ్లేయభాష

జదివిన మనకొఱకై ప్రత్యేకమువారు జాగ్రత్తపెట్టి యుంచినారు కాబోలు! పోలుపోలు!

మఱియు, నీభారత వచనములందు సత్త్వాదిగుణసక్తకము మాత్రమే పేర్కొనబడినది. మన్వాదిస్మృత్యుక్తాధ్యయనాధ్యాపనాదికర్మకలాపంబు నిర్వచింపబడలేదు. సత్త్వాదులున్నప్పుడే, బ్రాహ్మణుడగునా? లేక, అధ్యయనయజనాదులున్నప్పుడే, బ్రాహ్మణుడగునా? చెప్పుము. మఱియు గీతాశాస్త్రోక్తములయిన జ్ఞానశౌచాదులున్నప్పుడు బ్రాహ్మణుడా, లేక, పనపరోక్తగుణములున్నప్పుడు మాత్రమేనా? గుణమునుబట్టి వర్ణమనుటవలన నిట్టివిరోధముండును కాబట్టి జన్మచేతనే వర్ణమునిర్ధారణీయమని యొప్పుకొనగవలెను. ఐతే, ఇట్టివాక్యముల నెట్లుసమన్వయింతువని యడుగుదువేమో. స్తావకపరత్వముగా సమన్వయము. ఏలన, సర్వసాధారణ ధర్మములైన యాత్మగుణములని స్మృతికారులచే బిలువబడు సత్త్వాదిగుణముల నభ్యసించుటకు శూద్రాదిసమస్తవర్ణముల వారిని, ఇట్టివాక్యములు ప్రోత్సాహించు చున్నవి. జన్మబ్రాహ్మణులను, లబ్ధమైన బ్రాహ్మణత్వము సద్గుణపరిపాలనమువలన నిల్పుకొనుటకు జాగరూకుల జేయుచున్నవి. భారతభాగవతాది సమస్తగ్రంథార్థముల నీవిధముగానే గ్రహించి సమన్వయించవలెను.

ప్రశ్న;—ఒకవర్ణము వారుమఱియొక వర్ణము లోనికి మారినట్లు గ్రంథములందున్నదిగదా?

ఉత్తరము;—ఉండనిండు. అది, “ నవిషంవిష మిత్యాహుః, బ్రహ్మస్వంవిషముచ్యతే” అపిచేత్సుదురాచారో భజతేమామనన్యభాక్ । సాధురేవసమన్తవ్యః- ”అనువాక్యముల అర్థమువంటిది. విషముకాదన్న మాత్రమున విషముచంపుట మానునా? బ్రాహ్మణునిసొత్తే విషమన్న మాత్రమున విషమే కాగలదా? అనర్థావహమను హేతువు చేత బ్రాహ్మణవిత్తమునకువిషసామ్యము. ఇటులనే గుణసామ్యము చేభిన్నజాతీయుల కేకత్వము. వ్యాఘ్రమొకటి మేకపిల్లతో స్నేహముచేసి దానితోనాడుకొనుచున్నప్పుడు, ఈపు

లి పులి కాదని చెప్పుదుము. నిజముగా బులిగాదా? శాంతగుణముల వడిసిను, ఆదియూ మేకపిల్ల విషయమందుమాత్రమే. ఇంతేకాదు, దానిశరీరస్వరూపమునందును వ్యాఘ్రజాతికి భిన్నమైన జాతిని సూచించు భేదమేమియుగాన్పించదు. ఇటులనే మార్పునందుచున్న వన్నవర్ణములమాటయు సూహింపవలెను.

మఱియు, శూద్రాదులకు బ్రాహ్మణజన్మ కలుగవలెనన్న, నదియంత్యదశయందు బ్రాహ్మణవర్ణానుగుణవృత్తి నవలంబించుటవలనలభ్యమగును. “యంయంవాపిస్మరన్భావంత్యజత్యంతే కళేబరం। తంతమేవైతికౌంతేయ” అనుగీతావాక్యము చొప్పున జన్మపూర్తిగామారవలెనన్నకోరిక కలదేని, అభినవజన్మకు దగినమనోవ్యాపారము మరణకాలమున నుండవలెను. అట్టిమనోవృత్తిలేని పక్షమున, ఉపనీతునకు ద్విజత్వము సంప్రాప్తించినదన్నట్లును, సన్యాసాశ్రమ స్వీకర్తకు ప్రాక్తన జన్మముగతించి నూతనజన్మమావిష్కృతమైనదన్నట్లును, బ్రాహ్మణేతరులకు ద్విజత్వము సిద్ధించినదన్నప్పటికి దద్విజత్వము యథార్థమైనది కానేరదు.

ఇప్పుడు, మఱియొకవిషయమును విమర్శింతము. అదియేదియన, బ్రాహ్మణాదివర్ణ ధర్మప్రవచనము భూతవస్తుపరమా, విధిపరమా? మొదటిది కానేరదు. ఏలనగ కర్మకాండకు విధినిషేధములు వినావైయర్థ్యము శాస్త్రసిద్ధము. ఇందుకు బ్రమాణముగా “చోదనాలక్షణోర్థోధర్మః” అనుసూత్రమును ఆమ్నాయస్య క్రియార్థత్వాదానర్థక్య మతదర్థానాం” అనుసూత్రములైయున్నవి (అ I, పా 1, అధికరణము 2) (అధ్యా I, పాద 2, అధి 1) వర్ణధర్మప్రతిపాదనము యథాభూతవస్తుజ్ఞాపకార్థమైనదన్నపక్షమున, తాదృశ జ్ఞాన మెట్లులాభకరమగుచున్నది? సత్యాది గుణములున్న వారందరును బ్రాహ్మణులు, శౌర్యాదులున్నవారు క్షత్రియులు—ఇట్లందము. కావచ్చును. ఐతే, నేమి? మనకునిజముగానవసరమైనదేది? సత్యాదులున్న వారికి బ్రాహ్మణాది పదములలో నేపదము బ్రయోగించవలెనన్న విషయమా, లేక, మనలో నెట్టివారెట్టికర్మల నాచరించవలెనన్న విషయమా? ఈరెండవప

దే కదా మనకావశ్యకమైనది. విధినిషేధజ్ఞానమే మనకు మిక్కిలి యగత్యమైనది. ఆకాశమెత్తుగా నుండుననన్నట్లు, నల్లటిరంగులేనికుండలు తెల్లకుండలనన్నట్లు, (బ్రాహ్మణ (సాత్త్విక) గుణములుగలవాడు బ్రాహ్మణ (సాత్త్వికత్వసూచక) పదవాచ్యుడనుటవలన. నేమిప్రయోజనంబు ? స్వభావోక్త్యలంకారమను పేర నెందుకునుపయోగించని వర్ణనలుచేయుటకు కవులవలె గీతాదిగ్రంథకర్తలు బ్రాహ్మణాది ధర్మములను వర్ణించియుండరుకదా ! కాబట్టి హేయోపాదేయ జ్ఞానార్థమే ధర్మప్రవచనము.

బ్రాహ్మణునకు సత్యాదులు ధర్మములని శాస్త్రము బోధించుచున్నది. మంచిది. సత్యాదులున్నప్పుడే బ్రాహ్మణుడగునా, లేక బ్రాహ్మణుడైనవానికి సత్యాదిధర్మము లుండుటవిధియా? ప్రజాపాలనము ప్రభుధర్మమన్నప్పుడు, ప్రజాపాలనము చేసినపిమ్మటనే ప్రభువగుననియా, లేక ప్రభువైనవానికి బ్రజాపాలనము చేయుటవిధియని యాయర్థము? ప్రజాపాలనానంతరమే ప్రభువనుట యనుభవవిరుద్ధమైనది. ఏలన, బ్రభువైనపిమ్మటనే ప్రజాపాలనము సంభవము; అప్పుడే తదధికారసిద్ధి; కాని, ప్రజాపాలనానంతరముకాదు; ప్రభుత్వదశకు బూర్వము ప్రజాపాలనమే పొసగదు. ఈవిధముననే వర్ణవిషయమైన మీమాంస. ఎట్లన, సత్యవేదాధ్యయనాది ధర్మంబులున్నపిమ్మట బ్రాహ్మణుండుగాడు, పుట్టుకచే బ్రాహ్మణుండయినవానికే వేదాధ్యయనాది ధర్మములుండుటవిధి. ప్రభుత్వము వినాప్రజా పరిపాలనాధికారము సున్నయైనరీతినే, త్రైవర్ణికత్వము వినావేదాధ్యయనాద్యధికారము సిద్ధించదు. కాబట్టి సత్యాది గుణములు బ్రాహ్మణత్వాదులకుఁ గారణములని యభిప్రాయము కాదు.

మఱియు, "ప్రకాశోర్కస్యతోయస్య" అనున్యాయము చొప్పుననుష్ణమగ్నిలక్షణము. ఉష్ణములోపించి నప్పుడగ్నిభగ్నమైనదనియే భావించవచ్చును. అటులనే, సత్యాదిగుణసముదాయములు బ్రాహ్మణత్వాదిలక్షణము లయ్యెడుపక్షమున, తద్గుణసముదాయాభావము తటస్థించిన సమయమున, తో

వృశజనులు తత్తద్వర్ణబహిష్కృతు లనవలసివచ్చును. అనగా, సత్యమున్న వ్వాడు బ్రాహ్మణుడై, సత్యములో పించినతోడనే బ్రాహ్మణుడు కాడనవలసి వచ్చును. అట్లులోపించుట కలదాయని శంకించినచో, ఉష్ణమగ్నికి లక్షణ మైనట్లని ఒకమనుష్యునకు సత్యములక్షణమనుట కష్టముకాబట్టి తద్గుణవియోగ మాత్రనిక్కెప్పుడైన సంభవించవచ్చును. సంభవించినప్పుడు బ్రాహ్మణుడు కాక పోవలసివచ్చును. సత్యహరిశ్చంద్రాదులతో సత్యాదులు సర్వదాసహవాసము చేయుచునే యుండునందురేమో. అట్లుకాదు. ఏలన, సత్యమున్నను, ఇతర గుణములులేకపోవచ్చును. ఇతరగుణములునువర్ణనిర్ధారణమందనుపేక్షణీయములు కాబట్టివానిలో నేదిలోపించినను తదనుగుణవర్ణము లోపించినదన వలసియుం డును. కాన, బ్రాహ్మణాది ధర్మనిరూపణము గుణవిశేషములవలన వర్ణనిర్ధారణమునకు గాదు.

అంతేకాదు. భూతవస్తువ్యుత్పత్త్యుత్పాదనార్థమే వర్ణధర్మప్రతిపా దనప్రవృత్తియను ప్రతిపత్తులు, ప్రిస్ఫుటవిధినిషేధార్థబోధక శబ్దసంబద్ధ ములైన శాస్త్రవాక్యములకే యర్థము గల్పింతురో! "బ్రాహ్మణానామ కల్పయత్" "క్షత్రియస్యసమాదిశత్" (మనుస్మృతి 1 87-91) ఇత్యా దులకిట్టి స్వారస్యమువలన విధిద్యోతించుచున్నదికదా "సత్యంవద, ధ ర్మంచర, స్వాధ్యాయప్రవచనాభ్యాంన ప్రమదితవ్యం" (తైత్తిరీయోపనిష త్తుశిక్షావల్లి) ఇత్యాదులందు "సత్యంవద" యనునదివిధి, "నప్రమదిత వ్యం" అనునది నిషేధము "సహజంకర్మకౌంతేయ సదోషమపినత్య జేత్" (భగవద్గీత) అనునదినిషేధము. ఇప్పుడు, స్వాధ్యాయాదికము బ్రా హ్మణత్వము సిద్ధింపజేయునేని, బ్రాహ్మణుడు స్వాధ్యాయముచేయవలెన న్నవిధియు, మానకూడదను నిషేధము వర్థవైధుర్యము నొందుగదా. బలవం తుడు బలవంతుడుగానుండవలెనను విధికేమియర్థము? ఇదివరకే బలవంతుడు, మరల బలవంతుడెట్లుకాగలడు? కాగలడేని, తత్పూర్వము బలవంతుడుకా డనియే చెప్పనొప్పు. అటులనే బ్రాహ్మణుడు స్వాధ్యాయాదుల నెట్లు

సంపాదించగలడు ?! స్వాధ్యాయాద్యనంతరమే! బ్రాహ్మణత్వ సిద్ధియను సిద్ధాంతము ప్రకారము, నూతనముగా స్వాధ్యాయాదికమునకై ప్రయత్నించువాఁడు తత్పూర్వము బ్రాహ్మణుఁడుగానుండలేదని యొప్పుకొనకతీరదు అనగా? బ్రాహ్మణుఁడు కానివానికే బ్రాహ్మణోచిత స్వాధ్యాయాదివిధియని యంగీకరింపవలసి యుండును. కాని,! శాస్త్రము బ్రాహ్మణునకే స్వాధ్యాయాదికము నభ్యసింపవలెనని విధించుచున్నది. ఇది విరోధము, కాబట్టి స్వాధ్యాయాదికమువలన బ్రాహ్మణత్వము సిద్ధించదు; జన్మచేతనే.

శంక:— గురువు శిష్యుని "ఓవిద్వాంసుఁడా, ఆత్మను తెలిసికొనుము" అనిఅనును. వర్తమానకాలమున విద్వాంసుఁడు కాకపోయినప్పటికి ముందువిద్వాంసుఁడు కావచ్చునన్న యభిప్రాయముతో విద్వాంసుఁడాయని సంబోధించును. విద్వాంసుఁడైనవాఁడు ఆత్మను తెలిసికొనవలెనని విధింపబడుచున్న చందమున బ్రాహ్మణుఁడైనవానికి స్వాధ్యాయాది బ్రాహ్మణకర్మలు విధింపబడుచున్నవి, కాన, గుణవర్ణ వాదమునకు భంగములేదు.

సమాధానము:— కాదు ఏలన, పైదృష్టాంతములో శిష్యునకు! విద్వత్పదము ప్రోత్సాహము నిమిత్తమై ప్రయుక్తమైనదని ప్రస్ఫురించుచునే యుండును. కాని, యొకనికి తాను బ్రాహ్మణుఁడో, క్షత్రియుఁడో, వైశ్యుడో, శూద్రుఁడో సందేహముగా నుండును. బ్రాహ్మణునిగా భావించియధ్యాపనాదులాచరించవలెనా, క్షత్రియునిగా భావించి క్షాత్రధర్మ మనుష్ఠింపవలెనా ? అనుష్ఠానమెట్లు నెరవేరును ? అభినివేశమును (tendency) బట్టివర్ణ మూహ్యమందురా, ఎవనికే కర్మయందభినివేశమున్నదో వాఁడాకర్మ చేయవలెనను విధియందు విశేషమేమి? మఱియు నభినివేశమే ప్రమాణమైన పక్షముననది ప్రతికూలఫలమియ్యవచ్చును. ఇందుకొక దృష్టాంతము నిచ్చుచున్నాను. పిపాసరోగమునకు జలమగత్యమైనప్పుడేకల్గునని జలపానంబు పిపాసశాంతించునంతవఱకు జేసినపక్షమున దేహము రోగగ్రస్తము కావచ్చును. దొంగయాకలి (False appetite) మెండుగనున్న విట్టివేళ దా. దేహక్షేమ

మునకు నిజముగా నుపక్రమ మవసరము కాకపోయినను, అవసరమయిన భ్రాంతి దోచునట్లే, ఒకనిక్షేమమున కధ్యాపనాది బ్రాహ్మణకర్మ కరణమావశ్యకము కాకపోయినను! ఆవశ్యకమైన రీతిదోచుటకలదు కాబట్టి తత్కర్మాచరణం బనర్థావహంబు కావచ్చును. కానేకాదనుటకు వీలులేదు. కాబట్టి వైద్యునివలె శాస్త్రముకర్మవిభాగము జేయుచున్నది. అదియెట్లన, బ్రాహ్మణాదులెవ్వరో! మొదటనిర్ధారణజేసి,! అనగా, జన్మచేత బ్రాహ్మణాదిత్వ మంగీకరించి, యటుపిమ్మట బ్రాహ్మణాదిధర్మము లుపదేశించుచున్నవని గ్రహింపవలెను. కాబట్టి "బ్రాహ్మణున కధ్యాపనాదులు ధర్మములు" ఈమొదలైన శాస్త్రవాక్యములు విధిపరత్వముగా గ్రాహ్యములు గనుక గుణవ్యవాదమ నంగీకార్యము,

శంక:—సర్వమువిధిపరమేని, తత్త్వమసీతి వేదాంతవాక్యానర్థక్యము సంభవించును. వేదాంతమున నాత్మయిట్టిదని వర్ణింపబడుచున్నది; కాని, యిట్టికర్మలాచరించవలెనని కాదుగదా. ఇట్లు యథాభూతవస్తు జ్ఞానమును మాత్రమే కలుగజేయునవియైనను వేదాంతవాక్యము లుపయోగకరములగుచున్నవి. ఆవిధముననే, "సత్యాదిగుణములవలన బ్రాహ్మణాది నామము" లనుమాటలు కూడ నుపయోగకరములు. ఏలన, జ్ఞానమెప్పుడును ప్రయోజనము కలదేకదా.

సమాధానము:—అన్నివిధములైనజ్ఞానములును పురుషార్థ సాధకములనుట తప్పు. ఏలన, మసిబొగ్గునల్లగానున్నది—ఈవిధమైన జ్ఞానమంత యుపయోగించదు. మఱియు, బ్రాకృతజ్ఞానము మిథ్యాజ్ఞానమనియే చెప్పనొప్పు. బ్రహ్మతత్వజ్ఞాన మొక్కటియే వాస్తవమైనది. ఒకనికి భగవంతుడు కలడా లేడా యనిసంశయము పుట్టిలేడనిభ్రమించి లోకాయతిక (Atheistic) మతమవలంబించుట కలదు కాబట్టి, యట్టిసంశయము దొలగించుటకు భగవంతుడున్నాడని శాస్త్రము చెప్పవలసివచ్చినది. అటులనే, దేహాత్మభ్రాంతి ప్రణాశము ద్వారాయానందాత్మ ప్రాప్తినిమిత్తమె తత్త్వమసీతి వాక్యములు

ప్రవర్తించుచున్నవి; కాన, నిరర్థకములుకావు. కాని, "సత్యాదులుకలవాడు బ్రాహ్మణుడు" అనునవి విధిపరములు కానిపక్షమున నిరర్థకములగును. "యద్యప్యన్యత్ర (=కర్మకాండే) వేదవాక్యానాం విధిసంస్పర్శమంతరేణ ప్రమాణత్వంవదృష్టం, తథాప్యాత్మవిజ్ఞానస్య ఫలపర్యంతత్వాన్న తద్విషయస్య శాస్త్రస్యప్రామాణ్యం శక్యంప్రత్యాఖ్యాతుం" (వేదవాక్యముల కితరస్థలములందు విధిసంయోగములే నప్పుడుప్రమాణత్వము లేకపోవుట నిజమైనప్పటికి, ఆత్మవిజ్ఞానము ఫలరూపంబే యైయున్నది కాబట్టి తత్సంబంధమైన శాస్త్రమునకు ప్రామాణ్యము నిరాకరించుటకు శక్యముకాదు—శ్రీశాంకరశారీరకభాష్యము, అ I. పా 1. సూత్ర 4.) ఈగ్రంథమునందే మఱియొకచోట (సూ.4) "వస్తుమాత్రకథనేపి 'రజ్జురియంనాయంసర్పః' ఇత్యాదౌ భ్రాంతిజనిత భీతినివర్తనేన అర్థవత్త్వందృష్టం।తథా,ఇహాపిఅసంసార్యాత్మ వస్తుకథనేన సంసారిత్వభ్రాంతినివర్తనేన అర్థవత్త్వంస్యాత్" (వస్తుజ్ఞానము మాత్రమే యుపదేశింపబడినప్పటికి, 'ఇదిరజ్జువుగాని సర్పముకాదు' ఇట్టిచోట్ల భ్రమవలనగల్గిన భయమునశించుటమూలముగా అర్థవత్త్వముగోచరించుచునే యున్నది। అటులనే, జ్ఞానకాండయందు గూడనసంసార్యాత్మవస్తూపదేశముచేత సంసారియను భ్రాంతినివర్తించును కాబట్టి తదుపదేశమునకర్థవత్త్వమే కలదు) అనిశ్రీశంకరాచార్యులు విస్పష్టముగా వక్కాణించియున్నారు.

ప్రశ్న:—ఇక్కడ నీవిధిమీమాంస యెందుకు? జైమినీయన్యాయమాలావిస్తరమునందున్న "కర్మ్యధర్మైకగమకం విధివాక్యం ప్రమాణం" అను వాక్యముచొప్పున విధినిబోధించని వాక్యమేమియు కర్మకాండయందు ప్రమాణముకాదని యంగీకరింతము. కాని, దానివలన,గుణమునుబట్టివర్ణముకాదని యెట్లు తేలును?

ఉత్తరము:—అధికారి నిర్ణయముచేయవలెండ, విధిగాని ప్రతిషేధముగానిరాదు. ఇదిశాస్త్రమర్యాద. ఇట్టియధికారి నిర్ణయమున కర్తృత్వసామర్థ్య

ము లపేక్షింప బడుచున్నవి. ఇందుకు ప్రమాణము శాంకరశారీరక భాష్యమునందలి " ధర్మతారతమ్యాదధికారి తారతమ్యం। ప్రసిద్ధం చార్థిత్వసామర్థ్యాదికృతమధికారి తారతమ్యం। " (ధర్మతారతమ్యమువలన నధికారితారతమ్యము ద్యోతించుచున్నది. అట్టియధికారి తారతమ్యమర్థిత్వసామర్థ్యాదులవలన నిర్ణయింపనగునని ప్రసిద్ధికలదు.—సూత్రము 4) అనువచనము. కాబట్టి స్వాధ్యాయాది విధికెట్టివారధికారులు? అనగా. నెట్టివారికి స్వాధ్యాయాదికర్మానుష్ఠాన సామర్థ్యాదులున్నవి? కోరికగలవారందరికిని ప్రతిపక్షులందురు. కానియర్థిత్వ మున్న జాలదు, సామర్థ్యాదులుకూడ నుండవలెను. అట్టిసామర్థ్యము లోకనికున్నదోలేదో యిప్పటి యభినివేశాదులనుబట్టి. శాస్త్రము నిశ్చయించుటలేదు. కాబట్టి, గుణమునుబట్టి వర్ణమనుటవట్టిమాట,

పూర్వపక్షము:—అర్థిత్వమే సామర్థ్యము. ఎవడేకర్మానుష్ఠానము గోరునో, వాడాకర్మానుష్ఠానమునకు సామర్థ్యముగలవాడు.

సిద్ధాంతము:—కాదు. ఏలన, అర్థిత్వమున్నను సామర్థ్యము లేకపోవవచ్చును. కాబట్టి శాంకరభాష్యము " యత్త్వర్థిత్వం, నతదసతిసామర్థ్యే అధికారకారణంభవతి " అనినుడువుచున్నది. (అ I. పా 3. సూ 34)

పూర్వపక్షము:—ఒకవర్ణమున జనించినవారు మఱియొకవర్ణమునకు విహితములైన కర్మలనభ్యాస బలమువలన జేయగల్గుదురు కాన, చేయవలెను.,

సిద్ధాంతము:—కాదు. ఏలన, నట్టిలౌకికసామర్థ్యము' మాత్రముండిన జాలదు. ఇందుకుభాష్యము—" సామర్థ్యమపినలౌకికం కేవల మధికారకారణంభవతి; శాస్త్రీయేఅర్థె శాస్త్రీయస్యసామర్థ్య స్యాపేక్షితత్వాత్ " శాస్త్రప్రోక్తకర్మలాచరించవలసి వచ్చినప్పుడు, శాస్త్రాంగీకృత సామర్థ్యమున్నదోలేదో విచారింపకతప్పదు. అట్లువిచారించినప్పుడు, శూద్రాదిజాతీయులకు వేదాధ్యయనాది సామర్థ్యవిశేషములు లేవనిస్పష్టమగును. కాన, నట్టివారికాయాకర్మలు విధింపబడుటలేదు, ప్రతిషేధింప బడుచున్నవి.

పూర్వపక్షము:—సత్త్వాదిగుణప్రధానుల కధ్యాపనాదికర్మలు విధిం

పబడుచున్నవి; బ్రాహ్మణాదియోని సంభూతులకు గాదు కాన, గుణ మువలనవర్ణము.

సిద్ధాంతము:—కాదు. ఏలన, తపధ్యాపనాదులును సత్త్వాదిగుణసూచకములు. అధ్యాపనము సత్వగుణమునే సూచించునుకదా. సత్వగుణమన్నప్పుడు, సత్యము, అధ్యాపనము మొదలయిన బ్రాహ్మణధర్మములన్నియు సత్వగుణము నందంతర్భూతము లగుచుండలేదా? అంతర్భూతములేని, సత్వగుణప్రధానునకు సత్యాదులెట్లు విధింపబడగలవు? సత్యాదులు సత్వగుణమునకు బాహ్యముగానుండినగదా, సత్వగుణప్రధానునిచే సంగ్రహింపబడుటకు వీలుండుట? సత్వగుణమున్నవానికి సత్యాదులున్నవనియె చెప్పవలసియుండును గనుక, నట్టివానికి సత్యాదులుండవలెనని విధించుట యసమంజసమగును. కాబట్టి సత్యాదిగుణవిశేషము ననుసరించి వర్ణవైచిత్ర్యము కాదు.

పూర్వపక్షము:—సత్వగుణప్రధానుడనగా, నన్నిగుణములును మంచివేయని యర్థముకాదు. దుర్గుణములకంటె సుగుణములే యధిక సంఖ్యగా నెవ్వనియందుండునో, వాడుసత్వగుణప్రధానుడు. అట్టివాడితర సుగుణములనుకూడ సంపాదింపవలెనని యాశయము. కాన, విధికివైయర్థ్యములేదు.

సిద్ధాంతము:—ఉన్నది. ఎట్లన; నీయుక్తిప్రకారము తమోగుణప్రధానుడన దుర్గుణములధిక సంఖ్యగాగలవాడని ఫలించును కాబట్టి యట్టిమనుష్యుడు మిగిలిన దుర్గుణములనుకూడ సంపాదింపవలెనని తేలును. ఇదిహాస్యాస్పదముకదా! కాని, తమోగుణప్రధానుని (=శూద్రుని) కైనను తనకులేని తమోగుణ వికారములనుగూడ బూర్తిచేసికొమ్మనిశాస్త్రము విధించుటలేదు. పెద్దలయందు గౌరవము, అసూయారాహిత్యము, మొదలయినధర్మములను విధించుచున్నది. అసూయారాహిత్యాదులు తమోగుణవికారములు కావుగదా. కాబట్టి తక్కువయైన తమోగుణవికారములను సంపాదింపవలెననుటకు బదులుగా సత్వగుణసంబంధములయిన గుణములనే శాస్త్రమువిధించుచున్న హేతువుచేతను, బరిశిష్టగుణ సంపాదనమును శాస్త్రము విధించుచున్నదను

టకువీలులేదు.

ప్రశ్న:—పరిశిష్టసుగుణ సంపాదనమునే విధించుచున్నదని భావింపుము.

ఉత్తరము:—కాదు. ఏలన,! నట్టిసుగుణములనసెవ్వి? యుద్ధాదులు రజోగుణసంభవములు కాబట్టివిసర్జనీయము లనవలసివచ్చును. సత్వగుణమే కదా మంచిగుణము. కానియుద్ధాదులును గీతాదులు విధింపుచున్నవి. కాబట్టి యీవాదముతప్పు. మఱియు నొకవర్ణమునకు విధింపబడిన ధర్మములందే కొన్నిసత్వగుణమును! సూచించును. మఱికొన్ని రజోగుణమును సూచించును. దానము సత్వగుణమును, యుద్ధమురజోగుణమును ప్రకటించును కదా. ఇప్పుడు, మిగిలిన మంచిగుణములే సంపాదనీయములన్న పక్షమున, క్షత్రియుడు, యుద్ధము బరిత్యజించిదానము బరిగ్రహించ వలసివచ్చును. కాని, విధి దానయుద్ధములరెంటిని క్షత్రియునకు శాసించుచున్నది. కాబట్టి యుద్ధపరమైన విధికానర్థక్యము తటస్థించును. ఇదిసమంజసము కాదు.. కాబట్టి మిగిలిన మంచిధర్మముల నవలంబించవలెనని వర్ణధర్మవిధుల యభిప్రాయము కానేరదు.

ప్రశ్న:—తమోగుణము దుష్టమైనదిగాని, రజోగుణమును దుష్టమగునా

ఉత్తరము:—దుష్టముకాదేని, "రజసోలోభఏవచ" అను గీతావచనమునకర్థమేమి? లోభాదులు దుష్టములుకావా? "రజస్తమోలింగానామాహారాణాం పరివర్జనార్థం, సత్వలింగానాం చోపాదానార్థం" అనుగీతాభాష్యవచనము రజోగుణ తమోగుణములను సూచించు ఆహారాదులను విసర్జించి సత్వగుణసూచకములైన వానినే స్వీకరింపవలెనని తెలియజేయుటలేదా? కాన నీవాదమువొప్పిన సాత్వికకార్యముల నిల్పుకొని రాజసకార్యములయిన యుద్ధాదుల మానవలసివచ్చును. కాని, ఇది విధివిరుద్ధము. కాన, పరిశిష్టసుగుణావలంబన వాద మాలంబరహితంబు.

మఱియు, శాస్త్రవిహితములయినసమస్తకర్మలును నిర్దిష్టములై యనుష్ఠాన యోగ్యములే యందురేమో. అట్లైనచో, రజోగుణాది ప్రధానులే, యుద్ధాదికర్మంబు లాచరింపవలెనని నియమమెందుకు? యుద్ధాదులు సమీచీనములయినచో, నెవ్వరాచరించిన నేమి? కాబట్టి సత్త్వాదిగుణములనుబట్టి కర్మవిభాగమనుట యసమంజసంబు.

మఱియు, రాజసాది గుణప్రధానులకు మాత్రమే యుద్ధాదులు యోగ్యములందురా? అప్పుడును చిక్కు కలదు. ఏలన, అప్పుడు, తద్విపరీతగుణప్రధానులకు, తద్ధర్మముల యోగ్యములే కావలెనుకదా. కాని, సత్త్వగుణప్రధానులనబడు బ్రాహ్మణులకు విధింపబడిన సత్త్యాదిగుణపుంజమే, తమోగుణప్రధానులనబడు శూద్రులకును విధింపబడుచున్నది. ఇది యసంగతముకదా. ఏలన, యోగ్యతలేనివారికిని విధింపబడుచున్నట్లగును. యోగ్యతయున్నదందురా, లేదనిచెప్పిన పైమాటకు విరోధమగును. కాన, గుణవాదముతప్పు.

శంక:—ఇట్టిదోషము జన్మనుబట్టివర్ణమను సిద్ధాంతమునకును పట్టును.

సమాధానము:—పట్టదు. ఏలన, నాల్గువర్ణములవారికిని వారివారివర్తమానజన్మలకు కారణభూతములయిన గుణవిశేషముల ననుసరించి ధర్మములు విభజింపబడుచున్నవి. ఈజన్మమందలి గుణంబులకునుసత్త్యాద్యనుష్ఠాన విధులకును విరోధముండవచ్చును. గుణము తమోగుణమైనవానికి, విధిసత్త్యాద్యనుష్ఠాన విధియగుట వైపరీత్యమేకదా. కాని, యధునాతన శరీరమునకు హేతుభూతంబగు గుణవిశేషంబులకును, అధునాతన విధులకును వైషమ్యమేమియు గోచరించదు. అపూర్వమెట్టిగుణమో, ఇప్పుడట్టి శరీరమేవచ్చియున్నది. ఇప్పుడెట్టిశరీరమో, అట్టివిధియే పనిచేయుచున్నది. ఇక, విరోధమెక్కడ? వర్ణవిధులిప్పటిగుణముల నపేక్షించి ఇచ్చునవికావు, ప్రాక్తనగుణములనపేక్షించి ప్రవర్తించునవి.

ప్రశ్న:—అట్లయినచో, నిప్పటిగుణములకును విధులకును విరోధమెట్లు సంభవమగుచున్నది?

ఉత్తరము:—ప్రారబ్ధవశమున, పరస్పరవిరుద్ధకర్మ జన్యఫలప్రారంభవశమున. విదురాదులసంగతియిట్టిదే. వీరుజ్ఞాన సంస్కారముతో బుట్టినప్పటికి బ్రాహ్మణేతరజాతియందు బుట్టి, బ్రాహ్మణేతరజాతి విధివిషయత్వము నందవలసినవారైరి. కాబట్టియే, శ్రీమద్రామానుజాచార్యులిట్లానతిచ్చియున్నారు—"విదురాదయస్తు భవాంతరాధిగతజ్ఞానాప్రమోషాత్ జ్ఞానవంతః, ప్రారబ్ధవశాచ్చ దృశజన్మయోగినః, ఇతి తేషాంబ్రహ్మ! నిష్ఠత్వం" (శ్రీభాష్యము)

—:భగవద్గీతలు—వర్ణవిభాగము:—

పూర్వపక్షము:—"చాతుర్వర్ణ్యం "అనుగీతాశ్లోకమువలన గుణముల ననుసరించి వర్ణవిభాగమని తేలుచున్నది.

సిద్ధాంతము:—ఇప్పటిగుణముల ననుసరించి కాదు, పూర్వపుగుణముల ననుసరించి. కాబట్టియే సరస్వతీ విగ్రహుడనదగు శ్రీమధుసూదన సరస్వతియిట్లు లిఖించియున్నాడు—"శరీరారంభక గుణవైషమ్యాదః న సర్వే సమానస్వభావాః" (శరీరములను కలుగజేయుగుణముల తారతమ్యమువలన గూడ, నందఱును సమానస్వభావములు కలవారుకారు —గీతాటీక) ఇందలి "శరీరాంభక" అనుమాట నాలోచింపుడు. అట్టిశరీరము లెవ్వియన బ్రాహ్మణాదిశరీరములు. ఈశరీరము లెట్లుద్భవించెనన, సత్వాదిగుణ వ్యాపారమువలన. అదియెప్పుడన, శరీరోత్పత్తికి బూర్వమున, అనగా బూర్వ జన్మమున. ఈశరీరములకు బ్రాహ్మణత్వాది వైచిత్ర్యమెట్లు వచ్చినదన, ప్రాక్తనసత్వాదిగుణ వైచిత్ర్యమువలన. కావట్టి, యిప్పటిసాత్వికాది గుణము లిప్పటి బ్రాహ్మణాదివర్ణములను కలుకజేయవనుట స్పష్టమేకదా.

సర్వధర్మాన్పరిత్యజ్య (అ 18) అని గీతాశాస్త్రముతుదను నిష్కర్షించి చెప్పుటవలన కర్మసంన్యాసమునందు భగవద్గీతకు తాత్పర్యము కలదందురేమో. సత్యము. కాని, కర్మాధికృతులైన యర్జునాదులవిషయమునందు మాత్రము కర్మయోగము నంచేయభిప్రాయమున్నది, ఇది పార్థుడు

" నయోత్స్య ఇతిగోవిందం " (యుద్ధముచేయనని II 9) ఉపక్రమించి, శ్రీకృష్ణవాగౌషధసేవా సమనంతరంబు " నష్టోమోహః కరిష్యేవచనంతవ ' (మోహాదులు గలించినవి. నీయాజ్ఞానుసారము యుద్ధముచేసెదను-అ 18.73) (యుద్ధాయోత్థితోస్మి—శ్రీధరవ్యాఖ్య) అని యుపసంహారము చేయుటవలన ద్యోతించుచున్నది. అంతేకాదు. అధ్యాయములం దనేకస్థలముల " మామనుస్మరయుధ్యచ" యుధ్యస్వ విగతజ్వరః " యుధ్యస్వ, జేతాసి " యని శ్రీకృష్ణుడు ప్రేరేపించుచున్నాడు కదా. అటులనే భాష్యమున " తస్మాద్యుద్ధాదుపరరామ " యని యుపోద్ఘాతవచనము. కాబట్టి నివృత్తిమార్గమున కధికారములేనివారు వర్ణాశ్రమధర్మోపేతమైన ప్రవృత్తిమార్గము నవలంబింపవలెనని గీతాశయము.

ప్రవృత్తిమార్గమన. వర్ణాశ్రమకర్మ కరణమని యెట్లుగ్రహించితి వందురేమో. " స్వకర్మణాత మభ్యర్చ్య " " బ్రాహ్మణక్షత్రియవిశాం " " సహజంకర్మ " " స్వధర్మేనిధనం శ్రేయః " " స్వధర్మమపి " సుఖినః క్షత్రియాః " " ధర్మ్యంసంగ్రామం " ఇత్యాదివచనముల వలననని సమాధానము. వర్ణధర్మము లుపేక్షణీయములయిన పక్షమున, నిట్టి వచనముల కవకాశముసున్న!

" సధర్మోబ్రాహ్మణాద్యైర్వర్ణిభిరా శ్రమిభిశ్చశ్రేయోర్థిభిరనుష్ఠీయమానః " అనియు, " అభ్యుదయార్థోపియః ప్రవృత్తిలక్షణో ధర్మోవర్ణాశ్రమాంశ్చోద్దిశ్య విహితః, సదేవాదిస్థానప్రాప్తి హేతురపిసన్నీశ్వరార్పణ బుద్ధ్యానుష్ఠీయమానః సత్వశుద్ధయే భవతి, ఫలాభిసంధివర్జితః। శుద్ధసత్వస్యచ జ్ఞాననిష్ఠాయోగ్యతాప్రాప్తిద్వారేణజ్ఞానోత్పత్తిహేతుత్వేనచ నిశ్శ్రేయసహేతుత్వమపి ప్రతిపద్యతే। ' శంక. ప్రాకృత లాభమునకై వర్ణాశ్రమముల నుద్దేశించియే ప్రవృత్తిలక్షణమైన ధర్మమువిధింప బడుచున్నదో, అది దేవాది పదవులబొందించు నదియైనప్పటికి, ఈశ్వరార్పణ బుద్ధితో ఫలవాంఛా వర్జితముగా ననుష్ఠింప బడినపక్షమున చిత్తశుద్ధిగల్గించునది యగును.

అట్లుచిత్తశుద్ధిగల్గినవానికి జ్ఞాననిష్ఠాయోగ్యత బ్రాప్తింపజేయుట మూలముగా జ్ఞానోత్పత్తికి సాధనమై మోక్షమునకుగూడ సాధనమేయగునని చెప్పనొప్పు.) అనియు సరసవాగ్ధోరణిని ధర్మరహస్యము నంతను వెల్లడిచేయుచున్న శ్రీశాంకరభాష్యభాషయందు బరిచితిగల పాఠకులకు మద్బాల్యభాషను వ్యాఖ్యానమవసరము లేదుకదా.

యుద్ధాదివర్ణకర్మలు స్మార్తకర్మలనియు నగ్నిహోత్రాదులవలె శ్రౌతకర్మలు కావనియు నందువలన నుపేక్షణీయములే యనియు నాక్షేపింతురేని, “ క్షత్రియస్యయుద్ధం స్మార్తం కర్మస్వధర్మః ” (క్షత్రియునకు స్మార్తకర్మయైన యుద్ధమును స్వధర్మమే) యను భాష్యవచనమున కర్థమేమి? మఱియు, స్మృత్యుక్తకర్మలును శ్రుతిమూలకములే. అంతేకాదు. శ్రుతులైనను, మొదట వర్ణాశ్రమవ్యవస్థ నంగీకరించియే, యగ్నిహోత్రాదులను విధించుచున్నవి,

మఱియుమీకు అగ్నిహోత్రాదులవంటి శ్రౌతకర్మలే కావలయునేని, సత్యాదులకు దావెక్కడజూపగలరు?

యుద్ధాదులందు హింసాదిదోషమున్నది గాననవి విసర్జనీయములందురా. దోషములేని కర్మలజూపుడు. “ సహజం... ఆవృతాః ”(అ 18.శ్లో 48) అను గీతాశ్లోకమును. ముందు, సమాధానము చేయుడు.

జ్ఞానారూఢులకు వర్ణముతో నిమిత్తములేదందురేమో. “ లోకసంగ్రహమే వాపిసంపశ్యన్కర్తుమర్హసి ” (అ 3. శ్లో 20) అను వచనముచొప్పున నట్టివారికి లోకమునందించుకయు ననుగ్రహము లేకుండవలెనా?

జ్ఞానులుతమ కిష్టమయిన వర్ణధర్మమెద్దియైన నాచరించుచు లోకమునకుదారి చూపవచ్చునందురా? అప్పుడు, స్వధర్మమనియు బరధర్మమనియు విభజించి స్వధర్మానుష్ఠానమును విధించుట కవకాశముండదు. కాని, భగవద్గీతయట్లు విభాగించుచున్నది. కాబట్టి తమకిష్టమైన ధర్మమనుటకు వలనుపడదు. స్వధర్మానుష్ఠానమెట్లుచేయవలెనో యావిషయమునే జ్ఞానులుతమ నడత

వలన జూపవలెనా, లేక పరధర్మానుష్ఠానరీతినా? ...ధర్మానుష్ఠాన మొనరించురీతి నేయన్నపక్షమున, నదిస్వధర్మానుష్ఠానమును మాత్రమే చేయవలెనను "పరధర్మో భయావహః" ఇత్యాదిగీతావాక్యములకు విరోధించును. నరులకు స్వధర్మానుష్ఠానము చేయురీతిని మాత్రమే చూచుటయావశ్యకము. కాని, పరధర్మానుష్ఠాన ప్రక్రియ యెట్లుపయోగించును? అట్టిదానిని తమజీవితములందు జ్ఞానులు ప్రదర్శించుటవలన పామరులకెట్లు లాభముచేకూరును? జనకాదిక్షత్రియపుంగవులు క్షత్రియేతర ధర్మములననుసరించి యుండినచో, పామరజనులందరును "యద్యదాచరతిశ్రేష్ఠః" అను న్యాయముచొప్పున వారివారికి విహితములయిన ధర్మములను పరిత్యజించి పరవర్ణములకు విహితములయిన ధర్మములనే యాచరించుచు నుందురుకదా. అప్పుడు, వర్ణవ్యవస్థయేపోవును గదా. కాబట్టిదానిని నిల్పుటకు, జ్ఞానులుతమతమవర్ణముల ధర్మములనే యాచరించిచూపవలెనని భగవద్గీతాహృదయము. "విద్యావతాపిలోకమర్యాదా స్థాపనార్థంవిహితంకర్తవ్యం" (అ 3. శ్లో 21) అనుఆనందగిరిటీకానుసారముగా దనకువిహితమైన ధర్మమును జ్ఞానియాచరించ వలెనని తేలుచున్నదికదా. తనకువిహితమయిన దనగా, స్వవర్ణవిహితమయినదని యర్థముకాదన్నచో, నికనెద్ది? అప్పుడు, పామరజనంబులకు స్వపరభేదజ్ఞానమెట్లు సిద్ధించగలదు? ఏలన, నొకజ్ఞానియుద్ధ వ్యాపారమున నుండవచ్చును; మఱియొకడు వాణిజ్యముజేయు చుండవచ్చును; మూడవవాడు సంన్యాసియై కాలముగడుపవచ్చును. ఇప్పుడు, పామరజనులు మొదటిజ్ఞానినిజూచి యుద్ధముజేయవలెనా, రెండవవానినిచూచి వాణిజ్యమా, మూడవవానినిచూచి సంన్యాసమా? కాబట్టి స్వేచ్ఛావ్యాపారమే లోకసంగ్రహమన్నపక్షమున, ప్రాకృతజనులకు గరణీయకర్మనిశ్చయమునకు మారుగాబుద్ధి భ్రమణము తటస్థించును.

ఇక్కడ నొక విషయమాలోచింతము. అర్జునునకు యుద్ధము విధింపబడుట రాద్ధాంతమే కదా. ఇది, క్షత్రియునకు సంన్యాసము నందధికారము లేకపోవుటచేతనా? లేక, అధికారమున్నప్పటికి, సంన్యాసమునకు దగిన

వైరాగ్యాదిసాధనసంపత్తి పార్థునకు లేకుండుటచేతనా? ఈరెండును కారణములే కావచ్చును. అప్పుడును మాపక్షమునకు భంగములేదు.

క్షత్రియాద్యధికారపక్షమునకు బ్రిమాణము లెవ్వియన, "బ్రాహ్మణస్యైవసంన్యాసాధికారః" (బ్రాహ్మణునకు మాత్రమే సంన్యాసమునందధికారము) అని సిద్ధాంత లేశసంగ్రహమునందున్నది (తృతీయపరిచ్ఛేదము.) 'త్రయాణామపి వర్ణానామమీ చత్వారఆశ్రిమాః" ఇత్యాది స్మృతివాక్యములబట్టియు, "త్రియాణామవిశేషేణసంన్యాసః శ్రూయతేశ్రుతౌ" అనుసురేశ్వరవార్త్తికోక్తినిబట్టియు, ద్విజవర్ణములవారికిగూడ సంన్యాసాధికారము కలదందురేని, "బ్రాహ్మణోవ్యుత్థాయ" ఇత్యాది సంన్యాసవిధాయకశ్రుతులందలి యర్థము విరుద్ధముగాన విరోధాధికరణ న్యాయముచొప్పున నుపేక్షణీయము. వార్త్తికవచనమయినను విద్వత్సంన్యాస పరమయినది. ఏలన "సర్వాధికార..." ఇత్యనంతరశ్లోకమున బ్రహ్మజ్ఞానోదయమయిన సమయమునందుగూడ బ్రాహ్మణులకుమాత్రమే సంన్యాసాధికారమను నియములేదని—అనగా, విద్వత్సంన్యాసమున క్షత్రియాదులకు నధికారము కలదనియే—వార్త్తికాభిప్రాయము. మూలమయిన భాష్యమునకు వార్త్తికము విరోధముగానుండ నేరదుకదా. విద్వత్సంన్యాసమునందు నిషేధములేకపోవుటకు హేతువు అనివార్యత్వమేయని "సకలకర్మనివృత్తిరూపవిద్వత్సంన్యాసస్య క్షత్రియవైశ్యయోరపి వారయితుమశక్యతయా "యనిసిద్ధాంతలేశసంగ్రహవ్యాఖ్యయేనుడువుచున్నది. కాబట్టి బ్రాహ్మణేతరులకు సన్యాసమునందు ముఖ్యాధికారము లేదన్నపక్షము సాధింప బడుచున్నది.

అటులనే శ్రీమధుసూదన సరస్వతి ,,క్షత్రియజన్మ ప్రాపకేణకర్మణారబ్ధశరీర స్త్వంవిద్వానపి జనకాదివత్ప్రారబ్ధకర్మబలేన లోకసంగ్రహార్థంకర్మకర్తుంయోగ్యో భవసి, నతుత్యక్తుం, బ్రాహ్మణజన్మాలాభాత్" (అ-3-శ్లో-20) అనియు "బ్రాహ్మణధర్మస్య సర్వకర్మ సంన్యాసస్య క్షత్రియాదికంప్రతిని షేధాత్" అ-18-శ్లో-66) అనియులిఖించియున్నాడు. ఇం

దలి "బ్రాహ్మణ జన్మాలాభాత్" నిది బ్రాహ్మణజన్మముకాని హేతువుచేత ననుమాటనుగమనింపుడు. అటులనే శ్రీశంకరానందులు " యథాజనకాశ్వపతి ప్రభృతీనాం ముక్తానామప్యధి కారిణాంలోక సంగ్రహచికీర్ష యా కర్మాచరణం, తద్వదర్జునస్యాప్యధికారికస్య లోకహితాయకర్మా చరణ మవిరుద్ధమేవ" అ 18. శ్లో 73 అనిస్పష్టముగావ్రాసియున్నారు. ఇందలి "అధికారిణాం" క్షాత్రకర్మాధికారము మాత్రమేకల) యనువిశేషణము ను గమనింపుడు. పార్థుండుజ్ఞానారూఢుడవునా కాదా?జ్ఞానారూఢుడేని.క ర్మయందే యధికారముండదు గదా—కర్మయనుపయుక్తము కాబట్టి. స్వ ప్రయోజనార్థముగాక, లోకానుగ్రహార్థము కర్మప్రవృత్తి యట్టివానికిగల్గి నప్పుడు, ఆతడెట్టివర్ణము నందుద్భవించెనో యట్టివర్ణమునకు విహితములయిన కర్మలనే యాచరింపవలెనని పై ప్రమాణములవలన స్ఫుటమగుచున్నది. కాదే ని, యర్జునునకు క్షాత్రధర్మముమాత్రమే విధించిసంన్యాసనూచిత బ్రా హ్మణధర్మము బ్రతిషేధించు కృష్ణవాక్యముల కవకాశమే లేకపోవును.

అర్జునుడు జ్ఞానారూఢుడు కాడందురా, అప్పుడు క్షత్రియవంశోద్భ వుడయిన అర్జునునకు స్వవర్ణధర్మము నుష్ఠేయమనుశాసనమువలననే, ఇతరవర్ణ ములవారును వారివారిధర్మముల ననుష్ఠింపవలెననియే యాదేశమగుచున్నది.

మఱియు, శుద్ధాంతః కరణత్వాదులే సంన్యాసాది బ్రాహ్మణయో గ్యధర్మంబుల ననుష్ఠించుటకు నర్హతనిచ్చునన్న పక్షమున, సంన్యాసమునకు బ్రాహ్మణకులోద్భవులు మాత్రమే యధికారులా లేక ఏవర్ణములందు జన్మిం చిన వారైనను అధికారులే నాయనుమీమాంసకే యవకాశముండదు. కాని, బ్రాహ్మణవంశోద్భవులు మాత్రమే యదికారులని మధుసూదన సరస్వతి మొదలయినవారు నిష్కర్షించుచున్నారు కాబట్టి, శుద్ధాంతఃకరణత్వాదు లు బ్రాహ్మణకరణీయకర్మలకు యోగ్యతగల్గింపలేవని సిద్ధాంతము, గుణవర్ణ వాదముమిథ్య (యఃశుద్ధాంతఃకరణః ఏతాదృశశ్చేద్బ్రాహ్మణః, సన్యాస ప్రతిబంధరహితః, సర్వకర్మాణి సంన్యస్యతునామ. ఏతాదృశశ్చేత్ క్ష

త్రియాదిః, సంన్యాసానధికారీ, సకరోతునామకర్మాణి) ('శుద్ధాంతఃకరణుడయిన భగవదేకశరణుండు బ్రాహ్మణుండేని, సంన్యాసమున కర్హుడే కాబట్టి సమస్తకర్మలను విసర్జింపనిండు; క్షత్రియాదులలో నొకడయిన పక్షమున, సంన్యాసమున కధికారములేని వాడుకాబట్టి కర్మలజేయనిండు' అని మధుసూదన సరస్వతీకృతటీక యందున్నది—అ 18. శ్లో 56)

అర్జునునకు యుద్ధవిధి, యాతడు క్షత్రియపుత్రుడను కారణమున గల్గెనన్న పక్షమున, బ్రాహ్మణత్వార్హగుణా భావముకూడ గారణమెట్లు కాగలదని శంకింతురేమో. రెండును కారణములగుట న్యాయసమ్మతమే. ఎట్లన, భగవద్గీతలందు అర్జునుని యుద్ధసన్నద్ధుని జేయుటకనేక హేతువులు పపాదింపబడినవి. యుద్ధవైముఖ్యము, అనార్యులగుణము గనుక(అ 2 శ్లో 2) క్లైబ్యసూచకము గనుక (శ్లో 3),భీష్మాదిశరీర ధ్వంసమాత్మధ్వంసము గల్గింపజాలదు గనుక (నజాయతే మ్రియతే-శ్లో 20), దేహమున కెప్పుడయినను చావుతప్పదుగనుక (జాతస్యహిధ్రువోమృత్యుః-శ్లో 27), క్షత్రియపుత్రునకు యుద్ధము శ్రేయఃసాధనముగనుక(స్వధర్మమపిచావేక్ష్య-శ్లో 21), యుద్ధమున మృత్యువు స్వర్గఫలమొసంగును గనుక (యదృచ్ఛయాచోపపన్నం-శ్లో 32), యుద్ధవైముఖ్యము ప్రత్యవాయ ప్రదంబుగనుక (పాపమవాప్స్యసి-శ్లో 34), అకీర్తికరముగనుక (అకీర్తిం-శ్లో 34), శత్రువులు చులకనజేయుదురు గనుక (భయాద్రణాత్-శ్లో 34), తిట్లుసహించుట కష్టముగనుక (అవాచ్య-శ్లో 36), సంన్యసించుట మాత్రమున నైష్కర్మ్యసిద్ధి కలుగదుగనుక (నకర్మణామనారంభాత్ అ. 3. శ్లో 4), అకర్మకంటె కర్మయేమంచిది గనుక (కర్మజ్యాయోహ్యకర్మణః-శ్లో 8), భగవత్ప్రీతి కరములయిన విహిత కర్మలు బంధకరములు కావుగనుక (యజ్ఞార్థాత్-శ్లో 9), ఇంకను కారణములు కావలెనా? చూడుడు. లోకులకుదారిచూపవలెను గనుక (లోకసంగ్రహ-శ్లో 20), పరధర్మము నర్థావహము గనుక (పరధర్మోభయావహః-శ్లో 35), ధర్మమునడిపించుట రాజర్షులయను శ్రుతాచారముగనుక (రా

జర్న యోవిదుః-అ 4-శ్లో 2, 15), కర్మయోగములేక సంన్యాసము కష్టసాధ్యముగనుక సంన్యాసస్తు అ 5. శ్లో. 6) ఆత్మకు గారకాదివిక్రియలేదుగనుక (నకర్తృత్వం-అ 5శ్లో. 14) యశమును రాజ్యసుఖము ననుభవింపవచ్చును గనుక (తస్మాత్త్వముత్తిష్ఠ-అ11, శ్లో 33), జయముపాండవపక్షమునకగుట నిశ్చయముగనుక (ద్రోణంచ భీష్మంచ-అ 11, శ్లో, 34), యుద్ధముకాయక్లేశకరమను మిషచే ద్యజించుట రాజసత్యాగముగనుక (దుఃఖమిత్యేవ-అ 18 శ్లో, 3), దేహాభిమానికి సర్వ కర్మత్యాగమసంభవముగనుక (నహి-అ 18 శ్లో, 11), అర్జునునకు యుద్ధవై ముఖ్యభావము సాంసిద్ధికముగాక తాత్కాలికముమాత్రమేగనుక (స్వభావజేన-అ, 18 శ్లో, 60), ప్రాణులీశ్వర పరతంత్రులగుటవలన నీశ్వరుండయిన శ్రీకృష్ణుడు యుద్ధముచేయ నాజ్ఞాపించుచున్నాడు గనుక (ఈశ్వరః సర్వభూతానాం-అ 18, శ్లో, 61) ఇంతటితో విరమించెదను. యుద్ధముచేయుమని యర్జునుని ప్రోత్సాహించుటయందు శ్రీకృష్ణుడిన్ని యుపపత్తులను జూపియున్నాడుకదా. మనప్రతిపక్షులు వీనిలోనేది సత్యముకాదనగలరు? తేజస్తిమిరములవలె పరస్పర విరుద్ధములు కావుగనుక నివియన్నియు వాస్తవములే యగుచున్నవి. మనుష్యుడాహారము మానకూడదనుటకు శరీరబలము పోవుననుట కారణమా? మనోబలము తగ్గుటయా? భగవత్సేవకు శక్తిలోపించుటా? అన్నియు హేతువులేకదా. ఇటులనే క్షత్రియపుత్రత్వ, సాంసిద్ధికాభిమానవశవర్తిత్వాదులన్నియు, యుద్ధనిర్వాహమునకుపపత్తులు.

కొందఱు పండితంమన్యులు "స్వభావనియతంకర్మ" ఇత్యాది శ్లోకములందు భగవద్గీతలు స్వభావవైచిత్ర్యము ననుసరించి పురుషుల వర్ణవైచిత్ర్యము వ్యవహరింపబడవలెనని బోధించుచున్నవని చెప్పుచున్నారు. కాని, యదిసరి కాదు. ఏలన, బశువులకును స్వభావవైచిత్ర్యము గలదుగాన వర్ణవైచిత్ర్య ముండవలసివచ్చును. మనుష్యులకు మాత్రమేయనుటకు వీలులేదు. ఏలన "ఆసురీష్వేవయోనిషు" అనున్యాయము చొప్పున స్వభావములను విభజించినప్పుడు

వ్యాఘ్రాది మృగములనుకూడ భగవద్గీతలాసురరాక్షసాది నామములతో వ్యవహరించుచున్నవి.

అయితే, స్వభావపదమునకు బుట్టుకననుసరించి వర్ణమనునర్థముకలదా? యనిశంకించినచో, గలదని యుత్తరము. కాబట్టియే శ్రీశంకరానందులు "బ్రాహ్మణోస్యముఖమాసీత్' ఇతిశ్రుత్యుక్తప్రకారేణ, చత్వారోవర్ణాః=బ్రాహ్మణక్షత్రియ వైశ్యశూద్రాః తేషాంపూర్వః పూర్వోజన్మతః శ్రేయానితి న్యాయేనచ, భవఏవభావః=జననంస్వః స్వకీయో భావః=స్వభావః యద్వాస్వేషాంభావః = స్వభావః = ముఖబాహ్వాదిభ్యోజననం, ప్రభవః = కారణం, యేషాం, తైః= స్వభావప్రభవైః= స్వజన్మనిమిత్తకైః, గుణైః= ఉత్తమత్వ మధ్యమత్వాని కృష్టత్వాతిని కృష్టత్వైః, ఉపలక్షితానాం= బ్రాహ్మణక్షత్రియ వైశ్య శూద్రాణాం, నియమేనకర్తవ్యానియానికర్మాణి, తానిజన్మతఉత్కృష్టత్వాదిభేదేన విభక్తాని= శాస్త్రేణవిభజ్యవిహితాని, ఇత్యత్యర్థః "(గీతావ్యాఖ్య, అ18శ్లో41)అనివచించియున్నారు. బ్రాహ్మణాదులకు, విరాణ్మూర్తి ముఖాదులనుండి జన్మించుటవలనగల్గినగుణతారతమ్యము (gradation)ననుసరించివేదాధ్యయనాదికర్మలువిధింపబడుచున్నవని తాత్పర్యము. స్వభావమనగా బూర్వసంస్కారము మాత్రమేయనుట కాధారములేదు. వారివారి పుట్టుక (=స్వభావము) యునర్థము కావచ్చును. కేవలపూర్వ సంస్కారమే యనుటవలన గల్గునసుపపత్తులు ప్రదర్శించియే యున్నానుకాబట్టి జన్మయనునర్థమే సమీచీనముగానున్నది. మఱియు, గుణభేదములనగానిప్పటిసాత్వికాదులు మాత్రమేయనుటకు వీలులేదు, విరాడ్విగ్రహముఖాదులనుండి జన్మించుటవలన గల్గిన ఉత్తమత్వాదిగుణ తారతమ్యము (Fradation),నుకావచ్చును. కాబట్టి "స్వభావప్రభవైర్గుణైః" అనిగీతలు నుడివినతోడనే, యదిగుణవర్ణవాదమును సమర్థించుచున్నదని ప్రతివాదులు గుటకలు మ్రింగుటకవకాశములేదు.

పూర్వపక్షము:—"ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి" (అ.18. శ్లో 59), "స్వభావజేన...నిబద్ధః" (అ 18. శ్లో 60) ఇత్యాదిశ్లోకములందు స్వభావము ననుసరించి కర్మ విధింపబడుచున్నది గాని, జన్మ ననుసరించి కాదు.

సిద్ధాంతము:—అర్జునుని విషయమందు, పరాక్రమాది స్వభావమునకు దగినట్లు క్షత్రియజన్మత్వము కూడ సమకూరి యుండుటచేత మాత్రమే, స్వభావచోది కర్మకరణము విధింపబడినది. అదిసమస్తమానవుల విషయమందును చెల్లదు. ఏలన గొందఱికి స్వభావ మొకటి కావచ్చును, జన్మము విరుద్ధమైనది కావచ్చును. స్వభావమునకు నిరంకుశప్రమాణత్వమే గ్రహింతుమేని "యశ్శాస్త్రవిధిం" (అ 16. శ్లో 23) ఇత్యాదిశ్లోకములందు సూచింపబడినట్లు శాస్త్రవైయర్థ్యము తటస్థించును. అదియిష్టము కాదుగదా. కాబట్టి స్వభావమే ప్రమాణము కాదనిసిద్ధము.

అయితే స్వభావానుగుణప్రవర్తన మర్జునున కెందుకు కృష్ణుడు మంచిదని నొక్కిచెప్పుచున్నాడనగా, సౌకర్యమునిమిత్తము. నావకు ప్రవాహాభిముఖప్రయాణముకంటె ప్రతిముఖప్రయాణ మనాయాసముగా సాగునుకదా. ప్రతిముఖప్రయాణమున, ప్రవాహవేగము నావకుసహాయపడుచుండమున, స్వవర్ణవిహితధర్మాచరణమునందును స్వభావవేగము (the force of the current of one's tendency) సహాయభూతమగును. ప్రవాహమే వైపునకు పారుచున్నదో కన్గొనుట ప్రధానమైనపనికాదు; ఏదిక్కునకు బోవుటవలన బురుషార్థము సమకూరునో, దానిని విచారించుట ప్రథమకర్తవ్యము. ఏదిక్కునకు బోవుటవలన బురుషార్థమునకు భంగముతటస్థించునో, యాదిక్కునకు బోజనదు. స్వభావవేగము సాయముజేయనిండు, చెయకపోనిండు. స్వభావవేగము ప్రతికూలమయినను, ప్రయాసపడియైన, బురుషార్థనిర్వాహకమార్గగమనంబు కార్యంబు. కాబట్టి యర్జునునకు యుద్ధప్రేరణంబు స్వభావప్రామాణ్యభావప్రయుక్తంబుకాదు.

మఱియు, నర్జునునకు యుద్ధనైరస్యము శ్మశానవైరాగ్యము వంటిదని

చెప్పవచ్చును. దుర్యోధనాదులు శస్త్రపరిత్యాగముజేసిన తన్నుజంపివేసినను, అది తనకు క్షేమకరమే యగునని (అ 1, శ్లో 46) ఘోషించిన యర్జునుడు, ఉత్తరక్షణమునక్షాత్రస్వభావ ప్రాదుర్భావమయినతోడనే ప్రతిపక్షప్రళయ మహోగ్రదీక్ష వహింపక మానడని, శ్రీకృష్ణదేవుండు కనిపెట్టి వానిని యుద్ధసన్నద్ధుజేసెను. అర్జునుండు క్షత్రియవంశోద్భవుండు కానిపక్షమున, వానిని సంగ్రామకర్మ కెట్లువురికొల్పియే యుండడని "స్వధర్మమపిచావేక్ష్య" (అ 2, శ్లో 31) ఇత్యాదిశ్లోకములవలన విస్పష్టమగుచున్నది కదా. కాన స్వభావము (tendency) బట్టి వర్ణముకాదు.

పూర్వపక్షము:—"నిగ్రహః కింకరిష్యతి" (నిగ్రహ మేమిచేయక లదు ? అ 3, శ్లో 33), "మమమాయాదురత్యయా" అ 7, శ్లో 14) "మిథ్యైష వ్యవసాయస్తే" (అ 18, శ్లో 59) ఇత్యాది శ్లోకములవలన స్వభావపరతంత్రులమయి యున్నాము గనుక స్వభావ వ్యతిరిక్తములయిన ధర్మముల నాచరింపవలెననుట గీతాభిప్రాయముకాదు.

సిద్ధాంతము:—నీవ్యాఖ్యానముసరికాదని గీతాశయమగుట నిజము! ఓపికతోనించుక నీశ్లోకసందర్భముల బరీక్షింపుము. "నిగ్రహః కింకరిష్యతి?' యన్నప్పుడు, నిగ్రహము కేవలమసంభవమే యని యభిప్రాయముకాదు. అదియొకయర్థాలంకారము. స్వభావజయము మిక్కిలి కష్టమనియర్థము ఇట్టిసందేహమర్జునునకేసంభవించినప్పుడు (చంచలంహి—అ 6. శ్లో 34), శ్రీకృష్ణుడభ్యాస వైరాగ్యములవనన నిగ్రహముజేయవచ్చునని సమాధానము జెప్పియున్నాడు (అసంశయంమహాబాహో మనోదుర్నిగ్రహంచలం। అభ్యాసేనతు కౌన్తేయవైరాగ్యేణచ గృహ్యతే॥—అ 6 శ్లో 35) అటులనే పాతంజలదర్శనమున " అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః " పా 1. సూ 12.) అని సూత్రింపబడుచున్నది. ఈసూత్రమునకు వ్యాసభాష్యమున " చిత్తనదీనామ ఉభయతోవాహినీ, వహతికళ్యాణాయ, వహతిపాపాయచ....తత్రవైరాగ్యేణ విషయస్రోతః ఖిలీక్రియతే. వివేకదర్శనా

ఖ్యాసేన వివేకస్రోత ఉద్ఘాట్యత ఇత్యుభయాధీనః చిత్తవృత్తినిరోధః ”
(చిత్తనదియనునది యుభయతః ప్రవహించునది; శుభముకై పునకు బ్రవహిం
చును; అశుభముకై పునకును ప్రవహించును. అందు, వైరాగ్యముచేత విష
యవాహిని ఖిలముచేయబడుచున్నది. జ్ఞానదృష్టినభ్యసించుటచేత, వివేక
స్రోతము బయటికి దీయబడుచున్నది. కాబట్టి చిత్తవృత్తి నిరోధముభయ
సాధనసాధ్యము.) అటులనే ప్రకృతియే సర్వముసైన సాంఖ్యధర్మమున “ జ్ఞానే
న చాపవర్గః (కారికా 44) అనియు “రంగస్యదర్శయిత్వానివర్తతే నర్తకీయ
థానృత్యాత్ । పురుషస్యతథాత్మానం ప్రకాశ్యవినివర్తతే ప్రకృతిః॥ ”
(కారిక. 59) నాట్యస్త్రీ గీతాదులను సభ్యులకు బ్రదర్శించి నిష్క్రమిం
చుచందమున ప్రకృతియు బాంచభౌతికాది ప్రపంచమును పురుషునకు బ్ర
దర్శించి, తద్వ్యతిరిక్తమయిన యాత్మస్వరూపమును స్ఫురింతజేసి కైవల్యము
ను సాధించునని తాత్పర్యము) అనియు బ్రతిపాదింపబడుచున్నది. అటుల
నే శ్రీగౌడపాదాచార్యులు “ ఉత్సేక ఉదధేర్యద్వత్కుశాగ్రైణైకబిం
దునా ! మనసోని గ్రహస్తద్వద్భవేదపరిఖేదతః॥ ” (ఒక్కొక్కబిందువు
చొప్పున సముద్రోదకమునంతను దర్భపుల్లతో వెలుపలకు బారబోయుట
యెట్లో మనస్సును నిగ్రహించుటయును ఆవిధముననే విసుగొందక బ్రయత్ని
ంచుటలన సాధ్యమగును—మాండూక్యోపనిషత్కారిక)

నిజముగా స్వభావమును జయించుట యసాధ్యమే యైనపక్షమున
“ మామేవయేప్రపద్యంతే మాయామేతాంతరంతితే ” (అ. 7. శ్లో. 14) (న
న్నుభజించువారు నామాయను దాటగలరు) అని “ దురత్యయా ” య
నుశ్లోకమునందే కృష్ణుడువచించి యుండడుకదా, అటులనే, “ నిగ్రహఃకిం
కరిష్యతి ” యనుశ్లోకముతరువాతనే “ ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగ
ద్వేషౌవ్యవస్థితౌ। తయోర్నవశమాగచ్ఛేత్, తౌహ్యస్యపరిపంథినౌ॥ (శబ్దాదిం
ద్రియ విషయములందు రాగద్వేషములుండును. వానివశముకాగూడదు; ఎం
దువల్లననగానవి యొకనిధర్మమార్గమున కాటంకము గలుగజేయునవి. అని.”

శ్లో 34) అని బోధించి యుండడుకదా. అటులనే "మిథ్యైషవ్యవసాయస్తే". అనుశ్లోకానంతరమె, ఈశ్వరుశరణుజొచ్చి యాతనిప్రసాదముసంపాదింపుమని ఘంటాపథముగా ఘోషించియుండడుకదా (61, 62, మొదలయిన శ్లోకములు)స్వభావ మవిలంఘనీయమేని, " వక్ష్యామితేహితం " (అ 18. శ్లో 65) అని హితబోధచేయుట కవకాశమెక్కడ? కాని, హితబోధచేయుచున్నాడు. కాబట్టి స్వభావములంఘనీయమే యనిసిద్ధాంతము.

ఇక నొకవిషయము మరువగూడదు. ఏదియన, స్వభావప్రకృతి పదములు భగవద్గీతలం దెప్పుడు వచ్చినను స్వధర్మానుష్ఠాన విధిసందర్భముననే వచ్చియున్నవి. స్వధర్మాచరణంబు బరిత్యజించుట ప్రాణులకు స్వభావమై యున్నది. అట్టిస్వభావమును వారించుటకే విధిప్రతిషేధపరంబగు శాస్త్రమంతయు బ్రవర్తించుచున్నది. కాబట్టియే శాంకరగీతాభాష్యమున " శోకమోహాభ్యాంహ్యభిభూత వివేకవిజ్ఞానః స్వతఏవక్షత్ర ధర్మేయుద్ధే ప్రవృత్తోపి, తస్మాద్యుద్ధాదుపరరామ। పరధర్మంచ భిక్షాజీవనాది కంకర్తుంప్రవవృతే। తథాచ సర్వప్రాణినాం శోకమోహాదిదోషావిష్టచేతసాంస్వభావతఏవ స్వధర్మపరిత్యాగః ప్రతిషిద్ధసేవాచస్యాత్" (అర్జునుండు శోకమోహములచే దిరస్కృతమయిన వివేకవిజ్ఞానములు కలవాడై, స్వయముగానే క్షత్రియధర్మమయిన యుద్ధమందు బ్రవేశించినవాడయినప్పటికి, నాయుద్ధమునుండి విముఖుడాయెను. పరధర్మంబగు భిక్షాజీవనాదికము చేయుటకు బ్రవర్తించెను. ఈవిధముగానే, శోకమోహాది దోషావిష్టచేతస్కులైనసమస్తప్రాణులకును స్వభావముగానే స్వధర్మపరిత్యాగము నిషిద్ధధర్మస్వీకారమును తటస్థించుచున్నవి.—శ్లో. 11) ఇందలి "స్వభావతఏవ" అనునదిగమనింపుడు. కాన స్వభావము ప్రమాణముకాదు.

పూర్వపక్షము:—కాళిదాసు శాకుంతలనాటకమున "సతాంహిసందేహపదేషువస్తుషు ప్రమాణమంతఃకరణప్రవృత్తయః" (సత్పురుషులకు సందేహాస్పదంబులయిన విషయంబులలో నంతఃకరణప్రవృత్తులే ప్రమాణము

అని చెప్పబడుచున్నది. కాబట్టి స్వచిత్తవృత్తియే ప్రమాణము.

సిద్ధాంతము:—"సతాం" (సత్పురుషులకు) అన్నవిశేషణము గమనింపుము. సజ్జనునకు, ధర్మమేదో, అదేధర్మముగాఁదోచును; స్వాభిప్రాయమునకును ధర్మస్వరూపమునకును వ్యత్యాసములేదు కాబట్టి స్వాభిప్రాయమునుబట్టి ధర్మస్వరూపమును మానించుట (infer) న్యాయ్యమగును. కాని దుర్జనునకన్ననో, వ్యత్యాసముండును గనుక స్వాభిప్రాయమే ధర్మనిర్ణయసాధకంబు కాదు. దుష్యంతుని యనుమానము (శకుంతల బ్రాహ్మణస్త్రీ కాదనుట (in—Inference) వాస్తవముగానే పరిణమించెను. మఱి యేదుష్టుడో అయినపక్షమున, నిట్టియనుమానము తప్పియుండవచ్చును.

ఈవిషయమే శ్రీప్రశస్తపాదభాష్యమున నిట్లు నిరూపింపబడినది:—

"ఆమ్నాయవిధాతౄణామృషీణామతీతానాగతవర్తమానేష్వతీంద్రియేష్వర్థేషు ధర్మాదిషు గ్రంథోపనిబద్ధేషు, చాత్మమనసోః సంయోగాత్ ధర్మవిశేషాచ్చ, యత్ప్రాతిభం యథార్థనివేదనం జ్ఞానముత్పద్యతే, తదార్షమిత్యాచక్షతే। తత్తు ప్రస్తారేణ దేవర్షీణాం, కదాచిదేవ లౌకికానాం; యథా కన్యకా బ్రవీతి శ్వో మే భ్రాతా ఆగన్తేతి హృదయం మే కథయతీతి" (వైశేషికదర్శన, గుణగ్రంథమందు) ఇట్టియతీంద్రియార్థ జ్ఞానము దేవర్షులకు విస్తారము (ప్రస్తారేణ) గా నుండును, అప్పుడప్పుడు మాత్రమే యించుక ప్రాకృతజనులకును స్ఫురించుచుండును. కాబట్టి సమస్తప్రాణులకు నిట్టిశక్తి లేదుగనుక తత్తత్స్వభావములకు ప్రామాణ్యము ఘటించదు.

మఱియు, గాళిదాసు వాక్యమునందలి "సందేహపదేషు" అనుదానిని గుర్తింపుడు. ఒకవిషయమున, నాగమవచనము లభ్యముకానప్పుడు మాత్రమే సందేహమువొడమిన సమయమున దనచిత్తవృత్తిని పరామర్శించుట. మొదట నాగమమేమిచెప్పునో చూడవలెను. అప్పటికిని సంశయము దీరనిచో, శిష్టాచారము బరిశీలించవలెను; శిష్టాచారము గోచరము కానిపక్షమున, స్వహృదయమేమిబోధించుచున్నదో తెలిసికొనవలెను. దానికి ప్రామాణ్యమప్పుడు

అప్పుడయినను, పరిమాతసజ్జనుడయితేనే! కాబట్టి, శ్రీకాళిదాసవాక్యముఁ బట్టి, స్వభావము ననుసరించియే వర్ణధర్మములు నిర్ధారణీయము లనుటకు సందులేదు.

పూర్వపక్షము:—వస్తుజ్ఞానము చిత్తాధీనముకదా, కాన, చిత్తవృత్తి యే ప్రమాణము.

సిద్ధాంతము:—కాదు. ఏలన, నగ్నితత్త్వమెప్పుడు నగ్నితత్త్వమే. ప్రమాతయొక్క గ్రహణశక్తి ప్రమేయముయొక్క తత్త్వమును మార్చఁజాలదు. ఈవిషయమునే, శ్రీశాంకరశారీరకభాష్యమిట్లు ప్రతిపాదించుచున్నది. (నవస్తుయాథాత్మ్యజ్ఞానంపురుషబుధ్యపేక్షం। కింతర్హి వస్తుతంత్రమేవతత్। నహిస్థాణావేకస్మిన్ స్థాణుర్వాపురుషోన్యోవేతితత్త్వజ్ఞానం భవతి ।తత్రపురుషోన్యోవేతిమిథ్యాజ్ఞానం। స్థాణురేవేతి తత్త్వజ్ఞానం, వస్తుతంత్రత్వాత్। ఏవం భూతవస్తు విషయాణాం ప్రామాణ్యం వస్తుతంత్రం ।). (అ 1. పా 1. సూ 2) స్థాణువుంజూచి పురుషుడో మఱియేమోయనుకొనుట మిథ్యాజ్ఞానము; స్థాణువేయనుకొనుట తత్త్వజ్ఞానము. కాబట్టి వస్తుయాథాత్మ్యజ్ఞానమునకు ప్రామాణ్యము జ్ఞాతృబుద్ధి నాశ్రయించియుండదు. శ్రుతులన్ననో, తత్త్వ (తత్ =దానిత్వం=భావము) జ్ఞానమునే బోధించునవిగాన ప్రామాణ్యముగలవి. ఇది భాష్యతాత్పర్యము. కాన చిత్తవృత్తిని బట్టి వర్ణభేదముకాదు ; శాస్త్రమునుబట్టి.

పూర్వపక్షము:— స్వభావ మెన్నటికిని మారదనుటవలన నేమిదోషము కలదు?

సిద్ధాంతము:—ఒకజన్మమునందొకజేరీతినుండెనో యుత్తరజన్మపరంపర (Series) లో నారీతినే యుండవలసివచ్చును. క్రిందటి జన్మమున ధనికుడన్ని జన్మములందును ధనికుడే, ఎనుబది వత్సరములు జీవించినవాడవశ్యము నెనుబదివత్సరములే, గ్రుడ్డివాడు గ్రుడ్డివాడే(exact copy!) కావలసివచ్చును! కాని, పూర్వజన్మజ్ఞానము గలవారికిది యబద్ధమనియే కాన్పించును. ధ

ఱియు నిదిలోకానుభవమునకును విరోధమయిన యంశము.

శంక:—విరోధమెట్లు ?

సమాధానము:—వినుము. మామిడిచెట్టునకొన్ని గుణవిశేషములంటి యున్నను, జలసేచనాది బాహ్యక్రియలవలన, తద్గుణవిశేషములందు మార్పు కలుగక మానదు. దోహదాదిక్రియా వైచిత్ర్యముచే గుణవైచిత్ర్యము ప్రత్యక్షసిద్ధమేకదా. అటులనే, యొకడుకొన్ని సంస్కారములతో జన్మించినప్పటికి ప్రతిక్షణమును వైచిత్ర్యమునందుచున్న బాహ్యప్రపంచములో సంపర్కమువలన సంస్కారపరిణామము నొందినవాడగును. కొంతపరిమాణముగల దేహసామర్థ్యముగల మనుష్యుడు భోజనవ్యాయామాది క్రియావిశేషములచే నధికతరసామర్థ్యము సంపాదింపగలడుకదా. అటులనే ధ్యానాది నూత్నసంస్కారప్రాబల్యముచే ప్రాక్తనప్రాకృత సంస్కారములు ప్రధ్వంసితములగుట సంభవమయిన విషయమే. మన యనుభవమున, దుష్టాభినివేశముల గొన్నిటిని సత్సాంగత్యాది సాధనములచే లయింపజేసుకొనుచున్నాముకదా. కాబట్టి స్వభావము మారదనుటకు వీలులేదు.

మఱియు బూర్వజన్మసంస్కారములనగా బూర్వజన్మస్థితిగతులని యర్థముకాదు. తాదృశదశను పురుషుడుపొందునట్లు ప్రేరేపణజేయు శక్తి విశేషములు. వర్తమానజన్మమున నూతనసంస్కారముల బొందవచ్చును. వీని బలమధికతరమయిన పక్షమున బూర్వపుసంస్కారములు పరాజయమునొందును. కాపట్టియే శ్రీమధ్వాచార్యులిట్లు వచించియున్నారు (సన్యాసి ప్రయోజనాభావేపి భవత్యేవాతి ప్రయత్నతః—అ 3. శ్లో 33, 34—గీతాభాష్యము.)

శంక:—స్వభావమునకు బ్రతికూలములయిన ధర్మంబులాచరించుట క్లేశముకాదా? కాబట్టి యానుకూల్యము (Harmony) నుస్థాపించుటకు స్వభావదర్శితమార్గమే యవలంబనీయము.

సమాధానము:—ఆనుకూల్యమే యావశ్యకమేని, దుష్టస్వభావముగ

లవాడును తేదనుకూలములయిన దుష్టకర్మంబుల జేయవలసివచ్చును. విహిత కర్మకరణంబు (అ 18. శ్లో 37, 39—లన్యాయము చెప్పిన), ప్రథమం బున విషతుల్యముగా నున్నను, పరిపక్వదశయందు మృతోపమముగా నేయుండును. ప్రతిషిద్ధ కర్మాచరణమన్ననో, మొదటనమృతోపమముగానున్నప్పటికి, బరిణామమందు విషతుల్యముగా నుండును. పరధర్మములందు వైరాగ్యము బూనుటచేతను, స్వవర్ణాశ్రమధర్మములందు రతినభ్యసించుటచేతను, స్వధర్మావలంబన నిర్వృతినైజానుభవ విషయమగును.

ప్రశ్న:—బ్రాహ్మణాదివంశములబుట్టుటకునధ్యాపనాదికర్మలాచరించుటకును సంబంధమేమి? కొన్నికొన్నికర్మలకు ఫలముకొన్నికొన్ని యోనులయందు జన్మించుటయని గీతలందు వివరింపబడినదా?

ఉత్తరము:—వివరింపబడినది. భగవద్ద్వేషముగలవారు వ్యాఘ్రాద్యాసుర యోనులందుబుట్టి పురుషార్థభ్రష్టులగుదురని “ఆసురీష్వేవయోనిషు” (అ 16. శ్లో 18), “ఆసురీంయోనిమాపన్నాః” (అ 16. శ్లో 20) ఇత్యాదిశ్లోకములందు జెప్పబడుచున్నది. ఇటులనే, యోగవిఘ్నమయినవారు శ్రీమంతులగృహమందుగాని (అ 6. శ్లో 41)(శ్రీమతాంగేహే),యోగులకులమందుగాని (అ 6. శ్లో 42) (అథవాయోగినామేవకులే) పుట్టియోగమును సాధింతురని నుడువబడుచున్నది. కాబట్టి క్షత్రియాదులకు బుట్టుటవలన వంశపారంపర్యన్యాయము (Law of Inheritence) చెప్పిన క్షాత్రాదిగుణములలవడును. మఱియుదండ్రియే ధర్మముకలవాడో, యాధర్మమునే పుత్రునకు బ్రాయికంబుగా నుపదేశించుట లోకప్రసిద్ధమే (యద్ధర్మవాన్పితాభవతి, తమేవధర్మం పుత్రాయోపదిశతిప్రాయేణ, తదిదంలోకప్రసిద్ధం—శ్రీశంకరానందవ్యాఖ్య అ 6. శ్లో 43). ఈహేతువులనుబట్టి బ్రాహ్మణాదివంశములందు జన్మించుట నిరర్థకము కానేరదు.

పూర్వపక్షము:—“శునిచైవశ్వపాకేచ” (అ 5. 18) అనుగీతాశ్లోకమువలన, బండితులు బ్రాహ్మణశునకాదులందు సమదృష్టిగల్గి

యుండురుగాన వర్ణభేదములేదు.

సిద్ధాంతము:—ఇదిసరికాదు. ఏలన, నీశ్లోకమునందలి ' సమదృష్టి ' యుపాధుల ననుసరించికాదు, ఆత్మననుసరించి. ఉపాధిభేదమవ్యాహతమే యగుచున్నది. " కింగంగాంబుని బింబితేంబరమణౌ..." అనున్యాయము చొప్పున సమదృష్టి. మఱియు, నిదిజీవన్ముక్త ప్రకరణమని పూర్వోత్తర శ్లోకములవలన దెల్లమగును. " సర్వభూతస్థ మాత్మానం..." (అ 6. శ్లో 29) ఇత్యాదిశ్లోకములును జ్ఞానిపరములు. కాన, వర్ణభంగములేదు.

కాబట్టి భగవద్గీతల బురస్కరించుకొని చేయుప్రతివాదుల కుత్సిత వాదములే నిరస్తములు, జన్మనుబట్టి వర్ణమనియు వర్ణమగత్యమే యనియు, సిద్ధాంతము.

—:జానశ్రుతి—వేదవిద్యాధికారము:—

పూర్వపక్షము:—ఛాందోగ్యోపనిషత్తు నాల్గవయధ్యాయములోని ప్రథమద్వితీయఖండములవలనశూద్రులకును వేదాధ్యయనాధికారమున్నదని స్పష్టమగుచున్నది.అటులనేయగ్రవర్ణములవారుశూద్రస్త్రీలనువివాహమాడుటకలదు. ఏలన, రైక్వుడను బ్రాహ్మణుడు జానశ్రుతి యను శూద్రుని పుత్రికనుస్వీకరించి బ్రహ్మవిద్యోపదేశముచేసినట్లు ఈగ్రంథమునందున్నది. రైక్వుడు" ఓశూద్రుడా, నీవస్తువులను నీవద్దనే యుంచుకొనుము"అనిశూద్రశబ్దముచేత జానశ్రుతిని సంబోధించి చెప్పుటవలన జానశ్రుతి శూద్రుడనియే నిశ్చయమగుచున్నది కదా.

సిద్ధాంతము:— కాదు. కావని సయుక్తికముగా బ్రహ్మసూత్రములందు (అపశూద్రాధికరణమునందు) నిశ్చయింపబడినది. తనకంటెను రైక్వునికీర్తి ప్రజ్వలింపుచున్నదని హంస సంభాషణమువలన దెలిసికొనిశోకాక్రాంతుడై రైక్వునివద్ద కేతెంచిన జానశ్రుతి యొక్క హృదయగత శోకము గుర్తించి శూద్రుడాయని రైక్వుడు పిల్చియుండును. లేదా, బ్రాహ్మణాదులే లెంచు పగిదిసమిత్కుశపాణియై, యథావిధిగా శుశ్రూషాపూర్వకము

గా విద్యాస్వీకారము జేయ సంసిద్ధుడగుటకు మారుగా, లంచమువలె ధనము సమర్పించి విద్యను ప్రతిగ్రహించుటకు వచ్చియున్న జానశ్రుతికి శూద్రశబ్దము ప్రయోగించియుండును. లేదా, తనయైశ్వర్యమునకు దగినరీతిని గురుసత్కారమునకు ద్రవ్యమొసంగబూనక, ప్రత్యేకముదాన మొక ధర్మముగా విహితముగాని శూద్రునిభంగి గొంచెము దయతో దానముచేయువానివలెనాసన్నుడయిన జానశ్రుతిపృథ్వీపతిని శూద్రపదమున నామంత్రించి పల్కియుండును. శూద్రశబ్దము మొదటి పక్షమున శోకపరము, ద్వితీయతృతీయపక్షముల కేవలగౌణము (Figure of speech.) జాతిశూద్రత్వము మాత్రమనభిప్రేతము. శూద్రశబ్దము భేదమెట్లు సూచించునందురా, వ్యుత్పత్త్యర్థ గ్రహణమువలన. శంకరరామానుజమధ్వాదులందరు నీవిషయమున నైకకంఠ్యముగా బల్కియున్నారు. ("శుచం=శోకం, అభిదుద్రావ=ప్రాప్తవాన్, ఇత్యర్థః" శుచం=శోకమును, అభిదుద్రావ=పొందెను, కాబట్టి జానశ్రుతి శూద్రుడాయని పిలువబడెను. "శుచావాకర్త్రా, స్వయం,అభిదుద్రువే=ప్రాప్తః,ఇత్యర్థః" లేదా,శోకముచేత తానే పట్టుకొనబడెను." "శుచావాకారణభూతయా రైక్వం, 'అభిదుద్రావ' =గతవాన్, ఇత్యర్థః "లేదా, శోకముమూలముగా రైక్వుని,'అభిదుద్రావ' =పొందెను, చేరెను.—శాంకరశారీరకభాష్యానందగిరివ్యాఖ్యఅపశూద్రాధికరణము, సూత్రము 34) అటులనే, శ్రీమద్రామానుజ భాష్యమున "అంతః, శోచిత్వమేవ, అస్య, శూద్రశబ్దప్రయోగేన సూచ్యతే, నజాతియోగః" అనియున్నది. ఇట్లే శ్రీమధ్వభాష్యమున "నాహంపౌత్రాయణః శూద్రః, శుచాద్రవణమేవశూద్రత్వం "అనినిరూపింపబడినది("శుగ్ద్రవవశూద్రః, రుగ్ద్రవవరుద్రఇతివత్ "—శ్రీమధ్వభాష్యముపై శ్రీజయతీర్థవిరచితవ్యాఖ్య) కాబట్టి జానశ్రుతి (పౌత్రాయణుడు)శూద్రుడుకాడని సిద్ధమగుచున్నది.

మఱియు, బహుగ్రామాధిపత్యము, అన్నశాలానిర్మాణము, హర్మ్యతలశయనము, ప్రాతఃకాలమాగధ గీతానుభవము, హంసకృతస్తుతిశ్రోతి ప్ర

స్తావము మొదలయిన సంగతులు జానశ్రుతి క్షత్రియత్వమును ద్యోతింప జేయుచున్నవి.

మఱియు, త్రైవర్ణికేతరుడు వేదవిద్యార్థము గురువును సమీపించు నాచారము పూర్వములేదని కొన్నిశ్రుతిస్మృతులవలన దెలియుచున్నది కదా. జానశ్రుతిసమీపించెను. కాబట్టి త్రైవర్ణికేతరుడయి యుండడు కాబట్టి పూర్వపక్షములోని యంశములు నిరాధారములు.

వాదముకొఱకు జానశ్రుతిశూద్రుడే యందము. అప్పటికిని శూద్రులకు వేదాద్యధికారములు సిద్ధించవు. ఏలన నిదియర్థవాదస్థ విషయము, ‘‘బ్రాహ్మణముపనయీత’’ వలెశూద్రున కుపనయనము చేయవలెనని యాదేశ పూర్వకముగా నిష్కర్షించి (directly) చెప్పుటలేదు. అంతియేకాదు. “శూద్రోయజ్ఞే అనవక్లృప్తః” (తై. సంహిత) ఇత్యాదివేదవాక్యములు స్పష్టముగా శూద్రునకు యజ్ఞాద్యధికారములేదని ప్రతిపాదించుచున్నవి. స్పష్టముగా నిష్కర్షించి చెప్పువాక్యములకే ప్రామాణ్యబలమధికతరమయినదికాబట్టి యర్థవాదస్థజానశ్రుతి కథానుమితశూద్రాధికారముపరాజితమగుచున్నది. జానశ్రుతికథవలన శూద్రాధికారమనుమిత (inferred) మగుచున్నదికదా. కాని, “శూద్రో...” ఇత్యాదిశ్రుతులవలన శూద్రాధికారము స్పష్టముగా నిషేధింపబడుచున్నది. గాన, శూద్రానధికారమే సిద్ధమగుచున్నది. అనుమితమయిన యర్థముకంటె ప్రత్యక్షార్థము బలవత్తరముకదా.

ప్రశ్న:—యజ్ఞాములందధికారములేదని పైశ్రుతివాక్యము చెప్పు ననంగీకరింతము. కాని, దానంజేసి యధ్యయనాద్యధికారము లేక పోవుటయెట్లు?

ఉత్తరము:—యజ్ఞానధికారమునకే కారణమో, అధ్యయనానధికారమునకు నదేకారణము. ఇదియధ్యయనోద్దేశముజూచిన యెడల, స్పష్టమగును. యజ్ఞాద్యనుష్ఠానమునకే, యధ్యయనము శాస్త్రసిద్ధము. కాబట్టియ

జ్ఞము నందధికారము లేదన్నప్పుడు, అధ్యయనమునందును లేదనియే తేలుచున్నది. ఫలమునిషిద్ధ మయినప్పుడు, ఫలార్థప్రయాసంబు నిషిద్ధప్రాయంబేకదా.

మఱియు, జానశ్రుతికథవలన, నాతడుశూద్రుడేయనియు, శూద్రులకు వేదోపాసనాధికారమున్నదనియు, వాదముకొఱ కంగీకరించినప్పటికి, నట్టియధికార మొకసంవర్గ విద్యయందుమాత్రమే యయియుండును; కాని, సమస్తవేదవిద్య (ఉపాసన) లందుననుట కవకాశమెక్కడ? జానశ్రుతిప్రసంగము సంవర్గవిద్యాసందర్భమున మాత్రమేవచ్చియున్నది. కాబట్టి యాతడుశూద్రుడేని, సంవర్గవిద్యయందొకదాని యందుమాత్రమే యధికారము గల్గియుండును. అంతయినను, అధికారములేదని పయినచెప్పియే యున్నాముకదా. కాబట్టి దేనియందునులేదు.

ప్రశ్న:—శూద్రునకధ్యయనాధికారములేదందము. వేదోపాసనాధికారమెట్లు లేదనగలము.

ఉత్తరము:—వేదాధ్యయనాధికారము లేదుకాబట్టియే, వేదమంత్రసహితోపాసనమందు నధికారములేదు.

కాబట్టి యుపనయనాధికారాభావమధ్య యనాభావమునకు కారణము. అధ్యయనాధికారాభావము వేదోపాసనాధి కారాభావమునకు కారణము.

శంక:—బ్రాహ్మణత్వము నిర్ధారించుటకు బూర్వమే, యుపనయనాదులుచేయు నాచారములేదని యుపనిషత్తులం దెక్కడనయిన దృష్టాంత మున్నదా?

సమాధానము:—దూరముగాబోనేల? ఈఛాందోగ్యోపనిషత్తునందే, యీనాల్గవయధ్యాయమందే, (మూడవఖండమునందుగాక) నాల్గవఖండమందున్నది. ఎట్లన, సత్యకామజాబాలుడు గౌతమునివద్దకు బోయినప్పుడు గౌతమడుగబడి, తెలియదని సత్యముచెప్పుటవలన గౌతము డాతనిది బ్రాహ్మ

ణజాతియేయని నిర్ధారించి యుపనయన సంస్కారముజేసెను. శూద్రున కుప నయనాధికారమే యుండెడుపక్షమున, నిట్లు త్రైవర్ణికత్వ పరామర్శ కవకాశముండియుండదు. కాబట్టి శూద్రునకనధికారము. (తదభావనిర్ధారణేచ ప్రవృత్తేః—బ్రహ్మసూత్రములు. అ 1, పా 3. సూ 37)

ఇప్పుడు, మఱియొకవిషయమునకు వత్తము. కొందఱు, రైక్వుడుబ్రహ్మజ్ఞానియేని, ఇచ్చినధనముతో సంతుష్టిజెందక "నీవినీవేయుంచుకొనుము" అని నిరాకరించునా, యని యాక్షేపింతురేమో. అందుకవకాశము లేదు. ఏలన గురుసత్కారమనునది శిష్యునకు విధియైనపని. గురువున కివ్వవలసినది యివ్వనివాడు, గురు విచ్చునది స్వీకరించుట కర్హుడెట్లగును? గురువునకు, కుటుంబభరణము మొదలయిన పనులకు ద్రవ్యమవసరము కావచ్చునుగదా! అవసరమయినను, కాకపోయినను, ఇచ్చుట శిష్యునిధర్మము. గురువునకవసరమయినచో, నిచ్చుట న్యాయ్యమే యగుచున్నది. అవసరము కానిచో, పరార్థమునకయిన నవసరము కావచ్చును; పరోపకారము జేయుటకవసరము కావచ్చునుగదా.

మఱియు, ఇచ్చుట శిష్యునిశ్రద్ధను తెలియజేయును. ఇవ్వగల్గియు నివ్వనివాడు ప్రాయికంబుగా శ్రద్ధావిహీనుడే. శ్రద్ధావిహీనుడు విద్యకపాత్రుడే. మొదటిసారి నిరాకరించినప్పుడు జానశ్రుతి మరలరానిచో, శ్రద్ధలేనివాడనియే నిర్ధారణమగును. కాని, గోవులు మొదలయినవానినధికముగా దీసికొని రెండవసారి వచ్చినవాడు కాబట్టి మిక్కిలిశ్రద్ధను ప్రకటించుచున్నాడు. కాబట్టియే, విద్యోపదేశము చేయబడెను.

అంతేకాదు. గోవులు మొదలయినవి కానుకనిచ్చుటకును, పుత్రికనిచ్చుటకు నెంతేనిభేదమున్నది. పుత్రికనుసమర్పించెననుటయందు స్వారస్యమున్నది. ఆత్మసమర్పణంబు గొప్పదిగదా. కాబట్టి " ఆత్మైవపుత్రనామాసీత్ " అనున్యాయముచొప్పున బుత్రికసమర్పించె ననుటయెంతయు రసవంతముగానున్నది.

మఱియు నీయాఖ్యాయిక నైశ్వర్యముచే మహోన్నతులైనవారికి దరణోపాయములేదని సూచించుచున్నది. పత్నులాక్షేపించుట! ఐశ్వర్యసంపన్నుడయిన ప్రభువు, బండిక్రిందగజ్జితో బరుండియున్నవానిని సేవింపబోవుట! ఆతడునిరాకరించుట! ప్రభువుపుత్రికనుకూడ సమర్పించి, విద్యనుస్వీకరించుట! ఆహాకవితాచాతుర్యమే మనివర్ణింపవచ్చును! “ స్వదేశేపూజ్యతేరాజా విద్వాన్సర్వత్రపూజ్యతే ” అనునీతియిందు వ్యక్తమగుచున్నదికదా. కాబట్టియే, భాష్యమున “ ఆఖ్యాయికావిద్యాదాన గ్రహణవిధిప్రదర్శనార్థాచ. శ్రద్ధాన్నదానానుద్ధతత్వా దీనాంచవిద్యాప్రాప్తిసాధనత్వం ప్రదర్శ్యత ఆఖ్యాయికయా ” అనిశ్రీశంకరాచార్యులానతిచ్చియున్నారు.

ప్రశ్న:—హంసలు సంభాషించునా?

ఉత్తరము:—“ ఋషులుగాని, దేవతలుగాని, రాజుయొక్క అన్నదానగుణములచే సంతోషించినవారై, రాజహంసరూపముబొంది రాజునకు దృష్టిగోచరముగా నెగిరినవారయిరి ” (భాష్యము, 4. 1. 2.) మఱియు, హంసపదప్రయోగముచే బరమహంసలనిధ్వని.

ప్రశ్న:—బ్రహ్మవేత్తకు గజ్జియుండునా?

ఉత్తరము:—గొప్పశంక! ప్రారబ్ధవశమున దేహమున కనేకరోగములు సంప్రాప్తంబులయినను, అవి యాత్మజ్ఞానమునకు గళంకము దెచ్చిపెట్టజాలవు. మఱియు, కొందరువిద్యగలవారు బాహ్యమున కసహ్యముగా గాన్పించినను, గౌరవనీయులేయను నీతియిందువివక్షితము. ఏపురుషునందే మహిమయుండునో—బాహ్యస్వరూపముజూచి నిరసనగా జూడవద్దనినీతి.

శంక:—బ్రహ్మవేత్తయైనరైక్వునకు గృహస్థాశ్రమమెందుకు గావలసివచ్చివది.

సమాధానము:—లోకసంగ్రహము నిమిత్తమై, గృహస్థాశ్రమప్రాశస్త్యమును ప్రకటించుటకు. ఎందుచేతనన, మనువు “ యథావాయుంసమాశ్రిత్యసర్వేజీవంతిజంతవః। తథాగృహస్థమాశ్రిత్య వర్తంత ఇతరాశ్రమాః” (వా

యువునాశ్రయించి, సమస్తప్రాణులును జీవించుచందమున, గృహస్థునాశ్రయించి యితరాశ్రమములున్నవి.) అనినుడివియున్నాడు. వైరాగ్యవిహీనులు కూడ సంన్యాసాశ్రమము స్వీకరించినపక్షమున లోకమునకు నష్టముగల్గునని తలంచి, జనులనుగృహస్థాశ్రమమందుత్సాహము నందించుటకు రైక్వుడుకూడగృహస్థాశ్రమము ప్రవేశింపనెంచెను. ఇదిబ్రహ్మచర్యాద్యాశ్రమక్రమమును సంరక్షించుటకు, కాన, నీతని బ్రహ్మజ్ఞానమునకు భంగములేదు.

వాదమునకుఁ, బ్రహ్మజ్ఞానములే దనియే చెప్పుదము. అప్పటికి నీతడు పాసనాదులందు ప్రవీణుడే (spiciatist) యనవలసియుండు, ఏలన, నీతనిపేరు, ఉపాసన ప్రకరణమున వచ్చియున్నది. ఉపనిషత్తులందు పాసనలు విద్యలని పిలువబడుచున్నవి. కాబట్టి, యీతనికి గానాదులున్నవనియు, నందువలన నీతడు బ్రహ్మజ్ఞాని కాడనియు, వాదము కొఱకంగీకరించినప్పటికి నీనివలెనే బ్రహ్మజ్ఞాను లందరును కామోపహతులని యాక్షేపించుట కవకాశ మెంతమాత్రమునులేదు. ఏలన, నుపాసనయన్నను, తత్త్వజ్ఞానమన్నను అర్థమొక్కటియే కాదు.

మఱియు, రైక్వుడు కామోపహతుడందురేని కామోపహతత్వముచేతనే శూద్రుడయినప్పటికి జానశ్రుతికి విద్యోపదేశముచేసి యుండునని గ్రహింపుడు. కామోపహతుడుకాక జ్ఞానియేయందురా, జ్ఞానిగనుకనే, శూద్రునకు వేదవిద్యోపదేశముచేసి యుండడని గ్రహింపుడు. మొదటిపక్షమందు రైక్వుడప్రామాణికుడు కాబట్టి, శూద్రులకు వేదాధికారము సున్న. రెండవపక్షమందు ప్రామాణికుడు కాబట్టి, సున్న.

మఱియు, కవనమందలి నేర్పు (Artistic point of veiw) ను బట్టి, రైక్వజానశ్రుతులకు దారతమ్యమున్నట్లు గోచరింపబడుచున్నది గనుక, రైక్వుడు మిక్కిలి బీదగా వర్ణింప బడుచున్నహేతువుచేత, జానశ్రుతి మిక్కిలి యైశ్వర్యవంతుడయి నక్షత్రియుడే యని యూహింపవలసియున్నది.

శంక:—"తస్యాహ్వముఖముపోద్గృహ్ణన్" (ఆమెముఖము పట్టుకొన్న

వాఁడై)యనుటవలన రైక్వుని కాముకత్వము సూచింపబడుచున్నది.

సమాధానము:—కాదు. ముఖముపట్టుకొనుట యాశయము కాదు. ఈమెద్వారా, విద్యాదానార్హత సూచింపబడుచున్నదని. భాష్యము "ముఖం ద్వారం, విద్యాయా దానే తీర్థ ముపోద్గృహ్ణా జ్ఞానన్నిత్యర్థః"

కాబట్టి జానశ్రుతి శూద్రుఁడు కాఁడనియు,శూద్రాదులకు వేదవిద్యా, ధి కారము లేదనియు సిద్ధాంతము.

—:జాబాలుఁడు—గుణవాదము:—

పూర్వపక్షము:—ఛాందోగ్యోపనిషత్తులోని జాబాలుఁడనునాతఁడు జారజుఁడు. యౌవనమంద నేకులతో వ్యభిచరించి తన్నుగంటినని తల్లిస్పష్టముగా బల్కియున్నది. కాని, నిజముచెప్పినందువలన నీతఁడుబ్రాహ్మణుఁడని గౌతముఁడు నిశ్చయించుకొనెను. కాబట్టి సత్యాదిగుణములనుబట్టియే బ్రాహ్మణాది వర్ణనిర్ధారణము. జన్మనుబట్టికాదు.

సిద్ధాంతము:—ఇదిసరికాదు. ఏలన " బహు " అన్నప్పుడ నేక కాముకులని యర్థముకాదు. బహుతరువాత బురుషపదము ప్రయోగింపబడినదా? కాబట్టి పురుషులని యెట్లనుకొనగలము? పురుషులతో జరించినదనియే యందము. అప్పటికిని, " చరంతీ " యనుపదమునకు " వ్యభిచరంతీ " యని యర్థమెట్లగును ? అతిథిసత్కారాదులను చరించుచున్నదని యనుకొనగూడదా?

చరించుటకు వ్యభిచరించుటయే యర్థమేని, " ధర్మంచర " అనుచోట నర్థమేమి? ధర్మమాచరింపుమనియే కదాయర్థము? ధర్మమువ్యభిచరింపుమన్నచో, నీవ్యాఖ్యానము ధర్మమునుండి వ్యభిచరించును?

అట్లయినచో " బహ్వాహంచరంతీపరిచారిణీ, యౌవనేత్వామలభే " యందలి ' బహు ' కిదేనితో సంబంధమన్నయెడల, ' చరంతీ ' యనుక్రియతో. మిక్కిలి చరించుచున్నదై (Busy) యని యభిప్రాయము. దేనినిచరించుచు? పరిచర్యాజాతమును. ఎవరియొక్క—కాముకుల పరిచర్యనా? కాదు,

అతిథ్యభ్యాగతుల పరిచర్యాజాతమును. ఎక్కడ? భర్తృగృహమందు. భర్తగోత్రమెందుకు దెలియలేదు? పరిచర్యాతత్పరత్వముచేత. కాబట్టి "అతిథ్యభ్యాగతాద్యర్థి కృత్యపరిచర్యాజాతం బహుచరంతీ భర్తృగృహేయతో హాంస్థితా, తేనపరిచరంతీ సతీపరిచరణచిత్తతయా గోత్రాదీన్నాపృచ్ఛం తథాచతత్స్మరణే మనోమమనాసీదితి" (అతిథ్యభ్యాగతుల పరిచర్యాజాతమును మిక్కిలిచరించుచు భర్తృగృహమందుండి యుండుటవలన, పరిచర్యయందే చిత్తములగ్నమై, గోత్రాదుల నడుగనయితి. ఇట్లు, గోత్రాదుల స్మరణమందేనాకు మనస్సులేకపోయెను.) (శాంకరభాష్య నందగిరిటీక)

"ముహుర్నిద్యంరూపం...బహుకృతం" "జహుభాషతే" ఇత్యాదిప్రయోగములున్నవి. పరిచర్యాజాతమని మూలములోలేదే, యని యాక్షేపింతురేమో. లేకపోయినను "పరిచారిణీ" యను దానినుండి యధ్యాహార్యము. "కృషీవలుడనయిన నేనుమిక్కిలి పనిచేయుచున్నవాడనై" అన్నప్పుడు, ఏపనిని? 'కృషీవలుడను' లోనికృషి (వ్యవసాయము) పనియర్థము కదా. అటులనే, యిక్కడను. అసందర్భముగా, మఱియొకటి యధ్యాహార్యమనుటకెట్లు వీలుండును?

"చరంతీ" యనుదానికి గర్తనే యంగీకరింప మందురేమో. అప్పుడు, "వ్యాపృతవతీ" (Having much pressure of work) (పనిలోమునిగియున్నదాననై) యనిగ్రహింపుడు. అప్పుడయినను, ఏపనినన్నప్పుడు, "పరిచారిణీ" పదసందర్భమున, బరిచర్యనేయని గ్రహింపవలసియుండును. ఇకవ్యభిచార మెక్కడనుండి యధ్యాహార్యము? కుమతులకపోలములనుండి కాబోలు!

('చర =to move' అన్నట్లు), సంచరించుట భర్తృగేహమందు కాగూడదా? పరిచర్యావ్యాసంగమున నింటనెల్లప్పుడు సంచరించుచున్నదై (Always on her legs) యను నర్థము సమంజసముకాదా?

ఇప్పుడు పనిష్టదర్థమును భాష్యవ్యాఖ్యానము లందలివచనములతోఁ జే సమన్వయించెదను. ఎట్లనః—(యద్యపితస్యామవస్థాయాం లజ్జయాగోత్రాది నాపాృక్షీ స్తథాపి కాలాంతరేకిమితిపితరం నపృష్టవతీ, ఇత్యాశంక్య —ఆనందగిరి) (ఆయవస్థయందు లజ్జచేతగోత్రాదిక మడుగకుండినప్ప టికి, మఱియొక సమయమందయిననునా తండ్రినెందుకడుగ లేదందురేమో) (తత్రైవతేపితోఁపరతః—శంకరాచార్యులు) (అప్పుడే, నీతండ్రిగతించెను.)గో త్రాదులనడుగు స్థితికివచ్చువరకే, భర్తచనిపోయెను గనుక నడుగవీలులేక పోయెను. ఇప్పుడయినను క్రొత్తగాగాపురమునకు వచ్చినయాడువాండ్రికు, అంగీరస,' మొదలయినవానిని తెలిసికొనప్రయత్నించుట స్వభావముకాదు గదా. గృహమందు మఱియొకరు పాకక్రియాదులందు సహాయముచేయ లేనప్పుడు పనియెక్కుడను సందివ్వదుకదా—గృహస్థునకు బ్రహ్మవిచార మునకు సందులేనట్లు.

(తథాపికిమిత్యన్యమభిజ్ఞంనాపాృక్షీః, ఇత్యాశంక్య—ఆనందగిరి) (ఐనప్పటికి, దెలిసినవానిని మఱియొకని నేలయడుగలేదనిశంకింతురేమో) (అ తఃఅనాథాహం—శంకరాచార్యులు) (అందువలన, అనాథస్త్రీనైననేను) ఎవ్వరినడుగగలను. అని శేషము,

కాబట్టి (ప్రథమంలజ్జయా పితరం ప్రతినప్రశ్నః; పునశ్చతస్యోపర తత్వాత్; పశ్చాత్ నదుఃఖబాహుళ్యాత్ అన్యంప్రతిప్రశ్నః—ఆనందగిరి) (మొదటలజ్జచేత దండ్రినిగూర్చి ప్రశ్నలేదు; పిమ్మట, అతడుచనిపోవుట చేత; ఆపిమ్మట దుఃఖబాహుళ్యముచేత నన్యునిప్రశ్నించలేదు.) ఇప్పుడయి నను భర్తృవియోగముగల పతివ్రతలు దుఃఖసాగరమున మునింగిబాహ్యప్ర పంచమును విస్మరించియే యుందురుకదా. కాబట్టి " సాహమేతన్నవేద " (అట్టిదీనురాలనైవ నేనుదీనినెరుంగను) అనిభాష్యమున నుడువబడినది. వ్యభి చారముచేతగాదు. శ్రీరంగరామానుజాదులందరు నీరీతినేవ్యాఖ్యానము చేసియున్నారు.

తనతండ్రియింటనే పరిచర్యయని భావించుట సమీచీనముగానుండదు. ఏలన, యౌవనే' అనుటవలన నప్పటికి భర్తృగృహము జేరియుండునని స్ఫురించుచున్నది,

భర్తయేలేడందురా, అందుకు బ్రమాణమేమి? భర్తృగృహమునం దే, వ్యభిచరించెనందురా, అందుకు బ్రమాణమేమి? ప్రమాణములేకపోయినను, అట్లుభావింతమందురా. అపసవ్యము భావించుటకు మారుగాసవ్యము నే భావించరాదా? ఊరక, నొక స్త్రీయందు వ్యభిచారదోషమా పాదించుట న్యాయమా?

మఱియు, భర్త జీవించియు, నామెనుతరిమివేసెననుటకుబదులు, భర్త కొద్దికాలములోనే మృతిజెందెనని భావించుట యుచితముగదా. అట్లుపరిత్యజింపబడియే యున్నయెడల, నట్టిసంగతిని కొమరున కెందుకుజెప్పకపోవలెను? సీత చారిత్రమెట్లున్నది? తల్లి చెప్పకపోయినను, లోకులు దోషమును ఘోషింపకుందురా? అన్యాయముగా భర్త తన్నుబరిత్యజించెనని భర్తయందు దోషారోపణమైన నామెచేయకుండునా? కాని, యిట్టిదేమియు జరిగియుండలేదు. ఒకవేళ, బరిత్యజించినను, సంన్యాస స్వీకారమువలననై యుండునేమో. కాబట్టి పరిత్యాగముమాట యసంబద్ధము.

మఱియు, "యౌవనే త్వామలభే" యనునది హేతుగర్భితము. "మాతుః కేవలమేవ యౌవనవనచ్ఛేదే కుఠారావయం" అని భర్తృహరి నుడివినట్లు, పుత్రుడు కల్గినతోడనే యౌవనము నష్టమైనదియే యనవచ్చును; పుత్రుడు పుట్టుట యౌవనమందేకాని, ముదిమి జెందినప్పుడా? కాబట్టి "అలభే, అనిన జాలును; యౌవనే యనుటవలన బునరుక్తిదోషము పట్టును. దానిని పరిహరించుటకు " మిక్కిలి చిన్నతనములోనే నిన్నుగంటిని. అప్పుడు సిగ్గుచేతను లోకజ్ఞానము తగినంత లేకపోవుటచేతను నీగోత్రపరీక్షమాట నాకు స్ఫురించలేదు. కొద్దికాలములోనే, నీతండ్రి గతించెను" అనివ్యాఖ్యానము చేయుట యుక్తము.

మఱియు, "యౌవనే" యనుటవలన గామాంధకారము ద్యోతించుచున్నదందురేని, "అలభే" (సంపాదించితిని) యనుటవలన "నాచిన్నతనమందే, నిన్ను మాయింటికి దీసికొనివచ్చిరి. అప్పటినుండియు నిన్ను పెంచుకొనుచుంటిమి. యథావిధిగా దత్తస్వీకారము మాత్రము జరుగలేదు. ఏలన కొద్దిదినములలోనే నాభర్త గతించెను. కాబట్టి మాగోత్రమునీకు జెల్లదు. నీ జన్మకు గారణభూతులయిన వారిగోత్రమిప్పుడేమో చిన్నతనమునందు దెలిసికొని యుండలేదు" అని యర్థమేమో! 'ఏలన బ్రసవించితిని' అనలేదు. సంపాదించుట యీవిధముగా గూడనై యుండవచ్చు. వ్యభిచారముచేత మాత్రమే, యని యెట్లుచెప్పగలరు? కాబట్టి యిట్టికుకల్పనలు పనికిరావు.

వివాహితయైన చో బతిపేరెందుకు నుడువలేదందురా? పేరుచెప్పు నాచారములేదుగనుక. పతియను శబ్దమయిన నుచ్చరింపక పోవుటకు గారణమేమందురా, దుఃఖావేశముచేతనని సమాధానము.

ప్రశ్న:—గోత్రము తెలియనివాని కుపనయనాదులు చేయబడినవి గదా. తండ్రివర్ణము మాటవిడిచి, జాబాలుని సత్యభాషణమువలన నాతనిబ్రాహ్మణత్వము నిర్ధారింపబడినది. కాబట్టి గుణముచేత వర్ణముకాదా?

ఉత్తరము:—కాదు. ఏలన, గోత్రమునకును వర్ణమునకును భేదమున్నది. గోత్రము తెలియక పోవచ్చును. వర్ణము తెలియదనుటకు వీలులేదు. బ్రాహ్మణులందరు నేకవర్ణము వారయినప్పటికి, నేక గోత్రమువారా? మఱియు, నిచ్చటమీమాంసగోత్రమేమనిగాని, వర్ణమేమనికాదు. గోత్రమెందుకు గావలసివచ్చినదన, నుపనయనము చేయుటకు బూర్వము గోత్రమును దెలిసికొనవలెనని మర్యాదయున్నది. కొడుకు గోత్రమేమని తల్లిని ప్రశ్నించెను. తల్లికి గోత్రము తెలియదు. వర్ణమేమని ప్రశ్నించిన పక్షమున, బ్రాహ్మణవర్ణమని ప్రత్యుత్తరమిచ్చియే యుండును. కాని వర్ణప్రశంసరాలేదు కాబట్టి వర్ణమిట్టిదని యామె నిరూపించి యుండలేదు. కాన, బ్రాహ్మణవర్ణము కాదనుట యనన్వితము.

మఱియు, గౌతముడు గోత్రము తెలియకపోయినను, త్రివర్ణములలో నొకవర్ణమయి యుండునని యూహించెను. త్రైవర్ణికేతరుల కుపనయనాధికారములేదు కాబట్టి, త్రైవర్ణికులలో నొకడని నిశ్చయించుకొని యుపనయనము జేయదొడంగెను. వారిలోను బ్రాహ్మణుడని నిశ్చయించుకొనెను. ఇది విశేషజ్ఞానము. మొదట, గోత్రమీమాంస, అటుపిమ్మట వర్ణమీమాంస.

మఱియు, సత్యభాషణమువలన బ్రాహ్మణత్వము నిర్ధారింపబడెను. కదా. ఈబ్రాహ్మణత్వము శిష్యునకుమాత్రమే సంబంధించునా, లేక, శిష్యుని జనకాదులకును సంబంధించునా? శిష్యుని జనకాదులకు సంబంధించును. ఏలన నీప్రకరణమున మొదటినుండియు గోత్రప్రశంసయే చేయబడుచున్నది. తల్లిని గోత్రమడుగుట మొదలయిన సంగతులేకదా వర్ణింపబడుచున్నవి? గోత్రప్రశంసయున్నమాత్రమున జనకాదుల ప్రసంగమెట్లొందునేని, గోత్రమనగా నర్థమేమి? తనదేహమునకు గారణభూతులయిన పూర్వులనేకదా గోత్రము నిరూపించుచున్నది. కాబట్టి గోత్రప్రసంగము వచ్చినదికాబట్టి శిష్యుని పూర్వులనుగూర్చి విచారింపబడుచున్నదని యంగీకరింపవలెను. శిష్యుని పూర్వులనుగూర్చి విచారింపబడుచున్నదని సమ్మతించినప్పుడు, నిర్ధారితమయిన శిష్యుని వర్ణము పూర్వులకును సంధింపబడుచున్నదని యొప్పుకొనకతీరదు. పుత్రపౌత్రపారంపర్యమున నొకవర్ణమే యన్నప్పుడు, జన్మచేతనే వర్ణమని సిద్ధమగును.

మఱియు, ననుమానమునకు రెండుమార్గములున్నవి. పరోక్షమందున్న ప్రాచీనులవర్ణమును గోత్రనామాదికమువలన దెలిసికొని, యపరోక్షమందున్న శిష్యునివర్ణము ననుమానించుట (infer) యొకమార్గము. అపరోక్షమునందున్న శిష్యునివర్ణమునే విధముగానైన నిర్ధారించుకొని పరోక్షమందున్న పూర్వుల వర్ణము ననుమానించుట రెండవమార్గము. ఈరెండుమార్గములలో రెండవమార్గమును గౌతముడవలంబించెను; ఏలన శిష్యునివర్ణమును మొదటనిర్ణయించెను. శిష్యునివర్ణమయిన బ్రాహ్మణవర్ణమే యాతనిపూర్వులదయి యుండునని యు

భిప్రాయము. జాతివివక్షితము.

ఇక శిష్యుని వర్ణనిర్ధారణమెట్లు చేయబడెనన, సత్యసంభాషణాదికముండుటవలన గ్రోత్రగా బ్రాహ్మణబిరుదంబున కర్హుడగునని కాదు. బ్రాహ్మణబిరుదంబు గల్గియున్నవానికే సత్యభాషణాదికము ప్రాయికంబుగానుండునని, యిచ్చటన్యాయప్రక్రియ. "బ్రాహ్మణేతరులు (ప్రాయికంబుగా) ఋజుమార్గముగలవారు కారు. జాబాలుడు ఋజుమార్గముగలవాడు. కాబట్టి (ప్రాయికంబుగా) బ్రాహ్మణేతరుడు కాడు. అనగా బ్రాహ్మణుడే" (Syllogism) కాబట్టియే శ్రీశాంకరభాష్యమున (నైతత్ వచః అబ్రాహ్మణః విశేషేణవక్తుమర్హతి, ఆర్జవార్థసంయుక్తం। ఋజవోహి బ్రాహ్మణాః,నఇతరే,స్వభావతః। యస్మాత్ నసత్యాత్ బ్రాహ్మణజాతిధర్మాత్ అగాః=నాపేతవానసి । అతః బ్రాహ్మణంత్వాం ఉపనేష్యే।) అని స్పష్టముగా వ్రాయబడినది. ఇందలి ' బ్రాహ్మణజాతి ధర్మాత్ ' అను దానిని గమనింపుడు.

బ్రాహ్మణులకు జన్మించినవారికి ప్రాయికంబుగా సత్యాదిగుణంబులుండుననియు, నితరవర్ణజుల కంతగానుండుట లేదనియు, నందువలన జాబాలుడు సత్యగుణముజూపియున్నాడు కాబట్టి బ్రాహ్మణులకే జన్మించియుండుననియు గౌతముడాలోచించెనని స్పష్టమగుచున్నదికదా?

గౌతమవాక్యములను గుణపరముగా నన్వయింపగూడదాయని శంకింతురేమో. కూడదు. ఏలన, నప్పుడున్మత్తప్రలాపము సిద్ధమగును. ఎట్లన, నబ్రాహ్మణుడు (=సత్యాదివిహీనుడు) సత్యాదిసహితుడు కాజాలడు, అనియర్థమగును। మఱియు, ' నబ్రాహ్మణుడు (=బ్రాహ్మణనామ విహీనుడు) సత్యాదిసహితుడు కాడు. నీవుసత్యాదిసహితుడవు. కాబట్టి యబ్రాహ్మణుడవు (=బ్రాహ్మణనామ విహీనుడవు) కాజాలవు.' మంచిది. కష్టపడి బ్రాహ్మణనామమును జాబాలునకు గౌతముడొకను గొనెననుకొందము. దానలాభమేమి? సత్యాదిగుణసాహిత్యమే వేదవిద్యాధికార కారణమైన పక్షమున,

సత్యాదిగుణపరామర్శచేత నే విద్యోపదే శోద్యుక్తుడై యుండవలసి యుండుగదా, బ్రాహ్మణనామ గ్రహణమున కెక్కడ నవకాశముండును? కష్టపడి, బ్రాహ్మణనామ సహితుడను సిద్ధాంతమును దీయనేల? కాని, తీసెను. కాబట్టి సత్యాదిగుణసాహిత్యమే వేదవిద్యోపదేశార్హత నొసంగజాలదని యెంచుంగవలెను. త్రైవర్ణికజాతియే యొసంగును.

శంక:—గోత్రముతో బనిలేదు. గుణము వర్ణము నిర్ధారించును.

సమాధానము:—గౌతముడు గోత్రమెందుకడిగెను?

పూర్వపక్షము:—బ్రాహ్మణపదగ్రహణమువలన క్షత్రియాదుల కధికారము లేదని తేలుచున్నది.

సిద్ధాంతము:—కాదు. ఏలన నిచ్చట బ్రాహ్మణపదము త్రైవర్ణికోపలక్షణము. ఈవిషయమునకు స్మృతి ప్రమాణములున్నవి. జాబాలుని బ్రాహ్మణుడని నిర్ధారించుట 'ఓహో, పానార్థము గంగాప్రవాహమే లభ్యమయినది!' అన్నట్లున్నది. వేదవిద్యకు క్షత్రియ వైశ్యులయిన, జాలును; ఇక బ్రాహ్మణుడే యయినప్పుడు, చెప్పవలెనా యని యాశయము. కాన, క్షత్రియ వైశ్యులకు నధికారమున్నది. (అధ్యాపన మొదలయిన వాని యందులేదు)

శంక:—అందఱు బ్రాహ్మణవర్ణజులును ఋజుమార్గమున బ్రవర్తించువారనుటకు వీలులేదు. మఱియు, క్షత్రియాదులకు నది సంభవము కావచ్చును. కాబట్టి సత్యమును భాషించెను గనుక బ్రాహ్మణవంశజుడను సిద్ధాంతము తప్పుకాదా?

సమాధానము:—ఇది యాకాలపుమాట. సౌజన్యమిప్పటికంటె నాకాలమందు బ్రాహ్మణుల కెక్కువగా నుండియుండును. మఱియు, సామాన్య మనుష్యులకిట్టి యనుమానము (Iuferncee) ఒకప్పుడు తప్పినను, ఆర్షజ్ఞానముగల గౌతమాదులకు తప్పియుండదు. మన విషయములో నొక సిద్ధాంతమును సాధించలేని లింగములు ఆర్షజ్ఞానముగల గౌతమాదులకును సహాయ

భూతములు కావని నుడువుట యుక్తముగాదు.

కాబట్టి జాబాలుడు జారజుడుకాడు. గుణమునుబట్టివర్ణముకాదు.

పూర్వపక్షము:—ఒకకుటుంబమందే యొకరు పింఛవిసరుచుండి నట్లును, మఱికొందరు మఱికొన్నివృత్తులను ప్రత్యేకము ప్రత్యేకమవలంబించి యున్నట్లును వేదమునందొకచోట వర్ణింపబడుచున్నది. కాబట్టి వృత్తిభేదముచే జాతిభేదమని యంగీకరింపవలెను.

సిద్ధాంతము:—కాదు. ఏలన నవిప్రత్యేకము జీవనోపాధికయిన వృత్తులుకావు. క్రతుసమయమున వలయుసామగ్రిని చేర్చుటయే యిందువర్ణింపబడుచున్నది. పురోడాశము మొదలయినవి చేయుటను చూచినచో, నిట్టి భ్రాంతికి మనప్రతిపక్షులులో బడియుండరు. మఱియు, వృత్తులవలన వర్ణములునచ్చినవని యీసందర్భమున నెచ్చటను జెప్పబడుట లేదుకదా. కాబట్టి వృత్తులవలన వర్ణభేదమనివేదాభిప్రాయమెట్లు కాగలదు. మఱియు, నీకాలమునందు మాత్రమొక కుటుంబమందే కొందరటుకులు దంపుటమొదలయినపనులు చేయువారులేరా? వారందరున్ను వర్ణములవారా? వేదమందలి యుదాహృతకథయందు మాత్రమేమిమివైలక్షణ్యమున్నది? కానవేదము ప్రతిపక్షులకెంతమాత్రము నవకాశమివ్వదు.

నవనాగరికులు మాటాడినచో వేదమునందున్నదాయని యాక్షేపింతురు. ఏమియాస్తిక్యము! వేదమునందు జెప్పబడిన కర్మకలాపంబున నుష్ఠించుటకు పీరిష్టపడుదురా? ఈమాయవేషములు చాలును-

—:ఐకకంఠ్యము:—

వైశేషికాది దర్శనములన్నియు నైకకంఠ్యముగా వర్ణవ్యవస్థ నంగీకరించుచున్నవి. ఏలన శ్రీప్రశస్తపాదభాష్యమున (ధర్మః...వర్ణాశ్రమిణాం ప్రతిని యతసాధననిమిత్తః...బ్రాహ్మణక్షత్రియ వైశ్యానామిజ్యాధ్యయనదానాని, బ్రాహ్మణస్యవిశిష్టాని ప్రతిగ్రహాధ్యాపన యాజనాని, స్వవర్ణవిహితాశ్చ సంస్కారాః...) అని గుణగ్రంథ మందున్నది. ఇదివైశేషికదర్శనము.

తర్క-సంగ్రహము (వాక్యంద్వివిధం। వైదికంలౌకికంచ। వైదికమీశ్వరోక్తత్వాత్సర్వమేవ ప్రమాణం—52) తర్క-సంగ్రహదీపిక .:(మన్వాదిస్మృతీనామాచారాణాంచ వేదమూలకతయాప్రామాణ్యం) దీనినిబట్టి శ్రుతులకును మనుస్మృతి మొదలయినవానికి ప్రామాణ్యము న్యాయదర్శన మంగీకరించినట్లు స్పష్టమేకదా. శ్రుతిస్మృతులందు వర్ణాశ్రమధర్మములు విహితములు. కాబట్టి న్యాయదర్శనము వర్ణాశ్రమములను సమ్మతించుచున్నదని సిద్ధాంతము. కాబట్టియే తర్క-కౌముదియందు (విహితక్రియాసాధ్యోధర్మః, నిషిద్ధక్రియాసాధ్యః అధర్మః) అనియున్నది.

పూర్వమీమాంసాధికరణమాల "వైదికైః స్మర్యమాణత్వాత్ద్దైసంభావ్యావేదమూలతా। విప్రకీర్ణార్థసంక్షేపాత్సార్థత్వా దస్తిమానతా॥) (విమతాస్మృతిర్వేదమూలా, వైదికమన్వాది ప్రణీతస్మృతిత్వాత్...తస్మాదియంస్మృతిర్ధర్మే ప్రమాణం—విస్తరము) (+ అ 1. పా 3. సూ 1, 2)మన్వాదిస్మృతులు వేదమూలకములు కావనుటనిర్మూలము.

మఱియు, వృత్తిచేతనే వర్ణమేని, రాజ్యముసంపాదించిన బ్రాహ్మణపుత్రుని క్షత్రియుడనవలసి యుండును; క్షత్రియుడుగనుక రాజసూయమున కధికారియనవలసి యుండును. కాని యధికారములేదని పూర్వమీమాంసనిర్ణయించి యున్నది. క్షత్రియపుత్రునకు మాత్రమే యధికారమున్నదని నిష్కర్షించిచెప్పుచున్నది. కాబట్టి వృత్తిచేతవర్ణము కాదు.

బ్రాహ్మణులకు మాత్రమే ఆర్త్విజ్యాధికారమనియు, సత్రయాగమందధికారమనియు, శూద్రునకు యాగాధికారమేలేదనియు నీమొదలయిన సంగతులధికరణములందు ప్రత్యేకము నిర్ధారితములు.

ఇకసాంఖ్యతత్త్వకౌముదియందు (తచ్చస్వతః ప్రమాణం, అపౌరుషేయవేదవాక్య జనితత్వేనసకలదోషా శంకావినిర్ముక్తేత్యుక్తంభవతి. ఏవంవేదమూలస్మృతీతి హాసపురాణవాక్య జనితమపిజ్ఞానం యుక్తంభవతి) అనియున్నది. ఇతిహాసపురాణాదులకుగూడ ప్రామాణ్యమంగీకరింప బడుచున్నది

వేదమూలకములుగనుక.

ఇక పాతంజలదర్శనమున (ప్రత్యక్షానుమానాగమాః ప్రమాణాని) అనియున్నది. వ్యాసభాష్యమున పురాణములనుండి వచనములు ప్రమాణముగా ప్రదర్శింపబడుచునే యున్నవి.

ఇక వేదాంతదర్శనమున నపశూద్రాధికరణమున శంకరరామానుజమధ్వాదులందరు నైకకంఠ్యముగా సమర్థించియే యున్నారు. మఱియు, స్మృతిప్రామాణ్యము బ్రహ్మసూత్రములే శిరసావహించుచున్నవి.

మఱియు, భక్తిదర్శనమున (లోకవేదేషు తదనుకూలాచరణం తద్విరోధిషూదాసీనతా—సూత్రము 11) (భవన్నిశ్చయ దార్ఢ్యాదూర్ధ్వం శాస్త్రరక్షణం—నారదభక్తిసూత్రములు—12) భక్తిదృఢపడేవరకు శ్రుతిస్మృతిమర్యాదల నతిక్రమించగూడదని తాత్పర్యము. భగవద్గీతలు నిట్లేచెప్పుచున్నవి.

భగవద్గీతలు బ్రహ్మసూత్రములను శిరసావహించుచున్నవి. ఏలన "బ్రహ్మసూత్రపదైశ్చైవ" (అ 13.శ్లో 4)అనినుడువుచున్నవి. అటులనే "ఛందోభిః" అనుటవలనవేదమును.

వేదముమనువు వాక్యములకు ప్రామాణ్యమొప్పుకొనుచున్నదని శంకరాచార్యులే శారీరకభాష్యమున నుడివియున్నారుకదా. (భవతిచఅన్యామనోః మాహాత్మ్యం ప్రఖ్యాపయన్తీశ్రుతిః—" యద్వైకించమనురవదత్ తద్భేషజం "—తైత్తిరీయసంహిత) (అ 2. పా 1. సూ 1)

మఱియు, నితరస్మృతికారు లనేకులు మనుస్మృతిని గౌరవించుచునేయున్నారు.

మఱియు, తత్త్వమసిమహావాక్య మేయుపనిషత్తునందు జంద్రబింబంబు భాతివెలుంగుచున్నదో, అట్టిఛాందోగ్యోపనిషత్తునందు (ఇతిహాసపురాణంపంచమం 'వేదం') అనిభారతము పంచమవేదముగా బరిగణింపబడుచున్నదికదా. ఇందుకుభాష్యము "...వేదశబ్దస్య ప్రకృతత్వాత్, ఇ.

తిహాసపురాణం పంచమంవేదం. వేదానాం=భారత పంచమూనాం...”
(అ 7. ఖండము 1)

అంతేకాదు. ఈయుపనిషత్తే (తద్యఇహరమణీయ చరణాఅభ్యాశో హాయత్తేరమణీయాం యోనిమాపద్యేర న్బ్రాహ్మణయోనింవా, క్షత్రియయోనింవా, వైశ్యయోనింవా, అధయఇహకపూయచరణా అభ్యాశోహాయత్తేకపూయాం యోనిమాపద్యేరన్ శ్వయోనింవా, సూకరయోనింవా, చండాలయోనింవా) (ఈజన్మమునందు పుణ్యాచరణగలవారు శీఘ్రమేరమణీయయోనియందుజన్మింతురు—బ్రాహ్మణయోనిగాని, క్షత్రియయోనిగాని, వైశ్యయోనిగాని, ఈజన్మమునందు దుష్టాచరణగలవారు జుగుప్సితయోనిని పొందుదురు—శ్వయోనిగాని, సూకరయోనిగాని, చండాలయోనిగాని.—అ 5. 10. 7) ఈజన్మమునందలి గుణములచేతనే, యీజన్మమునందే బ్రాహ్మణాది వర్ణములు కల్గునన్నపక్షమున, బ్రాహ్మణాదియోనులందు జన్మింతురు అనునీయుపనిషద్వాక్యమున కవకాశముండనేరదు కదా. చదువరు లీవిషయమును బాగుగావిమర్శింతురుగాక. ఉపనిషద్వాక్యములను స్మృతివాక్యములను త్రోసివేయునట్లు త్రోసివేయుటకు శక్యముగాదు. ఈప్రమాణమొక్కటియే నాపక్షమునకు జాలును! మఱియు, జండాలు రెచ్చటినుండి వచ్చిరనుశంకకును, ఈవచనమేసమాధానము.

మఱియు, జాబాలోపనిషత్తునందు “ అయజ్ఞోపవీతీకథం బ్రాహ్మణః ” (జన్నిదములేని వాడెట్లుబ్రాహ్మణుడు?) అనియున్నది. కర్మమార్గమునందున్న బ్రాహ్మణాదులకుయజ్ఞోపవీతాదులుండవలెననియు,సంన్యాసికక్కరలేదనియు భావము. జన్నిదములు తీసినమొద్దులు బ్రహ్మవేత్తలా?

ఒకపురాణమును మఱియొకపురాణము స్తుతించుచున్నది. కాబట్టియే పురాణములలో వర్ణపద్ధతి ప్రతిపాదింపబడినను, తదితరపురాణములును ఆ సిద్ధాంతమును శిరసావహించుచున్నవనియే గ్రహింపవలసియున్నది.

ఇక బాణినిదర్శనము మాటయేమనగా, నదివర్ణపద్ధతి నంగీకరించుచు

న్నది- ఏలనవ్యాకరణము వేదాంగము; దాని ప్రధానోద్దేశము వేదార్థగ్రహణమునందు సహాయభూతమగుటయే. కాబట్టి వేదప్రామాణ్యము నంగీకరించుచున్నదిగాన వేదోదితవర్ణవ్యవస్థ నంగీకరించుచున్నదనియే తేలుచున్నది. ఇంతయేల, వామాచారపరములుగాని సమస్తేతర దర్శనములును వేదప్రామాణ్యము నంగీకరించుచు నే యున్నవి. (బౌద్ధాదిమతములు వేదబాహ్యములు. కాని, జైనులందొక విధముగా వర్ణభేదమున్నది.)

స్మృతులు వేదమూలకములని పూర్వమీమాంస మొదలయిన దర్శనముల మూలమునజూపియే యున్నానుకదా. ఉత్సన్నములయిన వేదభాగముల యభిప్రాయములు మన్వాదిస్మృతులందు సంగ్రథితములు. అటులనే యుపలభ్యమాన వేదభాగములందలి యర్థములు స్మృతిరూపముగా వ్యాఖ్యాతములు. గౌతమాదిస్మృతులన్నియు నేకగ్రీవముగా వర్ణవ్యవస్థ నంగీకరించుచున్నవని ప్రమాణముల బ్రదర్శింప నగత్యములేదు. శ్రుతిస్మృతులకు సంబంధమును వ్యక్తీకరించు నొకవచనమును మాత్రముదాహరించి గ్రంథవిస్తరభయముచే విరమించెదను. రఘువంశమహాకావ్యమున మహాకవికాళిదాసు " మార్గంమనుష్యేశ్వర ధర్మపత్నీశ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్ " (యథా స్మృతిః శ్రుతిక్షుణ్ణమే వార్థమనుసరతి తథాసాపిగోఖురక్షుణ్ణమేవ మార్గమనుససార, ఇత్యర్థః—శ్రీమల్లినాథకృతవ్యాఖ్య— స 2. శ్లో 2) (స్మృతి శ్రుతిప్రోక్తిన మార్గమేయనుసరించు చందమున రాజుభార్యయు గోవుడెక్కలక్రింద నల్గినమార్గమునే యనుసరించెను.

మఱియు, బురాణాదిస్మృతులు ప్రతిపక్షమునంగీకరించినట్లు కొన్నిచోట్లనున్నదందురేమో, ఉన్నదన్నను, వేదవిరుద్ధముగాన, దత్సిద్ధాంతము పరిత్యాజ్యము.

పూర్వపక్షము:—పురాణాదులందు బరాశరాదులు శూద్రాదిస్త్రీల వలన వ్యాసాదులగనిరని నుడువబడుచున్నది. కాన జాతిభేదముబుషిమతముకాదు,

సిద్ధాంతము:—అనుష్ఠితంతుయద్దేవైర్మునిభిర్య దనుష్ఠితం। నానుష్ఠే యంమనుష్యైస్తదుక్తం కర్మసమాచరేత్ ” (దేవతలచే నెద్దియనుష్ఠింపబడె నో, మునులచే నెద్దియనుష్ఠింపబడెనో, అదిమష్యులచే ననుష్ఠింపబడ నర్హము కాదు. వారుబోధించిన ధర్మములనే యాచరింపవలెను.) బోధాయనాది స్మృతికారులిట్టి యభిప్రాయము గల్గియున్నారు- తైత్తిరీయోపని షద్దీపిక లో శ్రీవిద్యారణ్యులు ‘ పరశురాముడు తండ్రియాజ్ఞ శిరసావహించెను, తల్లినిచంపెను. వీనిలోమంచియైనపితృవాక్యపరిపాలనము మనమవలంబించి,చె డ్డయైన మాతృహత్యజేయుటమానవలెను’ అనిలిఖించియున్నారు. మఱియు బురాణములలోని కథాంశములన్నియు నిజముగాజరిగినవికావు. కొన్నిమాత్ర మేయట్టివి; మఱికొన్ని నీతినిబోధించుటకు గల్పింపబడినవి. కాని, యన్నిటి యుద్దేశమును నీతినిబోధించుటయే. ఎట్లన బరాశరాదులు నిమేషమాత్రము మ యిమరచి యుండుటచేత గామాదులకులోనైరి, కాబట్టి మనమునుజాగ్రత్తవ హించవలెను—అనినీతి. మఱియు, గుంభసంభవాదికథ లూర్ధ్వరేతస్కుల యమోఘవీర్యవత్త్వము బ్రకటించుటకు.

కాబట్టి వివిధప్రమాణము లైకకంఠ్యముతో వర్ణమొప్పుచున్నవ ని సిద్ధాంతము.

—:జాతిసామరస్యము:—

పూర్వపక్షము:—శూద్రాదులకు వేదాధికారము నిషేధింపబడుచు న్నది కాబట్టివారికి దరణోపాయములేదు. బ్రాహ్మణాదులుమాత్రమే యు ట్టిగట్టుకొనిస్వర్గమునకు బోవువారు,కాబట్టిశూద్రాదులు శీఘ్రమేహిందూ మతమును విసర్జించుటమంచిది.

సిద్ధాంతము:—కాదు. ఏలన, వేదాధికారములేకపోయినను, ఇతిహా సపురాణాదులందధికారము లేకపోలేదు, శ్రీమచ్ఛంకరాచార్యులు అపశూ ద్రాధికరణమునందు వ్రిసివ్రిసితుడకేమని సిద్ధాంతీకరించెనోచూడుడు (“శ్రావయేచ్చతురోవర్ణాన్” ఇతిచేతిహాసపురాణాధిగమేచాతుర్వర్ణ్యస్యా

ధికారస్మరణాత్ । వేదపూర్వకస్తు నాస్త్యధికారః, శూద్రాణామితిస్థితం) వేదమంత్రములతో మాత్రమధికారము లేదు. మహాభారతాదులందు వేదార్థములు సులభశైలిని ప్రతిపాదింపబడుచున్నవి. వ్యాకరణాది షడంగములతోగాని యొకపట్టికయయినను గ్రహించుటకు శక్యముగాని వేదారణ్యము బ్రవేశించి క్లేశము జెందుటకంటె, సమస్తధర్మములను కరతలామలకముగా జేయుచున్న భారతాది గ్రంథములతో త్రైవర్ణికేతరులు సంతోషించి తరించుట శ్రేయస్కరము కాదా ? వేదాధికారము లేదని విచారించుటయే కాని వేదాధ్యయనాది క్లేశము లెట్టివో యొకింతయు నాలోచింపనివారు కొందఱున్నారు. అట్టియాలోచన గల్గినచో, దమకు వేదము లేదని దుఃఖింపరు ; వేదాధికారము నిషేధించిరని బ్రాహ్మణులను నిందింపరు. వేదమహార్ణవము నతికష్టముతో మథించి ధర్మామృతమును పురాణభాండములందు నింపి యొసంగిన వ్యాసాది బ్రాహ్మణోత్తములకు గృతజ్ఞులౌటకు మారుగా గృతఘ్నులగుట యెంతయు శోచనీయము.

అష్టాదశమహాపురాణములు నష్టాదశోపపురాణములును భారతరామాయణప్రభృతి గ్రంథములు నజ్ఞానధ్వాంతవిధ్వంసనద్యుమణి సరణిని భారతవర్షంబున బరిఢవిల్లుచున్నది. అభ్యుదయనిశ్శ్రేయసవాంఛగల శ్రద్ధాయుక్తులకు బురాణోక్తపద్ధతులు ఫలసాధకములగుట సందిగ్ధముగాదు. సూతవిదురాది పురుషధౌరేయులు స్వారాజ్యసౌధాగ్రములనుండి సంసారతరణోపాయమును లోకమునకంతకును ప్రదర్శించుటలేదా ?

శంక:—వేదమంత్రములు శూద్రులకేల నష్టము చేయును ?

సమాధానము:—శూద్రోపాధియందుకు దగినస్థితిలో లేదు కాబట్టి, వీణయొక్క తంతువులలో నొక్కొక్క తంతువున కొక్కొక్క స్వరముగల్పింప శక్తియున్నది. అనుదాత్తస్వరమునకు శక్తిగల తంతువుచే నుదాత్తస్వర ముత్పాదింప యత్నించినపక్షమున, శీఘ్రముగానే వీణవితంతువగును ! అట్టులనే, త్రైవర్ణికోపాధి శక్యములయిన వైదికస్వరములు, త్రైవర్ణికవ్యతి

రిక్తోపాధి సాధ్యములుకాకపోవుటయే కాదు; తదభివృద్ధికి నష్టముగూడ నొదవించును. మరియు, బ్రాహ్మణాదులయినను, వేదమంత్రముల విషయమున జాగరూకులై యుండవలసియున్నది. ఏలన "మంత్రోహీనః స్వరతోవర్ణతోవా మిథ్యాప్రయుక్తోనతమర్థమాహ । సవాగ్వజ్రో యజమానంహినస్తియథేంద్రశత్రుః స్వరతోపరాధాత్" (పాణినిశిక్ష) ఇందలి 'వాగ్వజ్రః' అనునది చూడుడు. వాక్కు వజ్రాయుధమువలె జంపునట! కాబట్టి శూద్రాదులు వేదమంత్రములు లేవనిదుఃఖింప నవసరములేదు.

శంక:—"వేదానువచనేనయజ్ఞేన దానేనవివిదిషంతి" అని యాత్మను దెలిసికొనుట కుపాయములు శ్రుతి దెల్పుచున్నదికదా. వీనిలో వేదమునందును యజ్ఞమునందును శూద్రునకధికారము లేదనిసిద్ధాంతీకరించియున్నావు. ఇక శూద్రు లెట్లాత్మ దెలిసికొనగలరు ?

సమాధానము:—"తస్యవేదానువచనాగ్నిహోత్రాద్యసంభవేపి, కంఠోక్తసర్వవర్ణాధికార శ్రీపంచాక్షరమంత్ర రాజవిద్యాది జపపాపక్షయహేతుతపోదానపాకయజ్ఞాది సంభవాత్. 'వేదానువచనేన యజ్ఞేనదానేన' ఇత్యాదిపృథక్కారకవి భక్తిశ్రుతేః విదురాదీనాం విద్యార్థజపదానాది మాత్రానుష్ఠానానుమతేశ్చ వేదానువచనాది సముచ్చయా నపేక్షణాత్।" (శూద్రునకు వేదానువచనాదులు లేకపోయినప్పటికి, సర్వవర్ణములవారికి నధికారము వేనియందున్నదని కంఠోక్తిగా శాస్త్రమునందు జెప్పబడుచున్నదో, అట్టి శ్రీపంచాక్షరమంత్రాదులను జపించుట, పాపక్షయహేతుభూతంబులయిన తపోదానభగవన్నామకీర్తన తీర్థస్నానాదులను నిర్వర్తించుట మొదలయిన క్రియలు శూద్రులకు నుండవచ్చునుకాబట్టి, శూద్రునకును జ్ఞానము నిమిత్తమై కర్మాధికారమున్నది. మఱియు, 'వేదానువచనముచేతను, యజ్ఞముచేతను, దానముచేతను' అని ప్రత్యేకించి ప్రత్యేకించి వచింపబడుచున్నది కాబట్టియు, విదురాదులకు జ్ఞానార్థము జపదానాది మాత్రానుష్ఠానము చాలునని సమ్మతింపబడుచున్నది కాబట్టియు, జపదానాదులతో వేదానువచనాదులుకూడ నవ

శ్యముగానుండ నక్కఱలేదు. వేదానువచన మెట్లువిద్యాసాధనమో, దానము నట్లే. తీర్థస్నానాదులునట్లే జ్ఞానసాధనములని తాత్పర్యము) అనియద్వైత విద్యాధురంధరులయిన శ్రీమదప్పయ దీక్షితులువిరచించిన సిద్ధాంతలేశ సంగ్రహమున లిఖింపబడినది.

శంక:—“ నశూద్రాయమతించద్యాత్ ” శూద్రునకు జ్ఞానమునివ్వ గూడదు) అని స్మృతిచెప్పుచున్నది కదా. శూద్రులెట్లుతరించగలరు?

సమాధానము:—భయపడవద్దు! భయపడవద్దు! (నభేతవ్యం! నభేతవ్యం!) ఇక్కడ, జ్ఞానమనగా శ్రుత్యుక్తయజ్ఞాది సంబంధమయిన జ్ఞానము. ఇట్టివిద్య త్రైవర్ణికేతరుల కవసరములేదు కాబట్టి చెప్పనవసరములేదు. వారికవసరమయిన జ్ఞానము పురాణాదుల మూలమున నొసంగబడుచునే యున్నది. లేదనుట ప్రత్యక్షవిరుద్ధము. జ్ఞానమొసంగబడుట లేదందురేని, శూద్రాదులకు సత్యశౌచాదులుండవలెననియు, శ్రాద్ధాదులు యథోక్తముగా నిర్వర్తింపవలెననియు జెప్పుస్మృతివాక్యములనెట్లు సమర్థించగలరు? శూద్రాదులకు ధర్మోపదేశము జేయగూడదన్నపక్షమున, స్వవర్ణధర్మములయినను తెలిసికొను నవకాశముండదుకాబట్టి, శాస్త్రవిహితధర్మముల నుష్ఠించుటకు వీలులేకపోవును. వీలులేకపోవుటచేత, తద్ధర్మవిభాజక వచనములకు వైయర్థ్యము ప్రాప్తించును. కాబట్టి శ్రీమదప్పయ దీక్షితులిట్లానతిచ్చి యున్నారు (‘ నశూద్రాయమతింపత్యాత్ ’ ఇతిస్మృతేశ్చ తదనుష్ఠానానుపయోగిఅగ్నిహోత్రాది కర్మజ్ఞానదాన నిషేధపరత్వాత్। అన్యథాతస్యస్వవర్ణధర్మస్యాపి అవగత్యుపాయాసంభవేన ‘ శూద్రః చతుర్థోవర్ణః... ఇత్యాదితద్ధర్మవిభాజకవచనానా మనుష్ఠానలక్షణాప్రామాణ్యాపత్తేః।) అటులనే, శ్రీదీక్షితులు (తస్యవేదాంతశ్రవణాధి కారాభావేపి, భగవత్పాదైః...అపశూద్రాధికరణోప సంహారభాష్యే,బ్రహ్మైక్యపర పురాణాది శ్రవణేవిద్యాసాధనే అధికారస్య దర్శితత్వాత్) (శూద్రునకు వేదాంత శ్రవణాధికారము లేక పోయినను విద్యాసాధనంబగు బ్రహ్మైక్య బోధక

పురాణాదిశ్రవణమం దధికారమున్నదని, యపశూద్రాధి కరణముయొక్క తుదిభాష్యమునందు శంకరభగవత్పాదులచే జూపబడుచున్నది) (సిద్ధాంతలేశసంగ్రహ—తృతీయపరిచ్ఛేదము) అనిస్పష్టముగా వ్రాసియున్నారు. వేదాంతాధికారము లేదనినతోడనే భయపడవద్దు. ఏలన, నుపనిషత్తులు వేదాంతములనబడును; అవియు వైదికమంత్రములతో గూడినవేదభాగములే కాబట్టి, వేదమునిషేధింప బడినప్పుడవియు నిషేధింపబడుచున్నవి. జ్ఞానమునందే, యధికారములేదని కాదు. పురాణాదిగతజ్ఞానము నందధికారమున్నదని శ్రీదీక్షితులవచనము వల్లనేవ్యక్తమగుచున్నది. ఉపనిషత్తులందలి రహస్యములన్నియు గ్రోడీకరింపబడి, శ్లోకరూపకముగా భాగవతాదిపురాణములందు బ్రకటింపబడుచున్నవి. దశమస్కంధములోని యొక్క శ్లోకముపదియు పనిషత్తులతో దుల్యము.

మఱియు, బూర్వపుణ్యవశమున శూద్రాదుల కెవ్వరికయిన జ్ఞానసంపాదన మందభినివేశము గల్గినపక్షమున, జ్ఞానోపదేశము చేయుసద్గురువులెప్పుడును సిద్ధముగానే యున్నారు. జ్ఞానసంపాదనమునకు నరిషడ్వర్గమాటంకపెట్టునేమోకాని శాస్త్రమెంతమాత్రము నడ్డమురాజాలదు. కాబట్టియే శంకరాచార్యులిట్లు నుడివియున్నారు (యేషాంపునః పూర్వకృతసంస్కారవశాత్ విదురధర్మవ్యాధ ప్రభృతీనాం జ్ఞానోత్పత్తిః, తేషాంనశక్యతే ఫలప్రాప్తిః ప్రతిషేద్ధుం, జ్ఞానస్యైకాంతిక ఫలత్వాత్) (పూర్వజన్మసుకృతసంస్కారమువలన, నేవిదురధర్మ వ్యాధాదులకు జ్ఞానోత్పత్తి సంభవించెనో, అట్టివారికి ఫలప్రాప్తిలేదనుటకు శక్యముగాదు; ఏలన జ్ఞానమున్నపక్షమున, దత్ఫలముండితీరును—శారీరకభాష్యము)

శంక:—శూద్రాదుల కుపనయనాద్యభావము వలన బ్రత్యవాయములేదా?

సమాధానము:—"నశూద్రేపాతకంకించిత్..." పాపములేదు.

ఇకనొకరహస్యము. ఏదియన, శూద్రాదులకు పనిషదధికారమెట్లులే

దో, బ్రాహ్మణాదులకును బాహుళ్యముగా నధికారములేదు. ఇహాముత్రార్థ ఫలభోగవిరాగాది సాధనచతుష్టయ సంపన్నులకుమాత్రమే బ్రహ్మజిజ్ఞాసార్హత. పరమహంస సంన్యాసులకే బ్రహ్మవిద్యయందు ముఖ్యాధికారమని శాస్త్రమునిర్ణయించుచున్నది. కాబట్టి బ్రాహ్మణాదులు వేదాధికారమున్నదని విఱ్ఱవీగనక్కఱలేదు. త్రైవర్ణికేతరులు తమకులేదని దుఃఖింపనవసరములేదు. ఏలన బ్రహ్మవిద్యాధికార విషయమున, నొకరినొకరాక్షేపించుకొనననవసరములేదు—వీరికినధికారముసున్న, వారికినిసున్నయే! ఇక బ్రాహ్మణపక్షపాతమెక్కడ?

మఱియు, వేదమునందుశూద్రాదుల కధికారము లేకపోయినప్పటికి భక్తిమార్గమునందు లేదనియెవ్వరునుచెప్పసాహింపరు. ఏలననారదభక్తిసూత్రములందు“ నాస్తితేషుజాతివిద్యారూపకుల ధనక్రియాది భేదః-72” (భక్తులందు జాతివిద్యాదిభేదములేదు.) కర్మకాండ జ్ఞానకాండలకు జాతివిద్యాదినియము లున్నవి భక్తిమార్గమునకందఱు నధికారులే“ సాతుకర్మజ్ఞానయోగేభ్యోప్యధికతరా - 25 -)“పత్రంపుష్పం-”(నకేవలంమద్భక్తానామనావృత్తిలక్షణమన న్తఫలం సుఖారాధనశ్చాహం - శాంకరగీతాభాష్యం- అ 9. శ్లో 26) కర్మమార్గమందువలె వ్యయప్రయాసములక్కఱలేదు. జ్ఞానమార్గమందువలె మొదటినుండియు సర్వసంగపరిత్యాగ మక్కఱలేదు. “క్లేశోధికతరః” (అ 12. శ్లో 5) “మయ్యావేశ్య...యుక్తతమాఃమతాః” (అ 12. శ్లో 2) ‘మన్మనాభవ...” (ఏవంభగవతః సత్యప్రతిజ్ఞత్వంబుధ్వా, భగవద్భక్తేరవశ్యం భావిమోక్షఫలమవధార్య, భగవచ్ఛరణైక పరాయణోభవేదితివాక్యార్థః—భాష్యము-అ 18. శ్లో 65) ఇట్లుభగవంతుని ప్రతిజ్ఞసత్యమనినమ్మి, భగవద్భక్తికి దప్పకమోక్షము ఫలమగుసని నిశ్చయించుకొని, భగవచ్ఛరణైక పరాయణుండుకావలెను, అనివాక్యార్థము) చూచితిరా, జ్ఞానియైన శంకరాచార్యుడుకూడ నేమనుచున్నాడో ? “నమేభక్తః ప్రణశ్యతి” అనిగీతలందు భగవంతుడు ప్రతిజ్ఞచేయుచున్నాడు. “నవాసుదేవ భక్తానామశుభం

విద్యతేక్వచిత్'' అనిశాస్త్రముకకాంక్షింపుచున్నది. "పాపీయసామపిత్రతా ధికారోస్తీతి సూచయతి'' (అ 9. శ్లో 30—ఆనందగిరివ్యాఖ్య)

మఱియు, నుపనిషత్తులు మొదలయినవి పఠించకపోయినప్పటికి, భగవత్ప్రసాదము సంపాదించితి మేనితత్త్వము కరతలామలకమగును. లోకగురువయిన భగవంతుడుస్వయముగా దత్త్వరహస్యము నుపదేశించును. "తేషాంసతతయుక్తానాంభజతాంప్రీతిపూర్వకం । దదామిబుద్ధియోగంతంయేన మాముపయాన్తితే'' (గీత-అ 10- శ్లో 10) "జ్ఞానదీపేన'' (అ 10. శ్లో 11) భక్త్యామామభిజానాతి'' (అ 18. శ్లో 55) శ్వేతాశ్వతరోపనిషత్తునందు "యస్యదేవే పరాభక్తిర్యథా దేవేతథాగురౌ ! తస్యైతేకథితాహ్యర్థాః ప్రకాశన్తేమహాత్మనః'' "గురుదైవత భక్తానాం సర్వోయం సులభోజవాత్'' అని యపరోక్షానుభూతి. తైత్తిరీయోపనిషత్తు, శిక్షావల్లియందు, ఈశ్వరోపాసనమువలన దత్త్వసాక్షాత్కారమగునని ప్రతిపాదింపబడినది.

ఇంతయేల ? పరమపావనుండయిన శ్రీరామకృష్ణపరమహంసదేవుని చరిత్ర బరికించినచో నీవిషయముల సత్యము బోధపడును. ఈతడు విద్యనేర్చినవాడు కాకపోయినను, భక్తిమహిమచే నీశ్వరప్రసాదమువలన వేదాంతరహస్యముల దెలిసికొన్నవాడాయెను. ఇట్టి నిదర్శనములను బట్టిచూడ, శూద్రాదులకు వేదమునందధికారము లేకపోయినను, భక్తిమార్గముద్వారా వేదాంతవిషయముల నెరింగి తరించుట కవకాశమున్నదని సిద్ధాంతము. కాబట్టియే శ్రీశంకరాచార్యులు శివానందలహరి యందు "వనచరో భక్తావతంసాయతే'' యనియు "శంభోలోకగురో మదీయమనసః సౌఖ్యోపదేశంకురు'' అనియు నుడివియున్నారు-

శంక:—గౌతమాదిస్మృతులందు త్రైవర్ణికేతరులు వేదముచ్చరించినచో, జిహ్వాచ్ఛేదము మొదలయిన దండనము చెప్పబడియున్నది. ఆహా ! ఎంతకాఠిన్యము !

సమాధానము:— ఇట వేదమందు నిరుత్సాహము గల్గించుటకేకాని

వేరు కాదు. పాదప్రక్షాళనము చేయక పోయినచో శాశ్వతనరకమన్న పక్షమున, నభిప్రాయమేమి? మంచిని మిక్కిలి స్తుతించుటయు చెడ్డను మిక్కిలి దూషించుటయు గొన్ని పుస్తకములవలంబించిన ప్రక్రియ. "ప్రాతస్స్నానాముత్తమోత్తమం" మొదలయినవి వాడుకలోనున్నవే.

కొందరు దుష్టులు, ఇతరజాతులవారి వద్దధనము మొదలయినవిసంగ్రహించుట కుపాయములుగా వర్ణాశ్రమ భేదాదులను బ్రాహ్మణులుకల్పించిరనిప్రలపించుచున్నారు. ఇదిసత్యముకాదు. సత్యమేయంటిమేని, బ్రాహ్మణులకితరవర్ణములవారికంటె క్లేశావహంబులయిన కర్మలవిధించుకొనుటకుగారణమేమిచెప్పదము? ఇతరవర్ణముల వారిచేత గర్మలుచేయించుచు దాము స్వేచ్ఛగా నగ్నిహోత్రాదికము లేకుండనుండవలసియుండునుకదా. కాని, బ్రాహ్మణులకే బాధలధికములు. కాన, పైవాదముతప్పు.

మఱియు, సూతుడుమునులకు బురాణములుపదేశించె ననుటయందు విశేషమున్నది. బ్రాహ్మణులుద్రోహులా?

మఱియు హిందూదేశమందలి ప్రజలలో బ్రాహ్మణులు భాగ్యవంతులుకారేమి? వైశ్యాదులేయైశ్వర్యము ననుభవించుచున్నారు గదా. దుష్టవృత్తియే బ్రాహ్మణులను ప్రేరేపించుచుండిన పక్షమున, దారిద్ర్యమనుభవించుచుండుట కవకాశముండనేరదు.

మఱియు, చాణక్యుడు చంద్రగుప్తునకు రాజ్యమిప్పించెను; యుగంధరుడు ప్రతాపరుద్రుని రక్షించెను. విద్యారణ్యుడు బుక్కమహీపాలుని, రాజ్యముఖ్యద్ధిజేసెను. తిక్కనసోమయాజి మనుమసిద్ధికి గుడిభుజముగానుండెను. ఇట్టిదృష్టాంతము లనేకములున్నవి.

కొందఱుమూఢులు బుద్ధుడు వర్ణభేదమును మాన్పించుకొఱకే బౌద్ధమతమును స్థాపించెనని చరిత్రలందు వ్రాయుచున్నారు. ఇదియసంగతము. బుద్ధునిచింతవర్ణభేద మెట్లుమాన్పించవలెనని? కాదు, ప్రాణులదుఃఖమునెట్లురూపుమాపవలెనని. తనశయనగృహమునుండి రాత్రినేకాంతముగా నిర్గమించు

సమయమున వర్ణభేదముమాట ఘసంబునకు స్ఫురించనేలేదనియాతనిచరిత్రవల
న దెల్లమగును, అంతేకాదు. గౌరవనీయులని బుద్ధుడు పేర్కొనిన వారిలో
బ్రాహ్మణులునున్నారు. బుద్ధునకు బ్రాహ్మణులందు మిక్కిలిగౌరవము.
యజ్ఞాదులిష్టము కాకపోయినను, బ్రాహ్మణులిష్టులు కాకపోలేదు. కాన,
జాతిద్వేషము బౌద్ధమతమునకు గారణముకాదు. ఏలన, అశోకుడు మొదలయి
న వారయినను, బ్రాహ్మణులను సత్కరించుచునే వచ్చుచుండిరని తెలియు
చున్నది. హూనుత్సాంగు మొదలయినవారికిని గౌరవమున్నది.

మఱికొందఱుమూర్ఖులు శ్రీరామానుజాచార్యుడు జాతిభేదమును ద్వే
షించెనని వ్రాయుచున్నారు. ఇదిసత్యమునకు దూరము. శ్రీనారాయణమం
త్రమును గురుశాసనము నతిక్రమించి జనులకందఱికి బ్రకటించినను, రామా
నుజుడు వర్ణభేదము దిరస్కరింప నెంచలేదు. ఒకదానికిని, మఱియొకదానికిని
సంబంధమేలేదు. ఏలన, గురువువద్ద వాగ్దానముచేసినది—శూద్రాదుల కుప
దేశించనని కాదు, అన్యులకెవ్వరికి నుపదేశించనని. బ్రాహ్మణులయినను కా
కపోయినను, అన్యులకుపదేశింపవచ్చునా కూడదాయనిమాత్రమే యక్కడ
మీమాంస. మఱియు, జాతిభేదము నాతడుఖండించినట్లే గ్రంథమునందున్న
ది? ఆతని సూత్రభాష్యాదులందెచ్చటను ఖండనములేదే! చాతుర్వర్ణ్యబా
హ్యులలోనిభక్తులను 'ఆళ్వారు' లనిగౌరవించుట యందురా, యిట్టియాచార
ము శైవమతస్థులందునుగలదు. రామానుజుడు త్రైవర్ణికేతరులగు వారికధికార
మున్న మట్టుకుబోధించెను; కాని శ్రుతిమంత్రము లుపదేశింపలేదు గదా. కా
న, రామానుజుడును మాపక్షమువాడే.

శంక:—“ శూద్రశ్చతుర్థోవర్ణః ఏకజాతిః ” అనుటవలన, త్రైవర్ణి
కులుమాత్రమే ఆర్యులు; శూద్రులనార్యులు (Aborgines)

సమాధానము:— ఇదిసాహసము. ఏలన “ జాతిః=జన్మ, ఉపనయ
నాఖ్యద్వితీయజన్మ శూన్యః, ఇత్యర్థః ” (ఉపనయనమను రెండవజన్మలేనివా
డు) (సిద్ధాంతలేశ సంగ్రహవ్యాఖ్య) ప్రత్యేకమొక తెగయనియర్థము కా

దు. మఱియు, నార్యులుత్తర ధ్రువసమీపమునుండి వచ్చిరేని, ద్రావిడులు (Aborginese) దక్షిణధ్రువ సమీపమునుండి వచ్చియుందురాయేమి? ఇప్పుడుక్రొత్తగా గనుగొనబడుచున్న ద్వీపములందును మానవులుకాన్పించుచునే యున్నారు, మఱియు దండకారణ్యమున రామాయణకాలమునకు బూర్వముజనులు లేరనుటకువీలులేదు; ఆర్యులనబడు వారికంటె విలక్షణుల నుటకును వీలులేదు. ఏలన నొకశాపముచే నరణ్యమయినదని గాథయున్నది. మఱియు రాక్షసులే శూద్రులనుటకు వీలులేదు; ఏలన, సాకేతపురంబున శూద్రులవర్ణనలు రాక్షసులవర్ణనల వలెలేవు. మఱియు, రాక్షసులును దేవతలును సంబంధము లేనివారనిచెప్పుట కవకాశములేదు. ఏలన, నొకవంశమున నుద్భవించినట్లు పురాణగాథయున్నది; కాబట్టి రాక్షసులే శూద్రులందురేని, దేవతలే త్రైవర్ణికులందురేని, అప్పటికిని వారిద్దరునేక కుటుంబమువారేయని యంగీకరింపవలని యుండును.

శంక:—బ్రాహ్మణులను సోమరిపోతులవలె నున్నారు. ఇతరవర్ణజులు వారిని గౌరవింపనేల, పోషింపనేల ?

సమాధానము:— పూర్వము బ్రాహ్మణులు తపోమహిమగల్గి, పరోపకారచిత్తముతో నుండెడివారు. కాబట్టి వారిమాట చెల్లుచుండెను. వారికి శాపాయుధులనిపేరు. మఱియు ననవరతమును లోకోపకారము నిమిత్తమై విద్యావ్యాసంగము నందుండుటచే నితరవర్ణజులవలె తమజీవనోపాధిని తామే యేర్పరచుకొనుట కవకాశములేనివారై యుండిరిగాన, నితరులు వారియోగక్షేమము జూడవలసివచ్చెను. ఆక్సుఫర్డు (oxford) మొదలయిన విద్యానిలయము (universities) లందు గొప్పగొప్పవేతనము లనుభవించుచు జరిత్ర మొదలయిన ప్రమేయములందు పరిశ్రమ జేయుచు నెందరులేరు ? ఇట్లు విద్యాధికులకు జీవనోపాధికై పాటుపడి శక్తినికాలమును వ్యర్థపుచ్చుకొనునగత్యములేకుండ, సంఘమే వారికుటుంబభారమును వహించుటవలననే అమెరికా, యింగ్లాండు మొదలయినదేశములందు విద్యాభివృద్ధి యపరిమితముగా

నగుచున్నది. పూర్వము భరతఖండమునను, ఇట్టియాచారమే యుండెడిది కాబట్టియే, మనపూర్వులు, గణితశాస్త్రము మొదలయిన సమస్తశాస్త్రములందు నపారమయిన బుద్ధివైభవముజూపు గ్రంథరాజములనువ్రాసి మనకీయగల్గిరి. 'విద్యావినయసంపన్నే' అను న్యాయముచొప్పున బ్రాహ్మణులకు గౌరవము వారి విద్యాసౌశీల్యాదులవలననే కల్గుచుండెను. వారు సోమరిపోతులుకారు. వారు స్వార్థపరులు నభిమానగ్రస్తులునుకారు. ఏలన మనువచన మాకర్ణింపుడు—"సంమానాద్బ్రాహ్మణో నిత్యముద్విజేతవిషాదివ। అమృతస్యేవచాకాంక్షేదవమానస్యసర్వదా॥" (బ్రాహ్మణుడు నిత్యము సంమానమునకు విషమునకువలె భయపడవలెను. అవమానము నెల్లప్పుడు అమృతమువలె గోరవలెఅ 2. శ్లో 162) ఇట్టివారిని పోషించుట సంఘమునకు విధియైయున్నది. "విత్తంబంధుర్వయః కర్మవిద్యాభవతిపంచమీ। ఏతానిమాన్య స్థానాని గరీయో యద్యదుత్తరం" (న్యాయార్జితవిత్తము, గొప్పవారితో బంధుత్వము, వయస్సు, సత్కర్మానుష్ఠానము, విద్య—ఈఅయిదును గౌరవమునకు హేతువులు. వానిలోను, ఒకదానికంటె దానిపిమ్మట నుదాహరింపబడిన లక్షణమెక్కువ గౌరవనీయము—మనుస్మృతి! అ 2 శ్లో 136) అనగా, విత్తముకంటె బంధుత్వము—ఇట్లు. కాబట్టి "అధ్యాత్మ విద్యావిద్యానాం" అను గీతావాక్యముచొప్పున విద్యాలంకృతులగు బ్రాహ్మణులు గౌరవనీయులుకారే ?

మఱియు, నీశ్లోకమునందు దాహృతములయిన విత్తము మొదలయినవి కలవారెందరు, బ్రాహ్మణులుకానివారును, గౌరవింపబడుచుండుటలేదు ? ఇట్టి లక్షణములున్నప్పుడు, లోకములో గౌరవముతప్పక సిద్ధించును. దక్షిణదేశమందలి—చండాలురయినను—భక్తులయినవారి నామములు గౌరవింపబడుచుండుటలేదా ? కాబట్టి గౌరవము సంపాదింపగోరువారు నిష్కారణము బ్రాహ్మణులనుగాని హిందూమతమునుగాని నిందించక, విత్తము, సౌజన్యము మొదలయినవి సంపాదింతురుగాక !

శంక:—బ్రాహ్మణదానమం దాధిక్యమేమి?

సమాధానము:—బ్రాహ్మణులు స్వీకృతవిత్తము సద్వినియోగము జేయుదురు గనుక.

మఱియు, బ్రాహ్మణులకు ద్రోహబుద్ధియే యుండెనేని, పరశురామద్రోణ కృపచాణక్య యుగంధరాదు లాయారాజ్యము లాక్రమింపకుండుటయెట్లు సంభవించును? ప్రయత్నమైనను చేయకపోవుటకు గారణమేమి?

శంక:—బ్రాహ్మణులకును క్షత్రియులకును గర్భశత్రుత్వమున్నది. బ్రాహ్మణుల దౌర్జన్యము నడచుటకు క్షత్రియులనేకసారులు ప్రయత్నించిరని, పరశురామ విశ్వామిత్రాదుల చరిత్రలుచాటుచున్నవి.

సమాధానము:—పరశురాముడు క్షత్రియాదుల ననేకపర్యాయములు ఖండించుట కప్పటిక్షత్రియులు దుర్మార్గులుగానుండి దేశమునకుపద్రవము గలుగజేయుచుండుటయే కారణము; క్షత్రియజాతియందే ద్వేషముకాదు. దుష్టులకు ప్రభుత్వమున్నప్పుడు రాష్ట్రము, రాజున్నప్పటికి, నరాజకమగును “ వినాశాయచదుష్కృతాం ” అనున్యాయముచొప్పున నట్టిరాక్షసులను ధ్వంసముజేయుట న్యాయమేకాబట్టి పరశురాముడు పరశుప్రయోగముచే రాజన్యమహీజముల గూల్చివేసెను. శ్రీరాముడు ధర్మస్వరూపుడు కాబట్టి ఖండింపనవసరము లేకపోయెను. వీరిద్దరిసంభాషణము వల్లను, ఆయుద్ధములు బ్రాహ్మణక్షత్రియ జాతులకన్యోన్య ద్వేషముచేసముత్పన్నములైనవికావని నిశ్చయమగుచున్నది. విశ్వామిత్రవసిష్ఠుల వైరమును జాతిప్రయుక్తముగాదు. జనకుని చంపుట, గోవునపహరించుట—ఈమొదలయినవి దౌర్జన్యమునకు లింగములు.

జాతిద్వేషమే కారణమయ్యెడు పక్షమున, నతిసమర్థులయిన శ్రీరాముడులేల బ్రాహ్మణులపై బగసాధింపకపోవలె ? తదనంతరమునందైనను, క్షత్రియులెవ్వరు, నందుకు గంకణము కట్టుకొన్నట్లు నిదర్శనములేదు. ఏలన, బరశురాముడు క్షత్రియులను సంహారించుటకు నిజమయిన కారణము

వారి దుష్టప్రవర్తనమేయని, క్షత్రియులిప్పటికి నెరుంగుదురు.

మఱియు, సహజవైరముండినపక్షమున, గాయత్రీమంత్రద్రష్టయని విశ్వామిత్రుని బ్రాహ్మణు లత్యంతము గొనియాడుట సంభవమగునా? మఱియు జనకమహారాజు మొదలగువారిని రాజర్షులని పూజించుట కెట్లువీలుండును? భీష్ముడు శాంత్యానుశాసనిక పర్వములందు ధర్మోపదేశము చేసెనని బ్రాహ్మణులెట్లు వ్రాయగల్గుదురు? కాని, యిట్టివి సంభవించుచున్నవి. కాబట్టి బ్రాహ్మణులకు క్షత్రియులందు సహజద్వేషము లేదనిసిద్ధాంతము.

శంక:—మహారాష్ట్ర సామ్రాజ్యము జాతిద్వేషమువల్లనే పాడయ్యెను. కాన, జాతిభేదములు స్వరాజ్యమునకు భంగకరములు.

సమాధానము:—కాదు. హిందూదేశ చరిత్రమెరుంగని మూఢాగ్రేసరులు ప్రచురించు సిద్ధాంతములిట్టివే. ఏలన, సింధియా, హోల్కారు మున్నగువారికి బ్రాహ్మణద్వేషముండెనేని, కాశీమొదలగు దివ్యక్షేత్రములందనేక బ్రాహ్మణసత్రములు, దేవాలయములు మున్నగునవి నిర్మించుటకెంత మాత్రము నవకాశముండ నేరదుకదా. ఇందూరుకు రాణియగు నహల్యాభాయికీర్తి మాళవదేశమునందేకాదు, దిగంతములు వ్యాపించియున్నది. ఆమె బ్రాహ్మణుండయిన పేష్వాకులో బడకపోయినప్పటికి, బ్రాహ్మణులను, హిందూమతమును సన్మానించుట మానలేదు. మఱియు శివాజీ, సింధియా మున్నగు మహారాష్ట్రయోధుల కొలువున బ్రాహ్మణులనేకులుండిరి. కాబట్టి మహారాష్ట్ర ప్రభుత్వము నశించుటకు గారణము శ్రీశివాజీయొక్క మార్గము విసర్జించి స్వార్థపరత్వము మున్నగు దుర్గుణము లవలంబించుటయై యున్నది.

పేష్వా శివాజీవంశమునుండి రాజ్యమపహరింపలేదా? యని యాక్షేపింతురేమో. ఈవిషయము, విస్తరభయమున, విచారించుట మానివేసెదను. అపహరించెనన్నప్పటికి, నదియొక రాంత్రికుడు చేయునట్లేకాని బ్రాహ్మణుడు చేయునట్లుకాదు (as a political—schemer—not as a Brahmin) దీనితో బ్రాహ్మణత్వము గల్పుటకు వీలులేదు.

ఇకనొకవిషయము. త్రిలింగదేశమున బూర్వము, రెడ్లు మొదలయినవారు రాజ్యము చేయుచుండిరి. దాక్షారామము మొదలగుస్థలముల నిప్పుడు మనముచూచు దేవాలయములలో గొన్ని వారుక్రొత్తగా నిర్మించినవి, కొన్ని బలపఱిచినవి. శూద్రులకు బ్రహ్మద్వేషముండిన పక్షమునట్టి వ్యవహారమెట్లుసంభవించును ?

కాబట్టి వర్ణవ్యవస్థవల్ల శూద్రాదుల పురుషార్థమునకు భంగమున్నదనిగాని, ప్రజలకైకమత్యమునకు భంగమున్నదనిగాని చెప్పుబ్రాహ్మసామాజికులు మొదలయినవారి దుర్బోధనలు విశ్వసింపగూడదనిఫలితార్థము.

—:సంఘసంస్కరణము:—

పూర్వపక్షము:—వివిధజాతీయుల రక్తసంమేళనమువలన దృఢశరీరులు పుట్టుదురు.

సిద్ధాంతము:—అవధియెక్కడ? పశ్వాదులతోను మనుష్యులు సంబంధము గల్పించుకొనవలెనా? కూడదనుటకు వీలుండదు; ఏలన, నీకుకావలసినది వివిధరక్తత్వమేకదా! నరపశువులకు భేదమున్నదిగాన, గూడదందువేని, బ్రాహ్మణాదిజాతీయులకు నున్నదిగాన, గూడదని యొప్పుకొనుము. కంటికి గోచరమగుభేదము వీరికిలేదందువేని, అట్లేనరపశువులకును లేదనియొప్పుకొనుము. పశువునకంటె నధికముగానరునకున్న యింద్రియమేదోచెప్పుము. బుద్ధియతిశయమందువా? నరునికంటెను పశువునకతిశయమేమో. ఏలన, కండ్లు మూసిదూరముగా వదలివేయబడినజంతువు ("గావోఘ్రాణేనపశ్యంతి" అనున్యాయముచొప్పున) మార్గమునుపసిగట్టి శీఘ్రమేయథాస్థానముజేరును. కాబట్టియే శంకరాచార్యులు "అతః సమానః పశ్వాదిభిః పురుషాణాం ప్రమాణప్రమేయ వ్యవహారః" (శా. భాష్యము. అ 1. పా 1. సూ 1) అనినుడివియున్నారు. మఱియు బశువులుపుట్టినతోడనే లేచి స్వతంత్రముగా బ్రతుకగలవు. మానవశిశువు బ్రతుకుకేవలము పరాయత్తమే. నరపశువుల కనిర్వచనీయ భేదమున్నదందువేని, బ్రాహ్మణాదులకు మాత్రమేలయంగీకరింపవు ? నీ

కదృష్టము కాబట్టి యందువా? అదినీదురదృష్టము! యోగాదులు గలవారికి ట్టిభేదములు గోచరము.లేయగుచున్నవి. కాబట్టి నరపశువులకెట్లు వైవాహిక సంబంధమొల్లవో, బ్రాహ్మణాదిజాతీయులకును పరస్పరము వైవాహికబంధమును ప్రతిషేధింపుము,

క్రిందజాతులను పైజాతులుద్ధరించుటకు (elevation) వైవాహికసంబంధమవసరమందువేమో. అదివివాహముచేత నే కాదు. పంకనిమగ్నులయిన వారినుద్ధరించుటకితరులును పంకమునందు పాదములుంచినచో, నవికలుషితములు కాకుండునా? కాబట్టి విద్యాదానాదికముచేత మాత్రమేయుద్ధరించవలెను. రక్తసాంకర్యముచేత గాదు. ఏలన బురుషుడు పశుపాణిగ్రహణముచే బ్రణాశమునొందురీతి నే, బ్రాహ్మణాదిజాతీయు లితరజాతీయుల బెండ్లాడినను.

మఱియు, రక్తసాంకర్యమైనను, కొంతవరకు మాత్రమేదృఢశరీరముల నిష్పాదింప సమర్థంబగును. ఆపరిమితి (degree) నతిక్రమించినతోడనే దృఢగాత్రములకు బదులు దృఢదుఃఖము లుద్భవించును. సుఖరోగములనబడునవి దీనికి దార్కాణము. కాబట్టి పరిమితి యవసరము. అట్టి పరిమితి, సమానగోత్రాదులందును, భిన్నజాతులందును వివాహము నిషేధించుట మూలమున నిర్ణయింపబడుచున్నది.

అంతేకాదు. సంఘపారిశుద్ధ్యమునకిట్టి నిబంధన లావశ్యకములు. శుద్ధాశుద్ధములను సమముగానే స్వీకరించుచు బాలోన్మత్త పిశాచములభంగి బ్రిలపించుచు స్వచ్ఛందవిహారణముగల యాత్మపరాయణులకే నిబంధనలు నక్కరలేకపోవచ్చును. కాని, సంఘమునకు మాత్రమవి యవసరమే.

పూర్వపక్షము:—మనువు, అను లోమవివాహముల నంగీకరించుచున్నాడు. కాబట్టి బ్రాహ్మణుడు క్షత్రియాదిస్త్రీలను వివాహమాడవచ్చును.

సిద్ధాంతము:—అట్టివివాహములు మనువున క్లిష్టముగానున్నవనుట వాస్తవముగాదు. ఏలన, గొన్ని గాంధర్వవివాహములస్వరూపమునునిరూపించి

బ్రాహ్మవివాహము మంచిదని స్థాపించెను ; రాక్షసాదివివాహములనిరసించెను. శ్రీకృష్ణుడు దైవాసురసంపత్తుల రెంటిస్వరూపములను గీతలందు వర్ణించి దైవసంపత్తును మాత్రమే సంపాదింపవలెనని యభిప్రాయము జూపియున్నాడు. కాబట్టి యనులోమజాతుల వివాహములను పేర్కొనినంతనే, మనువువానిని సమ్మతించెనని గ్రహించుట కవకాశములేదు ; ఏలన మంచి, నవలంబించుటకు జెడ్డయేమో తెలియుట యగత్యము కాబట్టి చెడ్డయును పరామర్శింపబడుచున్నది. మఱియు దాయభాగాదులను నిర్ణయించు సందర్భమున, వివిధ పుత్రులను నిరూపింపవచ్చెను; అందుకు వివిధవివాహములను నెత్తవలసి వచ్చెను. అనులోమజాతి పుత్రులకును దాయభాగాదులందధికారము సమ్మతింపబడె నని యాక్షేపింతురేమో. ఔరసపుత్రునికి ముఖ్యాధికారము, జాతీతరపుత్రునకుగౌణా (secondary) ధికారమనివ్రాయబడినది. అనులోమజాతి వివాహములు సవర్ణవివాహములతో సమానమందురేని, అధికారభేద నిరూపణము నెట్లు సమర్థింతురు ? ఇట్టి వివాహములు కేవల కామప్రయుక్తములేకాని శాస్త్రసిద్ధములుకావు. బ్రాహ్మణులు వారకాంతలను కన్నెరికము జేయుటవంటివి. అట్లయినచో, దాయభాగాదుల కర్హతయెట్లు నిర్దేశింపబడెనందురేమో. జీవనోపాధి జూపకపోయిన పక్షమున సంఘాభివృద్ధికి భంగముతటస్థించు హేతువుచేతనని ప్రత్యుత్తరంబు. దాయభాగార్హత యుండుటమాత్రమే శాస్త్రసమ్మతిని సూచించునందేని. కౌన్నెవ్యభిచారాదులును శాస్త్రసమ్మతములనవలసియుండును. ఇది యసంగతముకదా. ప్రతిలోమవివాహములకంటె యనులోమవివాహములు; అనులోమవివాహములకంటె సవర్ణవివాహములు శ్రేయస్కరములు—ఈవిధముగా నుత్తమాధమ వ్యవచ్ఛేదము నిమిత్తమను లోమాదివివాహప్రసంగము. తారతమ్యనిరాకరణార్థముకాదు. అంతేకాదు. ఈఅనులోమాది వివాహములు, కలియుగమున పూర్వముకంటెను ఎక్కువపట్టుదలతో శాస్త్రముచే నిషేధింపబడుచున్నవి, మనువు సవర్ణవివాహమునుమాత్రమే సమ్మతించినట్లు "సర్వవర్ణే

షుతుల్యాసుపత్నీష్వక్షతయోనిషు । ఆనులోమ్యే నసంభూతాజాత్యాజ్ఞేయా స్తయైవతే" (ఇందలి 'తుల్యాసుపత్నీషు' అనుదానిని విలోకింపుడు); ఇతర వివాహములను నీచముగా జూచినట్లు "విప్రస్యత్రిషువర్ణేషు నృపతేర్వర్ణయో ర్ద్వయోః । వైశ్యస్యవర్ణేచైకస్మిన్ షడేతేపశదాః స్మృతాః" (ఇందలి "అపశదాః" అను శబ్దముజూడుడు) (మనుస్మృతి-దశమాధ్యాయము శ్లో 5, శ్లో 10.) ను వ్యక్తీకరించుచున్నవి.

శంక:—వర్ణవ్యవస్థ నర్థశాస్త్రము (Economics) సమ్మతించదు. ఏలన, జాత్యనుగుణవృత్తినే స్వీకరింపవలెనని నిర్బంధించుటవలన నిష్టముగాని వృత్తియందొకడు ప్రవేశించి వృద్ధిజెందలేకున్నవాడు.

సమాధానము:—కాదు; ఏలన, నట్టినిర్బంధములేదు. పితృగుణములు పుత్రసంతతియందును సంక్రమించు ననుసిద్ధాంతము (The Theory of Heredity) నంగీకరింతురా, లేదా ? అంగీకరింతురేని, పితృవృత్తి చాక చక్యాదులు పుత్రపరంపరయందును దృష్టచరములేయగును కాబట్టి పితృ వృత్తుల బుత్రులవలంబించుట దుష్కరకార్యకరణారంభము గానేరదు. వంశమున ననుశ్రమముగావచ్చుచున్న వృత్తియం దొకడభివృద్ధిజెందుట మి క్కిలి సులభము కాదా ? ఇకనిర్బంధమేమున్నది ? నిర్బంధమని యాతని యనుభవములోనికిరానేరదు. పితృవృత్తులందభినివేశసామర్థ్యాదులులేనివారు న్నారని యాక్షేపింతురేమో. అందుకవకాశములేదు. ఏలన, ఉన్నను, అ ట్టివారిసంఖ్య స్వల్పతరము. జనబాహుళ్యమునకు వంశక్రమాగతవృత్తులందే నే ర్పుప్రత్యక్షసిద్ధము.

వంశపారంపర్యసిద్ధాంతము (Heredity) ను విశ్వసింపమందురేని, మీకేనూతనప్రకృతిశాస్త్రమునందమితాభిమాన మున్నదో అట్టిశాస్త్రమే (Modern Science) మిమ్మాశిక్షించును! అంతేకాదు. మీరు, తండ్రి సొత్తు కుమారునకు జేరుట న్యాయమందురా, కాదందురా ? న్యాయమందు రేని, వృత్తి సంక్రాంతియు న్యాయమే యని యొప్పుకొనుడు. ఏలన పారం

పర్యసిద్ధాంతము వలన సామర్థ్యమును సంతానసక్తమగును. న్యాయముకాదందురా, అప్పుడు పారంపర్యసిద్ధాంతమునువిసర్జింపవలసియుండును. అప్పుడెవ్వడును తనజనకుని సొత్తునకర్హుడు కాకపోవలసివచ్చును ! ఏరాజును తన తండ్రి సింహాసనమునకు యోగ్యుడుకాడనవలసివచ్చును ! ఇట్లులోకమ రాజకమగును. భగవద్గీతా ప్రోక్తమయిన సర్వసంగపరిత్యాగ మప్పటికి సిద్ధించునుగాబోలు ! ఒకనికిజన్మించుటవానిసొత్తునందు బుత్రునకధికారమొసంగదేని, ఈదృశస్థితి సంభవించును. ఏకప్రభుత్వము మంచిదా ? బహుప్రభుత్వము మంచిదా? యని ప్రశ్నింతురేని, వర్ణవ్యవస్థకు బ్రకృతమున నవసరము లేదు కాబట్టి యీగ్రంథమునం దుభయపక్షములలో నేపక్షమును నేనవలంబించను. నాకు గావలయునదేమన నీయుభయపక్షముల నవలంబించు ప్రతిపక్షులవాదములను ఖండించుటయే.

మఱియు, నొకడ నేకవృత్తులందుదనశక్తిని వినియోగించుటకంటె, నేకవృత్తియందు వినియోగించుటవలన నెక్కుడు నైపుణ్యంబు సంపాదింపగలడు. ఇట్లు, ఏకవృత్తి నవలంబించు వారిపుత్రుల కాయా శిల్పాదివిద్యలందధికతరసామర్థ్యముండును. కొందఱియందిట్టి సామర్థ్యము గోచరముకాదందురేమో. గూఢముగానుండి, నిఘర్షణక్రియచే మఱల బ్రకాశించునని ప్రత్యుత్తరము.

మఱియు, బ్రధానవృత్తుల బ్రధానజాతులు విభజించుకొని పోషించుకొనుట వలన, నేవృత్తియును భిన్నమగుట కవకాశముండ నేరదు. కొన్నివేదశాఖలు భిన్నములయినచందమున, వృత్తులును భిన్నములు కావచ్చునందురేమో. అందుకుకారణమేమైయుండునో యాలోచింపుడు. స్వశాఖాపరనోపేక్షయేకదా. ఇక్కడవిచారణీయము, ఉపేక్షయున్నప్పుడే మగునని కాదు ; అపేక్షయున్నప్పుడే మగునని. అపేక్షయున్నప్పుడు తప్పక వివిధవృత్తులు నిల్చునుగదా. ఉపేక్షయున్నప్పుడేమని ప్రశ్నింతురేమో. పూర్తిగా నుపేక్షయుండుట యసంభావ్యము. ఏలన ద్రవ్యాదిసంపాదనేచ్ఛమానవులకు

స్వాభావికముగా నుండును. తత్ప్రేరితులై, తత్తద్వృత్తుల బ్రవేశింతురు. మఱియు నొకజాతివారనేకులు తన్నిష్ణులగుదురనుటయు నసంభావ్యము. అంతేకాదు. ఒకజాతివారితరజాతివృత్తులయినశిల్పాదులందుబరిశ్రమము జేయుటకాటంకము లేదుకాబట్టి యవసరమయి నప్పుడాయా కార్యముల భరింపగల్గుదురు. బ్రాహ్మణాదుల కధ్యయనాదులు ప్రధానధర్మములయినప్పటికి, నితరవర్ణోపయుక్త శిల్పాదిజ్ఞానము సంపాదించుట కభ్యంతరములేనందున నవసరమయిన సమయములందా యాకార్యముల నిర్వహింప సామర్థ్యముగల్గియే యుందురు. ద్రోణాచార్యులులోనగువారిందుకు దార్కాణము. స్మృతికారులిట్టి విషయములను నిర్ణయించియే యున్నారు. ఒకవృత్తి వలన నొకనికి జీవనాధారము గలుగ నప్పుడు వానిని వృత్తిజెందుమని శాస్త్రమయినను నిర్బంధించుట లేదుకదా. కాని, ప్రధానధర్మము మాత్రము స్వజాతిసూచితమయినదే యగును,

వర్ణవ్యవస్థలేనందున జనులజీవనమునకు భంగముండదనువారిని, ఇంగ్లాండు, ఫ్రాంసుమున్నగు దేశమునందు బ్రతుకనాధారములేక ధనికులపై దండెత్తుచుండువారు తండోపతండములుగా నుండుటకు గారణమేమని ప్రశ్నించెదను. నియమములేకపోవుటచే నవివేకముగా ననేకులు సమానవ్యాపారసక్తులగుటచేత, నితరవ్యాపారపరిత్యాగము సంభవించి, యన్యోన్యస్పర్ధాదిసముజ్జృంభణమువలనదేశము దుఃఖదోధూయమానమగును. భరతవర్షమునందెప్పుడును కూలినిగూర్చిమీమాంస(Labour problem)లేదు. నేటికిగొందఱు లోకద్రోహులు బయలువెడలి పశ్చిమదేశములందలి యనర్థముల నొక్కొక్కటియే, మనదేశమునగూడ బ్రవేశపెట్టనారంభించిరి.

పూర్వపుఋషులు సంఘమును సంస్కరించుచువచ్చిరి. కాని, నవనాగరికులవలెగాదు. సంఘమునందుండి సంస్కరించిరి.

హిందూసంఘబహిష్కృతులయిన పాషండాధములు, హిందూసంఘసముద్ధరణ బద్ధకంకణులవలె నుపన్యాసరంగములందు నటించుచునవివేకుల

మోసపుచ్చుచున్నారు. వీరుసంఘమును సంస్కరింతురట! వీరెవ్వరుసంస్క-రించుటకు? జగదుద్ధరణకార్యంబిట్టి జగద్వంచకుల యధీనముజేయబడినపక్షమున, మహామోహునిమహిమశీఘ్రమే సార్థకమగుటకు సంశయముండదు. మహామోహమహారాజిట్లు ప్రజల్పించుచున్నాడు "తుల్యత్వేవపుషాంముఖాద్యవయ వైర్వర్ణక్రమః కీదృశః యోషేయంవసు చాపరస్యతదముం భేదంన విద్మోవయం। హింసాయామథవాయథేష్ట గమనేస్త్రీణాం పరస్వగ్రహే కార్యాకార్యవిచారణాహి యదమీఽపి స్వైరుషాః కుర్వతే॥" (చ॥ "తనువులకాననాదులనుఁదథ్యముసామ్యముబానమాకువర్ణనియతులేల? యీధనమునారియు నన్యులవంచు భేదబుద్ధినరయుటయేలకో?పరసతీస్వపరిగ్రహాజీవ హింసలన్। మనమునదౌను,గాదనుభ్రమల్గను వారికపుంస్త్వయుక్తులే ? "॥)విచిన్త్యసశ్లాఘం(" సర్వథాలోకాయతమేవశాస్త్రం యత్రప్రత్యక్షమేవప్రమాణం, పృథివ్యప్తేజోవాయవస్తత్త్వాని, అర్థకామౌపురుషార్థౌ, భూతాన్యేవ చేతయన్తే। నాస్తిపరలోకః। మృత్యురేవాపవర్గః। తదేతదస్మదభిప్రాయానుబంధినావాచస్పతి నాప్రణీయ చార్వాకాయసమర్పితం। తేనచశిష్యోపశిష్యద్వారేణాస్మిన్ లోకేబహులీకృతంతన్త్రం।" (ఆలోచించి శ్లాఘాపూర్వకముగా—అన్నివిధములచేతను, లోకాయతమేశాస్త్రము. దీనియందు ప్రత్యక్షమేప్రమాణము, పృథివ్యప్తేజోవాయువులే తత్త్వములు, అర్థకామములే పురుషార్థములు, భూతములే చైతన్యముతో వ్యవహరించును, పరలోకములేదు, మృత్యువేమోక్షము, ఇదంతయును మాయభిప్రాయానుసారియైన బృహస్పతిచే ప్రణీతమైచార్వాకునికి సమర్పింపబడెను. వీనిచేతశిష్యోపశిష్యుల ద్వారా యీలోకమునం దీశాస్త్రము బహులీకృతమగుచున్నది.) (ప్రబోధచంద్రోదయము, అం. 2. 18)

ఇట్లు నీతిని జాతిని వీడి సంకరమతములలో జేరుటకు గారణమేమో! తార్కికాగ్రేసరుడయిన యుదయనాచార్యుడు కుసుమాంజలి గ్రంథమందు హేతువుల నిట్లునిరూపించుచున్నాడు:—"భూయసత్రి కర, లాఘవ

మిత్యలసాః, ఇతఃపతితానామప్యను ప్రవేశ ఇత్యనన్యగతికాః, భక్ష్యాద్యనియమ ఇతిరాగిణః, స్వేచ్ఛయాపరిగ్రహ ఇతికుతర్కాభ్యాసినః" (ఇతరమతములందు కర్మలుమిక్కిలి దేలికయని సోమరిపోతులు, వైదికమతభ్రష్టులకును ప్రవేశద్వారమున్నదని యితరగతిలేనివారు, భోజనాదికమందు నిర్బంధములేదని భోగప్రియులు, ఇష్టమైనది స్వీకరించుటకు వీలుదొరకునని కుతార్కికులు...) (ద్వితీయ స్తబక తృతీయకారిక) నీచమతముల ప్రవేశింతురు.

వర్ణాశ్రమాచారములవలన లాభమేమందురేమో. గౌతమస్మృతియిట్లు ప్రత్యుత్తరమిచ్చుచున్నది:—" వర్ణాఆశ్రమాశ్చ స్వధర్మనిష్ఠాః ప్రేత్య కర్మఫలమనుభూయతతః శేషేణవిశిష్ట దేశజాతికుల రూపాయుః శ్రుతవృత్తవిత్తసుఖమేధసో జన్మప్రతిపద్యంతే, విష్వంచో విపరీతానశ్యన్తి " (వర్ణములవారు, ఆశ్రమములవారును స్వధర్మానుష్ఠానపరులైనచో, మరణించిన పిమ్మట స్వకర్మఫలమును దివ్యలోకములం దనుభవించి, యటుపిమ్మట గర్మశేషమనుభవించుట కుత్కృష్టదేశజాతికుల రూపాయుర్విద్యా సద్వృత్తవిత్తసుఖ బుద్ధులుగలజన్మను పొందుదురు. ఇట్లుగాక యథేష్ట చేష్టలుగల వారు దీనికివిపరీతమయినగతిని జెందినశింతురు)

చర్చించవలసిన విషయములింక ననేకములున్నవి. గ్రంథబాహుళ్యభీతి చేనిటవిరమించి, ద్వితీయభాగమందు బ్రతిపాదించెదను.

" సర్వే త్ర సుఖినః సన్తు సర్వే సన్తు నిరామయాః
సర్వేభద్రాణి పశ్యన్తు మాకశ్చిద్దుఃఖమాప్నుయాత్"

ఓంతత్సత్